చదవండి ఆంధ్ర పత్రిక!

విడి ప్రతి వెలరు. 3.50



ముఖచిత్రం:
"అదేమి చోద్యమో?" అంటూ చూస్తున్న సుహాసిని
(పి. బి. ఆర్ట్స్ ప్రొడక్షన్స్ చిత్రంలో)

పై వారం
ఆంధ్రా యూనివర్శిటీ
వైస్‌ఛాన్సలర్‌తో ఇంటర్వ్యూ

ఈవారం ప్రత్యేకం:–

మన శాంతిసేనకు 'అరణ్యవాసం' ఎందుకు? (సంపాదకీయం)-6, కూడూ- గూడూ- గుడ్డా కాదు! చైనా విద్యార్థుల కోరిక (తాజా కాలమ్)-8, కథల వర్క్‌షాప్- 2 ఫలితాలు-16, చిన్నప్పుడే మగచేష్టలు-21, ఉదరవ్యాధులు : నివారణ-37,మత్స్యల అందాలు మగువలకే తెలుసు!- 59

కథలు :– అనగా అనగా ఓ అమ్మాయి ఆమెకి ముప్ఫయి ఏళ్ళు,1-17, ప్రేమాయణంలో 26, వెల్లువ-41, మారుతి-50, పెనాల్టీ-65

సీరియల్ నవలలు :–

లల్లాదేవి శత్రుసంహారం-10, శాతవాహన వజ్రసంకల్పం-22, విశ్వప్రసాద్ పంచశూలమ్-32, గోదావరి శర్మ ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?-46, విజయశాంభవి సూపర్‌గర్ల్-60, ప్రయాగరామకృష్ణ ద్రౌపది-68.

వ్యాసాలు, శీర్షికలు :

విచిత్ర వ్యాఖ్య పోటీ ఫలితాలు-14, దర్మపదం-15, యువతాకవితా 18, ప్రశ్నావళి-20, ఫోటో వ్యాఖ్య పోటీ-20 ఫలితాలు-30, 'విద్యార్థులలో అశాంతి' ఎందుకు!-31, చలోకవలలు-36, భళారే చిత్రం-40, టిట్‌ఫర్‌టాట్-43, అసంప్రెక్ష్యకారిత్వము "బాపు" బొమ్మల కథ-44, సినిమా సినిమా 56, వారఫలం-64, సాహితీ పజిల్-73, వీక్లీ పోస్ట్-74

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం

బ్రహ్మాండమైన విడుదల !

సూపర్ హీరో

మనోహర

రచయిత్రి మన్నెం శారద



సరికొత్త సీరియల్
అచ్చం రియల్ స్టోరీలాగా,
రీళ్లు రీళ్లుగా తయారయింది !

విడుదల తేదీకై నిరీక్షించండి !

"నమస్తే సార్ ! హీరోసార్ ! తిరుమలదా పోతిమా ఆ వేంకటేశుసామిదా దర్శనం యిచ్చి వూడుస్తుడేమోగాని తమరుదా నిండా బిజీ - దర్శనమే రొంబ భాగ్యమా పోయిందే" అన్నాడు గణేశన్ జర్దాపాన్ మరొక్కటి గట్టిగా బిగించి -

"ఇదంతా మీరు ప్రసాదించిన హడావుడే, నామీద జనాలకి క్రేజ్ పోతే యీ విజయేంద్ర దగ్గరికి డబ్బిస్తానంటే మాత్రం మీరొస్తారా ?" అన్నాడు సూపర్ హీరో విజయేంద్ర.

తారాపథాన్ని చేరేముందు అందరికీ రెక్కలుండవ్ - కొందరు నిచ్చెనలు - మరికొందరు మెట్లు ఎక్కివస్తారు ? - విజయేంద్ర ఏమి ఎక్కివచ్చి సూపర్‌హీరో అయినాడు ? -

త్వరలో మీరే చూస్తారు !

"సూపర్ హీరో"లో!

తెలుగు పాఠకుల తిరుగులేని తీర్పు

IMRB సర్వే రిపోర్టు

Indian Market Research Bureau

సపరివార పత్రిక స్వాతి

THE BEST WEEKLY OF THE TELUGU READERS

రసజ్ఞులైన తెలుగు పాఠకుల మేలిమి నిర్ణయం-

స్వాతి సపరివారపత్రికకు పాఠకబలం-60%

మిగిలిన అన్ని తెలుగు వారపత్రికలకు ఉమ్మడిగా-40%

అందుకే IMRB స్వాతి సపరివారపత్రికకి "The Best Weekly of the Telugu Readers" బిరుదు ప్రదానం చేసింది.

IMRB అంటే? ఇండియన్ మార్కెట్ రిసెర్చ్ బ్యూరో!

భారతదేశపు అతి పెద్ద ఏకైక పరిశోధనా సంస్థ.

ఇది భారతదేశంలోని పత్రికలు, పారిశ్రామిక ఉత్పత్తులూ, తదితర వినియోగదారుల వస్తువుల మన్నికనీ, నాణ్యతనీ, వాటిపట్ల ప్రజలకు గల ఆదరణనీ శాస్త్రీయంగాపరిశీలిస్తుంది. పరిశోధిస్తుంది. తగిన సాక్ష్యాధారాల్ని సేకరిస్తుంది. నిర్మొహమాటంగా సమగ్ర నివేదికనందిస్తుంది.



ఇందులో భాగంగా ఈమధ్య IMRB పరిశోధన జరిపింది. సమగ్ర నివేదికను తయారుచేసింది.

ఆ నివేదిక వెలువరించిన అక్షర సత్యం-

SWATI IS THE BEST WEEKLY OF THE TELUGU READERS

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 44

23-6-1989
విజయవాడ

వ్యవస్థాపకులు: దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు,
(1938-1972 సంపాదకులు) శివలెంక శంభుప్రసాద్

శ్రీశుక్లనామ సం
జ్యేష్ఠ బ చవితి

ఎడిటోరియల్ అడ్వయిజర్: శివలెంక రాధాకృష్ణ | ఎడిటర్: వీరాజీ

ముద్రాపకుడు, ప్రచురణకర్త . శివలెంక నాగేశ్వరరావు

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ-3, ఫోన్‌లు: 75667, 61247, 61248

శ్రీలంకలో భారత సైన్యం అరణ్యవాసం ఎందుకు?

శ్రీలంకలో జాత్యహంకార విద్వేష జ్వాలలు దావానలమై వ్యాపించినప్పుడు సాయం చేయడానికి యెటువంటి సంకోచం లేకుండా అక్కడకు సొంత ఖర్చులమీద- సొంత రిస్కుమీద వెళ్ళిన "భారత్"కు శ్రీలంక ప్రభుత్వం నుంచి- సింహళదేశ వాసుల నుంచి అందవలసిన ధన్యవాదాలు అందలేదు. *1987* జులై *29*న స్వయంగా అక్కడికి వెళ్ళి- కొలొంబోలో- శ్రీలంక తమిళులకు-సింహళీయులకు మధ్య సహజీవన సౌభాగ్యం సయోధ్య కలిపించడానికి ఒప్పందం చేసుకున్న భారత ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీకి లభించిన పురస్కారం-ఒక సైనికుని తుపాకీ మడమ దెబ్బ-ఇది యిప్పుడు ఎందుకు జ్ఞాపకం చేసుకోడం? ఆ అవసరం ఎందుకు వచ్చిందీ అంటే-నాటికి కొన్ని వర్గాలలో మాత్రమే అక్కడవున్న యీ అయిష్టం అసంతృప్తి యివాళ-శ్రీలంక ప్రభుత్వాధినేత ప్రేమదాస మొదలు యితర అధికార పార్టీవర్గాలన్నింటా అలుముకుపోయివున్నది.

1987 జూలై *29* నాడు మేం రమ్మన్నప్పుడు ప్రాణ మాన ధనాలకు లెక్కచేయకుండా మీరు వచ్చారు. నేడు జూలై *29* నాటికి మేం మిమ్మల్ని పొమ్మంటున్నాం-వెంటనే యిక్కడి నుంచి మూటాముల్లె సర్దేసుకొని పడవ లెక్కేయండి అని-దౌత్య భాషలో గూడా కాదు- మామూలు వ్యావహారిక శైలిలో నిర్ద్వంద్వంగా నిర్మొహమాటంగా ప్రేమదాస ప్రభుత్వం- ఒక ఆదేశ ధోరణిలో మన సైన్యాలకు వీడ్కోలు యిచ్చేస్తూ వున్నది. ఇదే నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసుకున్న శ్రీలంక అధ్యక్షుడు ప్రేమదాస-విదేశాంగ కార్యదర్శి బెర్నార్డ్ తిలకరత్నే చేత భారత ప్రధానమంత్రికి ఒక తాఖీదు కూడా అందజేశారు. ఇది యిలావుంటూ వుండగానే అక్కడ కొలొంబోలో శ్రీలంక విదేశాంగ మంత్రి శ్రీ రంజన్ విజయరత్న పబ్లిక్‌గా తమ అసహనాన్ని, చిరాకునీ ప్రదర్శించారు.- తూచ తప్పకుండా మేం పొమ్మనప్పుడు- మా కోరిక మన్నించి తిరుగుముఖం పట్టడమే "పెద్దమనిషి తరహా" అని ఆయన హెచ్చరికలు జారీ చేస్తున్నారు. శ్రీ రాజీవ్‌గాంధీ పెద్దమనిషిగా మాకు మాట యిచ్చారు. అంచేత దాన్ని నిలబెట్టుకుంటూ భారతీయ సైన్యాలను మా ద్వీపంమీద నుంచి ఉపసంహరించాలని శ్రీ విజయరత్న ప్రేమదాస మాటలనే ఉటంకిస్తున్నారు. అయితే భారత ప్రభుత్వం కోట్ల కొలది రూపాయలు వెచ్చించి-వరాలు [illegible]

య పాలనా మండలి" ఏర్పడ్డది. శ్రీలంకలో ఎన్నిక అయిన గవర్నమెంటు- ఎవరి సలహా సదుపాయాలు అక్కరలేదన్న ధీమాతో- తమకున్న "కలోగంజో" ప్రజలకి పోస్తూ కాలం వెళ్ళబుచ్చ గలమంటూ ఆత్మ స్థయిర్యాన్ని ప్రదర్శిస్తున్నది. అయితే తమిళ ప్రాంతాలకు ఏర్పడ్డ ప్రాంతీయ మండలికి-కొన్ని అధికారాలు- హక్కులు సంక్రమించాల్సివున్నది.

ముఖ్యంగా పోలీసు బలగాలమీద యితర శాసన నిఘా వ్యవస్థలమీద స్థానికులకు అవసరమైన అధికారాలు అందాల్సివున్నది. కాని ఆ సమస్య వేరు దానికి సైనిక జోక్యం అలవి కాని పని. భారతీయులంతా శ్రీలంక గడ్డను వదలి వెళ్లకపోతే వారి అంతుచూస్తామన్న జె.వి.పి. వారి దుష్టమూర్ఖ హెచ్చరిక వొకటి రోజు రోజుకీ గొంతు పెంచుకుంటున్నది. అది కూడా మన సైనిక జోక్యం అవసరమైన సమస్యకాదు. "ఇవన్ని మేం చూసుకుంటాం! భారతీయులకీ వారి సంతతికి మేం రక్షణ కల్పిస్తాం. దానికి మీ సైన్యం యిక్కడ వుండనక్కరలేదు" అని విదేశాంగ మంత్రి శ్రీ విజయరత్నే ఉద్ఘాటిస్తున్నారు. శ్రీలంకలో కాకులుదూరని కారడవుల మధ్య చీమలు దూరని చిట్టడవుల లో వుంటూ తాము రక్షణ కల్పించుదామనుకున్న తమిళ వంశస్థుల మీదనే కాల్పులు సాగిస్తూ-జననష్టం ధననష్టం మాత్రం ప్రతిగా పొందుతూ రెండేళ్ళుగా "థాంక్‌లెస్ జాబ్" చేస్తున్న భారతీయ సైనిక పటాలాలుయివాళ- తమకు పూల దండలతో పులకరింపజేసే ధన్యవాద జేజేలతో వీడ్కోలు లభిస్తుందని ఆశించటం చాలా పొరపాటు.


ఇంతవరకు యీ సమస్య శ్రీలంక భారతదేశాల మధ్య "ఆంతరంగిక విషయంగా" మాత్రమే వున్నది- ఇది చిలికి చిలికి గాలివానయై శ్రీలంక దీన్ని అంతర్జాతీయ సమస్య చేసి- శ్రీలంకను భారతదేశం "అమెరికా వియత్నాం" చేయబోతున్నది అంటూ ఆర్తనాదం చేయక ముందే మర్యాదగా మన సేనల్ని ఉపసంహరించుకుంటాం అనడం మంచిది-పెద్దదేశం పొరుగునున్న చిన్నదేశానికి సాయం చేస్తే అది కనీస 'ధర్మం' అంటారు-ఆ చిన్న సహాయానికి కనీసం మాటా మన్ననా అయినా యివ్వండయ్యా అంటే యివ్వకపోగా "పిచ్చుకమీద బ్రహ్మాస్త్రమా?" అంటూ బజారు కెక్కుతారు. భరతదేశం వెనుకటికి "బంగ్లా దేశ్ విముక్తి" కంకణం ధరించి సంపాదించిన మన పురస్కారాన్నే యివ్వాడు కూడా



మీరు నమ్మే ఫారెక్స్
ఇప్పుడు రుచిలో సర్వోత్తమం!
నాలుగు నెలలు నిండిన తర్వాత, మీ పాపాయికి
క్రొత్త రుచికరమైన ఫారెక్స్‌ను పరిచయం చేయండి.
ఒక చిన్న చెంచాడు ఫారెక్స్‌ను 3-4 చిన్న చెంచాల
వెచ్చటి నీటితో కలిపి ఇవ్వడం ప్రారంభించండి.
ఫారెక్స్ మరింత రుచికరమైనది.
మునుపటికంటే మరింత ఎక్కువ పుష్టికరమైనది.
Delicious
Farex®
CEREAL WITH MILK
9 months
Give Farex Cereal with Milk
with dal, kanji, suji or
puddings.
12 months onwards
to baby's daily diet and
watch your baby grow.
• ఎక్కువ రుచికరం
• ఎక్కువ పుష్టికరం
ఫారెక్స్® - పెరుగుదల కోసం రుచికరమైన విధానం.

"కూడూ గుడ్డా కాదు...." చైనాలో విద్యార్థుల కోరిక!

"పెంపుడు జంతువులకి కూడూ, గూడూ చాలు-కమ్యూనిస్టు దేశాల ప్రజలకి కూడూ గూడూ గుడ్డా చాలు-" అన్న ధోరణికి స్వస్తి చెప్పమని మేము కోరుతున్నాం. అంటూ డెబ్బైశాతం అక్షరాస్యులున్న ప్రపంచంలోని అతి పెద్ద జనాభాగల దేశం చైనాలో ఇటీవల విద్యార్థులు-మరింత స్వేచ్ఛకోసం-ప్రజాస్వామ్యంకోసం ఇప్పుడున్న డెంగ్ జియావో పెంగ్, లీపెంగ్ లను గద్దె దిగమని కోరుతూ లక్షల సంఖ్యలో గుమిగూడి సత్యాగ్రహంచేస్తూ- ఉపవాసాలు చేస్తూ- ఎండకు ఎండీ, వానకి తడుస్తూ తియ నాన్ మ న్ స్క్వేర్ లో అపురూపమైన ప్రదర్శనలు నిర్వహిస్తున్నప్పుడు - విస్తీర్ణంలో ప్రపంచంలో అతి పెద్ద దేశమూ-జనాభాలో ఐరోపా ఆశియాలలోని నూరురకాల జాతులున్న అగ్ర కమ్యూనిస్టు రాజ్యం సోవియట్ యూనియన్ యొక్క అధినేత, గ్లాస్ నోస్త్, పెరిస్త్రోయికాల విధాత మిహాయిల్ గోర్బచేవ్ అక్కడికివచ్చి 30 సంవత్సరాలనాటి పాతచెలిమిని, కరచాలనంద్వారా కౌగిలింతలద్వారా పునరుద్ధరించుకుంటున్నప్పుడు-కొన్నివందల పాశ్చాత్యప్రాచ్య దేశాల విలేఖరులు అక్కడికి వచ్చారు. అనంతసాగర జలాలు వొడ్డు దాటకుండా అటూ యిటూ కదులాడుతున్నట్లుగా ఏకరూపమైవున్న ఉద్యమకారుల గుంపులుమీద మరికొంచెం రోజులలో పీపుల్సు లిబరేషన్ ఆర్మీ "నల్లేరుమీద బండిలాగా" మరటాంకులతో మానవ సమూహాలను త్రొక్కుకుంటూ మర ఫిరంగులను ప్రేలుస్తూ దూసుకుపోతుందని ఎవ్వరూ అనుకోలేదు. డెంగ్, లీపెంగ్ లు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఝావో జియాంగ్ ను ఇల్లు కదలకుండా నిర్బంధించినప్పుడు లక్షన్నర సైన్యం బీజింగ్ పొలిమేరల్లో వచ్చి కారుమేఘాల గుంపులాగ విడిసినప్పుడు కూడా- యువతీ యువకులేమిటి? పసి పాపలు కూడా "ప్రజాస్వామ్యం మా ప్రాణాలకన్నా మాకు ఎక్కువ" అంటూ అమెరికన్ లకు, యితర యింగిలీషు ప్రపంచానికి అర్థం అవటం కోసం యింగ్లీష్ అట్టలనూ, స్థానికులకు అర్థం అవడం కోసం చైనీస్ భాషలో వున్న వస్త్ర తోరణాలను ఝుళిపిస్తూ- గాంధేయ మార్గంలో ఉద్యమ శంఖాలు పూరిస్తూనే వున్నాయి. ఈలోగా 80సం.ల వృద్ధ నాయకుడు డెంగ్, "61 సం.ల ప్రధాన మంత్రి లీపెంగ్ లు- చైనా పోలిట్ బ్యూరో"లోగల "లుకలుకలను" సర్దుబాటు చేసుకుంటూ- ప్రజాహిత మితవాదులను త్రొక్కిపట్టుకుని అయిష్టంగా వున్న సైన్యాలకు నచ్చజెప్పుకొని- జూన్ 4 ఆదివారం నాడు 40సంవత్సరాల విముక్తి రాజ్య చరిత్రకే తీరని కళంకం తెచ్చే విధంగా తియనాన్ మన్ స్క్వేర్ ను- యువతీ యువకుల ఉడుకురక్తంతో తడిపివేశారు!- 3వేలమంది నుండి 7వేల మంది దాకా నిరాయుధులు, నిరపరాధులు- రేపటి పౌరులు అయిన యువ లోకం హతమైపోయిందని పాశ్చాత్య వార్తా సంస్థలుఘోషిస్తూ వుండగా సైన్యాలకు, ప్రజా వ్యతిరేక గుంపులకు మధ్య జరిగిన పోరాటంలో 300 మంది మాత్రం అందులోనూ ఎక్కువ మంది సైనికులు మరణించారని లీపెంగ్ ప్రభుత్వం ప్రతినిధి ఒకరు బుకాయించారు.



ఇంతవరకూ ఇది చైనా ఆంతరంగిక సమస్య అనుకున్నారు చాలా మంది- సోవియట్ యూనియన్ భారతదేశాలు ఇప్పటికీ అలాగే అనుకుంటున్నాయి. కానీ- ఐరోపా దేశాలు- అమెరికా మాత్రం దీనిని అంతర్జాతీయ సమస్యగానే- మానవతా హక్కులమీద ఇనుప పాదాల ముద్రలుగానే భావించింది. బీజింగ్ లోని విదేశీ రాయబార కార్యాలయాలన్నీ- తమ పౌరులను మూట ముల్లెతో సహా తరలించేయడం మొదలెట్టాయి. అమెరికా ఈ దారుణ మారణ హోమాన్ని నిర్ద్వంద్వంగా ఖండించి- చైనాకు ఆయుధాల అమ్మకాన్ని నిలిపివేసింది. ఇతర సంబంధాలను ఇంచుమించు దౌత్య సంబంధాలు తప్ప- మరో సంబంధం లేని విధంగా త్రెంపేసుకున్నది. ఫ్రాన్స్ కూడా అన్ని రకాల సుహృద్భావ కార్యక్రమాలు రద్దు చేసుకుంది- బ్రిటన్ కూడా అంతే.... స్విడ్జర్లాండూ అంతే. పన్నెండు రాజ్యాల ఐరోపా దేశాల మండలి- ఉమ్మడి చర్యలు తీసుకోవాలని వెంటనే సమావేశమై నిర్ణయించుకున్నది.

విద్యార్థుల మీద నిరాయుధులైన ప్రజలమీద దాడుల పట్ల "నిరసనల వెల్లువ" ఇలా సాగుతూ ఉండగా- చైనా నుంచి రకరకాల వార్తలు- పుకార్లూ- సింగపూర్, హంగ్ కాంగ్ ల మీదుగా క్షణక్షణం రాసాగాయి- 27వ సైనిక దళానికి 38వ సైనికదళానికి మధ్య హోరు సాగుతున్నదని- ప్రజాస్వామ్య ఉద్యమాన్ని సమర్థించే మితవాద రాజకీయ నాయకులకు మద్దతునిచ్చే దళాలు- అతివాద గవర్నమెంటు దళాలకీ మధ్య బాహా బాహీ సంకుల సమరాలు సాగుతున్నాయన్న వార్తలు అందుతూ ఉన్నాయి- దౌత్య కార్యాలయాలు ఖాళీ అయిపోతున్నాయి. యిదీ ఎనిమిదో తేదీనాటికి చైనాలో పరిస్థితి- ప్రపంచంలో ముఖ్యంగా ప్రాచ్య ప్రపంచంలో అతి పెద్ద దేశంగా- పీపుల్స్ రిపబ్లిక్ గా నిన్నటిదాకా చైనా దేశం, యిప్పుడు అంతర్యుద్ధాలకు- ప్రజావ్యతిరేక దండయాత్రలకు గురియై- 40 సంవత్సరాలు చరిత్రలో కనీ వినీ ఎరుగని సంక్షోభంలో పడిపోయింది!- విలేఖరుల మీద దౌర్జన్యాలు- పత్రికలమీద ఆంక్షలు- విదేశస్థుల మీద




సుప్రసిద్ధ కవి విద్వాంసుడు, విద్యావేత్త డా. సి. నారాయణరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా నియమితులైనారు.

కాల్పులు సాగుతున్న చైనా రాజధాని బీజింగ్‌లోనూ , అటు తర్వాత అతి విశాలమైన నగరం షాంఘైలోను జరుగుతున్న "ఘోర కలి" వార్తలు అస్పష్టంగా- ఉపగ్రహ సమాచార సంస్థల ద్వారా, స్వదేశీయానంలో వున్న దౌత్య వర్గాల ద్వారా మాత్రం తెలుస్తున్నాయి. రక్తాక్షరాలలో కనపడుతున్న ఈ వార్తల వెనుక అశేష చైనా ప్రజానీకం వేస్తున్న "ప్రజాస్వామ్యం" కావాలన్న కేకలు- కరుడుగట్టిన అతివాదులైన లీపెంగ్, డెంగ్‌ల నాయకత్వాన్ని చివరికి పడగొట్టి తీరుతాయనే అనుకోవాలి- అయితే ఈలోగా ప్రజలు చాలా త్యాగాలు చేయాలి. మళ్లీ చైనాలో ఎర్ర జెండాలే ఎగిరినా వాటి ఎరుపు రంగులో యువ రక్తం రంగు మిళితమై మెరుస్తూంటుంది- అది ఎగిరే "రాట" ప్రజాస్వామ్య భూమ్మీదనే నిలుస్తుంధి. యిది తథ్యం!!

అయొతుల్లా మాట 'అల్లా' మాట!

ఐదుకోట్లమంది యిరానీయులకు అయొతుల్లా ఖొమెనీ మాట - అల్లా సందేశమే. సందేహంలేదు. 1979లో రాజరికానికి అంత్యక్రియలుచేసి ఒక రకంగా దాని జాగాలో తాను గద్దె నెక్కిన ఖొమెనీగారు- మకుటంలేని మహారాజు అయినాడు. ఇస్లామిక్ రిపబ్లిక్ స్థాపనంచేసి-దాన్ని ఎదురులేని రీతి పరిపాలించిన అయొతుల్లా ఖొమెనీ-86వ ఏట కాలధర్మం చెందినప్పుడు-ప్రజలు తమ ప్రత్యక్షదైవం అంతర్ధానమైపోయినట్లు గగ్గోలు పెట్టేశారు. అది సహజమే. టెహ్రాన్ నగరంలో ఖొమెనీ భౌతిక కాయ అంతిమ దర్శనంకోసం యిరవై లక్షలమంది-గుండెలు తలలు-బాదుకుంటూ రోదిస్తూ-గుమిగూడినప్పుడు కొందరు జంతు బలులు అక్కడికక్కడే యిస్తే-మరికొందరు-తమ ప్రియతమ నాయకుని జ్ఞాపకార్థం తాము అత్యంత పవిత్రంగా భావిస్తున్న ఖొమెనీ (కఫన్) భౌతిక కాయంపై కప్పిన వస్త్రాన్ని చించి ముక్కలుగా చేసి పట్టుకుపోదామనుకున్నారని వార్తలు వచ్చాయి. ఖొమెనీ ఖనన కార్యక్రమం ఇరాన్ సైన్యాలకు అతి కష్టమైపోయింది- ఇస్లామిక్ రిపబ్లిక్ ఇరాన్ అధినేత, ఆధ్యాత్మికనేత అయొతుల్లా యీ దశాబ్దంలో- ప్రపంచ దేశాలన్నింట ఏదో ఒక సమయంలో సంచలనాత్మక, వివాదగ్రస్తమైన వార్తల్లో వుంటూ వచ్చాడాయన. పొరుగుదేశం ఇరాక్‌లో లోగడ తాను దేశ బహిష్కారం పొందినప్పుడు తలదాచుకున్న ఖొమెనీ- తాను "యిరాన్ యజమాని"అయిన తర్వాత ఆ దేశంమీద నిరంతర యుద్ధం ప్రకటించారు. అదొక నిరంతర పోరాటం- పదిలక్షలమందికి వీరస్వర్గం యిచ్చిన పోరాటం- అయినా చాలా ఇస్లాం దేశాలలో ఖొమెనీ సిద్ధాంతాలకు శిలాక్షరాలకున్నంత విలువ వుండేది! మత ద్రోహిగా నిర్ణయించి- ఇంగ్లీష్ పుస్తకం 'సాటనిక్ వెర్సెస్ రచయితని- దానికి శిక్షగా మరణదండన విధించినప్పుడు ప్రపంచంలోని సభ్యదేశాలు అవాక్కయిపోయాయి! తమ నాయకుని సందేశాన్ని అందుకున్న "డెత్ స్క్వాడ్స్"రష్దీని ఖతం చేయటానికి బయలుదేరాయి కూడా. అజ్ఞాత వాసమే గతిఅయింది రష్దీకి. ఎటువంటి నిర్ణయమైనా సంకోచం లేకుండా తీసుకోగల శ్రీ ఖొమెనీ- యీ పదేళ్లలో "ఇరాన్"ను ఏకచ్ఛత్రాధిపతిగా పాలించిన వెనుక యిప్పుడు అతని జాగాలోకి ఎవరు రాగలరు? అన్నదే ప్రశ్న. సోవియట్ యూనియన్‌తోను అమెరికాతోనుకూడా తగాదా పెంచుకొని నిరాఘాటంగా- ఇరాక్‌మీద దండయాత్రలు



నిర్వహించగల మరొక నాయకుడు వారికెక్కడ దొరుకుతాడు? ఖొమెనీ వారసునిగా అతని కొడుకు అహ్మద్ రావాలనుకొంటున్నాడు. తాత్కాలిక ఆధ్యాత్మిక నాయకుడిగా ప్రకటింపబడ్డ "ఖమేనీ"కి యితనితో గట్టి పోటీ వుంటుంది. ఖొమెనీ 'మాట'కి వున్న విలువ మరొకరి మాటకి' లేనప్పుడు ఖొమెనీ "పంథా" ఎలా బ్రతుకుతుంది? అయొతుల్లా ఖొమెనీని యీ శతాబ్దంలోని అతి విచిత్రమైన విశిష్ట వ్యక్తిగా 21వ శతాబ్దం చరిత్ర కారులు చిత్రీకరిస్తున్నప్పుడు-ఎన్నో "మహిమలు" సైతం ఆపాదించి ఆయనమీద గ్రంథాలు రాయడానికే అవకాశాలు ఎక్కువ! ప్రపంచ వ్యాప్తంగావున్న కోట్లాది (షియా) ముస్లిం సోదరుల సానుభూతి తమ ప్రియతమ నాయకుణ్ణి భౌతికంగా కోల్పోయి విలపిస్తున్న ఇరాన్ ప్రజలకి తప్పకుండా వుంటుంది- భారతదేశంకూడా ఖొమెనీకి శ్రద్ధాంజలిగా నాలుగురోజుల సంతాపాన్ని పాటించిన సంగతి తెల్సుకదా!

(8.6.'89)

సీరియల్

శత్రుసంహారం

లల్లాదేవి

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ-2: చైనా యుద్ధంలో అసువులు బాసిన పరమవీరచక్ర అవార్డు గ్రహీత మహేష్‌చంద్ర కొడుకు రాహుల్ వైమానిక దళంలో పైలట్‌గా చేరతాడు. ఆకాశవీధుల్లో విమాన విన్యాసాల అనంతరం రాహుల్‌ను కమాండర్ ఇన్‌ఛీఫ్ మెచ్చుకుంటున్న తరుణంలో అతని తల్లి, భార్య యాక్సిడెంట్‌లో చనిపోయారన్న వార్త విని తన వూరికి వెళ్తాడు. అంత్యక్రియల అనంతరం కుమార్తె సుషుమ్న వద్ద వున్న వింత పరికరం గురించి మరదలు తన్వి ని ఆరా తీస్తాడు రాహుల్.

చిన్నతనంలో ఓసారి నువ్వూ నేను కీచులాడు కున్నామని సంపత్తు మాష్టారు బెంచిమీద నిలబెట్టారు జ్ఞాపకముందా? ఐస్‌క్రీం తింటూ ముఖంలో ముఖం పెట్టి అడిగాడు చెన్నకేశవులు

"నా కిప్పుడే విషయాలూ జ్ఞాపకం రావు" అన్నాడు రాహుల్! మిత్రుడి ముఖం నల్లగా అయిపోయింది

'ఎందుకు అంత పరధ్యానంగా ఉన్నావు?"

"ఏమి తెలియనట్లే అడుగుతున్నావా చెన్నకేశవా?"

"ఎప్పుడూ దిగులేనా? మూడ్ మార్చుకోవాలి బాయ్!కాస్సేపలా బయట తిరిగివద్దాం! ఒకేచోటున కూర్చుంటే ఆలోచనలు మారవు "

నిజమే బావా కాస్సేపలా తిరిగి రండి మనసు కుదుటపడుతుంది ఎన్ని రోజులని అలా సోఫాలో కూర్చుని ఆలోచిస్తుంటావు ఎప్పటికయినా మర్చిపోవాలి తప్పదుకదా!" ఎదురుగ్గా మరో కుర్చీలో కూర్చుని ఊలు స్వెట్టర్ అల్లుకుంటున్న తన్వి సలహా యిచ్చింది తన మనసులో బాధ సంగతి ఎలా ఉన్నా సుషుమ్నకోసం బావతిరిగి మామూలుగా అయిపోవాలని కోరుకుంటోందామె

"రాహుల్ ఒక జోక్ చెప్పనా? ఐస్‌క్రీం కప్పు ప్రక్కనుంచేశాడు చెన్నకేశవుడు వారిద్దరిలో ఏ ఒక్కరూ సరే అనలేదు తండ్రితొడమీద తల ఉంచుకుని నిద్రపోతున్న దానిలా పడుకున్న సుషుమ్న టప్పున రెప్పలు విప్పింది "అనగా అనగా ఓ నగరంలో ఓ ఆసామి ఉండేవాడట" మొదలెట్టాడు ఆసామీ అంటే ఎవరు అంకుల్?" ఏ బి సిలతో కాన్వెంట్ విద్యాభ్యాసంలోకి దిగిన సుషుమ్న చిత్రంగా అడిగింది

చెన్ను ఇరుకునపడిపోయాడు ఆసామీ అనే తెలుగు పదానికి ఆమెకు అర్థమయ్యే మరో తెలుగు పదం వెదకాలిప్పుడు

"ఆసామీ ఆసామి అంటే ఒక అబ్బాయి అన్న మాట అన్నాడు

"ఒహో అలాగా ఒన్స్ ఇన్ ఎ సిటీ దేర్ వాజ్ ఎ గై అన్నమాట ఇహ చెప్పండి" అంటూ లేచి కూర్చుంది సుషుమ్న

యా యూ , ఆరే రైట్ బేబి" అన్నాడు రాహుల్! కుదుట పడిపోయి మళ్లా చెప్పటం మొదలెట్టాడు చెన్ను

"ఆ ఆసామి పరమ పిసినారివాడు ముసలితనంలో తల్లికి అన్నం పెట్టకుండా ఏడిపించాడు ఆకలి జబ్బుతో ఆమె చనిపోయింది చాల ఖర్చు తప్పి పోయింది కదా అని అవతల పారేసి ఊరుకున్నాడు

ఇహ భార్యని వేధించటం ప్రారంభించాడు తలకు నూనె యిచ్చేవాడు కాదు కట్టుకుందుకు చింకి పాతలే యిచ్చేవాడు తినేందుకు కూడ ఏమీ తెచ్చేవాడు కాదు ఆమెకు వృద్ధాప్యం రాలేదు కాని ఏదో వ్యాధి వచ్చింది ఈ ఆసామీ గొప్ప పిసినారి కదా!

కనీసం డాక్టరుకయినా చూపించలేదు కొన్నాళ్ళు తీసుకొని ఆమె చనిపోయింది అక్కడో ఎండు పుల్ల ఇక్కడో ఎండుపుల్ల పోగు చేసి దహనం పూర్తి అయిందనిపించాడు

మర్నాడు సానుభూతి తెలపటానికి మిత్రులు వచ్చారు వారికి మన ఆసామీ చాల దిగులుగా కన్పించాడు పాపం భార్య పోయిందనే దిగులులో ఉన్నాడు ఎంత పిసినిగొట్టు అయితే మాత్రం భార్య పోతే దిగులు ఉండదా అనుకుంటూ వారు ఓదార్చి వెళ్ళిపోయారు

పిసినారి ఆసామీ క్రమంగా చిక్కి శల్యమయిపోతున్నాడు ఏదైనా జబ్బు చేసిందేమో డాక్టర్ని చూడమని మిత్రులు సలహా యిచ్చారు కాని డాక్టర్ దగ్గరకు పోలేదు

పైగా ప్రతి రోజు శ్మశానానికివెళ్ళి భార్యని కాల్చి వేసిన చోటున కూర్చుని కన్నీరు పెట్టుకోవడం ప్రారంభించాడు

అది చూచి మిత్రులు బాధపడ్డారు భార్యని మర్చిపోలేక పోతున్నాడని ఎంతగానో చింతించారు ఓ రోజు ఉదయం వెళ్ళినవాడు సాయంత్రం వరకూ అలాగే చల్లారి పోయిన చితి ఎదురుగా కూర్చున్నాడు

అది చూచి ఓ మిత్రుడికి ఓదార్చాలనిపించింది అతని దగ్గరగా వెళ్ళాడు

"ఫ్రెండూ! ఇలా ఎంతకాలమని బాధపడతావు పోయిన వాళ్ళు మళ్ళీ తిరిగిరారు కదా! పోయిన వాళ్ళతో మనమూ పోలేంకదా! మనసుని కుదుటపర్చుకో! ఇంటికి పోదాం పద! నీ భార్య చనిపోయిందనే దిగులు దిగ మింగుకో!" అన్నాడు ఓదార్పుగా!

పిసినారి ఆసామీ తల ఎత్తి చూచాడు కళ్ళనిండా నీళ్ళున్నాయి

"ఒరే ఫ్రెండూ! ఎలా దిగమింగుకో మంటావు ఎలా మర్చిపొమ్మంటావు ఒకటా? రెండా?? మూడు గ్రాముల బంగారం తగలబడే ముందుగా నా భార్య శరీరం మీద ఉండి పోయింది ఆ రోజు నించి వెతుకు తున్నాను అయినా దొరక లేదు అని పెద్దగా ఏడవటం ప్రారంభించాడట!

ఓదార్చాలని వచ్చినో ఆసామి ఒళ్ళు మండి తిరిగి వెళ్ళిపోయాడు ఈ కథ విని చప్పట్లు చరుస్తూ కేరింతలు కొట్టింది సుషుమ్న

చాల రోజుల తరువాత చిరునవ్వు నవ్వాడు రాహుల్! తన్వి పెద్దగా నవ్వి తల దింపుకుని ఊలు స్వెట్టర్ అల్లుకోవటంలో మునిగి పోయింది

"ఇలాగే నువ్వు నవ్వుతూ కన్పించాలి బాయ్! అదే నా కోరిక! అందుకే కాస్సేపలా తిరిగి వద్దాం రమ్మంటున్నాను' అన్నాడు చెన్ను

"వెళ్ళిరండి బావగారూ! రిలాక్స్ అయిన కంఠస్వరంతో అంది తన్వి! వెళ్ళేందుకు బయలుదేరాడు రాహుల్!

"పప్పా! నేను కూడా మీతో పాటుగా వస్తాను

"నో డార్లింగ్! నేను వెంటనే వచ్చేస్తా కదా!'

"అదేంకాదు నేను కూడ మీతో రావాలి మంకుపట్టు పట్టింది లేచి వచ్చి ఆమెను చేతుల్లోకి తీసుకుంది తన్వి

'ఒద్దమ్మా! అలా అడగ కూడదు నాన్నగారు ఎలా చెప్తే అలా వినాలి అంది

"స్వీటీ! నీకు టాయ్ మిక్కీ మౌస్ తీసుకు వస్తాను రిమోట్ కంట్రోలర్‌తో చాల బాగా డాన్స్ చేస్తుంది' ఊరించాడు రాహుల్

"థాంక్యూ పా! అలాగే తీసుకు రండి మనసు మార్చుకుని ఉండి పోయింది సుషుమ్న

తల వొంచుకుని మిత్రుని వెంట నడిచాడు

జరిగిం దేమిటో తెలుసుకోవాలని మనసు తహతహ లాడుతోంది

"యాక్సిడెంట్ రామనాధ్ చౌరస్తాలో జరిగింది ఆ కొద్ది సేపటిలో లకడీకాపూల్ వరకూ ఎలా వెళ్ళ గలిగింది? మిత్రుణ్ని అడిగాడు

"అవన్నీ అనవసరమయిన ఆలోచనలు బాయ్! బేబి ప్రమాదం నించి బయటపడింది అంతే చాలు! ఇంక అలాంటి ఆలోచనల్ని తుడిచి పెట్టు అంటూ సలహా యిచ్చాడు చెన్నకేశవుడు

"నువ్వు పొద్దాకులూ నా దగ్గరే ఉంటున్నావు పాన్‌షాప్‌లో వ్యాపారం ఎవరు చూచుకుంటారు అని అడిగాడు రాహుల్!

"నాకు ఓ సాలాగా డున్నాడు వాడు చూచుకుంటాడు నా బామ్మర్ది'

"పెళ్ళి కాలేదన్నావు కదా?

"పెళ్ళి కానంత మాత్రాన , బావమరిది ఉండకూడదా బాయ్! నీకు తెలి గా ప్రపంచం తెలియదు నేను ప్రజాసేవలో అంటే ఎలక్షన్ కాంపెయిన్‌లో ఉన్నప్పుడు చెప్పుకోవటానికి అవసరం

ప్రజాసేవ కోసమే కుటుంబాన్ని పరిత్యజించాను దటాల్'

"పిచ్చి పిచ్చి వేషాలు బాగా నేర్చుకున్నావన్నమాట? ఈ మాటలకు చెన్నకేశవుడు పెద్దగానవ్వాడు



సునీల్‌దత్‌కు సమైక్యత అవార్డు

సమైక్యతను ప్రబోధించే దృష్టితో యిటీవల పంజాబ్ వరకు 'పాదయాత్ర' జరిపిన ప్రముఖ నటుడు, పార్లమెంటు సభ్యుడు సునీల్‌దత్‌కు 'జాతీయ సమైక్యత అవార్డు' లభించింది.

బొంబాయిలోని ప్రియదర్శిని అకాడమీ వారు ఈ అవార్డును ఆయనకు అందజేస్తున్నారట. మూడేళ్లకోసారి ప్రముఖ వ్యక్తులకు గాని, సంస్థలకు గాని యిచ్చే ఈ అవార్డు యీ సారి సునీల్‌దత్‌ను వరించింది. లక్ష రూపాయల నగదు ఈ అవార్డు క్రింద సునీల్‌దత్‌కు ప్రదానం చేయబడుతుంది.



పాదయాత్ర పుణ్యం వూరికే పోతుందా మరి!

"మంచికోసం నిలబడి మన సంపత్తు మాష్టారిలా అయిపొమ్మంటావా?" అన్నాడు

"ఏం చెన్నూ!? మాష్టారి కేమయింది?"

"వెళ్ళి చూద్దాం పద! నీకే తెలుస్తుంది" మరో వైపుకు దారి తీశాడు ఇద్దరూ చాల దూరం నడిచి ఓ లేక్ చేరుకున్నారు రాహుల్‌కి కిలో మీటర్ల పర్యంతం ఆగకుండా పరుగులు తియ్యటం, పి టి ఎక్సర్‌సైజ్‌లు చెయ్యటం బాగా అలవాటే! శరీరం చాల దృఢంగా ఉంది

గుండె నిముషానికి డెబ్బయి రెండుసార్లే కొట్టుకొంటోంది యాక్యురేట్! కాని నగరం మధ్యలో కార్లు బస్సుల రొదల మధ్య నడవడం విసుగనిపించింది

"ఇంకా ఎంతదూరం నడవాలి? అని అడిగాడు

"మరో రెండు మలుపులు తిరిగితే మన సంపత్ మాష్టారియిల్లే అంటూ మరో మూడు కిలో మీటర్ల దూరం నడిపించాడు చెన్ను

సంపత్తు మాష్టారు యీజీ చెయిర్‌లో కూర్చొని ఉన్నారు అప్పటికన్నా కళ్ళద్దాలు యిప్పుడు చాల లావుగా అయినాయి

"నమస్తే మాష్టారూ!

"సుఖీభవ! ఎవరు బాబూ నువ్వు గుర్తించలేక పోయాను. క్షమించు"

"రాహుల్ అని నేను ఎప్పుడూ చెప్తూ ఉంటాను కాదా! వాడేవీడు! ఎయిర్‌ఫోర్స్‌లో పైలట్! జీతం ఆరువేలు మాష్టారూ! మిలిటరీ ఉద్యోగం కదా! పైన ఏమీ రావనుకుంటాను" అంటూ లౌకిక పద్ధతిలో పరిచయం చేశాడు చెన్నకేశవుడు. పై సంపాదన లేకపోవటం మీద ఓ చిన్న చూపు!!

"ఓ అలాగా! కూర్చోండి బాబూ! ఇంత కాలమయినా నన్ను మర్చిపోనందుకు ధన్యవాదాలు ఇంతదూరం నడిచి వచ్చారు మీ రుణం ఎలా తీర్చుకోవాలి" విరిగి పోయేందుకు సిద్ధంగా ఉన్న కుర్చీలు చూపించా రాయన

"మాష్టారూ! మీరు ఇలాంటి చోటున ఉంటున్నారేమిటి?"

"ఒక రిటైర్డ్ స్కూల్ మాష్టరు ఈ మహానగరంలో ఇంతకన్నా మంచి చోటున ఉండగల డంటావా బాబూ! అయినా ఇవాళో రేపో దాటిపోతాను నా గురించి నా కెలాంటి దిగులూ లేదు

"మాస్టారూ! మీ అబ్బాయి ఒకరు మాతో పాటుగా చదువుతూ ఉండేవాడు ఇప్పుడేం చేస్తున్నాడు? ఉద్యోగంలో ఉన్నాడా?

' అలా జరిగిఉంటే నా జీవితంలో ఒక్క నిట్టూర్పు కూడ విడిచే అవసరం కలిగేది కాదు బాబూ! దురదృష్టం నన్ను వెన్నాడింది వాడు దాటి పోయాడు నాకు తలకొరివి పెట్టాల్సినవాడు నా చేత ఆ పని చేయించుకున్నాడు వాడు అలా అయిపోగా అమ్మాయి పరిస్థితి ఏమిటో నాకు అర్థం కావటంలే దు కొన్ని జీవితాలకు అర్థమంటూ ఉండదు అలాంటిదే నా జీవితం అంటూ పెద్ద నిట్టూర్పు విడివారు సంపత్ మాష్టారు

రాహుల్ సానుభూతిగా ఆయన వంక చూచాడు

"మాష్టారూ! మీ బాబు ఎలా చనిపోయాడు?"

"సహజ మరణం అయితే దిగులెందుకు బాబూ! వాడొక విచిత్రమయిన స్థితిలో చనిపోయాడు, రెండు సంవత్సరాలకు పూర్వం ఒక ఎయిర్‌లైన్స్ కంపెనీలో ఉద్యోగమంటూ చేరాడు. సంతోషించాను

ఆరు నెలలు సంతోషంగానే గడిచాయి ఒక రోజు ఇంటికి వస్తూ ఓ ఎలక్ట్రానిక్ పరికరం తీసుకు వచ్చాడు. అది విమానాల్లో క్రూ బాక్స్‌లో అమర్చే విలువయిన వస్తువు అని చెప్పాడు

దాన్ని యింట్లో దాచాడు పని చేస్తోంది ఎయిర్‌లైన్స్ కంపెనీలో కదా! అలాంటి పరికరం వాడి చేతుల్లోకి రావటం విడ్డూరంగా అనిపించ లేదు. అయినా అంత ఖరీదయిన పరికరాలు ఇంటికి తీసుకు రావద్దని చెప్పాను. ముందుగానే హెచ్చరించాను.

అది ఊరికే తీసుకురాలేదని, దాని వెనుక చాల పెద్ద కథ ఉందని చెప్పాడు. వివరాలు చెప్పలేదు 'ఆ రాత్రి ఈ యింటిమీద దాడి జరిగింది ఈ బడుగు ఉపాధ్యాయుడు యింటిమీద చాల పకడ్బందీగా చాలా భయంకరమయిన దాడి జరిగింది.

అబ్బాయిని చంపేసి ఆ పరికరాన్ని తీసుకుపోయారు బాబూ! పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా మిస్సైల్స్, షాట్‌గన్‌లతో దాడి చేశారు హాండ్‌త్రో మిస్సయిల్ ఆ ప్రాంతాన్ని ధ్వంసం చేసింది ఈ మూలకు వచ్చి తల దాచుకున్నాను ఆ వస్తువు మా జీవితాల్ని మార్చేసింది!' పోయింది పోగా ఇప్పుడు మరో క్రొత్త దిగులు పట్టుకుంది" ఆయాసంతో రొప్పుతూ ఆగిపోయా రాయన.

"అవును రాహుల్! మాస్టారి కూతురు పీయూష! అన్నగారి మరణంతో బాగా కృంగిపోయిందట ఇల్లు జరగాలి కదా! ఏదో ఉద్యోగం చేస్తోంది వారాల తరబడి ఇంటికి రాదట!

వచ్చినప్పుడు మాస్టారికి డబ్బిచ్చి మళ్ళా వెళ్ళిపోతుందట! అంతెందుకు సంవత్సరమించి నేను పదిసార్లు మాస్టారిని చూచేందుకు వచ్చాను ఒక్కసారి కూడా కన్పించలేదు

వివరాలు తెలుసుకుందామంటే ఇంట్లో ఫోటోగ్రాఫ్ అయినా లేకుండా జాగ్రత్తపడింది ఎప్పుడో చిన్నప్పుడు చూచాను ఇప్పుడు కన్పించినా గుర్తుపట్టలేను కదా!" అంటూ పరిస్థితిని వివరించి విచారాన్ని వెలిబుచ్చాడు చెన్నుడు

"ఓ ఐసీ!" అంటూ ఆలోచనల్లో మునిగిపోయాడు రాహుల్

"బాబూ! మీరు అభిమానంతో వచ్చి కన్పించారు మీరు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను సంపత్ మాస్టారు ఆశీర్వదించారు

"మాస్టారూ! మీ అబ్బాయిని తీసుకురాలేం కాని అవసరమయితే డబ్బు సాయం చేయగలను. మీరు ఉండాలనుకుంటే మా యింటిలో ఉండవచ్చు. విజయనగర్ కాలనీలో శంకరకృప కాంప్లెక్స్‌లో అయిదో నంబర్ బ్లాక్‌లో ఉంటున్నాను" అన్నాడు రాహుల్!

"అలాంటివేమీ వద్దు బాబూ! అభిమానం చాలు" అంటూ చేతులు ముకుళించి వీడ్కోలు చెప్పారు మాస్టారు.

తిరిగి మిత్రులిద్దరూ నడక సాగించారు.

"రాహుల్! మాస్టారి అమ్మాయి పీయూష చేసే ఉద్యోగం ఏమయి వుంటుందంటావు?"

అనుమానంగా అడిగాడు చెన్ను

"అది ఊహించటం ఎలా సాధ్యమనుకుంటున్నావు?"

"డబ్బు బాగా సంపాదిస్తోంది వృద్ధుడయిన తండ్రిని చూచేందుకు అయినా రాదు చెడిపోయిందంటావా?"

"కాదని ఖచ్చితంగా ఖండించలేను కాని నువ్విలాంటి పనికిమాలిన ఊహలు వేయటం మాత్రం తప్పంటాను"

"అయితే మాట్లాడనులే! మనసులో మెదిలిన ఊహ చెప్పాను అంతే"

"అనుమానం వచ్చిన చోట మనిషి మనసు ముందు చెడుని ఊహించటం అసహజమేమీ కాదు చెన్నూ! కాని మన మాస్టారు దేవుడులా విద్యార్థుల్ని ప్రేమించే మంచివారు

వారికి అలాంటి అపవాదు రాకూడదనే కోరుకుందాం"

"అలాగే కోరుకుందాం కాని ఆటో వస్తోంది ఆపనా?"

"ఏం? అప్పుడే కాళ్ళు నొప్పి పెడుతున్నాయా?"

"మిలిటరీవాడితో వైరం మిడతలతో సావాసం పనికిరావు నీ యిష్టం నడుస్తాలే!" అంటూ బలవంతంగా అడుగులు ముందుకు వేస్తున్నాడు

రాహుల్ నవ్వి ఆటోని పిలిచాడు ఎక్కి కూర్చున్నారు

ఓ గమ్యం లేకుండా బయలుదేరిన ప్రయాణీకులు చెన్నకేశవుడు అలుపు సొలుపు లేకుండా కబుర్లు చెప్తున్నాడు కాని రాహుల్ తన ఆలోచనల్లో మునిగిపోయి వున్నాడు

"ఆ వస్తువు మా జీవితాల్ని మార్చేసింది బాబూ!" అంటున్న సంపత్ మాస్టారి మాటలే అతనికి పదే పదే జ్ఞాపకం వస్తున్నాయి తక్షణమే యింటికి వెళ్ళిపోవాలని అనిపించింది ఆటో డ్రయివర్‌కు చెప్పాడు

"సాయంత్రం కలుస్తాను బాయ్" అంటూ తన పాన్‌షాపు దగ్గర దిగిపోయాడు చెన్నుడు రాహుల్ మనసు మీద ఆలోచనల దాడి జరుగుతోంది క్రూబాక్స్‌లో ఉండే ఆ ఎలక్ట్రానిక్ కంట్రోలర్స్ నగరంలోకి ఎలా వొస్తున్నాయి దానివల్లనే సంపత్ మాస్టారి అబ్బాయి చనిపోయాడన్న ఆలోచన అతని గుండెను తుపానులా తాకుతోంది

"సుషుమ్నకి కూడ అలాంటిదే దొరికింది అంటే సుషుమ్న కూడ!?" ఆ తరువాత ఆలోచించలేకపోయాడు జరిగిన యాక్సిడెంట్‌కి ఈ ఎలక్ట్రానిక్ క్రూ కంట్రోలర్ దొరకటానికి ఏమయినా సంబంధం ఉందా?

ఈ ఆలోచన రాగానే అతని మెదడు నరాలు జివ్వుమని బరువెక్కాయి టెన్షన్ భరించరానిదిగా అయింది

"డ్రయివర్ పోలీసు కంట్రోల్ రూంకి పోనీ!" అన్నాడు ఆటో మలుపు తిరిగింది

అంత దూరంలోనే దిగిపోయి ఆటోని పంపేశాడు

కంట్రోల్ రూం ముందు వాతావరణం చాల గంభీరంగా ఉంది లోపల సుపీరియర్ ఆఫీసర్స్ ఉన్నారనే సంగతి బయటే తెలుస్తోంది పోలీసు జీప్‌లు, వ్యాన్‌లు నిలిపి వున్నాయి మఫ్టీలో ఉన్న ఆఫీసర్స్ కొందరు పందిరిలా అల్లుకున్న కాగితం పూలకొమ్మల క్రింద నిలబడి తగ్గుస్వరంతో మాట్లాడుకుంటున్నారు

రాహుల్ దూరంగా ఆటో నిలిపేసి దిగిపోవటం కొందరు గమనించారు ఏదో వ్యవహారం ఉందని వారు ముందుగానే ఊహించారు అతని వంక ఆసక్తిగా చూస్తున్నారు మరికొందరు గమనించని వాళ్ళలా గమనిస్తున్నారు

గార్డు ప్రక్కన మఫ్టీలో ఉన్న ఆఫీసర్ దగ్గరగా పోయాడు

"లోపల ఎవరున్నారు?" అని అడిగాడు క్రొత్తగా అస్పష్టంగాఉన్న ఆ ప్రశ్న విని తేలికభా చూచాడు ఆ ఉద్యోగి!

"ఎవరు కావాలో చెప్పు" అన్నాడు పోలీసు కరుకుతనంతో!

"ఒక కేసు వివరాలు తెలుసుకోవాలని వచ్చాను"

విచిత్ర హాస్య పోటీ

ఫలితాలు

"అంత పొడుగు వున్నా
బకెట్‌లో పాలుసున్నా!"
– జి ఎస్. ఎన్. మూర్తి (పెదపాడు)

"పొడుగుచూడ అట్టహాసం
పితికిచూడ పరిహాసం!"
– వి. శ్రీనివాస్ (జగిత్యాల)

"నిండాలంటే, పిండాలి మరి!"
– ఎమ్. వేణుగోపాల్ రెడ్డి (కొంకుదురు)

"పొడిగేదె పొదుగునుండి వచ్చే
గరిటెడు పాలకోసం
ఎదురు చూస్తుంటాయి
పాలవాడి చేతిలోని బక్కెడు
నీళ్ళు"
– కోపూరి రవికుమార్ (తెనాలి)

"పాలు జాలువారేనా?
పాత్ర నిండి పొర్లేనా?"
– నేతి లక్ష్మీప్రసాద్ (మద్రాసు)

శత్రు సంహారం

"ఎవరినడిగి తెలుసుకోవాలని వచ్చావో చెప్పవయ్యా!" కాస్తంత విసురు

"ఆ సంగతి నాకు తెలియదు ఎవరు చెప్తారో అడిగి చూస్తాను"

"అలాగేం కుదర్దు! లోపల దొరగారున్నారు నీ యిష్టం వచ్చినట్టు రాకపోకలు సాగించటానికి ఇది మున్సిపాల్టీకాదు పోనీ ఏ కేసు తాలూకు వివరాలు కావాలో అదయినా చెప్పగలవా?"

"చెప్పగలను కాని నాకు మీరెవరో తెలియదు గదా!" అన్నాడు రాహుల్!

ఫరవాలేదు పలుకు బాగానే ఉంది అన్నట్టుగా చూచాడు ఉద్యోగి

"పోనీ నిన్ను లోపలికి పంపాలంటే నువ్వెవరో అదయినా తెలియాలి కదా! తీరా పోయాక లోపలికి తోసేస్తారనుకో ఏం చేస్తావు?" అన్నాడు రాహుల్ చిరునవ్వు నవ్వాడు

"ఐయామ్ రాహుల్! ఫ్లయిట్ లెఫ్టినెంట్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్" అంటూ ఐడెంటిటీ తీసి చూపించాడు

ఆ మాట వింటూ తాను పొరపడి రవంత దురుసుగా ప్రవర్తించినట్టు భావించాడు ఆ ఉద్యోగి స్టిఫ్‌గా అయాడు అటెంషన్‌లో!

"ఇంకా వివరాలు కావాలంటే చెప్తాను మా ఫాదర్ మహేష్ చంద్ర అవార్డెడ్ విత్ మహావీరచక్ర ఇన్ సిక్స్టీ టూ" అన్నాడు

మహావీరచక్ర అనే పేరు వింటూనే చుట్టూ వున్నవారంతా స్టిఫ్‌గా అయిపోయి ఒకేసారి సెల్యూట్ కొట్టారు

హడావుడిగా ఒక ఆఫీసర్ లోనికి పరుగెత్తాడు

ఎ ఎస్ పి కారంత్‌కి వార్త అందించాడు మహావీరచక్ర పేరు వింటూనే కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు కారంత్! స్క్రీన్ అవతల నించి ఆ మాటలు విన్న ఎస్ పి కూడ హడావుడిగా లేచి వచ్చాడు ఎంతో గౌరవంగా రాహుల్‌ని లోపలకు తీసుకుపోయారు

రూలు ప్రకారం మహావీరచక్ర అవార్డు అందుకున్నవారు అతి చిన్న ఉద్యోగి అయినా డిపార్టుమెంటు ఉన్నతోన్నతమయిన అధికారి కూడ ముందుగా తనే సెల్యూట్ యివ్వటం సంప్రదాయం

హవల్దార్‌కి ఆ అవార్డు వస్తే జనరల్ అయినా కమీషనర్ అయినా అతనికి సెల్యూట్ కొట్టాలి! ఇది చాల యిబ్బందికరమయిన పరిస్థితి! కాని బ్రతికి వున్నవారిలో అలాంటి ఉన్నతమయిన అవార్డు పొందినవారు అతి తక్కువగా ఉంటారు ఇంకా చిన్న ఉద్యోగంలో ఉంటూ అవార్డు పొందినవారు ఇంకా తక్కువగా ఉంటారు

కాని రాహుల్ పరిస్థితి వేరు తండ్రికి ఆర్మిలరీ ప్రెసిటియర్‌గా ఆ అవార్డు వచ్చింది అతను సివిల్‌లో ఉంటే దాని గౌరవం కొడుకు పొందగలిగిన అవకాశాలుండవు

కాని తను కూడ మిలిటరీ త్రివిద విభాగాల్లో ఒకటి అయిన ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేస్తున్నాడు ఫ్లయిట్ లెఫ్టినెంట్‌గా! అందువల్ల తండ్రికి వచ్చిన గౌరవంలో వారసత్వం అతనికీ ఉంటుంది మిలటరీ ఆఫీసర్‌గా!

ఎస్ పి ముందుకు వచ్చి కరచాలనం చేశాడు ప్రక్కనున్న ఎ ఎస్ పి కారంత్ అతనికి కుర్చీ చూపించాడు మర్యాదలు గొప్పగా చేశారు ఎస్ పి దూరంగా మరో కుర్చీలో కూర్చున్నాడు కాని ఎ ఎస్ పి, కారంత్ అతని ఎదుట నిలబడి మాట్లాడుతున్నాడు రాహుల్‌కి ఈ పరిస్థితి కాస్తంత ఇబ్బందికరంగానే అనిపించింది

"మా డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు మీకెలాంటి సేవలు చేయాలో వివరించండి" ఎంతో గౌరవపురస్సరంగా అడిగాడు ఎస్ పి

"ఈ మద్య ఓ యాక్సిడెంట్ జరిగింది ఆ వివరాలు తెలుసుకుందుకు వచ్చాను"

"యాక్సిడెంట్స్ రోజూ జరుగుతుంటాయి సర్! మీరు వివరాలు చెప్తే సమాచారం అందిస్తారు మావాళ్ళు"

రాహుల్ వివరాలు చెప్పాడు ఎస్ పి, ఎ ఎస్ పి ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు వారి కళ్ళు మాట్లాడుకున్నాయి

ఆ కేసు తాలూకు ఫైల్స్ తీసుకు రావలసిందిగా వెంటనే ఆర్డర్ వేశాడు ఎస్ పి దొరగారు ఒకసి ఐ పరుగుతీశాడు రికార్డు రూమ్ వైపుగా! మిగిలినవారు ఆసక్తిగా చూస్తున్నారు

"ఆ కేసులో ఇద్దరు చనిపోయారని జ్ఞాపకం ఒకామె పేరు తనూజ రెండో వ్యక్తి వృద్ధురాలు మొదటి విక్టిమ్‌కి అత్తగారు వారితో మికేమయినా సంబందాలు ఉన్నాయా" ఎస్ పి అడిగాడు

"సంబంధాలేమిటి సర్? తనూజ నా భార్య! ఆ వృద్ధురాలు నా తల్లి"

"అంటే మహావీరచక్ర మహేష్‌చంద్రకి అర్ధాంగి! వాట్ ట్రాజడీ!" అంటూ తన విచారాన్ని తెలియజేశాడు ఎ ఎస్ పి

"అవును అది సాధారణంగా డ్రయివర్ పొరపాటు వల్లనో, తప్పించుకోలేని మరో కారణం వల్లనో జరిగిన యాక్సిడెంట్ అనుకున్నాను అందరూ అలాగే అనుకున్నారు ఒక్కొక్కప్పుడు పదుగురు అభిప్రాయం కూడ తప్పు కావచ్చు అది యాక్సిడెంట్ కాదని హత్యలు కావచ్చునని నాకు అనుమానం వస్తోంది అదిప్పుడు నేను తెలుసుకోవాలి" పట్టుదలగా అన్నాడు రాహుల్

(ఇంకా ఉంది)



ధర్మపథం

శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు వారి యిహలోకయాత్ర చాలించే ముందు రాసిన రెండు ధర్మపథం వ్యాసాలను-వారి కుమారుడు శ్రీ బి. సీతారామమూర్తి పంపించారు. వాటిని పాఠకులకు ఈవారం, పై వారం అందిస్తున్నాం-చివరిగా శ్రీ బులుసు వారు "ఆది శంకరుల" మాతృభక్తి మీద వ్యాసం రాశారని దీన్ని బట్టి అనుకోవాలి-సం.

స్వభావ పరీక్ష



సాధారణంగా జనులు తమ సంగతినే చూచుకుంటారు. ఇతర విషయాలను పట్టించుకోరు. "మనకెందుకులే" అనే అనుకుంటారు గాని సర్వజన సామాన్యమైన మంచిపనికి యత్నించరు. తన ప్రజల తత్వాన్ని పరీక్షించదలచి, ఒక రాజు తన మంత్రితో ఆలోచించి నలుగురూ వచ్చే మార్గం మధ్య ఒక బండరాతిని నిలిపాడు. దాని క్రింద ధనం నింపిన ఒక సంచిని ఉంచి, "ఈ బండరాతిని తొలగించిన వానిదే ఈ సొమ్ము" అని వ్రాసి ఒక చీటిని కూడా ఉంచాడు.

ఆ దారిని పోయే వారు, వచ్చే వారూ, ఆ బండ ప్రక్క నుంచే ప్రయాణం చేసేవారు. కాని, ఒక్కరికీ, ఆ బండరాతిని తొలగించి అందరికీ సౌకర్యం కలుగజేయాలనే సంకల్పం కలగలేదు. ఆ మార్గంపై పోయే బండ్లు కూడా దాని ప్రక్క నుంచే పోతూ, వస్తూ ఉండేవి. ఈ విధంగా ఆ బండకు రెండు ప్రక్కలా రెండు కొత్త దారులు ఏర్పడ్డాయి.

నెల రోజులు గడచినా, ఆ బండరాయికి చలనంకలగలేదు. ప్రయాణాలు కొనసాగుతూనే ఉండినవి.

ఒకనాడు రాజు కాలినడకను మంత్రితో కూడా అక్కడికి ప్రయాణమైనాడు. ఈ సంగతి తెలిసి చాలామంది ఆయన వెంట మర్యాద చూపుతూ వెళ్లారు. రాజు త్వరగా బండ దగ్గరకువెళ్లి మంత్రి సహాయంతో దానిని ఎత్తి దొర్లించి బాట ప్రక్కకు త్రోసివేశాడు. దానిక్రింద ధనంతో కూడిన సంచీని చూచి జనులు ఆశ్చర్యపడ్డారు. రాజు దానిని ఎత్తి వారికి చూపుతూ "దారిలో అడ్డంగా బండరాయి వుంటే - దానిని ప్రక్కకు త్రోసివేసి, రాకపోకలకు ఏర్పడిన ఆటంకాన్ని తొలగించాలని ఎవ్వరికీ తోచలేదు. "నాకేంపట్టింది ?" అని అందరూ దానిప్రక్క నుంచే రాకపోకలు జరుపుతున్నారు. "ఈ బండను ఎత్తి దారిని సరిచేసినవారికి ఈ ధనం చెందుతుంది" అని యిందులోని చీటిపై వ్రాయబడింది. దీనిని నేనే ఎత్తినందున ఈ సొమ్ము నాకే చెందుతుంది" అని అన్నాడు. జనం అంతా తమ నిర్లక్ష్య భావానికి తలవంచుకొన్నారు. రాజు వెంటనే ఆ సంచీ తీసుకుని వెళ్లిపోయాడు. మానవుల్లో ఇలాంటి సంకుచిత భావం లేనప్పుడే వారికీ, ఇతరులకీ మేలు కలుగుతుంది. ●

కథల వర్క్‌షాప్-2

మేము అనుకోకుండా ఈ "శీర్షిక" యధాలాపంగా ఇవ్వలేదు - బాగా ఆలోచించి - ఈడు మీరిన వనితలవైపు మన సాంప్రదాయ సమాజం దృష్టిని మళ్లించాలని - ఈ టాపిక్ మీద వర్ధమాన రచయితల ఊహాగానాలెట్లా వుంటాయో చూడాలని - ఆ శీర్షిక యిచ్చాము... అయితే ఇంచుమించు పాల్గొన్న అందరూ - ఇద్దరు ముగ్గురు తప్ప - ఒకేమాదిరి కథావస్తువును తీసుకోవట ఆశ్చర్యంగా వుంది.

చదువుకున్న అమ్మాయి... పైగా ఉద్యోగం చేస్తున్న అమ్మాయినే కథానాయికగా చేసి ఎక్కువమంది కథలల్లారు. అనుకోకుండ చాలామంది "జాలి" - లేదా "మెల్లోడ్రామా" గల కథలనే రచించారు.

"పెద్దమ్మాయి ఉద్యోగం మానేస్తే ఇల్లు గడవదు - చిన్నపిల్ల పెళ్లి కాదు" అనుకొంటారట తల్లిదండ్రులు! క్రూరంగా ఉద్యోగ చేస్తున్న అమ్మాయి మధురోహలను, ప్రణయ వాంఛలను - ఆమె తల్లిదండ్రులే పీక నులిమివేసి పారేస్తున్న కథలు కొన్ని - ప్రే చెయ్యలేక... కూతుర్ని తన మానాన ప్రేమలో పడనివ్వని తల్లిదండ్రుల మనస్తత్వం మరికొందరి కథల్లో చిన్న పిసరు రూపుకట్టుకుంది!

అయితే శీర్షిక ఇలా ముందే ఇవ్వటంలో గల ఇబ్బంది ఒకటే వుంది. "దృక్కోణం", "కథతత్వం" పరిమితమైపోవచ్చును.
కథలు రాయటం అభ్యాసం చేస్తున్నప్పుడు ఇది మంచిదే - ఏకోన్ముఖ రీతిలో కథాగమనం సాధ్యమవుతుంది!
అందరూ ఒకేమాదిరి "థీమ్" తీసుకున్నందువల్ల ఎంపిక బహు శ్రమతో కూడుకున్నదై పోయింది.

వర్క్‌షాప్ - 2కి మేము ఇచ్చిన శీర్షిక "అనగా అనగా వో అమ్మాయి - ఆమెకి 30 ఏళ్లు" కోసం - మొదటి కథగ విశాఖపట్నం నుంచి శ్రీ ఏ. ఎస్. నారాయణరావు పంపిన కథానికని తీసుకున్నాము. వారి శీర్షిక "ఇది కథ కాదు".

- కథ చివర కొస మెరుపు కోసం ఈ రచయిత ప్రయత్నం చేశారు.
- కథాగమనంలో ఉత్కంఠ కోసం కూడా శ్రీ రావు ప్రయత్నం చేశారు.
- సంభాషణలుండటం నాటకీయతకు అవసరమన్న సంగతి కూడా వర్ధమాన రచయితలు గుర్తుపెట్టుకోవాలి!

ఇక రెండో కథ

కాకినాడ నుంచి శ్రీమతి "ఎన్. ప్రసన్నలక్ష్మి ఏడిద" గారు పంపిన అదృష్టజాతకురాలు - దీన్ని ఎంపిక చేయడంలో గల ముఖ్య కారణాలు, ఇది చదవగానే మీరు గ్రహిస్తారు - ఇదొక సంస్కరణాభిలాష గల మధురోహ ! అదీ ఒక స్త్రీ కలం నుంచి వచ్చింది. ఇలా జరగదు కాని జరిగితే కొందరికైనా బాగుండుననిపిస్తుంది. సినిమాలు, నవలలు చూసినా- చదివినా- వాటి ప్రభావం గూడా రచనల మీద తప్పక వుంటుందనటానికి చకాచకా చదివించే ఈ కథ ఒక ఉదాహరణ.

లక్కీడిప్‌లో ఈ క్రింది వారు "6 మాసాల చందా" విజేతలుగా ఎంపికైనారు.

(1) ఆర్. శేషుమాంబ, సికింద్రాబాద్

(2) బి. జె. కృష్ణమూర్తి, అనంతపురం

అయితే ప్రసన్నలక్ష్మిగారి "యితివృత్తం"లో వాస్తవికత లేదు కథ నడిపించటం ఎలాగో తెలుసుకున్న 'ప్రసన్నలక్ష్మి' సమాజాన్ని పరిసరాల్ని యింకా తరచి చూస్తే కథలు రాయగలరు.

ఈసారి ఇన్ని "రొటీన్" (90) కథలు అందటం మాట సరే ! మరో పాయింట్ మీద ఎవ్వరూ ఆలోచించటం లేదనిపిస్తోంది అది ఇది - చదువుకుని ఉద్యోగం చేస్తున్న కొడుకుకీ - అదే విధంగా ఉద్యోగం చేస్తున్న కూతురికీ - ఇంత తేడా ఎందుకు ఉండాలి ? ఈ పిల్ల జీతం తల్లిదండ్రులకిస్తే అది నేరమూ, ఘోరమూ - ఆ పిల్లవాడు జీతమిస్తే అది బాధ్యత అని ఆలోచించేవారి సంఖ్యే ఎక్కువ ఎందుకని? .... థింక్... థింక్...

ఈ పోటీలో పాల్గొన్న అందరికీ అభినందనలు - కొన్ని కథలు వీలు వెంబడి మాము లు చిన్న కథలుగా వెయ్యటానికి ప్రయత్నిస్తాము.

ఎంపికైన కథలలో ఒక కథ ఈ వారం, మరొకటి పైవారం వేస్తున్నామని గమనిక. శెలవ్ !

- సం.

అ నగనగా ఒక అమ్మాయి. ఆ అమ్మాయికి ముప్పయి యేళ్లు.

"నోరుముయ్యరా! ముప్పయి యేళ్ల అమ్మాయి ఏంటిరా? ముప్పయి యేళ్ల యువతి, స్త్రీ, లేక అమ్మ అను." అన్నాడు చంద్రం.

"ఆగండి చంద్రంగారూ! వాడిని చెప్పనియ్యండి. మధ్యలో అడ్డుచెప్పకండి. వాడికి కోపం వస్తుంది." అంటూ చంద్రం చెయ్యి పట్టుకుని ఆపాడు ఆనందరావు.

ఆనందరావు, శివశంకర్ ఇద్దరూ ఒకే ఆఫీసులో పనిచేస్తున్నారు. చంద్రం ఈ మధ్యనే వాళ్లతో కలిసాడు. అప్పుడప్పుడు ఛీర్స్ చెప్పుకోవడం ముగ్గురికి పరిపాటి. ఈరోజు కూడా ఆ కార్యక్రమంలో ఉండగా ఆనందరావు ఏదైనా కథ చెప్పరా అని శివశంకర్ ని అడిగాడు. మందుమీదుండగా శివశంకర్ లోని రచయిత నిద్రలేస్తాడు. అఫ్ కోర్స్ అతనికి ఆ రంగంలో ప్రవేశం లేకపోలేదు.

శివశంకర్ ఒక గుక్క విస్కీ తాగి మళ్లీ కథ ప్రారంభించాడు.

అనగనగా ఒక అమ్మాయి. ఆ అమ్మాయికి ముప్పయియేళ్లు. ఆ అమ్మాయి ఉద్యోగం చేస్తోంది. రిటైరయిన తండ్రి, ఛాందస భావాలు గల తల్లి, తన కంటే ఐదేళ్లు పెద్దవాడై, ఉద్యోగ ప్రయత్నాలే ఉద్యోగంగా తిరిగే అన్నగారు ఉన్నారు.

ఆ రోజు అమ్మాయి ఆఫీసుకు బయలుదేరుతూ టిఫిను బాక్సు, బ్యాగ్, అన్నీ సర్దుకుంటూ వాచీ కోసం వెతుక్కుంది. కానీ రోజూ తను పెట్టేచోట అది కనిపించలేదు. కంగారు పడ్డది.


"అమ్మా! నా వాచీ కనిపించటం లేదు. కాస్త వెతికిపెట్టు." అంది.

"అది ఫాస్ట్‌గా తిరుగుతోంది అన్నావట కదా! బాగుచేయించటానికి మీ అన్నయ్య పట్టుకెళ్లాడమ్మా!" అంటూ చావు కబురు చల్లగా చెప్పింది వాళ్లమ్మ.

అమ్మాయికి అర్థమయింది.

అది మరింక రాదు. అన్నయ్య తన ఖర్చులకి డబ్బుల్లేనప్పుడల్లా ఇలా ఏదో ఒకటి మాయం కావటం తనకి కొత్తేమీ కాదు. ఆఫీసువాళ్లు బోనస్‌గా ఇచ్చిన 'గోల్డ్‌రింగ్' ఇంటర్వ్యూకి వెళ్లడానికి డబ్బుల్లేవని చెప్పి అమ్మేసాడు. తను మాత్రం ఎంతకని తెచ్చిపెట్టగలదు. చెల్లెలి పెళ్లి కేవలం తన కష్టార్జితం పైనచేసింది. తండ్రి పెన్షన్ అంతంతమాత్రం. ఇంచుమించుగా సంసారమంతా తన సంపాదన పైనే నడుస్తోంది.

విశాఖపట్నం నుంచి
ఏ.ఎస్. నారాయణరావు
పంపిన కథ



తన జీతం, జీవితం కుటుంబానికే అంకితమయ్యాయి. ఎంతో సహనంతో అన్ని సర్దుబాటు చేసుకుపోతోంది. కాని, ఆ వాచీ తన బర్త్ డేనాడు తన ఫ్రెండ్ ప్రజంట్ చేసింది దానికి కాళ్లొచ్చాయని తెలిసేసరికి కన్నీళ్లు ఎంత ఆపుకోందామన్నా ఆగలేదు. ఆఫీసుకు టైమౌతోందని గుర్తుకొచ్చి ఏడవటానికి తీరికలేక గబ గబా బయలుదేరింది.

ఆ రోజు ఆఫీసు ఇన్‌స్పెక్షన్. అప్పటికప్పుడు తయారుచెయ్యవలసిన స్టేట్‌మెంట్స్, ఎకౌంట్స్, ఓచర్స్ అంతా హడావుడి. మొత్తమంతా ఫైనలైజ్ అయ్యింది. ప్రశాంతంగా ఇన్‌స్పెక్షన్ పూర్తయింది. అమ్మాయి బాగా అలసిపోయింది. డైరెక్టర్ కారు ఎక్కేసరికి రాత్రి ఎనిమిదయ్యింది. ఆఫీసు స్టాఫ్ హమ్మయ్య అనుకున్నారు. అమ్మాయి లోపల ఆందోళన పడుతోంది. సిటీ బస్సులు దాటిపోయాయి. ఆటోలో వెళ్లడానికి పర్సులో డబ్బుల్లేవు. ఆమె కొలీగ్ కుమార్ దగ్గరగా వచ్చి "ఏమండీ మీరేమీ అనుకోకుంటే నేను మిమ్మల్ని మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను" అన్నాడు. గత్యంతరంలేక తలూపింది అమ్మాయి. దారిలో అతను ఒకటి రెండు సార్లు స్కూటరు ఆపి తల రుద్దుకున్నాడు. "ఏమిటో నండీ! ఈ మధ్య ఎక్కువ శ్రమ పడితే నాకు విపరీతమైన తలనొప్పివస్తోంది." అన్నాడు.

"అయ్యో మీకు చాలా శ్రమ ఇస్తున్నాను. మా ఇంట్లో టాబ్లెట్ వేసుకొని టీ తాగి వెళ్దురుగాని" అంది.

ఇంటి దగ్గర స్కూటరాగింది. అమ్మాయి, అతను వరండాలోకి అడుగుపెట్టేసరికి లోపలనుండి గట్టిగా మాటలు వినబడ్డంతో ఒక్క క్షణం ఆగారు.

"ఔనమ్మా! మీరుదాన్ని సరిగా అదుపులో పెట్టకపోవటంవల్ల, దానిష్టం వచ్చినట్టు తిరుగుతోంది. మొన్న మా ఫ్రెండ్ చెప్పాడు. ఇది ఎవరితోనో బస్ స్టాపులో సిగ్గు విడిచి వికవికలు పకపకలూనట. దీని తిరుగుళ్లకి పగలు చాల్లేదుకాబోలు యిప్పుడు యిలా రాత్రిళ్లు కూడా తిరుగుతోంది." అన్నాడు

కసిగా అన్నయ్య.

"ఏంచేస్తాంరా అది సంపాదించి తెచ్చి ఇంత పైకం పడేస్తోంది. మనం మన కుటుంబ మర్యాద కాపాడుకోవాలి గాని దాన్ని ఏమంటాం?" అంటూ తండ్రి మూలిగాడు.

"అంటే... సంపాదించి పెట్టినంత మాత్రాన దానిష్టం వచ్చినట్లు ఎవరితో పడితే వాళ్లతో షికార్లు తిరుగుతూ, విచ్చలవిడిగా...ఛీ

యువతా! కవితా!!

భారతదేశం !

పేరుకు ఇదొక
డెమోక్రసీ!
దానికి మారుపేరు
హిపోక్రసీ!
మీకు తెలియదేమో ఒక
సీక్రెసీ!
ఇక్కడ రాజ్యంచేసేది
అరిస్టోక్రసీ!!

—నక్కా రాజేంద్రప్రసాద్‌గౌరె

ప్రేమ

రెండు గుండెల
కొండల నడుమ
ఉదయించే రవిబింబం!
నాలుగు కనుల
కొలనులో పయనించే
ప్రేమకు ప్రతిరూపం!!

—పొరంకి హేమ ప్రభాకర్

తల్లి – చెల్లి – చెలి

ఆత్మీయత పంచమంటుంది – చెల్లి
అనురాగం కురిపించమంటుంది – చెలి
అభిమానం చవిచూపమంటుంది– తల్లి!

అంతులేని సిరిసంపదల నిలయం – చెల్లి
అంతులేని కోరికల సంపుటి – చెలి
అంతులేని ప్రేమానురాగాల గని – తల్లి!

ప్రాణాలడ్డమయినా పెడుతుంది ప్రేమను – చెల్లి
ప్రాణాలర్పించయినా పొందుతుంది ప్రేమను చెలి
ప్రాణాలు పోసి పెంచుతుంది ప్రేమను– తల్లి!

ఆఖరికి కూడ ప్రేమను మాత్రమే కోరుతుంది – చెల్లి
ఆఖరికి కూడ తన ప్రేమను ఆస్వాదించాలంటుంది – చెలి
ఆఖరికి కూడ ప్రేమతో ప్రాణాలర్పిస్తుంది – తల్లి!

—బాణాల రమేష్‌బాబు

అసహ్యం వేస్తోంది. రానియ్...చెప్తాను."

గద్దించాడు అన్నయ్య.

"పెదపకాలం పెదప బుద్ధులూనూ... మా రోజుల్లో కనీవినీ ఎరుగం" అంది తల్లి. అయితే వాళ్ల రోజుల్లో ఉద్యోగాలు లేవుగా!

అమ్మాయి లోపలకెళ్లింది. "విన్నానమ్మా ! నా మీద మీ అందరికీ ఉన్న వాత్సల్యం, ప్రేమ చూసి కడుపు నిండిపోయింది. ఇంత రాత్రయ్యింది. అయ్యో! దీనికి ఏమయ్యిందో ? ఎక్కడుందో? ఎందుకు రాలేదో ? అని మీలో ఏ ఒక్కరైనా ఆలోచించారా?" ఇంతకాలం వరకూ నేను మీకోసం ఆలోచిస్తూ వర్తమానంలోనే కొట్టుకున్నాను. భవిష్యత్తు అనేది నా చూపులకు, చేతలకు తెలియదు. అందుకే దాన్ని చూడలేదు. అందుకోలేదు. ఇప్పుడు నాకు నా భవిష్యత్తు అంటే ఏమిటో కనిపించింది. అది అందుకోటానికి ఎంతో కాలం పట్టదు, అంటూ ఒక నిర్ణయానికి వచ్చిన దానిలా తన గదిలోనికి వెళ్లింది... అని చెప్పి దీర్ఘంగా నిట్టూర్చాడు శివశంకర్.

"ఆ తరువాత ఏమయ్యిందో చెప్పు" ఆతృతగా అడిగాడు ఆనందరావు.

చంద్రం ఇబ్బందిగా మొహం పెట్టి వెళ్తానంటూ కుర్చీలోంచి లేచాడు.

"కూర్చోండి చంద్రంగారూ! కథ క్లైమాక్స్ వినకుండా వెళ్తానంటారేంటి" అంటూ కుర్చీలో కూర్చోబెట్టాడు ఆనందరావు.


"పద్మా!" పిలిచాడు శివశంకర కుమార్. ఒక యువతి అతని కుర్చీ పక్కగా వచ్చి నిల్చుంది. చంద్రం, ఆనందరావు ఇద్దరూ ఆశ్చర్యంగా ఆమె వైపు చూసారు.

"ఈమె మన కథలోని ముప్ఫయియేళ్ల అమ్మాయి. ప్రస్తుతం నా భార్య. నిన్ననే రిజిస్టర్ మారేజి చేసుకున్నాం. ఆనంద్ ! ఈమె అన్నయ్యే నా పక్కన కూర్చొన్న చంద్రం. ఈ చంద్రం నాకు ఒకప్పటి మిత్రుడు. నేను ఇన్‌స్పెక్షన్ రోజు పద్మని ఇంటి దగ్గర దింపినప్పుడు కిటికీ కర్టెన్‌లోంచి ఇతన్ని చూసాను. వెనక్కి వచ్చేశాను. మర్నాటినుంచి మనతో కలిసి తిరిగేటట్టుచేశాను" అని ఒక్క క్షణం ఆగి చంద్రం వైపు తిరిగాడు.

కాబట్టి చంద్రం ! బాధ్యత మరచిన నీలాంటి అన్నలున్నంతకాలం అమ్మలు కావలసిన యువతులు కూడా ముప్ఫయి యేళ్ల అమ్మాయిలుగానే ఉంటారు- అని ముగించాడు శివశంకర కుమార్.

జ్ఞానోదయం పొందినవాడిలా చంద్రం లేచి ఇంటి ముఖం పట్టాడు. ●

స్వాస్ మింట్స్



Amrutanjan Limited

ప్రశ్నావళి
కె. రామలక్ష్మి

ఎస్ మహమ్మద్ రఫీ, కాశీబుగ్గ

★ కె రా గారూ మీరు ప్రతి వారం పారకులకు జవాబులు ఎందు కివ్వటం లేదు? మీరు ఇవ్వడం లేదా? ఎడిటరుగారు ప్రచురించడం లేదా?

● నేనే బద్ధకిస్తున్నాను

★ వరకట్నాని కసలు అంతం లేదా? ఎవరు ముందుకొస్తే నశిస్తుందిది?

● అబ్బాయిలు! కాస్త పౌరుషం తెచ్చుకుంటే- ఇది రూపు మాసి పోతుంది భార్యని జీవిత భాగస్వామిగా ఆహ్వానిస్తారా? కేపిటల్ ఇన్‌వెస్ట్‌మెంటు అందించే- జీవిగా ఆహ్వానిస్తారా- ఆలోచించుకోవాలి

★ ఇంటికి దీపం ఇల్లాలు మరి పిల్లలు? తండ్రి?

● ఆ వెలుగులో చక్కపెట్టుకునే సుఖ జీవులు

టి. రఘురామయ్య, ప్రొద్దుటూరు

★ శ్రీరాముడు గొప్పవాడా? రావణాసురుడు గొప్పవాడా?

● ఏం సార్? తేల్చి చెప్పి తీరాలా? కేవలం రెండు పాత్రలుగా వారిని చూడకూడదా?

యు కె. నరసప్ప, కల్లుబాయి

★ చెడ్డవారిని, చెడును భరించినంత ఎక్కువ కాలం- మంచివారిని, మంచిని భరించలేడా భగవంతుడు. వారంటే అంత భయమా?

● భయం కాదు- మారడానికి కాస్త ఎక్కువ వ్యవధి యిచ్చి చూస్తాడనుకో కూడదా?

తలారి బలరాం, మచిలీపట్నం

★ భర్తపోయిన స్త్రీని గంగా భగీరథీ సమానురాలంటూ పవిత్రంగా చూస్తారు కాని ఎదురైతే అశుభంగా చులకనగా చూస్తారెందుకు?

● మీరింకా ఏ కాలంలో వున్నారు? నాకు జ్ఞానం తెలిశాక- యీమె వితంతువు- ఎదురు పడకూడదన్న మాట వినలేదు! పొద్దుటే లేస్తూనే పెళ్ళాం ముఖం చూసి బాధపడిపోయే పిరికి వాళ్ళు తప్ప యిలాంటి వెవరూ- పట్టించుకోరు

వి. కె రావు, కాకినాడ

★ మనుషుల స్థాయి గుర్తించి- ప్రవర్తించే వారిని ఏమనాలి?

● అమాయకులనండి మనుషుల్లో చిన్నా- పెద్దా తేడా లుండవు- మంచీ చెడూ గాని అలాగే- ఏ పనీ చిన్నదీ కాదు ప్రతి మనిషికి లాగే ప్రతి పనికీ- దానికి తగ్గ విలువ దానికి వుంటుంది

జి. అశోక్ వెంకటి, మెట్‌పల్లి

★ సమాజాన్ని మార్చాలంటే?

● ప్రతి మనిషీ దోహదం చేయాలి

★ నేటి యువత తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనవుతోంది. దీనికి కారణం? పరిష్కారం?

● సామాజిక విలువలు అలా తయారయ్యాయి డబ్బుతో- మనిషి మంచితనాన్ని విలువను కొలుస్తారు డిగ్రీలతో ఉద్యోగాలతో అతని మేధను- అంచనా వేస్తారు అసలు మనిషికి విలువ నివ్వరు అలాంటి సమాజంలో చదివిన చదువు చిరు ఉద్యోగాన్ని పట్టెడన్నాన్ని పెట్టలేనిదిగా తయారైనప్పుడు చుట్టూ సాహిత్యం, సినిమాలు, వ్యక్తుల ఆడంబర జీవిత విధానాలు- వారిని నిరాశకు, నిస్పృహకు లోనుచేయక మానవు యువతను నిర్వీర్యం చేస్తున్న నేటి సమాజపు పోకడలు మారకపోతే- యింతే దీనికి పరిష్కారం- ఒక్కరి చేతుల్లో వుండదు

డి. వెంకటేశ్వరరావు, ఢిల్లీ

★ మీ కిప్పుడత్యంత ప్రీతి పాత్రమైన విషయం ఏమిటి రామలక్ష్మి గారూ?

● నా ఒళ్ళో కూర్చుందుకు నా మనుమలు- తగవు లాడుకోడం సార్- అంత సరదాగా యింకేం కనిపించడం లేదు!

న్యాయ పతి రమేష్ బాబు, హైదరాబాదు

★ ఆడవాళ్ళకు తృప్తి అనేది వుండదు. కారణం ఏమిటండీ?

● ఏ ఆధారంగా యీ ఉవాచ సెలవిచ్చారు స్వామి! మగవాడికి లేని తృప్తి ఆడదానికి లేదనుకుంటే ఎలా?

★ ఆడవాళ్ళు ఎంత పెద్ద చదువులు చదివినా, ఉద్యోగాలు చేసినా- వంటగది, పిల్లల్ని కనడం తప్పవు కదండీ?

● ఆడది వంటచేసి పడేస్తే తప్ప తిండికి మొహం వాచిపోయే మగవాళ్ళున్నంత కాలం, మీరెలాగా చేయలేని పిల్లల్ని కనే శక్తి స్త్రీకి ఉన్నంత కాలం- మీ మాట సరైనదే కాని మీకీ స్థితి జాలిగా లేదా? "మా వాడికి హోటలు తిండి పడ్డం లేదు- పెళ్ళి చేస్తాం అనే మాట విన్నప్పుడల్లా- నాకు "వంట మనిషిని పెట్టకూడదా పెళ్ళెందుకు? అని అడగాలని పిస్తుంది మీలా పెళ్ళి- తిండి కోసం, సెక్సు కోసం అనుకునే వాళ్ళే ఎక్కువ- మగవాడి యీ రెండు ముఖ్యావసరాలూ- పెళ్ళి- చాలా చౌకలో తీర్చేస్తూంది! అదృష్టవంతులు!


టి. వి. ఎస్. విజయవాడ

స్త్రీని ఏ స్థితిలో చూసినా మగవాడిలో చెడు ఆలోచన కలగకుండా వుండాలంటే ఎలా?

★ దానికి స్త్రీ ఏం చేయగలదు?! మీ మనసులో లేని స్వచ్ఛత, చూపులో లేని స్వచ్ఛత, ప్రవర్తనలో లేని స్వచ్ఛత- మీ బాధ్యతే, మరచిపోకండి

దీనికి ఆధ్యాత్మిక చింతన మంచిదంటారా?

★ మంచిదే- కన్ను మూసినా తెరిచినా- మీ మనసు స్త్రీపై లగ్నం కానిదైతే! స్త్రీని ఓ ఆడదానిగానే కాని మనిషిగా చూసే అలవాటే లేదామీకు? ●



శశాంక ఆర్ట్స్ వారి "తాతయ్య పెళ్ళి -



"చిన్నప్పుడే మగచేష్టలు"

- చుంకీపాండే

హిందీ చలన చిత్ర రంగంలో ఎవ-రికి తోచిన విధంగా, నచ్చిన విధంగా పెళ్ళి చేసుకొని చెట్టాపట్టాలేసుకొని తిరుగుతుంటా-రనేది అందరికీ తెలిసిన విషయమే. పెండ్లి, పెటాకులతో ప్రమేయం లేకుండా ఆడ పిల్ల-ల్తో జల్సాచేసే మగరాయుళ్ళు చాలా మంది వుంటారు. ఎవ్వరితో ఏవిధమైన సంబంధాలు అంటే పెండ్లి మాటఎత్తకుండా కేవలం షికా-ర్లకే పరమితమై బ్రహ్మచారిగా వున్నవారిలో చుంకీపాండే ఒకడట. చిన్నప్పుడే తాను చేసిన చిలిపి పనులకు నాలుగు పాఠశాల-ల వాళ్ళు తరిమివేశారని గొప్ప ఘనకా-ర్యం చేసినట్లు చెప్పుకుంటున్నాడు ఈ చుంకీ. సెక్సీగా కనబడే ఈ చుంకీని చిన్నప్పుడు తరచు బాత్రూమ్‌లో బంధిస్తుండేవారట. ఆ బాత్రూమే తన రిహార్సల్సుకు యిప్పుడు ఉప-యోగ పడ్తున్నదంటున్నాడు చిలిపి చుంకీ. చెడ్డ పిల్లవాడిగా ముద్రపడిన చుంకీ విజయం సాధించటం తేలికే గాని అది నిలుపుకోవటం కష్టం అంటున్నాడు. తన చిన్నప్పటి చిలిపి పనుల దగ్గర్నించి 'పెద్ద' పనులదాకా చుంకీ చెప్పిన కొన్ని విశేషాలను క్రింద యిస్తున్నాము.

* ప్రశ్న: మీ బాల్యదశ ఏవిధంగా సాగింది?

చుంకీ జవాబు: ఏ విధంగా సాగటమేమిటి..నాలుగు పాఠశాలలవాళ్ళు టి.సి.నిచ్చి పంపారు. మగ పిల్లల పాఠశాలల్లో వున్నంత కాలం బాగానే వున్నాను. కో ఎడ్యుకేషన్‌లో చేరాను...చెడిపోయాను.

* ప్ర: ఎంతవరకు చదివారు ?

చు.జ: బి.ఎస్.సి. (స్టాటిస్టిక్స్) పూర్తిచేశాను.

* ప్ర: ప్రతి జీవితంలో 'స్టాటిస్టిక్స్' ఎంత వరకు అవసరం?

చు.జ: చాలా అవసరం.సుఖమయ జీవితానికి యిదెంతో మేలంటాను.

* ప్ర: నటుడిగానే వుండాలనుకుంటున్నారా?

చు.జ: ఇతరత్రా కూడా అంటే సాంఘిక కార్యక్రమాల్లో కూడా చెయ్యిపెట్టాలను కుంటున్నాను.

* ప్ర: సిగరెట్లు ఎప్పుడు ఆరంభించారు?

చు.జ: 17వ యేటనే.

* ప్ర: అదృష్టం గొప్పదా? ప్రతిభ గొప్పదా?

చు.జ: అదృష్టమే !

* ప్ర: నీలం గురించి మీ అభిప్రాయం ?

చు.జ: చాలా మంచి అమ్మాయి. ఏ స్నేహి-తుడు (స్నేహితురాలు) శాశ్వతంకాదు.

* ప్ర: సెక్సీగా వుంటారన్న అమ్మాయిల అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా?

చు.జ: నన్ను కలిసి వాళ్ళు ఆ మాట ఎందుకు చెప్పరో అని బాధ పడ్తున్నాను.

* ప్ర: బ్లూఫిల్ములు చూస్తారా?

చు.జ: పెద్దగా చూడను. అలా అని అసలు చూడకుండా వుండను.

* ప్ర: ఎవరిని ఎక్కువ అభిమానిస్తారు?

చు.జ: అడోల్ఫ్ హిట్లర్.

* ప్ర: ఏ నటులంటే యిష్టం?

చు.జ: రాజేష్‌ఖన్నా, అమితాబ్.

* ప్ర: జయప్రదతో మీ'సంబంధం'?

చు.జ: ఏం యితరులతో సంబంధం పెట్టు-కోకూడదా? నేమూ ఉప్పు,కారం తినే మనిషినే.

* ప్ర: మొదటి ముద్దు...?

చు.జ: మిస్సయ్యాను.

* ప్ర: సోనమ్ మీ గురించి చెడుగా చెప్పేవి నమ్ముతారా ?

చు.జ: జోక్‌గా అంటుందే తప్ప నిజంగా కాదు.

* ప్ర: వివాహంపై మీ అభిప్రాయం ?

చు.జ: మరువలేనిది, మధురమైనది.

* ప్ర: పెండ్లి ప్రయత్నాలు...?

చు.జ: హనీమూన్ తర్వాతే పెళ్ళి.



ఫేవరెట్ హీరోయిన్ నీలమ్‌తో...

* ప్ర: మొదటి శోభనం ఏ చిత్రంలో?

చు.జ: 'ఆగ్ హి ఆగ్'లో

* ప్ర: నీలమ్‌తో మీ సాన్నిహిత్యం?

చు.జ: చాలాఆనందంగా వుంటుంది.

* ప్ర: గతంలో మోడలింగ్‌లో వుండేవారా?

చు.జ: అవును.

* ప్ర: అమ్మాయిల్ని అసహ్యించుకుంటారెం-దుకు?

చు.జ: నాకు దూరంగా వుంటారు కనుక.

* ప్ర: బొంబాయి రొమాన్సుకి పుట్టినిల్లా?

చు.జ: రొమాన్సు అక్కడే పుట్టింది.


* ప్ర: మీ పుట్టిన రోజు ఎప్పుడు?

చు.జ: 1962 సెప్టెంబరు 26.

* ప్ర: మీ లేడీ ఫాన్స్‌కు మీరిచ్చేసందేశం?

చు.జ: "నన్ను మరిచిపోకండి" అని మాత్రమే.

- తిలక్



(గతసంచిక తరువాయి)

> పుణ్యభూమిని పాపం పండుతుంటే,
> జన్మభూమికి శాపం సోకుతుంటే,
> పరిభ్రమిస్తుంది సుదర్శన చక్రం!
> పరాక్రమిస్తుంది వజ్రసంకల్పం!!

ప్రారంభానికి ముందు-

ఆది

మానవుడు భూమ్మీద వూపిరి పీల్చడానికి అనేక మిలియన్ సంవత్సరాలకు ముందు...

అసలు భూమి ఉద్భవించకముందు....

సృష్టి సృష్టింపబడుతున్న ప్రసవవేదన సమయంలో...

ఆది మధ్యంతాలు లేని మహాశూన్యంలో...

భయంకర విస్ఫోటనం సంభవించింది!

ఆనాటి ఆ మహా విస్ఫోటనంలో ఏర్పడ్డ మహాగ్నిగోళాలు ఎవరో తాడువేసి బొంగరం తిప్పినట్టు గిరగిరా తిరగడం ప్రారంభించాయి. ఎవరో తమ చల్లని చేతులతో వీవెన విసిరినట్లు ఆ మహాగ్ని గోళాలు క్రమంగా చల్లబడనారంభించాయి.

సృష్టి సృష్టింపబడడానికి వీలుగా ప్రకృతి తన మహోగ్ర రూపం ఉపసంహరించుకుంటోంది. ప్రకృతి హృదయం ద్రవిస్తోంది.

మధ్య

గిరగిరా తిరుగుతున్న మహాగ్ని చల్లబడి ద్రవరూపంలో ఏర్పడుతోంది-మేగ్మా!

ద్రవం గట్టిపడి శిలగా పరిణమిస్తోంది-మెటమార్ఫసిస్!

శిల ఏర్పడింది- సృష్టి సృష్టింపబడింది-సెడిమెంటమ్!

ఆనాటి ఆ మహోద్భవ సమయంలో....

ఆ పరిణామ చక్రంలో....

ప్రసవవేదనకు గురైన ప్రకృతి హృదయం ముక్కలై భగ్గున మండుతూ బొగ్గుగా మారి భూమ్మీద చెల్లాచెదురుగా పడిపోయింది

భూమి అత్యంత ప్రేమతో ప్రకృతి మాత హృదయ శకలాలను తన గర్భంలో నిక్షిప్తం చేసుకుంది.

బొగ్గుగా మారినా ప్రకృతి మాత హృదయం ప్రకాశిస్తుంది.

అవును, బొగ్గుగా మారినా ప్రకృతిమాత హృదయం ప్రకాశిస్తుంది.

సూర్యనేత్రంలా ప్రకాశిస్తుంది!

సృష్టి సృష్టింపబడిన కొన్ని లక్షల సంవత్సరాల తర్వాత....

భారత భూమిగా... రత్నగర్భగా... అవతరించనున్న ఒకానొక ఉపఖండంలో....

కొన్నివేల సంవత్సరాలకు ఆంధ్రదేశంగా పిలవబడనున్న ఒక విశాల ప్రాంతంలో...

దట్టంగా అలుముకున్న అరణ్యాల్లో... ఒకానొక పర్వత ప్రదేశంలో.... ఒకానొక గుహ!

నాగరికత ఏర్పడడానికి ముందు ఒకానొక రోజు!

ఆకాశం నిర్మలంగా వుంది.

సూర్యుడు అప్పుడే ఉదయించాడు.

ఆహార సముపార్జన తప్ప మరో ఉద్యోగం లేని ప్రాణికోటి అంతా అప్పటికే నిద్రలేచి ఆహారాన్ని వేటాడుకోవడంలో నిమగ్నమై వున్నాయి

పక్షులు కిలకిలా రావాలు చేస్తూ ఆనందంగా ఎగిరిపోతున్నాయి. చల్లగాలి హాయిగా వీస్తోంది.

అప్పుడే ఉదయించిన సూర్యుడు ఇంకా శైశవ దశలోనే వున్న మానవ జాతి పురోభివృద్ధిని బద్ధకంగా గమనిస్తూ నెమ్మదిగా తూర్పు-కొండల పైకిఎగబాకుతున్నాడు. ప్రకృతి కమనీయంగా వుంది.

ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించగల స్థితికి అప్పటికి మానవుడింకా ఎదగలేదు. ఆహారం సంపాయించడమే అతని ధ్యేయం. ఆహారం సంపాయించడమే అతని గమ్యం. ఆహారం సంపాయించడమే అతని ధర్మం. ఆహారం సంపాయించడమే అతని కర్తవ్యం.



సూర్యుడు తూర్పు కొండల మీదికి నెమ్మదినెమ్మదిగా ఎగబాకుతున్న సమయంలో ఆ కొండగుహలోంచి ఒకానొక మానవుడు బయటికొచ్చాడు.

దాదాపు ఒక పెద్ద కోతిలాగే వున్నాడతను

అతని శిరోజాలూ, గడ్డమూ, మీసాలూ భయంకరంగా పెరిగి జడలుకట్టి వేలాడుతున్నాయి. కాళ్ళకూ చేతులకూ గోళ్లు విపరీతంగా పెరిగి వంపులు తిరిగాయి. శరీరంమీద ఎలాంటి ఆచ్ఛాదనా లేదు. తను నగ్నంగా వున్నానన్న జ్ఞానం కూడా అతనికి లేదు.

అతను మృగం కాదు, మనిషి అని చెప్పడానికి రెండు కాళ్లమీద నడవడమే నిదర్శనం. చేతిలో ఓ ఆయుధం కూడా వుంది.

ఆ ఆయుధం ఒక పెద్ద కొండశిల. పొడవాటి కొండశిల. నున్నగా వుంది. ఒకవైపు చేత్తో పట్టుకోవడానికి వీలుగా సన్నగా చెక్కబడి వుంది. రెండోవైపు లావుగా మొద్దుగా వుంది. ఆత్మరక్షణకూ ఆహార సంపాదనకూ అతను తయారుచేసుకున్న ఆయుధం అది.


కొండగుహలోంచి బయటికొస్తూనే అతను జాగ్రత్తగా నేలమీద అటూఇటూ చూసుకుంటూ నడవసాగాడు.

హఠాత్తుగా ఆ బండరాళ్ళ మధ్య అతని దృష్టినేదో ఆకర్షించింది.

టక్కున నిలబడిపోయి రాళ్ళమధ్య రాయిగా పడున్న ఆ వస్తువును కళ్ళప్పగించి చూశాడు.

సూర్యుడి తేజస్సుతో మహోద్భుతంగా మెరిసిపోతోందది. అతని కళ్ళు మిరుమిట్లు గొలిపాయి. అతని గుండెల్లో సన్నని భయం కలిగింది.

అలాంటి వస్తువును అతను జీవితంలో ఎప్పుడూ చూడలేదు. ఏ రాయైనా అలా కళ్లు మిరుమిట్లు గొలిపేలా మెరవడం అతని వూహాకందని విషయం. ఎన్నడూ చూడని అలాంటి చిత్రమైన వస్తువును హఠాత్తుగా చూస్తే భయపడడం అతని నైజం. భయం అతని స్వాభావిక గుణం. భయమే లేకపోతే అతను జీవితుడుగా వుండడం అసాధ్యం



క్రూరమృగాలనుంచీ, ప్రకృతి వైపరీత్యాలనుంచీ తనను తాను కాపాడుకోవడానికి భయం అతనికి హెచ్చరికగా పనిచేస్తుంది.

ఆ వస్తువును చూడగానే అతని కాలు ముందుకు సాగలేదు.

భయంతోపాటు మహాశ్చర్యం, కొత్త వస్తువును కనుక్కున్నానన్న, సంభ్రమం కూడా అతనికి ఒకేసారి కలిగాయి. వెంటనే ఆ వస్తువును చేతిలోకి తీసుకొని పరీక్షించి చూసే సాహసం మాత్రం కలగలేదు.

చేతిలో రాతి గదతో నిశ్చలంగా అలా నిలబడిపోయి ఎంతసేపా వస్తువును కళ్లప్పగించి చూస్తుండిపోయాడో అతనికే స్పృహలేదు.

ఆధునిక కాలమాన ప్రకారం కొన్ని గంటలు. సూర్యుడు బాగా పైకొచ్చేశాడు. తీవ్రంగా ఎండ కాస్తోంది. అతనలా ఆ వస్తువును చూస్తూనే ఉన్నాడు.

క్రమంగా అతన్లో ధైర్యం కలిగింది.

ప్రకాశవంతంగా మెరిసిపోతున్న ఆ 'రాయి వల్ల తనకెలాంటి ప్రమాదమూలేదన్న నమ్మకం ఏర్పడింది.

నెమ్మదిగా కిందికి వంగి అతి జాగ్రత్తగా దాన్ని మునివేళ్ళతో తాకి చూశాడు. ఏమీ కాలేదు.

అతన్లో మరింతగా ధైర్యం ఏర్పడింది.

ఆ 'రాయి'ని రెండు చేతుల్లోకి తీసుకున్నాడు. ఏమీ కాలేదు.

దాన్ని దోసిట్లో పెట్టుకుని మహాశ్చర్యంతో చూస్తుండిపోయాడు.

ఒకసారి అటూ ఇటూ తిప్పాడు. తిప్పేకొద్దీ కళ్లు జిగేల్ మంటున్నాయి. ముక్కు దగ్గర పెట్టుకుని వాసన చూశాడు. ఏమనిపించలేదు. పళ్లతో కొరకబోయాడు. కొరుకుడు పడలేదు.

మరోసారి దాన్ని చేతుల్లో పెట్టుకుని దీక్షగా దాన్ని పరీక్ష చేశాడు. పరీక్ష చేసేకొద్దీ అతనిలో ఆసక్తీ ఆశ్చర్యమూ ముప్పిరిగొంటున్నాయి. ఆ దీక్షే, ఆ ఆసక్తే, ఆ పరిశీలనా దృష్టే కొన్ని వేల సంవత్సరాల తర్వాత మానవుడిచేత ప్రకృతిని గెలిపించి అతడ్ని భూమికి రారాజుగా చేయబోతున్నాయి.

ఏక దీక్షతో ఆ 'రాయిని' పరీక్షిస్తున్న ఆ ఆదిమ మానవుడు హఠాత్తుగా ఉలిక్కిపడి పక్కకు చూశాడు.

నాలుగడుగుల పొడవున్న రాక్షసితొండ!

రాళ్లమీదుగా చకచక ముందుకు కదుల్తోంది.

ఆ రాక్షసి తొండను చూస్తూనే అతని కళ్లు పెద్దవయ్యాయి.

ఆకలి గుర్తుకొచ్చింది.

చప్పున కిందికి వంగి ఇందాక నేలమీద పెట్టిన రాతిగదను చేతిలోకి తీసుకున్నాడు. తొండ చకచకా ముందుకు కదుల్తోంది.

అతను తొండ వెంటపడ్డాడు.

దాన్ని చెరుకోవడానికి అతనికి ఎక్కువసేపు పట్టలేదు. దాన్ని చేరుకుంటూనే రాతి గద పైకెత్తి హుప్‌మంటూ తలపై మోదాడు.

తొండ తల చితికిపోయింది.

విజయగర్వంతో అతను తన ఆహారంవైపు చూసుకున్నాడు. తొండనెత్తుకోవడానికి ముందుకు వంగాడు.

అనుకోకుండా అతనికి సమస్య ఎదురైంది.

ఒక చేతిలో ఆ 'రాయి' వుంది. రెండో చేతిలో ఆయుధం ఉంది.

తొండ నెత్తుకోవాలంటే వాటిలో ఏదో ఒకటి వదులుకోక తప్పదు. అతను చేతిలో వున్న 'రాయి' వైపూ నేలమీద పడున్న తన ఆహారంవైపూ మార్చి మార్చి చూసుకున్నాడు.

హఠాత్తుగా ఆ ఆదిమ మానవుడి ఎదగని మెదడుకు కూడా ఆ 'రాయి' ఎంతో పనికిమాలిన వస్తువుగా తోచినట్టుంది.

వెంటనే అతను 'రాయి'ని ఎత్తి అవతలికి విసిరికొట్టాడు.

జరిగిన కథ-1: చేయని నేరానికి ఉరిశిక్షకు గురై జైల్లో వున్న కొడుకును కలుసుకునేందుకు కాళ్ళ పారాణి కూడా ఆరని తన కోడలికి అవకాశం కల్పించవలసిందిగా తనకు ఓనమాలు నేర్పిన మాస్టారు జైలర్ సత్యాన్ని అర్థించగా అందుకు అంగీకరిస్తాడు. ఒకరోజు రాత్రి ఆ అమ్మాయికి భర్తను కలుసుకునే అవకాశాన్ని కల్పిస్తాడు. తమకు జరిగిన అన్యాయానికి పగతీర్చుకోగల మగబిడ్డను ప్రసాదించమని భర్తను కోరుకుంటుంది ఆ నూతన వధువు.

తర్వాత అతి పదిలంగా తొండనెత్తుకుని తన గుహవైపు సాగిపోయాడు.

* * *

భూమ్మీద నాగరికత ఏర్పడిన కొన్నివేల సంవత్సరాల తర్వాత...

ఇరవయ్యో శతాబ్దంలో...రత్నగర్భగా పేరు తెచ్చుకున్న భారత ఉపఖండంలో...ఆంధ్రదేశంలో... సరిగ్గా ఆనాటి ఆ ఆదిమ మానవుడు సంచరించిన కొండ ప్రాంతంలో...

ఒకానొక రోజు!

ఆకాశం నిర్మలంగా ఉంది.

సూర్యుడు అప్పుడే ఉదయించాడు.

పరపీడన పరాయణత్వం తప్ప మరో ఉద్యోగం లేని మానవ కోటి అప్పటికే ఎదుటివాడి సంపద దోచుకోవడానికి సమాయత్తమౌతోంది.

పక్షుల కిలకిలారావాలు చేస్తూ ఆనందంగా ఎగిరిపోతున్నాయి. చల్లని గాలి హాయిగా వీస్తోంది. అప్పుడే ఉదయించిన సూర్యుడు మానవ జాతి సాధించిన 'పురోగమనాన్ని' ఆశ్చర్యంతో గమనిస్తూ గబగబా తూర్పు కొండలపైకి ఎగబాకుతున్నాడు. ప్రకృతి కమనీయంగా ఉంది.

ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించగల స్థితి మానవుడు దాటిపోయి వేల సంవత్సరాలైపోయింది. ప్రకృతి సౌందర్యాన్ని ఆరాధించడం మానేసి ప్రస్తుతం ధనం సౌందర్యాన్ని ఆరాధిస్తున్నాడు.

సరిగ్గా అదే సమయంలో...

భయంకరమైన శబ్దంతో విస్ఫోటనం సంభవించింది.

బ్రహ్మాండమైన ఆ శబ్దం చుట్టుపక్కల కొండల్లో చెవులు చిల్లులు పడేలా ప్రతిధ్వనించింది. ఆ శబ్దానికి హాయిగా ఎగురుతున్న పక్షులు ఒక్కసారిగా భయంతో అరుస్తూ చెల్లాచెదురైపోయాయి. అపుడే వేగంగా ఆ ప్రదేశం చేరుకున్న గుర్రపుడెక్కల చప్పుడు ఆ శబ్దంతో కలగలసిపోయింది.

ఆ విస్ఫోటనానికి తెల్లని వెండికొండలా వున్న ఆ జాతిగుర్రం ఒక్కసారిగా ముందరకాళ్ళు పైకెత్తి దిక్కులు పిక్కటిల్లేలా సకిలించింది. ఆ గుర్రం మీద కూర్చున్న వృద్ధుడు అతి చాకచక్యంతో కళ్ళాలు బిగించి దాన్ని క్షణాలమీద అదుపులోకి తెచ్చుకున్నాడు. ఆ వృద్ధుడి లాఘవానికి మంత్రముగ్ధలా కట్టుబడిపోయిన ఆ గుర్రం ముందరి కాళ్ళు రెండూ కిందికి దించి మౌనం వహించింది.

"శభాష్! శభాష్ కళ్యాణీ!"

ప్రేమగా గుర్రం మెడ నిమురుతూ దాని తలమీద వంగి ముద్దు పెట్టుకున్నాడు. ఆ గుర్రం వెంటనే ఆనందపడిపోతున్న దానిలా తల ఊపింది. ఆ వృద్ధుడు మరోసారి దాని మెడ నిమిరి హుషారుగా దానిమీద నుంచి కిందికి దూకాడు. అంతలో ఓ వ్యక్తి పరిగెత్తుకుంటూ వచ్చి గుర్రం కళ్ళాలు చేతిలోకి తీసుకున్నాడు.

"బాబుగారూ! ఈ వయసులో కూడా గుర్రం మీంచి ఇంత చలాకీగా కిందికి దూకేవాళ్ళని మిమ్మల్నే చూస్తున్నాను" అన్నాడతను.

ఆ వృద్ధుడు నవ్వేడు.

హుషారుగా అతని భుజం తట్టి ఒకసారి జబ్బ చరుచుకున్నాడు.

"మా తాతగారు తొంభై ఏళ్ల వయసులో మల్లయుద్ధం చేసేవారు వీరన్నా! మా కుటుంబమే అలాంటిది. ఇంతకీ పెద్ద బాబెక్కడ?"

"అల్లదిగో, ఆడ దిగాలుగా కూకున్నారు."

"దిగులా?!"

"డైనమేట్ పేల్చినా బావిలో నీళ్ళు పడలేదు."

ఆ వృద్ధుడు తలపంకించి చకచకా ముందుకు నడిచాడు.

అక్కడ తవ్వుతున్న బావిదగ్గర చాలా మంది గుమిగూడి ఉన్నారు. వాళ్ళందరి మొహాలు నిరుత్సాహంగాఉన్నాయి. తమను సమీపించిన వృద్ధుణ్ని చూస్తూనే వాళ్లు వినయంగా పక్కకు జరిగి దారిచ్చారు.

"ఏమైంది? ఎందుకలా మొహాలు చిన్నబుచ్చుకున్నారు?" అడిగాడాయన.

"ఏమౌతుంది! డైనమేట్ పెట్టినా నీళ్లు పడలేదు. లోపలంతా రాళ్లమయం." అప్పుడే అక్కడికి వచ్చిన రాజేంద్రవర్మ నిరుత్సాహంగా అన్నాడు.

ఆ వృద్ధుడు దయగా నవ్వేడు.


"అంత సులువుగా మనిషి ఓటమి అంగీకరిస్తే ఇప్పటికీ ఆదిమానవుడి స్థాయిలోనే మిగిలిపోయేవాడు పెదబాబూ ! మరోసారి ప్రయత్నించు. మరో డైనమైట్ పెట్టు!"

"లాభం లేదు విశ్వధర వర్మా! ఈ ప్రదేశంలో నీళ్ళు పడవ్!"

ఆ వృద్ధుడు ఉలిక్కిపడి గిరుక్కున వెనక్కి తిరిగి చూశాడు.

(ఇంకా ఉంది)

ప్రకృతి కరుణించి వుంటే శిలలన్నీ వజ్రాలే అయ్యేవి!



శిలలూ ఖనిజాలూ ఏర్పడిన ప్రక్రియలోనే సృష్టిలో వజ్రాలు కూడా ఏర్పడ్డాయి రాక్షసిబొగ్గు ఏ మూలపదార్థంతో ఏర్పడుతుందో ఆ కార్బన్‌తోనే వజ్రాలు కూడా ఏర్పడతాయి అయితే ప్రకృతీమాత ప్రత్యేకమైన కరుణవల్ల శిలలుగానూ బొగ్గుగానూ మిగిలిపోవలసిన పదార్థం రత్నాలుగా రూపొందుతుంది ఇది చాలా అరుదుగా సంభవించే అద్భుతం ప్రకృతీమాత కరుణ చూపడంలో పిసినారి తనమే ప్రదర్శించక పోయివుంటే నేల మీద శిలలన్నీ వజ్రాలుగానే రూపొంది వుండేవి కొన్ని వజ్రాలు గనుల్లో దొరుకుతాయి మరికొన్ని వజ్రాలు నదీప్రవాహాల్లో కొట్టుకొస్తాయి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కోహినూర్ నదిలో దొరికిన వజ్రమే

ప్రేమాయణం..



పూర్ణేందుబింబ నిష్యంద ధవళజ్యోత్స్నామయూఖాలు ప్రపంచాన్ని చల్లగా పరుచుకొంటున్న వేళ -

చిరుగాలి అలలలో వెన్నెల కిరణాలు తణుకులీనుతూ వింతగా ప్రతిఫలిస్తూంటే 'అత్తగారింటికి పయనమయ్యే కొత్త పెళ్లికూతుర్లా' మందంగా, గంభీరంగా ముందుకు సాగుతోంది గోదావరి.

'వెండిపూత పూసినట్లుగా' వింతగా మెరుస్తున్నాయి ఇసుకతెన్నెలు.

గోదావరి మాత నూతనంగా ధరించిన వడ్డాణంలా ఉంది క్రొత్త బ్రిడ్జి, ఆ బ్రిడ్జిమీద వెలుగుతున్న దీపాలు తోరణాల్లా నదిలో ప్రతిబింబిస్తున్నాయి.

రాధ ఒడిలో తలచేర్చి పడుకున్న గోపాలం మొహం 'సామ్రాజ్యాన్ని జయించిన చక్రవర్తి' లా వెలిగిపోతోంది.

"రాధా" మత్తుగా గోముగా గోపాలం కంఠం.

"గోపీ" శృతిచేసిన తీగను మీటినట్లుగా రాధ కంఠం.

"రాధా! నీ నవ్వులా నిర్మలమైన ఈ వెన్నెల, నీ నడకలా గంభీరమైన గోదావరి, నా చల్లని ఒడిలాంటి ఈ ఇసుక తిన్నెలు, నీ అందాన్ని అనుకరిస్తున్నట్లుగా ఈ ప్రకృతి.... అబ్బ... ఈ క్షణాలు లాగే శాశ్వతంగా నిలిచిపోతే!!!.." ఊహల ఊయలలూగుతూ అన్నాడు గోపాలం.

"ఆనాడు యమునాతీరంలో రాధాకృష్ణుల రాసలీల... ఈనాడు గౌతమీతీరంలో రాధాగోపాలంల ప్రేమగోల..." కిలకిల నవ్వుతూ అంది రాధ.

నవ్వులా అవికావు గగనగంగ కెరటాల సవ్వడులు.

నా ఎదవీణను మీటే రాగాల సరాగాల జడులు.

"అబ్బో దొరగారికి కవిత్వం వచ్చేస్తోందే" క్రీగంట అలవోకగా చూస్తూ విరిసీ విరియని చిరునవ్వు నవ్వుతూ అంది రాధ.

"నువ్వు నాచెంతనుండాలేగానీ కవితా సుమాల మాలలతో నీ కంఠసీమను ముంచెత్తనూ!" వెలిగే కళ్లతో అన్నాడు.

"అబ్బ బోర్... కవిత్వం... గివిత్వం అంతా పాత చింతకాయ పచ్చడి... ఇంకేమన్నా మాట్లాడు." మావిచిగురు మేసిన కోయిలలా మత్తుగా అంది రాధ.

పోతులూరి వెంకట రమణి

రాధ మెడక్రింద లోయలోకి చొరబడటానికి వృధాప్రయాసపడుతున్నాడు చంద్రుడు.

"యూసీ... రాధా... ఇద్దరు ప్రేమికులు ఏకాంతంగా ఉన్నప్పుడు మాటలకన్నా చేతలే ఎక్కువగా ఉండాలి అని ప్రేమారావ్ ప్రవచించేరు తెలుసా? ఆ ప్రకారం ఇపుడు మనం..."

"ఇదిగో పెళ్లయేవరకు పిచ్చివేషాలు వెయ్యొద్దని ముందే చెప్పాను" తర్జనితో బెదిరిస్తూ అంది రాధ.

"ప్లీజ్ రాధా.. ఒక్కసారి... నీ సుమవేసల లతా తనూ స్పర్శాభాగాన్ని ఈ ప్రేమయాచకునికి కలుగజెయ్యి. రా. . ఒక్కసారి.. గాలికికూడా చోటీయని మన కౌగిలిలో కాలాన్ని కట్టిపడేద్దాం... ప్లీజ్... రాధా..."

ఎత్తునుండి క్రిందకు పడినట్లు 'దబ్' మనే శబ్దం ఆ వెనుకే 'అమ్మా' అనే బాధాపూర్వక ఆర్తనాదం ప్రతిధ్వనించాయా నిశ్శబ్దనిశీధిలో.

"ఒరేయ్... ఒరేయ్... గోపాలం అబ్బా నీ కలలు, కలవరింతలు పాడుగాను. నా నడుం విరగ్గొట్టావుగదరా" నడుం పట్టుకొని మూలుగుతూ గోపాలాన్ని తట్టి లేపాడు రమేష్.

"రాధా! ప్రాతఃసంధ్యలోని రక్తారుణిమను నింపుకొన్న నీ బింబాధరములతో ఒక్క ముద్దు.." ఇంకా కలలోనే విహరిస్తున్న గోపాలం రమేష్‌ని పట్టుకోబోయాడు.

"బాబూ అద్భుత ప్రేమకుమారా ! రాధానామాంకిత హృదయధారీ !! స్వప్నవిహారీ!!! నేనురా నీ రూమ్‌మేటు రమేష్‌ని-నీ కలల రాణి రాధను కాను" అంటూ గట్టిగా కుదిపిలేపాడు.

కళ్ళు తెరిచిన గోపాలం ఒక్క నిముషం చుట్టూ అయోమయంగా చూసాడు.

జీరో బల్బు కాంతిలో గదంతా మసక మసకగా కనిపించింది.

"ఒరేయ్ గోపాలం లాభంలేదురా... నీ ప్రేమ పిచ్చి బాగా ముదిరిపోయింది. ఇంక మీ వాళ్లకు నీ ప్రేమ వృత్తాంతం తెలియపర్చవలసిన శుభతరుణం వచ్చేసింది. ఉదయమే ఒక ఉత్తరం వ్రాసి పడేస్తాను" సీరియస్‌గా అన్నాడు రమేష్. ఆ మాటలతో పూర్తిగా ఈ లోకంలోకి వచ్చాడు గోపాలం.

"బాబ్బాబు! ఆ పని మాత్రం చెయ్యకురా, అయినా ప్రేమికుల్ని కలిపి బోలెడంత పుణ్యం మూటకట్టుకోవాలి గాని విడదీసి చచ్చేంత పాపం మూటకట్టుకోకురా ఇదేనా మన స్నేహ మాధుర్యం?... ఇదేనా మన..."

"స్టాప్... స్టాప్... ఆపరా బాబూ నీ బోర్. అయినా నాకు తెలియక అడుగుతాను. ఇలా నీలో నువ్వే కలలు కనేసుకొంటూ ప్రక్కవాడి నడుం... అమ్మా... ఆ... నడుం విరగ్గొట్టడమేనా లేక రాధకు నీ ప్రేమను తెలియజేసే మార్గమేమన్నా చూడ్డం ఉందా?" అడిగాడు రమేష్.

"హు" అంటూ ఓ కిలోమీటరు పొడవు నిశ్వాసం విడిచి "అదేరా నాకూ అంతుపట్టడంలేదు. దూరంనుండి రాధను చూస్తేనేచాలు నా హృదయం ఏదో... ఏదో అయిపోతుంది. దగ్గరకు రాగానే తియ్యగా నా ప్రేమ సుమగుచ్ఛాన్ని చేతుల్లో పెడదామని నాలో నేను రిహార్సల్స్ వేసుకొనేలోగానే రాధ మబ్బుల్లో చందమామలా, మేఘాల్లో



కంప్యూటర్ కళాఖండాలు

కంప్యూటర్లు గత పాతికేళ్లలో సమకాలీన సమాజంలోని పెక్కు రంగాలలో సమూలమైన మార్పులు తెచ్చాయి అవి కళా జగతిని కూడా ఆధునికీకరించాయి కంప్యూటర్లకు గల అన్వేషణాత్మక సామర్థ్యం వల్ల చిత్రకారులు, శిల్పులు భవన నిర్మాతలు చలన చిత్రకారులు, వీడియో కళాకారులు సతం వాటి పట్ల ఆకర్షితులవుతున్నారు నేడు కంప్యూటర్ కంట్రోల్' డిజిటల్ టెక్నాలజీ అనేది 'డిజైనింగ్' దశ నుంచి తుది స్వరూపం ఏర్పడే వరకు కళాఖండాల రూపకల్పనలో ప్రముఖపాత్ర నిర్వహించ గలుగుతున్నది లలిత కళలపైన కంప్యూటర్లు చూపుతున్న విశేష ప్రభావం ప్రధానాంశంగా ఇటీవల అమెరికాలో కంప్యూటర్స్ అండ్ ఆర్ట్ అనే ఒక విలక్షణ ప్రదర్శన జరిగింది ఈ ఎగ్జిబిషన్‌ని అక్కడి వివిధ మ్యూజియంలలో ఒక దాని తర్వాత మరొక దానిలో నిర్వహించారు ఐ బి ఎం కార్పొరేషన్, నేషనల్ ఎండోమెంట్స్ ఫర్ ది ఆర్ట్, ఎడ్జ్‌వాటర్ ట్రస్ట్‌లు ఈ ఎగ్జిబిషన్‌కి అవసరమైన నిధులను సమకూర్చాయి



న్యూయార్కు సాంకేతిక సంస్థలోని కంప్యూటర్ గ్రాఫిక్స్ లెబొరేటరికి చెందిన ఆర్టిస్ట్ అండ్ యానిమేటర్ రెబెక్కా అలాన్ కంప్యూటర్ ద్వారా రూపొందించి– ఆ తర్వాత ఫోటో ప్రింట్లు తీసిన త్రీ-డైమన్షనల్ మోడల్స్

మెరపుల్లా మాయమైపోతుంది. నేను మాత్రం పుష్పించని నా ప్రేమలాగానే మోడులా ఉండి-పోతున్నాను ఏంచెయ్యను?''లోకంలోని నిరాశంతా కంఠంలో ధ్వనింపజేస్తూ అన్నాడు.

"చవటాయ్ నువ్వింత తలక్రిందులుగా తపస్సు చేసేకన్నా ఇంకో చిన్న పని చేయకూడదూ?"

"ఏమిట్రా అది?" ఉత్సాహంగా ముందుకువంగి అన్నాడు.

కిటికీలోంచి చల్లని గాలి శరీరాలకు హాయిని కూరుస్తోంది. చిరుగాలికి కదులుతున్న మామిడిచెట్ల ఆకులు-'ప్రియుని చెవిలో ఊసులాడుతున్న ప్రియురాలి మోముపై జీరాడుతున్న ముంగురుల్లా' ఉన్నాయి.

"ఏముంది? ప్రేమ ప్రవాహానికి ఇవతల నువ్వున్నావు. అవతల రాధ ఉంది. ఇప్పుడు రెండు తీరాలనూ కలుపుతూ వారధి కట్టెయ్యడమే" అన్నాడు రమేష్.

"ఎలా?" అమాయకంగానూ, అయోమయంగానూ అన్నాడు.

"అదేనోయ్ ప్రేమ లేఖ వ్రాసెయ్యడమే."

గోపాలం పీల్చిన గాలి ఒక్కక్షణం గుండెలో గిలిగింతలు పెట్టింది. ఆ వెంటనే ఏదో భయం మనసు నావరించుకొంది.

"అయ్యబాబోయ్! ప్రేమ లేఖే!! ఒరేయ్ నన్నెందుకురా ఏడిపిస్తావు? నేనసలే తెలుగులో పూర్" బిక్కమొగంతో అన్నాడు.

"సరేలే ఆ ఏడుపుకూడా నేనే ఏడుస్తాను కాగితం కలం తియ్" మంచంమీద బాసింపట్టు వేస్తూ ఆదేశించాడు.

బుద్ధిమంతుడైన కుర్రాడిలా గోపాలం కాగితం, కలం తీసుకొచ్చాడు.

"ఆ ఇప్పుడు వ్రాయ్.." అంటూ చెప్పటం మొదలు పెట్టాడు రమేష్.

'ప్రియమైన రాధా!

నా హృదయాకాశంలో రాయంచలా విహరిస్తున్న ప్రేమ విహంగమా! ఏ శుభ ముహూర్తంలో నీ సుందర రూపం నా కనుపాపలో నిలిచిందో ఆ క్షణం లోనే నా హృదయ ఫలకంపై ప్రేమ అనే కలంతో అనురాగం అనే సిరా నింపి, దానితో నీ పేరును అందంగా చిత్రించుకున్నాను.

నాటి నుండి నీ కటాక్ష వీక్షణాల కోసం, నీ ప్రేమామృతవర్షం కోసం పరితపిస్తూ విరహాగ్నితో దహించుకు పోతున్నాను. నువ్వు లేనిఈ లోకం తావి లేని పూవు లాంటిది. నిన్ను పొందలేని నా జీవితం పల్లవి లేని పాట వంటిది.

నాకు తెలుసు. నీ హృదయంలో నా రూపం సుప్రతిష్టమై ఉంటుందని. అందుకే ఇద్దరం జంటగా చిలకా గోరింకల్లా ప్రేమవనంలో స్వేచ్ఛగా విహరిద్దాం.

నీ ప్రేమను కాంక్షించే -
నీ ప్రేమ పూజారి
గోపాలం'

"ఎలావుందోయ్ మన ప్రేమలేఖ" కించిత్ గర్వంగా తలెగరేస్తూ గోపాలం వైపు చూశాడు రమేష్.

"అన్యాయంరా 'మన' కాదు 'నా' ప్రేమలేఖ" ఏడుపు మొహంతో అన్నాడు గోపాలం.

"సరేలేవోయ్...ని ప్రేమలేఖేలే. .ఈ లేఖని చూడగానే రాధ మనసు వెన్నెల కిరణం సోకిన చంద్రకాంత శిలలా కరిగి నీరై..."

"అయ్యో నీరైపోతే ఎల్లారా? ఆ నీటిలో నా ప్రేమ కొట్టుకుపోదూ?"

"అక్కడే ఉందిలేవోయ్ అసలు ప్రేమ రహస్యం, ఉదయమే ఈ లేఖ రాధకి అందజెయ్యి. . ఆ తర్వాత నాస్కో...." అంటూండగానే-

"కొక్కొరోకో" ఎక్కడినుండో ఓ కోడికూత విన్పించింది.

"అదుగో కుక్కుటారావం-కాదు నా ప్రేమకు శంఖారావం" అంటూ దిగ్గున మంచం దిగాడు గోపాలం.

"కొత్త ప్రేమ పిచ్చోడు పొద్దెరుగడట.. - ఇంక నీ పాట్లేవో నువ్వుపడు...హాయ్..." ఆవులిస్తూ దుప్పటి ముసుగేసేసాడు రమేష్.

* * *

పక్షుల కిలకిల రావాల సుప్రభాతాలతో మేల్కొన్న లోకం బద్ధకంగా ఆవులిస్తోంది..

చిగురాకులమీద నిలిచిన మంచు బిందువులపై లే ఎండ కిరణాలు తళుక్కున మెరుస్తున్నాయి.

గోపాలం మొహం లాగానే ఆకాశంలో సూర్యుడు కూడా వెలిగిపోతున్నాడు.

రాధ ఇంటిముందు కరెంటు స్తంభానికానుకొని నిల్చుని ఎదురు చూస్తున్నాడు గోపాలం.

సినిమాల్లో, నవలల్లోలాంటి ప్రేమ సన్నివేశాలు బోలెడు అతని మదిలో చెక్కర్లు కొడుతున్నాయి.

మనసంతా ఉద్విగ్నంగాఉంది. క్షణమొక యుగంలా గడుస్తోంది.

కొన్నియుగాల తర్వాత ఓ పదేళ్ళ కుర్రాడు ఆ ఇంట్లోనుండి బయటకొచ్చాడు. గోపాలం వాడ్ని మచ్చిక చేసుకొని మిల్క్‌చాక్లెట్ లంచంగా సమర్పించుకొని తన ప్రాణాన్నే వాడి చేతిలో పెడుతున్నట్లుగా తన ప్రేమలేఖని పెట్టి రాధకి ఇవ్వమని పంపాడు.

ప్రేమాయణంలో...

ఆ కుర్రాడు అలా లోనికి వెళ్లాడు.

"హేయ్ గోపాలం...ఇప్పటికి ఈ ప్రేమ చకోరిపై దయగలిగిందా? ధన్యురాల్ని! నీ ఊహలలో ఊయలలూగుతూ నీ పలకరింతల-లో పులకరించిపోతూ కలనే ఇలగా మలచుకొని నీ సన్నిధిలో గడుపుతున్న ఈ దీనురాలిపై ఇప్పటికైనా దయగలుగజేసినందుకు ఆ దేవునికి నమస్సుమాంజలులు.

నా హృదయం రాత్రినుండి చెబుతూనే-ఉంది. 'రాబోయే ఉదయం నీకు శుభోదయం. నీ దేవుడు నీకు ప్రత్యక్షమయ్యే మహోదయం' అని. ఉదయాన్నే కనులు తెరిచే సరికి-'రెక్కలు తొడుక్కొని ఎగిరి వచ్చిన రాజహం-సలా నీ ప్రేమ లేఖ'...దర్శనం ఇచ్చింది. అబ్బ! అది ప్రేమలేఖా? కాదు. ఎంతమాత్రంకాదు. నా హృదయంపై చెక్కిన ప్రేమశాసనం..." ఊహలలో తేలిపోతున్నాడు గోపాలం.

"ఏయ్ ! నువ్వేనా గోపాలం అంటే?...." పిడుగులాంటి కంఠధ్వనికి ఉల్లిపడి తేరుకొనేసరికి ఎదురుగా సినిమాల్లో జగ్గారావులాంటి పర్సనాలిటీ నిల్చొనుంది చేతిలో తను వ్రాసిన ప్రేమలేఖతో.

"అయ్యబాబోయ్ కొంపమునిగింది. రాధకి అన్నయ్య ఉన్నాడని తెలుసుకోకపోవడం తప్పైపోయింది. గోపాలం ఈ రోజుతో నీపని సరి" అనుకోంటూ పరుగందుకోబోయాడు.

"ఎక్కడకు పోతావుబే?" చొక్కా అందుకుంటూ ఇనుప ముక్కల్ని నవులు-తున్నట్లుగా గరగరలాడిందా పర్సనాలిటీ.

"అబ్బే.. ఎక్కడకు పోతాను?" తడ-బడుతూ గోపాలం.

"ఈ ప్రేమలేఖ నీదేనా?" గర్జించాడు.

"అబ్బే నాకేం తెలియదు! రమేష్ చెప్పాడు..అహహ. కాదు కాదు నాదే" నీళ్లు నములుతూ అన్నాడు.

"నీ చుంచెలుక మొహానికి ప్రేమ కావా-ల్సొచ్చిందా? దానికి తోడు నా భార్యకు ప్రేమ లేఖ వ్రాస్తావా?"

"అబ్బే..అదీ..అదీ..రాంగ్ అడ్రస్..అబ్బ మీకండలెంతబాగున్నాయండీ. నాగార్జున ఎరువుతో పెంచారా?" చేత్తో కండల్ని నిమురుతూ అన్నాడు.

"ఏయ్ మాట మార్చకు. నేనసలే మంచోడ్నికాను" గుడ్లురుముతూ అన్నాడు.

"అది తెలుస్తూనే ఉందిలెండి"

"అదిగో మళ్లీ..ఊ సరే! ఏదో కుర్రా-డివని ఇప్పటికి వదిలేస్తున్నాను. ఇంకోసారి ఇలాంటి వేషాలేశావో?" ఉరుముతూ అన్నా-డు.

"అబ్బే ఇంకెందుకేస్తానండీ!" అంటూ వెనక్కి తిరిగి చూడకుండా పలాయన మంత్రం పఠించాడు.

ఎందుకో మొదటిసారిగా మనసంతా నిరాశ ఆవరించుకొంది.

ఆ రోజంతా ఆ సంఘటన మెదడును కలవరపరిచేసింది. ఒక్క రోజులోనే పది లంఖణాలు చేసినవాడిలా డీలా పడిపోయాడు.

గోపాలం అవస్థని చూస్తున్న రమేష్ ఎంతగా ధైర్యం నూరిపోస్తున్నా గోపాలం మనసు మాత్రం కుదుటపడటంలేదు.

రాత్రంతా నిద్రలేమితో బాధపడిన గోపాలాన్ని జాలిజాలిగా చూస్తూ సూర్యుడు తూర్పు కొండపైకి చేరుకున్నాడు.

'మూర్తీభవించిన నిరాశ' లా నైరాశ్యం-లో వున్న గోపాలం ఒక గమ్యం లేకుండా ఎక్కడెక్కడో తిరిగి సాయంకాలానికి పార్కుకి చేరుకున్నాడు.

పచ్చని లాన్‌లో అక్కడక్కడా కూర్చున్న జంటలని చూసేసరికి అదోలా అయిపోయా-

ఫోటో వ్యాఖ్య పోటీ– 20 ఫలితాలు

బహుమతి పొందిన వ్యాఖ్య

'కుక్కపై స్వారీ చేసే చక్కని బుల్లెమ్మా
దానికున్న విశ్వాసం నరునికి లేదమ్మా!''

– సి. కామేశ్వరరావు (కాశీబుగ్గ)



''గుర్రం ఎక్కాలని పిల్లలకైనా వుండదా మక్కువ!
కుక్కకైనా కళ్లెం వేస్తే స్వారీకి ఏమి తక్కువ!''
– సాదు జయలక్ష్మి (ఆకివీడు)

''ఎక్కావు కుక్కను ఎంచక్కా
తాతయ్య వుండగా పక్క
భయమెందుకే బంగరు చుక్క!''
– సాహిత్యాన్వేష్ (నందికొట్కూర్)

''విశ్వాసం గల నేస్తంతో స్నేహం
విశ్వ సౌభ్రాతృత్వానికి సంకేతం!''
– ఎం. ఆర్. వి. సత్యనారాయణమూర్తి (పెనుగొండ)

లక్కీ పేర్లు

వై భక్తవత్సలరావు– నర్సరావుపేట, జి సూర్యం– కాకినాడ, షేక్ అమీనుల్లా– తూబాడు, ఎస్ వరలక్ష్మి– గవరకంచరపాలెం, ఎన్ మనోహరరెడ్డి– చిల్లకూరు, జి పూర్ణతాయారు– అమలాపురం, కె పి ప్రసాద్- సికింద్రాబాద్, పి ప్రశాంతి– కడప, ఎం జయలక్ష్మి– విజయనగరం, ఆర్ కేశవరావు– అనకాపల్లి ●

ప్రేమాయణంలో...

డు. రాధతో తను కూడా అలా కూచొనే అదృష్టం లేదే అని తెగ బాధ పడిపోసాగాడు

నెమ్మదిగా నడుచుకుంటూ ఒక బోగన్-విల్లా చెట్టుక్రిందకు చేరుకున్నాడు. చెట్టునిండా విరగబూసిన పువ్వులు నేలంతా రాలి తివాచీ పరిచినట్లు గమ్మత్తుగా ఉంది.

ఉండుండి ఒక్కసారిగా కుడికన్ను అదిరింది.

ఆ వెనువెంటనే 'దట్టంగా ముసిరిన మబ్బులమధ్య తళుక్కున మెరిసిన శంపాలతలా' రాధ కళ్లముందునుండి సాగిపోయింది.

అంతా ఒక్క క్షణం-

ఉద్వేగంతో గోపాలం గుండె కొట్టుకోడం మానేసి మరుక్షణం రెట్టింపు వేగాన్ని పుంజుకొంది.

''జగమే మారెనులే మధురముగా ఈవేళ-'' పార్క్ రేడియోలో నుంచి పాట మంద్రంగా వినబడుతోంది.

'మంచి తరుణం మించినన్ దొరుకదు' అనుకొంటూ గబగబా రాధ వెళ్లిన వైపు అడుగు లేశాడు గోపాలం

గుల్‌మొహోర్ చెట్టుక్రింద కూర్చున్న రాధ తనవైపే వస్తున్న గోపాలాన్ని చూసి చిరునవ్వు నవ్వింది.

ఆ మాత్రం రెస్పాన్స్ వచ్చినందుకు ఉక్కిరిబిక్కిరైపోయాడు.

''రాధా..నువ్వంటే నా కెంతో ఇష్టం. ..నిజంగా నిజంగా ఐ లవ్ యూ..'' మళ్లీ అవకాశం దొరకదేమోననికంగారుగానూ, ఉద్వేగంగానూ- ఎలిమెంటరీ కుర్రాడు పాఠం అప్పజెప్పినట్లుగా చెప్పేశాడు.

అదే అతను చేసిన తప్పు.

ముందుగా చెంప ఛెళ్లుమంది. ఆ తరువాత కళ్లముందు నక్షత్ర మండలాలు దర్శనమిచ్చాయి. ఉరుములు-మెరుపులు విరుచుకుపడ్డాయి.

తేరుకొని చూసేసరికి తనమీదకు దుముకుతున్న వ్యక్తిని కొందరు బలవంతంగా వెనక్కి లాగుతున్నారు.

''రాస్కెల్ రాధ నా కాబోయే భార్య. ఇంకోసారి రాధ పేరెత్తావంటే నాలుక చీరేస్తాను'' వీరంగం వేస్తున్నాడా వ్యక్తి.

''అయ్యబాబోయ్ ప్రేమంటే పార్కుల-వెంట తిరగడం, యుగళగీతాలు పాడుకోడం.. ఒకరి కళ్లలోకి ఒకరు చూసుకొంటూ యుగాలు గడిపేయడం అనుకున్నానుగానీ అమ్మోయ్..-బాబోయ్..ఇన్ని బాధ లున్నాయా..'' రిక్షాలో కూలబడుతూ అనుకున్నాడు గోపాలం.

అయ్యో అదండీ గోపాలం ప్రేమాయణంలో పిడకల వేట.

ఇప్పుడు సదరు గోపాలం ఏంచేస్తున్నాడంటారా?

తండ్రి చూపిన పిల్ల మెడలో బుద్ధిగా తాళి కట్టేసి ఆపై తల వంచుకొని మరీ ఆఫీసుకు వెళ్లి వస్తున్నాడు.

అన్నట్లు ఏ కేంటీన్‌లోనో- సిటీ బస్-లలోనో- కూరల మార్కెట్ లోనో- లేక ఇటువంటి మరే స్థలంలోనైనా ఈ పాటికి మీకు కనిపించే ఉండాలే.

విద్యార్థులలో అశాంతి ఎందుకు?

రాజకీయనాయకుల ప్రభావం!

కారణాలు ఏమైనప్పటికి నేటి యువతరం ముఖ్యంగా విద్యార్థులలో అశాంతి, అసంతృప్తి రోజు రోజుకి పెరిగిపోతున్న దన్నది నిర్వివాదాంశం వారిని ఆ అశాంతినుంచి తప్పించవలసిన బాధ్యత ఇటు తల్లితండ్రులు, ఉపాధ్యాయులతోపాటు అటు ప్రభుత్వంపైన కూడా వుంది ఈ అశాంతికి కారణాలయిన పరిస్థితులను రాజమండ్రి ఆంధ్రపత్రిక ప్రతినిధి సర్వే చేసి ఈ క్రిందివిధంగా పొందుపరిచారు

రాజకీయ నాయకులు విద్యార్థులను తమ స్వార్థానికి పావులుగా వాడుకుంటున్నారు ఏ ఆందోళన వచ్చినా అందులో విద్యార్థుల పాత్ర కానరాపటం సర్వసాధారణమైపోయింది ఆందోళనలతో నిజానికి విద్యార్థులకు సంబంధం లేకపోయినప్పటికీ స్వార్థపరులైన కొందరు రాజకీయవాదులు వీరికి ఏదో ఆశచూపి వాడుకుంటున్నారు ఇందువల్ల విద్యార్థులు ఇటు చదువు నష్టపోవడమేకాక, శారీరకంగా గాయపడటం కొన్ని సందర్భాలలో ప్రాణాలు సయితం కోల్పోయిన సంఘటనలు వున్నాయి

విద్యార్థులు అనుభవిస్తున్న తీవ్ర అశాంతికి, అసంతృప్తికి మరొక ప్రధాన కారణం నిరుద్యోగం ఎంత కష్టపడి ఎంత ఖర్చు భరించి చదువుకున్నా ఉపాధికి భరోసా లేదన్న భావం వారిలో తీవ్రంగా ఏర్పడి అది క్రమేపి బలపడి నైతికంగా వారిని నిర్వీర్యులుగా చేస్తోంది దానికితోడు ప్రభుత్వం పరీక్షా విధానాలలో విపరీతమైన సడలింపు కల్పించడంతో చదువుపట్ల వారికి ఆసక్తి పోయిందన్న విషయం కూడా ఈ సర్వేలో తెలింది ఆ టెండెన్సీ వుంటే చాలు పరీక్ష పాసయినా కాకపోయినా పైక్లాసుకు పంపడం అంత ఆమోదయోగ్యంకాదు ఇందువల్ల విధిగా చదవాలన్న పట్టుదల విద్యార్థులలో వుండటం లేదు

స్కాలర్‌షిప్పుల బెడద

స్కాలర్‌షిప్పులు బెడద ఏమిటని ఎవరికైనా అనుమానం రావచ్చు లోతుగా పరిశీలిస్తే తప్ప ఇది అర్థంకాదు ఈ సౌకర్యాలు పొందుతున్నవారు పైసా ఖర్చులేకుండా విద్యాభ్యాసం కొనసాగుతున్నందు వల్ల చదువుపై తగినంత శ్రద్ధ చూపడంలేదని ఒక లెక్చరర్ అంటున్నారు ఒక సంవత్సరం పరీక్ష తప్పితే రెండవ సంవత్సరంలో స్కాలర్‌షిప్ సౌకర్యాలు వుండవనే నిబంధన వుంటే పరిస్థితి మెరుగయ్యే అవకాశం వుంటుందని ఆయన అభిప్రాయం

ఒక్క రాజమండ్రిలోనే ప్రభుత్వ కళాశాలలో నే మొత్తం విద్యార్థుల సంఖ్య 1400 కాగా, అందులో 60 శాతం విద్యార్థులకు పైగా స్కాలర్‌షిప్పుల సౌకర్యం అనుభవిస్తున్నారు ఈ పరిస్థితులలో ఆ నిబంధన అమలుచేస్తే, శ్రద్ధగా చదివేవారి సంఖ్య పెరుగుతుందని మరి కొందరు అధ్యాపకులు కూడా అభిప్రాయపడ్డారు

అయితే ఈ సౌకర్యంలో కూడా కొంత రాజకీయం వుంది అందుకనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఈ సౌకర్యం అందించడం జరుగుతోంది

ఇది ఒక సర్వే

ఇందులోని మంచి చెడ్డలను ప్రభుత్వాలు పరిశీలించవలసివుంది అయితే ఈ స్కాలర్‌షిప్పులు సద్వినియోగం చేసుకునే విద్యార్థులు లేకపోలేదు స్థానికేతరమయిన విద్యార్థులకు నెలకు రు 170/- చొప్పున, స్థానిక విద్యార్థులకు రు 70/- చొ న స్కాలర్‌షిప్పు మొత్తాలు అందజేయబడుతున్నాయి

సిలబస్ వ్యవహారం

సిలబస్ చాలా కష్టతరంగా వుంటోందని చాలామంది విద్యార్థులు వ్యక్తంచేశారు చదువుకి, చేయబోయే ఉద్యోగానికి పొంతన వుండనప్పుడు ఇంత కష్టతరమైన సిలబస్ వుంచడంలో అర్థంలేదని కొందరి విద్యార్థుల అభిప్రాయంగా వినవచ్చింది

మరొక ఇబ్బంది ఏమిటంటే, కాన్వెంటు స్కూళ్ళు చాలావాటిలో లెక్కలు నేర్పటంలో తక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతోంది వీరు డిగ్రీ స్థాయికి వచ్చాక ఇబ్బంది స్పష్టంగా కన్పిస్తోంది అంతేకాకుండా డిగ్రీ స్థాయిలో విద్యాబోధన ప్రాంతీయభాషలో వుండటంతో డిగ్రీ పొందినా, నాలుగు ఇంగ్లీషు పంక్తులు తప్పులు లేకుండా వ్రాయడం గగనంగా వుంటోంది నిత్య జీవితంలో ఆంగ్ల భాషా పరిజ్ఞానంలేని లోటు కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది

నిరుద్యోగ కర్మాగారాలు

కాలేజీలను, విశ్వవిద్యాలయాలను నిరుద్యోగులను ఉత్పత్తి చేస్తున్న కర్మాగారాలని విద్యార్థిలోకం భావిస్తే అందులో ఆశ్చర్యం లేదు

విద్యార్థిలోకంలో అశాంతి, అసంతృప్తి దేశప్రగతికి, సమాజ అభివృద్ధికి ఎంతో హానిచేస్తాయి ఈ పరిస్థితులను ఇటు ప్రభుత్వం, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు సంయుక్తంగా లోతుగా అధ్యయనంచేసి, పరిష్కార మార్గం కనుగొన వలసిన అవసరం ఎంతైనా వుంది ఇది నిర్లక్ష్యం చేయాల్సిన సమస్య కానేకాదు తక్షణం దృష్టిని కేంద్రీకరించవలసిన ముఖ్య అంశం, ప్రధాన సమస్య పరిష్కారమార్గం ఎంత త్వరగా ...తే దేశానికి అంతమంచిది లేకపోతే తీవ్ర పరిణామాలు ఏర్పడటం అనివార్యమవుతుందేమో!

— కంచుమర్తి శ్రీరాములు

"రేఖా పొగరు!"



శ్రీదేవి నెం 1 అయిపోయిందని గొప్ప కోపంగా వుందన్న నిందలు మోస్తున్న 'రేఖా'కి ఒక్కోసారి నిజంగానే 'తిక్క' రేగిపోతుంది శ్రీదేవి "నాగినా" చిత్రంతో రూపాయిల కొండమీద కెక్కి కూర్చుంది పగపట్టిన త్రాచుపామై పోయిన రేఖ శేష్‌నాగ్ అనే బయోస్కోపులో నటిస్తానని చెప్పుకుంది దీనికి డ్యాన్సు డైరెక్టర్ సరోజ్‌ఖాన్ రిహార్సలు చేయిస్తాను కమాన్ డ్యాన్స్ అన్నాడు 'రేఖా'తో "బుస్సుమంది రేఖా" నేన్నీతో రిహార్సలు చెయ్యడమా? నో నా యిష్టమొచ్చినట్లు నే డ్యాన్స్ చేస్తానని సెట్‌మీద నుంచి వెళ్ళిపోయిందిట

సీరియల్

పంచశూలమ్

విశ్వప్రసాద్

45

(గత సంచిక తరువాయి)

జరిగినకథ-10: జోషీ కేసును దర్యాప్తు చేసే ఆలీషాని పంచశూలమ్ పంపిన యువకుడు హతమార్చి అతని స్థానంలో'షా'గా చెలామణి అవుతుంటాడు. జయరాజ్ కొడుకు మోహన్‌తో పెళ్ళి కావల్సిన గురూజీ కూతురు మీనాక్షి అంధురాలు అవుతుంది. పంచశూలమ్ మోహన్‌ని కిడ్నాప్ చేస్తాడు. రక్తపు మడుగులో స్పృహతప్పిపడివున్న ఎం.ఎల్.ఎ. దీపాదేవిని ఆస్పత్రిలో చేరుస్తాడు షా దీపాదేవి మాజీ భర్త భీమరాజు పోలీసు లాకప్‌లో హత్య గావింపబడతాడు.

అర్ధరాత్రి కావస్తోంది

అప్పుడే సూర్యుడు ఉదయిస్తున్నాడు మదన్‌కి

షకీలా యిచ్చిన విస్కీ పెగ్ తాగాడు

వాటర్ టబ్‌లో పడుకోబెట్టింది టీనా

షాంపూతో అతని తల రుద్దింది షీలా

పాదాలకు సోపు రాసింది పద్మజ

వీపు తోమింది ఊర్వశి

టబ్‌లోంచి లేచాడు మదన్

ఆరుగురూ షవర్‌కిందకు వచ్చారు ఒకరి మీద మరొకరు నీళ్ళు పోసుకున్నారు వాళ్ళతో బాటు బాత్‌రూమ్ కూడా జలకమాడింది తలంటి పోసుకుంది తరించిపోయింది

అంతా డ్రస్సింగ్ రూమ్‌లోకి వచ్చారు

ఓ కుర్చీ మీద నిలబడింది టీనా మదన్ తల టవల్‌తో తుడిచింది

అతని ఒళ్ళు కాళ్ళు తువ్వాలుతో ఒత్తారు షకీలా, షీలాలు

ఓ టవల్ నడుముకు చుట్టుకున్నాడు మదన్

ఐదుగురు యువతులు ఒళ్ళు తుడుచుకుని, తువ్వాళ్ళు కప్పుకున్నారు అక్కడ నుండి బెడ్ రూమ్‌లోకి వచ్చారు అరుగురూ

గదిని ఆక్రమించుకుని ఉంది- పదిమంది పడుకోవడానికి సరిపోయే విశాలమైన మంచం అరంగుళాల ఎత్తుగల ఫోమ్ బెడ్ ఉంది- దాని మీద పైన సిల్కు దుప్పట్లు, ఫోమ్ తలగళ్ళు ఉన్నాయి

బుట్టలోని మల్లెపూలు దుప్పటి మీద చల్లింది ఊర్వశి

చార్లీ సెంటు స్ప్రే చేసింది షకీలా

ఆరు గ్లాసుల్లో జానీవాకర్ విస్కీ వేసింది టీనా

సోడా కలిపింది షీలా

ఐస్ క్యూబ్స్ వేసింది పద్మజ

తలొక గ్లాసు యిచ్చింది ఊర్వశి

ఆరు గ్లాసులు పైకి లేచాయి ఒక దానికొకటి డీకొట్టాయి

"చియర్స్" అన్నాడు మదన్

"చియర్స్ పర్ ది హెల్త్ ఆఫ్- క్యుపిడ్" అన్నారు ఐదుగురూ ఒకేసారి

"ఢాం " తుపాకి శబ్దానికి గది ప్రతిధ్వనించింది.

అదిరిపడ్డారు ఐదుగురు యువతులూ నలుగురి చేతుల్లోంచి గ్లాసులు జారిపోయాయి. అంతా కంగారుగా గుమ్మం వైపు చూశారు.

తుపాకి పట్టుకుని- పర్వతంలా, గుమ్మం దగ్గర నిలుచున్నాడు సుభాష్!!!

ఐదుగురు యువతులూ భయంతో కంపించి పోయారు మదన్ వెనక్కి వెళ్ళి నిలుచున్నారు

"నా లాంగ్ కోట్ " ఊర్వశిని ఉద్దేశించి అన్నాడు మదన్

కోటు యిచ్చింది ఊర్వశి

దానిని తొడుక్కుని, బటన్స్ పెట్టుకుంటూ రెండడుగులు ముందుకు వచ్చాడు మదన్

ఐదుగురు యువతులూ భయపడుతూ పక్క గదిలోకెళ్ళారు తలుపులు మూసుకున్నారు

"వెల్‌కమ్, మిస్టర్ సుభాష్!" చెయ్యి ముందుకు చాపుతూ ఆహ్వానించాడు మదన్

చెయ్యి అందివ్వలేదు కరచాలనం చెయ్యలేదు "నీ ఆతిథ్యం కోసం రాలేదు, నేను" అన్నాడు కోపంగా సుభాష్

"దేనికి వచ్చారో సెలవివ్వండి"

"నీ అసలు రంగు తెలుసుకోడానికి"

"దీని కోసం యింత శ్రమపడి, ఈ అర్ధరాత్రిపూట రానక్కర్లేదు మీరు ఫోన్‌లో అడిగినా'చెప్పేవాడిని"

"ఈ జలక్రీడలు, శృంగార ఘట్టాలే చెప్పేవాడివా?"

"తప్పేముంది? వయసు వచ్చిన ప్రతి ఒక్కరికి సెక్స్ మీద కోరిక ఉంటుంది".

"ఇదేనా జీవితం?"

"జీవితం యిది కాదు దినచర్యల్లోని ఓ భాగం యిది"

"ఈ విలాసాల కోసమేనా నువ్వు తప్పుడు పనులు చేస్తున్నావ్?"

"చెప్పేవాళ్ళకు లేని తప్పు నాకెందుకుంటుంది? అయినా నాకు కావలసింది డబ్బు దాని కోసం ఏం చెప్పినా చేస్తాను"

"నీ ప్రాణం కావాలన్నా యిస్తావా?"

"ఇస్తాను సంతోషంగా యిస్తాను కాని, దాని మీద వచ్చే డబ్బును అనుభవించ గల ఆత్మీయులు లేరు నాకు కనుక, నా ప్రాణాలు అమ్మవలసిన అవసరంలేదు "

"బరితెగించి మాట్లాడుతున్నావ్!"

"నిజమే కాదనను ఒకరికి భయపడవలసిన అవసరం లేదు నాకు"

"జీవితానికి ఓ లక్ష్యం లేదా?"

"అలాంటి పెద్ద పెద్ద శబ్దాలకు అర్థం తెలియదు నాకు ఏకాకిని బతుకు మీద విసుగెత్తిపోయాను అందుకే అందినంత ఆనందాన్ని అనుభవిస్తున్నాను ఆ ఆనందాన్ని కొనుక్కోవడానికి డబ్బు కావాలి దాని కోసం ఎవరు ఏమి చెప్పినా చేస్తాను, అదే నా వృత్తి"

"మీనింగ్‌లెస్"

"అంతేకాదు- యూస్‌లెస్, నాన్‌సెన్స్, న్యూసెన్స్ లైఫ్ నాది- సుభాష్! ఒక్క విషయం అడగుతాను, చెబుతారా?"

"ఏమిటది?"

"మీ తల్లి ఎవరో, తండ్రి ఎవరో మీకు తెలుసా?"

"తెలీదు"

"అలాగే నా తల్లి ఎవరో, తండ్రి ఎవరో నాకూ తెలీదు"

ఆశ్చర్యంగా మదన్ వంక చూశాడు సుభాష్

"మన తల్లిదండ్రుల కామజ్వాలలకు ప్రతిఫలంగా మనం పుట్టాము సమాజానికి దూరంగా విసిరి వేయబడ్డాం అనాధలమైపోయాం"

మధన్‌లోని భావోద్రేకాన్ని చూసేసరికి మరీ ఆశ్చర్యం కలిగింది సుభాష్‌కి

తన ధోరణిలో మునిగిపోయి తిరిగి యిలా అన్నాడు మదన్ -


"కాని, మీరు అదృష్టవంతులు మీ తండ్రి మీకు కనిపించక పోయినా, పరోక్షంగా ఉండి మీకు ఎంతో సహాయం చేసారు మిమ్మల్ని విదేశాలకు పంపించి చదివించారు ఇంగ్లాండులో ఓ రామచిలుక మిమ్మల్ని వరించింది ఆమె ను పెళ్ళి చేసుకున్నారు ఇండియాకు తిరిగివచ్చి, స్కూటర్స్ ఫ్యాక్టరీ పెట్టారు పరువు ప్రతిష్ఠలతో బతుకుతున్నారు ఇదంతా మీ తండ్రి చలువ ఆయన చేసిన సహాయమే ఈనాడు మిమ్మల్ని మనిషిగా నిలబెట్టింది ఆ మహానుభావుణ్ణి తలచుకుంటూ జీవితమంతా పూజలు చెయ్యాలి మీరు "

అతని మాటలు విని స్తంభించిపోయాడు సుభాష్

అతని ముఖ కవళికలు గమనించి మళ్ళీ చెప్ప నారంభించాడు మదన్

"కాని కాని, ఓ భిక్షగత్తె దగ్గర పెరిగాను నేను





చిన్నప్పుడు భిక్షమెత్తాను ఎంగిలి ఆకులు తిన్నాను కూలీ-నాలీ చేశాను కొద్దో గొప్పో చదువుకున్నాను ఉద్యోగం కోసం కాళ్ళు అరిగిపోయేటట్లు తిరిగాను

కులం అడిగారు తండ్రి పేరు చెప్పమన్నారు ఎన్ని డిగ్రీలున్నాయని అడిగారు ఎంత లంచం యివ్వగలవని ప్రశ్నించారు ఏం చెబుతాను? ఏం చెప్పగలను???

నాకు కులం లేదు తండ్రి లేడు డిగ్రీలు లేవు పైసా ఆస్తి లేదు

-అష్టకష్టాలు పడ్డాను చదువు కోసం తపించాను పదో తరగతి మూడుసార్లు ఫెయిలయ్యాను కూలి పని చేస్తూ, పెంచిన తల్లిని పోషిస్తూ, అంతవరకు చదవడమే గొప్ప విశేషం

వయసు ఎదుగుతోంది కోరికలు పెరుగుతున్నాయి ఇంతలో నన్ను పెంచిన తల్లి చనిపోయింది ఒంటరివాడినయ్యాను ఎక్కడెక్కడో తిరిగాను మద్రాసుకు మకాం మార్చాను మళ్లీ ఉద్యోగం కోసం ప్రయత్నించాను

ఓ ఆఫీసులో బోయ్ నౌకరీకి వెయ్యి రూపాయ లిమ్మని అడిగాడు మేనేజరు

అతనికి లంచం యివ్వడంకోసం చిన్న, చిన్న దొంగతనాలు చేశాను వెయ్యి రూపాయలు మేనేజర్ కిచ్చాను కాని, అతను ఉద్యోగం యివ్వలేదు మూడు నెల్ల తర్వాత రమ్మన్నాడు ఓపిగ్గా మూడు నెలలు గడిపాను మరో రెండు నెలలు వాయిదా వేశాడు చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ, కాలాన్ని వెళ్ళబుచ్చాను మరో నెల ఆగమన్నాడు అతను మాయ మాటలు చెప్పి, నన్ను మోసగిస్తున్నాడని అర్థం జేసుకున్నాను డబ్బు తిరిగి యివ్వమని అడిగాను దొంగ కేసు పెట్టి, పోలీసులకు అప్పగిస్తానన్నాడు నాకు కోపం, ఉక్రోషం ఆగలేదు టేబిల్‌మీది రూళ్ళకర్రతో అతని తల పగలగొట్టాను

అక్కడినుండి ఒంగుళూరు పారిపోయాను ఉద్యోగాల కోసం వెదికేకంటే దొంగతనాలే మంచిదనిపించింది దానినే వృత్తిగా చేసుకున్నాను

ఇంతలో, పెద్ద మనిషిగా చెలామణి అవుతున్న ఓ దుర్మార్గుడితో పరిచయం అయింది అతని దగ్గర శిష్యుడిగా చేరాను దొంగతనాలకు, దౌర్జన్యాలకు సంబంధించిన కీలక రహస్యాలు తెలుసుకున్నాను వాటినే వృత్తిగా పెట్టుకున్నాను డబ్బు సంపాదిస్తున్నాను సుఖాలు అనుభవిస్తున్నాను కాలం గడిచిపోతోంది

ఓ సంవత్సరం క్రితం ఆ పెద్ద మనిషిని పోలీసులు పట్టుకున్నారు రకరకాల కేసులు పెట్టారు ఆరు సంవత్సరాలు శిక్ష వేశారు కోర్టువారు

ఇహ అక్కడ ఉండకూడదని హైద్రాబాదు వచ్చాను ఏ పనికైనా సరే నన్ను ఉపయోగించుకోమని, మీలాంటి పెద్దవారందరికీ నా ఫోన్ నెంబర్, సుకార్డు యిచ్చాను ఎవరో ఒకరు ఏదో పని చెబుతున్నారు డబ్బు యిస్తున్నారు అనుబవిస్తున్నాను, ఆనందిస్తున్నాను

అది సరే సుబాష్! ఇంతకూ, నా వ్యక్తిగత జీవితంతో జోక్యం కలగజేసుకోడానికి మీకేం అదికారముంది?''

బూటు కాలితో తలుపును తన్నాడు సుభాష్ పళ్ళు పటపట కొరికాడు "దొంగతనాలు దౌర్జన్యాలు చెయ్యడం తప్పు కాదా?'' కోపంగా అడిగాడు

"తప్పే ఒప్పుకుంటాను మీనాక్షిని కిడ్నాప్ చేసి తీసుకురమ్మనడం, ఆమె కళ్ళు తీసెయ్యడం తప్పుకాదా ?'' తీక్షణంగా ప్రశ్నించాడు మదన్

''అది కక్ష-ప్రతీకార జ్వాల ''

''కక్ష, ప్రతీకారాలు కూడా అపరాధానికి మారుపేర్లే అవీ దౌర్జన్యాలే, చట్ట విరుద్ధాలే ముందు మీ తప్పులు సవరించుకోండి తర్వాత వచ్చి నాకు నీతులు చెప్పండి ''

''షటప్ ' గర్జించాడు సుబాష్

అరికాలిమంట నెత్తికెక్కి పోయింది మదన్‌కి ఓమారు హుంకరించాడు అంతలోనే తమాయించుకున్నాడు బలవంతంగా చిరునవ్వు తెచ్చుకున్నాడు ''సుభాష్! ఈ మాట నువ్వు గేటు బైట అని ఉంటే నీ నాలుక పీకేసేవాడిని కాని, నా యింట్లోకి వచ్చావ్ ఇంటికి వచ్చిన వారిని అవమానించడం మర్యాద కాదు నువ్వు వచ్చిన పని ఏమిటో చెప్పు '' అన్నాడు

అతను ప్రయోగించిన ఏక వచనాన్ని గుర్తించాడు సుభాష్ కాని పట్టించుకో లేదు

"ఇవ్వాళ నువ్వు నా బంగ్లాకు వచ్చావా?'' అడిగాడు

"వచ్చాను, పాల్‌ని బెదిరించాను, 40 వేల రూపాయలు తీసుకున్నాను ''

''అది దౌర్జన్యం కాదా?''

''కాదు మీనాక్షిని తీసుకొస్తే, లక్ష రూపాయ లిస్తానన్నావు తీసుకొచ్చి, అప్పగించాక 80 వేలిచ్చి, లక్ష రూపాయ లన్నాడు పాల్. డెలిబ్రేట్‌గా నన్ను మోసగించాడు మోసానికి రెట్టింపు మోసం చెయ్యడం అలవాటు నాకు''

''అది తప్పుకాదా?''

''ఇరవై వేలు తక్కువ యివ్వడం తప్పుకాదా?''

''పొరపాటు జరిగి ఉంటుంది ''

''అందుకే మరో 20 వేలు జుల్మానా వేశాను 40 వేలు తీసుకున్నాను అలా చేస్తానని కూడా నీకు చెప్పాను ''

''ఆ 20 వేలు యిచ్చేయ్ ''

''తీసుకున్న డబ్బు తిరిగి యిచ్చే అలవాటు లేదు నాకు ''

''నేనెవరో తెలుసా?''

''కోపిష్టివి ఆవేశంలో నిన్ను నువ్వే హింసించుకునే ముక్కోపివి ''

''డబ్బు తిరిగి యివ్వకపోతే ఏం చేస్తానో తెలుసా?''

''ఏం చెయ్యగలవ్?''

''నీ ప్రాణాలు తీస్తాను.''

''నీ బాబు తరం కాదు.''

''షటప్ '' కోపంతో గర్జించాడు సుభాష్.

''గెటవుట్ '' గది ప్రతిధ్వనించేటట్లు అరిచాడు మదన్

ఆవేశాన్ని అణచుకోలేకపోయాడు సుభాష్ చేతిలోని తుపాకి పైకెత్తాడు

మరుక్షణంలోనే మదన్ కాలు బాణంలా గాలిలోకి లేచింది

సుభాష్ చేతిలోని తుపాకి తూలి క్రింద పడింది

కోపోద్రేకాలతో వూగిపోయాడు సుభాష్. పైకెగిరి మదన్ గుండెలమీద తన్నాడు

వెనక్కి తూలి మంచంమీద పడ్డాడు మదన్.

అమాంతంగా మళ్ళీ ఎగిరి అతని మీదకు దుమికాడు సుభాష్

ఆ ఒత్తిడికి మంచం విరిగిపోయింది

ఇద్దరూ ఒకరిమీద మరొకరు దొర్లుతూ - ఫోమ్ బెడ్ మీద నుండి కింద పడ్డారు పిడికిళ్ళు బిగించి

గుద్దుకున్నారు.

మెరుపులా లేచాడు మదన్. విస్కీ బాటిల్ అందుకున్నాడు.

అదే సమయంలో - క్రింద పడిన తుపాకి అందుకున్నాడు సుభాష్.

ఇద్దరూ నిటారుగా నిలుచున్నారు.

కోడి పుంజుల్లా ఒకరినొకరు చూసుకున్నారు!

గొర్రె పొట్టేళ్ళులా తలలు ఆడించారు!!

అచ్చోసిన ఆంబోతుల్లా అరిచారు!!

మదమెక్కిన ఏనుగుల్లా తలబడటానికి సిద్ధమయ్యారు!!

బాటిల్ చేత్తో పట్టుకుని, గోడకేసి కొట్టాడు మదన్. నిలువునా బద్దలయింది. కత్తిలా తయారయింది బాటిల్. దానిని పైకెత్తి పట్టుకున్నాడు- బల్లెంలా. గురి చూసి, సుభాష్ గుండెలమీద విసరడానికి సిద్ధమయ్యాడు!

తుపాకి గురి పెట్టాడు సుభాష్. మదన్ని కాల్చడానికి రెడీ అయ్యాడు.

ఇంతలో -

మెరుపులా, ఓ చెయ్యి వచ్చింది వెనక నుండి. తుపాకీని బలంగా పట్టుకుంది.

తల తిప్పి చూశాడు సుభాష్.

ముందుకు దృష్టిని సారించాడు మదన్.

సుభాష్ వెనక నిలబడి ఉన్నాడు పంచశూలమ్! తుపాకి స్వాధీనం చేసుకున్నాడు. చిరునవ్వు నవ్వుతూ వాళ్ళిద్దరి మధ్యకు వచ్చాడు. "మై గుడ్ బోయెస్! రెండు పర్వతాలు ఢీ కొంటే, మధ్యలో ఎన్నో ప్రాణాలు బలైపోతాయి." అన్నాడు గంభీరంగా.

"ఒకరి గురించి ఆలోచించవలసిన అవసరం లేదు నాకు. మదన్ చేసిన దౌర్జన్యాన్ని సహించలేను. అతని అంతు చూస్తాను" అన్నాడు సుభాష్.

"అదే పని నేను కూడా చేస్తాను." మదన్ చెప్పాడు.

"ఇద్దరూ ఉద్రేకంలో ఉన్నారు. సుభాష్! నువ్వు తుపాకి ఎత్తేసరికి అవమానాన్ని భరించలేక పోయాడు మదన్. అఫ్‌కోర్స్! ఇద్దరిదీ ఒకే రక్తం. అందుకే త్రాసులో తూచినట్లు, యిద్దరిలోను ఒకే విధమైన భావోద్రేకాలు కలిగాయి."

"ఏమన్నారు, శూలమ్ సాబ్?" ఉలిక్కిపడి రెట్టించాడు మదన్.

"మా ఇద్దరిదీ ఒకే రక్తమా?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు సుభాష్.

"ఔను. మీ ఇద్దరిదీ ఒకే రక్తం" దృఢంగా అన్నాడు పంచశూలమ్.

"అంటే- మేమిద్దరం.... "ఏదో అడగబోయాడు మదన్.

"యించు మించు అన్నదమ్ములు...." వాక్యాన్ని పూర్తి చేశాడు పంచశూలమ్.

"మా తల్లిదండ్రులెవరో తెలుసా మీకు?" కుతూహలంగా ప్రశ్నించాడు సుభాష్.

"తెలుసు."

"నా తండ్రి పేరు చెప్పండి శూలమ్ సాబ్!"

"దేనికి?"

"అతన్ని ముక్కలు-ముక్కలుగా నరికేస్తాను."

"ఎందుకు?"

"నా తల్లిని మోసగించి, నన్ను అనాధుని చేసినందుకు...."

"పొరపడుతున్నావ్, మదన్!.... ఇంతవరకు సుభాష్ తండ్రి మహానుభావుడని, ఆయనకు పూజలు చెయ్యాలని అన్నావ్. నీ తండ్రి కూడా అంతటివాడే". అని, మదన్ ముఖంలోకి చూశాడు పంచశూలమ్.

మౌనంగా నిలుచున్నాడు మదన్.

"నీ తల్లి నిన్ను కన్నది. కాని, నీ మీద మమకారం పెట్టుకోలేదు. నీ తండ్రికి చెప్పలేదు. ఓ భిక్షగత్తెకు భిక్షంగా పారేసింది నిన్ను. ఆ భిక్షగత్తెను వెదుక్కుంటూ- నీ కోసం, నీ తండ్రి యిండియా అంతా తిరిగాడు. కాని, భిక్షగత్తె కనిపించలేదు. నీ ఆచూకీ తెలియలేదు. పసిబిడ్డగా వున్నప్పుడే నీ జాడ నీ తండ్రికి తెలిసి ఉంటే, ఎన్నో సౌకర్యాలు కలిగించి, నిన్ను కూడా యోగ్యునిగా చేసేవాడు" అని మళ్ళీ అతని కళ్ళల్లోకి చూశాడు పంచశూలమ్.

అప్పటికీ మాట్లాడలేదు మదన్.

భలే కవలలు!



పోట్లాటలో అమ్మాయిదే గెలుపు!

హరీష్, హరిత 1977, జూన్ ఐదవ తారీఖున ఐదు నిమిషాల తేడాతో జన్మించారు. మొదటి పుట్టిన రోజుననే 'వనిత' మాసపత్రికలో "ఆరోగ్యమైన కవలలు"గా బహుమతిపొందారు. ఇప్పుడు బళ్ళారి సెంట్‌ఫిలోమినా కాన్వెంట్‌లో ఏడవ తరగతి చదువుతున్నారు. చదువులో ఇద్దరూ ఫస్టే. వీరిద్దరికి రూపంలో అసలు పోలికేలేదు. స్వభావంలో కూడ హరిత గడుగ్గాయి. హరీష్ నెమ్మది. ఇద్దరు డాన్స్ ప్రోగ్రాములు యిస్తారు. చాలా బహుమతులు గెలుచుకున్నారు. అయితే హరితకి సంగీతమంటేనే యిష్టం. హరీష్‌కి డాన్స్ అంటే ప్రాణం. అఖిల భారతస్థాయిలో హరీష్‌కి భరతనాట్యం, కూచిపూడిలలో, హరితకు కర్నాటక సంగీతంలో ప్రయిజులు వచ్చాయి. ఇద్దరూ పోట్లాడుకుంటే మాత్రం హరితదే గెలుపు. వీరికి ఒక అక్క విజేత, తమ్ముడు శిరీష్ వున్నారు. వీరి నల్గురికి బయట వేరే స్నేహితులే అవసరంలేదు. బళ్ళారిలో ఇంటా, బయటా అందరూ వీరిని "బాదామీస్" అని పిలుస్తారు.

– శ్రీమతి బాదామి సుధ, బళ్ళారి.

పంచశూలమ్

"మై బోయ్! మదన్! నీ తండ్రి దురదృష్ట జాతకుడే గాని దరిద్రుడు కాడు. స్వతహా ఆస్తిపరుడు, దేశదేశాలు తిరిగి ఎంతో డబ్బు సంపాదించాడు."

"ఇప్పుడాయన ఎక్కడున్నారు?" ప్రశ్నించాడు మదన్.

"ఇక్కడే...."

"ఆయన మీకు తెలుసా?"

"తెలుసు."

"నేను తెలుసా ఆయనకు?"

"ఆఁ! ఈ మధ్యనే నిన్ను గుర్తించాడు."

"నా తల్లి ఎక్కడుంది?"

"ఇక్కడే-హైదరాబాద్‌లో నే...."

"ఎవరామె?"

"తెలుసుకుని ఏం చేస్తావ్?"

"కాల్చి చంపేస్తాను, శూలమ్ సాబ్!"

చిన్నగా నవ్వాడు పంచశూలమ్. ఎడం చేత్తో గడ్డం దువ్వుకుంటూ, కుడి చేతి మీద నున్న పచ్చబొట్టు వంక చూసుకున్నాడు. "దానివల్ల ప్రయోజనమేమిటి?" అడిగాడు.

"నా బాధ తీరుతుంది. నా గుండెల్లోని ఆవేదన చల్లారుతుంది."

"నువ్వు చంపితే, హాయిగా చచ్చిపోతుంది".

"అదే నాకు కావాలి".

"ఆ తర్వాత నీ బాధను, క్షోభను, ఆవేశాన్ని అర్థం చేసుకొనే అవకాశం ఆమెకు ఉండదు".

ప్రశ్నార్థకంగా పంచశూలమ్ ముఖంలోకి చూశాడు మదన్.

"కనుక, శత్రువుల్ని- ప్రత్యేకించి, నమ్మించి మోసం చేసిన కృతఘ్నుల్ని ఒక్కసారిగా చంపకూడదు".

"ఏం చెయ్యమంటారో చెప్పండి. మీరు చెప్పినట్లు అక్షరాలా చేస్తాను" అన్నాడు అమాయకంగా మదన్.

"అహింసావాదిని నేను.... కాని, యిలాంటి విషయాల్లో హింస తప్పదు".

"చెప్పండి- ఏం చెయ్యమంటారు?"

"రోజుకో అంగుళం చొప్పున నరకాలి. వాళ్ళకు బుద్ధి వచ్చేంతవరకు చిత్రహింసలు పెట్టాలి. వారి బాధను, నికృష్ట పరిస్థితిని చూసి ప్రపంచంలోని కృతఘ్నులు, మోసగాళ్ళు, దుర్మార్గులు, ద్రోహులు గజగజ వణికిపోవాలి. కళ్ళు పగిలిపోవాలి. గుండెలు బ్రద్ధలై చచ్చిపోవాలి" అన్నాడు పంచశూలమ్ ఆవేశాన్ని అణుచుకోడానికి ప్రయత్నిస్తూ.

"ఆల్‌రైట్.... అదే పని చేస్తాం. మా తల్లిదండ్రు లెవరో చెప్పండి". సూటిగా అడిగాడు సుభాష్.

"చేసిన తప్పులు మరచిపోయారు- మీ యిద్దరి తల్లులూ. ప్రస్తుతం కోటీశ్వరుల్లా చలామణీ అవుతున్నారు...."

"మా తండ్రులు....?"

"గడిచిన దురదృష్టపు జీవితాన్ని తలచుకుంటూ అజ్ఞాతవాసంలో ఉన్నాడు మీ తండ్రి".

"అంటే, మా యిద్దరి తండ్రీ ఒక్కడేనా?" అడిగాడు సుభాష్.

"ఔను".

"తల్లులు వేరా?" మదన్ ప్రశ్నించాడు.

"ఔను".

"వాళ్ళ పేర్లు చెప్పండి, శూలమ్ సాబ్!"

"సమయం వచ్చినప్పుడు మీకే తెలుస్తుంది. నేను చెప్పక్కర్లేదు."

"ఇంతకూ మీరెవరు?"

"మీ శ్రేయోభిలాషిని...."

ఏదో అనుమానం కదిలింది సుభాష్ మెదడులో. "మీ పేరు నిజంగా పంచశూలమేనా?" ప్రశ్నించాడు.


ఒక్క క్షణం మౌనం వహించాడు పంచశూలమ్. వెంటనే సమాధానమివ్వలేక పైప్‌లో పొగాకు వేసి వెలిగించాడు. రెండుసార్లు పొగ పీల్చాడు.

"మా తమ్ముడు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి, శూలమ్ సాబ్!" ఒత్తిడి చేశాడు మదన్.

కుడిచేతి మీది పచ్చబొట్టు చూపించాడు. "ప్రస్తుతం నా గురించి యింతకంటే ఎక్కువ తెలుసుకోనక్కర్లేదు" అని. పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ, అక్కడ నుండి వెళ్ళిపోయాడు పంచశూలమ్.

ఆశ్చర్యంగా ఒకరి ముఖం మరొకరు చూసుకుంటూ, బొమ్మల్లా నిలబడిపోయారు- మదన్, సుభాష్‌లు!!!

(ఇంకా ఉంది)



పిత్తాశయంలో రాళ్ళు

మనమూ-మన ఆరోగ్యం

ఉదరసంబంధమైన అన్నివ్యాధులూ- వాటివైనం!

డా. పట్టాభిశీతారామయ్య (సర్జన్) తో
స్పెషల్ యింటర్వ్యూ: హిప్నాటిస్టు టి.ఎస్.రావు

ప్ర: డాక్టరుగారూ, గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్ అంటే ఏమిటి? దానికి పూర్తి నివారణ వుందా?

జ: గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్ అనేది ఒక జబ్బు కాదు. కొన్ని కొన్ని జబ్బులలో ఉండే లక్షణం. జీర్ణకోశం వుండు, అమీబియాసిస్, అజీర్ణము ఈ సమస్య తెస్తాయి. వీటిని గుర్తించి చికిత్స చేయించుకోవాలి. ఒక్కొక్కసారి ప్రమాదకరమైన జబ్బులు కూడా గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్ అని అశ్రద్ధ చేయబడతాయి. వీటిలో కేన్సర్, గుండె జబ్బు, పేగులు అడ్డంబడటం, 40 సం.లు పైబడ్డవాళ్లు క్రొత్తగా గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్ వస్తే అశ్రద్ధ చేయకూడదు. సరి అయిన కారణాన్ని గుర్తించి చికిత్స చేస్తే తగ్గిపోతుంది.


ప్ర: కడుపులో 'అల్సర్' ఏర్పడటానికి కారణాలు ఏమిటి?

జ: 'అల్సర్' అంటే పుండు. ఈ అల్సర్ జీర్ణకోశంలోగాని దాని నుండి ఆహారము బయటకు వెళ్లే ప్రేగులోగానిఏర్పడవచ్చు. దాని ఉనికినిబట్టి 'గ్యాస్ట్రిక్ అల్సర్' లేక "డుయోడినల్ అల్సర్" అంటారు. డుయోడినల్ అల్సర్ సాధారణంగా ఎక్కువమందిలో వస్తుంటుంది. ఇది మొండి జబ్బు. మందులు వాడితే తగ్గుతుంది. ఆపగానే మళ్లా వస్తుంది. కొన్ని సందర్భాలలో ఆపరేషన్ అవసరమవుతుంది. ఈ అల్సర్ ఖచ్చితంగా ఫలానా కారణం వలన వస్తుందనేది చెప్పలేము. ఎందుకంటే ఇది క్రిములవలన కలిగే జబ్బుకాదు. జీర్ణకోశంలో వచ్చే కొన్ని కొన్ని మార్పుల వల్ల ఇది ఏర్పడుతుంది. ముఖ్యంగా జీర్ణకోశంలో తయారయ్యే ఆమ్లము ఎక్కువయినపుడు, దాన్ని విరిచేశక్తి జీర్ణకోశంలో తగ్గినా ఇది జీర్ణకోశం యొక్క లోపలి పొరలపై పనిచేసి పుండును చేస్తుంది. అదే అల్సర్. ఇది మామూలుగా అల్సర్ ఏర్పడే విధానం. అయితే ఇంకా ఇతర కారణాలు కూడా అల్సర్ ఏర్పడడానికి దోహదం చేస్తాయి. వాటిలో మానసికంగా వత్తిడులకు ఎక్కువ లోనవడం, అధికంగా ధూమపానం చేయడం (పొగ త్రాగనివారికన్నా 4 రెట్లు అధికం), మద్యపానం అధికంగా సేవించడం కొన్ని రకాలైన మందులు ఎక్కువగా వాడటం వేపుడు కూరలు, మసాలాలు, నిర్ణీత సమయాలలో ఆహారం తీసుకోకపోవడం లాంటి కారణాలవల్ల కూడా అల్సర్స్ ఏర్పడవచ్చు.

ప్ర: అయితే, అల్సర్ ని ఎలా గుర్తించవచ్చో వివరిస్తారా?

జ: ఇది కడుపు పై భాగంలో వుండుగా మొదలవుతుంది. అలా మొదలైన పుండు క్రమేపి నొప్పిగా మారుతుంది. గ్యాస్ట్రిక్ అల్సర్ అయితే ఆహారం తీసుకోగానే వస్తుంది గంటన్నర, రెండు గంటల తరువాత తగ్గిపోతుంది. అంటే జీర్ణకోశం ఖాళీ అయినప్పుడు వస్తుందన్నమాట. ఇది మొదటి లక్షణం. కొందరిలో వాంతులు అవచ్చు. కొందరిలో ఈ నొప్పి వచ్చి వాంతులు అవగానే నొప్పి తగ్గిపోతుంది. పోనుపోను ఈ నొప్పి ఎక్కువ అవుతుంటుంది. కడుపు ఉబ్బరంగా ఉండటం, జీర్ణశక్తి లోపించడం తరువాత వచ్చే లక్షణాలు. 'బేరియం ఎక్స్‌రే' వలన 60 శాతం మందిలో ఈ అల్సర్ ఉన్నదీ లేనిదీ గుర్తించవచ్చు. 'ఎండోస్కోపి' అనే క్రొత్త పరికరం ఇటీవల కాలంలో అందుబాటులోకి వచ్చింది. ఒక ట్యూబులాంటి పరికరాన్ని ప్రేగులలోకి పంపి వ్యాధి ఉన్నదీ లేనిదీ దాని ద్వారా చూడవచ్చు. అయిదు, పది నిముషాలు మాత్రమే ఈ పరీక్షకు సమయం పడుతుంది. దీనివలన ఏ ప్రమాదం ఉండదు.

అల్సర్ రాకుండా....



డా. పట్టాభి శీతారామయ్య (సర్జన్)

వీరు ప్రెసిడెంట్- రోటరీక్లబ్ ఆఫ్ విజయవాడ (1989-90), పాస్ట్ ప్రెసిడెంట్ ఐ.ఎమ్.ఎ. విజయవాడ-యిప్పుడు ఎగ్జిక్యూటివ్ కమిటి మెంబర్-అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఎ.పి.స్టేట్)లో వుంటున్నారు. విజయవాడలో ప్రాక్టీసు చేస్తున్నారు.

ప్ర: 'అల్సర్' వలన ప్రమాదకరమైన పరిణామాలు ఏర్పడతాయా? దీనికి అత్యవసర చికిత్స చేయాలా?

జ: 'అల్సర్' ఉండటమువలన ప్రేగు సన్నబడి వాంతులు కావటం, ఆహారం జీర్ణం

* "మద్యం త్రాగే వారిలో అల్సర్‌కు మందుల్లు పని చేయడం కూడా కష్టమే."

కాకపోవడం, అల్సర్ నుండి రక్తస్రావం జరగటం, అల్సర్ ఉన్న ప్రాంతంలో ప్రేగు చిల్లుపడటం, వీటన్నిటికీకూడా అత్యవసరంగా ఆపరేషన్ చేయవల్సి ఉంటుంది. మందుల వల్ల ఉపయోగం ఉండదు.

ప్ర: జీర్ణాశయం, ప్రేగులకు రంధ్రం ఏర్పడే ప్రమాదం ఉందా? దానిని ఎలా గుర్తిస్తారు?

జ: జీర్ణాశయంలోగాని, ప్రేగులలోగాని రంధ్రం ఏర్పడడానికి కొన్ని రకాల జబ్బులు కారణం కావచ్చు. అల్సర్ వలన కావచ్చు. టైఫాయిడ్, అమీబియాసిస్, టి.బి. వంటి జబ్బులలో కూడా కలగవచ్చు. ఎక్స్‌రే తీయడం ద్వారా రంధ్రం పడినదీ లేనిదీ గుర్తించవచ్చు. దీనికి వెంటనే ఆపరేషన్ చేసి ఆ రంధ్రాన్ని మూసివేయాలి. లేకపోతే ప్రమాదం ఏర్పడుతుంది.

ప్ర: అల్సర్ జబ్బుకు వైద్యం ఏమిటి డాక్టర్ ?

జ : గ్యాస్ట్రిక్ అల్సర్ కాని, డుయోడినల్ అల్సర్ కాని వచ్చినప్పుడు దానికి వెంటనే ఆపరేషన్ చేయించుకోవడం మంచి పద్ధతి కాదు. ఎందుకంటే వాటికి ఇప్పుడు చాలా ఉపయోగకరమైన మంచి మందులున్నాయి. సెమిటిడిన్, రానిటిడిన్ లాంటి మందులు డాక్టరు పర్యవేక్షణలో వాడితే 70 శాతం రోగులకు ఆపరేషన్ అవసరం ఉండదు. వీటితోపాటు ఆహారంలో మార్పులు, పొగ త్రాగడం మానివేయడం, మద్యం మానివేయడం వలన చాలా మందికి ఆపరేషన్ అవసరం ఉండదు. ఎన్ని సంవత్సరాలైనా ఈ జబ్బును అదుపులో ఉంచుకోవచ్చు.

ప్ర: ఆపరేషన్ ఎప్పుడు అవసరము? ఆపరేషన్ వలన ఈ జబ్బు పూర్తిగా పోతుందా ?


జ: మందులు పని చేయనప్పుడు, మందులు వాడిన తరువాత మళ్లీ వచ్చినా, రోగి మందులు సరిగా వాడలేనప్పుడు ఆపరేషన్ అవసరమవుతుంది. అంతేకాక ప్రమాదకరమైన పరిణామాలు ఏర్పడ్డప్పుడు, అంటే ప్రేగు సన్నపడి వాంతులు అవడం, ప్రేగులలో చిల్లిపడటంలాంటి సందర్భాలలో వెంటనే ఆపరేషన్ చేయాలి. 80 శాతం మందికి ఈ ఆపరేషన్ వలన ఈ జబ్బు పూర్తిగా పోతుంది. కొంతమందిలో కొన్ని సంవత్సరాల తరువాత మళ్ళీ వచ్చే అవకాశం ఉంది. ఇలా రాకుండా ఉండాలంటే 'వాగోటమీ' అనే ఆపరేషన్ చేయాలి.



* "పొగ త్రాగే వ
రికన్నా అల్సర్
రెట్లు ఎక్కువ

* "అల్సర్స్ ఆడవ
వాళ్ళకు 5, 6
అవకాశం ఉంది

పెద్ద ప్రేగులో కేన్సర్



ప్ర: 24 గంటల నొప్పి అంటారు, అది ఎందుకు ఏర్పడుతుంది ? వెంటనే ఆపరేషన్ చేయకుంటే ప్రమాదమా?

జ : సాధారణంగా 24 గంటల నొప్పి అని 'ఎపెండిసైటిస్' జబ్బును అంటారు. చిన్న ప్రేగు పెద్ద ప్రేగు కలిసే చోట 'వెర్మిఫారమ్ ఎపెండిక్స్' అనే అవయవం ఉంటుంది. ఈ అవయము చీము పట్టినా, దానిలో ఏమైనా అడ్డంకి ఏర్పడినా ఈ నొప్పి వస్తుంది. ఇది చాలా ప్రమాదకరమైన జబ్బు. ఎపెండిక్స్ చిల్లుపడి, చీము పొట్టలో అంతా వ్యాపించే



* "మానసిక ఆందోళనకు లోన-య్యేవారికి అల్సర్ వచ్చే ప్రమా-దం ఉంది."

ారిలో త్రాగనివా-
ఏర్పడేందుకు 4
అవకాశం ఉంది."

* *

ారిలోకన్నా మగ-
ి రెట్లు ఎక్కువ
"

ప్రమాదముంది. అప్పుడు ప్రాణానికే ముప్పు ఏర్పడుతుంది. ఆ సందర్భంలో వెంటనే ఆపరేషన్ చేయాలి. ఆపరేషన్ చేయడానికి వీలుపడనప్పుడు మందులద్వారా తగ్గించవచ్చు. కానీ అపాయం ఎక్కువ. మూత్రపిండంలో రాళ్లు, గాల్ బ్లాడర్‌లో రాళ్లు, ప్రేగు చిల్లిపడటం లాంటి సందర్భాల్లో కూడా 24 గంటల నొప్పి రావచ్చు.

ప్ర: పొట్ట లోపలి భాగంలో కేన్సర్ ఎలా గుర్తిస్తారు? దానికి ఆపరేషన్ చేసి ఆ భాగాన్ని తొలగించవచ్చా?

జ: కేన్సర్ జబ్బు పొట్టలో ఏ భాగానికైనా రావచ్చు. జీర్ణకోశం, చిన్న ప్రేగులు, పెద్ద ప్రేగులు, కాలేయము, మూత్రపిండాలలో వచ్చే కేన్సర్ ముఖ్యమైనవి. కేన్సర్ వచ్చిన భాగాన్ని బట్టి లక్షణాలు ఉంటాయి. సాధారణంగా నొప్పి ఉండదు కాబట్టి మొదటి దశలో గుర్తించడం కష్టం. ఈ దశలో ఆకలి లేకపోవడం, నీరసం, ముఖ్యమైనవి. 40 సం.లు పైబడ్డ వారిలో కారణం లేకుండా నీరసం, ఆకలి లేకపోవడం వంటివి కలిగితే కేన్సర్ అని అనుమానించాలి. ప్రేగులలో కేన్సర్ వస్తే విరోచనం కాకపోవడం, వాంతులు ఉంటాయి. జీర్ణకోశంలో అయితే వాంతులు, రక్తంపడటం, కాలేయం అయితే కామెర్లు, మూత్రపిండాలలో అయితే మూత్రంలో రక్తం పోవడం వంటి లక్షణాలు ఏర్పడతాయి. ఈ కేన్సర్‌ను 'ఎండోస్కోపి' ద్వారా గాని'అల్ట్రాసౌండ్' ద్వారా గాని గుర్తించవచ్చు. కడుపులో ఏ కేన్సర్ అయినా వీలైనంత వరకు శస్త్ర చికిత్స చేయడం మంచిది. కేన్సర్ పెరిగిపోతే ఆపరేషన్ చేయటానికి వీలు లేనప్పుడు రేడియం ట్రీట్‌మెంట్ గాని, కేన్సర్‌కు సంబంధించిన మందులు వాడటం గాని జరుగుతుంది.


ప్ర: కడుపులో కణితిలు (చాలా పెద్దవి) ఆపరేషన్‌చేసి తీసివేసినట్లు వార్తలు వస్తుంటాయి. వాటి వలన ప్రమాదాలు ఉన్నాయా ?

జ: సాధారణంగా వార్తలలో వచ్చే కణితిలను 'సిస్ట్స్' అంటారు. (నీటి సంచులు లాంటివి). ఇవి చాలా పెద్దగా పెరుగుతాయి. ఎక్కువగా అండాశయం నుంచి వస్తాయి. ఇవి వెంటనే ప్రమాదం కలుగచేయకపోయినా వాటి పరిణామం వలన కొన్ని ఇబ్బందులు కలిగిస్తాయి. అవి చితికితే చాలా ప్రమాదం. ఇవి చిన్న సైజులో ఉన్నప్పుడు నొప్పిలేకపోవడం వలన వాటిని తెలుసుకోవడం కష్టం. ఒక్కొక్కసారి 'స్ప్లీన్' కూడా పెరిగి కడుపులో పెద్ద బల్లగా తయార వుతుంది. ఇవి మందులతో తగ్గవు. వీటిని ఆపరేషన్ ద్వారా తీసివేయడం ఒకటే మార్గం.

ప్ర: కడుపులో నొప్పివస్తే అది ప్రమాదకరమైనది, కానిది ఎలా తెలుసుకోవచ్చు?

జ : చాలా కారణాల వలన కడుపులో నొప్పి రావచ్చు. అజీర్ణం వలన, పేగులలో పురుగులు ఉండటం వలన కడుపులో నొప్పి రావచ్చు. అయితే ఇవి ప్రమాదకరమైనవి కావు. ఆకస్మికంగా వచ్చే కడుపు నొప్పి సాధారణంగా ఎపెండిసైటిస్, గాల్ బ్లాడర్ జబ్బు, మూత్రపిండాలలో రాళ్లు, ప్రేగుకు చిల్లిపడటం లాంటి కారణాలవల్ల కడుపులో నొప్పి రావచ్చు. ఇట్టి పరిస్థితిలో డాక్టరు-

గ్యాస్ట్రిక్ అల్సర్



ఛాయాచిత్రం



కాలభైరవుడు

"రాఘైతే నేమిరా దేముడూ హాయిగా వుంటాడు ఎప్పుడూ వున్న చోటే గోపురం, వేళకు ఆహార పానీయాలు, పవ్వలింపు వేడుకలు, కళ్యాణ వైభోగాలూ" అని వాపోతాడు ఓ సినిమాలో సోమరియైన హీరో ద్రాక్షారామ కాలభైరవుని వైభోగం చూస్తే మరింత పిచ్చెక్కి పోయేవాడు


తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామం ఆలయంలో వున్న 'దిగంబర కాలభైరవుని' గూర్చి విచిత్రమయిన విషయం వ్యాప్తిలోనుంది ఇక్కడి వృద్ధులు, పెద్దలు కదనం ప్రకారం –

"సంతానాభిలాషులైన స్త్రీలు, మూడు రాత్రులిక్కడ గడిపి, రోజూ వెనుకనున్న రుద్రతీర్థంలో అభ్యంగన స్నాన మొనరించి, నగ్నంగా కాలభైరవుని ఆలయంలో ప్రవేశించి భర్తతో సంచరించినట్లు, దిగంబర కాళభైరవుని విగ్రహంతో కౌగలింతలు, తదితర పవ్వలింపు చేష్టలు నిష్కల్మష మనస్సుతో నిర్లజ్జగ చేసి, సంతానవతు లయ్యే వారుట" సభ్యత పెరిగి నాగరిక సమాజంలో ఈ పద్ధతి నగుబాటయింది. కొందరు నాస్తికులు విగ్రహానికున్న 'శిశ్నము' విరగగొట్టారని చెబుతారు

–నిడమర్తి ఆదిలక్ష్మీ ప్రసాద్

"ఎండోస్కోపి" అంటే

'ఎండోస్కోపి' అంటే శరీరంలోని లోపలి భాగాలను 'ఎండోస్కోప్' అనే పరికరం ద్వారా నేరుగా పరిశీలించడం. ఈ పరికరం నోటిలో నుంచి వాడేది గ్యాస్ట్రోస్కోపి అని, ఆసనంలోంచి వాడేది కొలోన్‌స్కోపి అని, మూత్రాశయంలో వాడేది బ్రాంకోస్కోపి అని అంటారు. దేని అవసరాన్నిబట్టి దానిని ఉపయోగించవచ్చు. వీటి వలన మంచి ఉపయోగం ఏమంటే లోపల ఉన్న జబ్బులను స్వయంగా చూడటమే కాకుండా, జబ్బు వచ్చిన భాగాల నుండి కణాలముక్కలను తీసి పరీక్ష చేయవచ్చు. దీని ద్వారా ముఖ్యంగా కేన్సర్‌ను గుర్తించడంతేలిక కదుపులో ప్రేగులు, జీర్ణకోశంలో వచ్చే వ్యాధులను ఖచ్చితంగా తెలుసుకోవచ్చు. లివర్, మూత్రపిండాలు, గాల్ బ్లాడర్ జబ్బులు కూడా తెలుసుకోవచ్చు. పదినిమిషాలలో ఈ పరీక్ష చేయవచ్చు.



కు వెంటనే చూపించి చికిత్స చేయించుకోవాలి. ఇక రెండవ రకం. దీర్ఘకాలికంగా కడుపు నొప్పి రావడం ఇది అల్సర్. గాల్‌బ్లాడర్ వలన రావచ్చు. మనలో చాలా మంది కడుపు నొప్పివస్తే సొంత వైద్యం చేసుకుంటారు. కొంతమంది విరేచనాలకు మందు వేసుకుంటారు. కాని కొన్ని పరిస్థితులలో అలా చేయడం ప్రమాదానికి దారి తీయవచ్చు ఉదా :- ఎపెండిసైటిస్, ప్రేగులు అడ్డుపడటం, చిల్లిపడటం లాంటి సందర్భాలలో విరోచనాలు మందు వేసుకుంటే ప్రాణానికే ప్రమాదం రావచ్చు.

ప్ర: కడుపులో ప్రమాదాలను గుర్తించేందుకు ఆధునికమైన పరికరాలున్నాయా?

జ: ఇప్పుడు కడుపు జబ్బులు గుర్తించేందుకు చాలా ఆధునికమైన పరికరాలు ఉన్నాయి. వాటిలో ఎండోస్కోపి, అల్ట్రాసోనోగ్రఫి, క్యాట్‌స్కాన్ ముఖ్యమైనవి. వీటినేకాక ఎక్స్‌రేల ద్వారా కూడా కడుపుకు సంబంధించిన జబ్బులు గుర్తించవచ్చు.

○

* **"వేపుడు కూరలు, మసాలాలు తగ్గించాలి."**

వెట్టివ

ఎండ ఉదయాన్నే చిటచిట లాడిస్తోంది శిరోబారం కూడా పెరిగినట్లు అనిపించింది తల తడుముకున్నాను క్షౌరశాల దగ్గరగా లేదు అందులో ఆదివారం కావడం వల్ల రద్దీ తప్పదు మైన్‌రోడ్డుదాకా వెళ్ళి నెమ్మదిగా నడుస్తున్నాను చిరుగుల నిక్కరు వేసుకున్న ఏడూ ఎనిమిదేళ్ళ కుర్రవెధవ అద్దాల తలుపులు శ్రద్ధగా తుడుస్తున్నాడు ఆ తలుపులమీద అందంగా హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్, స్వాగతం అని చెక్కి వున్న ప్రకటన చదువుకుంటూ నా నడక వేగాన్ని కాస్త తగ్గించాను కానీ, అప్పటికే ఎక్కువమంది వెయిటింగ్ లిస్టులో వున్నట్లు అనుమానం వేసింది పోనీ యింకో ఆదివారం దాకా వాయిదావేస్తేనేమీ అన్న ఆలోచన నాలో ఉదయించింది నడక వేగం హెచ్చించబోతున్నాను నా మనసులోని సంఘర్షణ ఎలా పసిగట్టేశాడో – యేమో! ఆ పసివెధవాయ్ గభాలున నా దారికి అడ్డం వస్తూ 'రెండు నిముషాల్లో అయిపోతుంది సార్' అని తెగ మొహమాటపెట్టేశాడు నా చిన్నతనంలో ఆకతాయి తనంతో ఈగల్ని చేత్తో పట్టుకుందుకు ప్రయత్నిస్తే, అవి దొరక్కుండా ఎగిరిపోయేవి వాటికి వీపుమీద కళ్ళు వున్నాయన్న ఒక అభిప్రాయం అప్పట్లో నా చిన్నారి మెదడులో చోటుచేసుకుంది సరిగ్గా ఈ సెలూన్ ద్వారాన్ని కాపలాకాస్తూ, తటగుడ్డతో అద్దాల తలుపులు తుడుస్తున్న చిన్నారివాణ్ణి చూస్తే వీడికి వీపుమీద దివ్యచక్షువులు లేవుకదా అని ఆశ్చర్యంవేసింది ఒక కంట అద్దాల తలుపులు చూసి శుభ్రంగా తుడుస్తూ మరో కంట రోడ్డుమీద పోయేవాళ్ళనీ, వాళ్ళ మనోభావాలనీ కనిపెడుతున్నాడు ఇంత చిన్న వయసులోనే లోకంతీరూ, వాణిజ్యదోరణీ అవగాహన చేసుకుంటున్న బాల శ్రామికుణ్ణి నా మనసులో ప్రశంసించకుండా వుండలేకపోయాను వాడి చొరవకూ, మాటకారి తనానికీ మంత్రముగ్ధుడిలాగ కట్టుబడి క్షౌరశాలలోకి అడుగు పెట్టాను ఒక పొడుగుపాటి బెంచీమీద నిరీక్షిస్తూ ఆరుగురు కూర్చుని వున్నారు

సన్నటి మూలుగులాంటి శబ్దం చేస్తూ సీలింగ్‌ఫ్యాన్ ఒకటి తిరుగుతోంది దానిక్రింద రెండు పంచకల్యాణి గుర్రాల్లాంటి ఎత్తయిన కుర్చీలలో యిద్దరు వ్యక్తులు అప్పుడే తలలు అప్పగించి కూర్చున్నారు నిరీక్షించే ఓపికా లేక, బయటకు పోగల తెగింపూ లేక సంశయిస్తూ ఆ బెంచీమీద ఏదో వాడిగా కాస్త చోటు చేసుకుని కూర్చున్నాను సెల్ఫ్‌షేవింగ్ లాగనే, ఎవరితల (జుత్తు) వారే కత్తిరించుకునే పద్ధతికి యింకా ఎందుకు ప్రాచుర్యమూ, గౌరవమూ కలగలేదు? అన్న మీమాంస నాలో మెదిలింది నిజానికి ఒకరికి క్షౌరం చేసినంత సులభంగా, నేర్పుగా ఎవరికి వారే చేసుకోవడం తేలిక కాదు నాలోని విసుగుదల నీడ నా నొసటిమీద కనపడిందేమో, ఎంతో ఏకాగ్రతతో క్షౌరం చేస్తున్న క్షౌరకుడు (ఆ సెలూన్ అధిపతి) చటుక్కున చేతిలోని పని ఆపి నా దగ్గరకు వచ్చి నా చేతిలో ప్రత్యేకంగా ఒక పత్రికను కుక్కి, మళ్ళా తన పనిలో మునిగిపోయాడు అదేదో వార పత్రికో, పక్ష పత్రికో కానీ కాస్త బరువుగానేవుంది సెలూన్ బయట కూర్చున్న చిన్నారి వెధవఅయితేనేమి, ఈ



క్షౌరక శ్రేష్ఠుడయితేనేమి – యిద్దరూ యిద్దరే మాంచి మనస్తత్వ శాస్త్రవేత్తల్లా వున్నారు చూడబోతే కష్టమర్స్ మనసుల్లో భావాలూ, బలహీనతలూ వీళ్ళకందని రహస్యాలు కావు నిజమేమరి ఏ వృత్తిలోనైనా ఈ చొరవా, చాకచక్యం, లౌక్యం లేకపోతే ఈ రోజుల్లో అడుక్కు తినిపోతారు వాళ్ళ క్లైయింట్స్‌ని యింకెవరో రంగురంగుల వలవేసి తన్నుకుపోతారు


చెతి గడియారం పెట్టుకురావడం మరచాను గోడవేపు చూశాను నా పిచ్చికానీ, క్షౌరశాలల్లో ఎక్కడైనా గోడగడియారాలు పెట్టి కాలగతిని పదేపదే గుర్తుచేస్తూ వుంటారా? నగ్నసౌందర్యం వొలికిస్తున్న సుందరాంగుల రంగురంగుల చిత్రాలున్న క్యాలండర్లూ, నిలువుటద్దాలూ వున్నాయి గోడలకి అటు చూస్తే ఒకంతట దృష్టి మళ్ళించడం సాధ్యంకాదు సరే కాలక్షేపం కోసం చేతిలో వున్న పత్రిక మీదకు దృష్టి సారించాను ఇదివరకు నే నా పత్రికను చూసినట్లు కానీ పేరు విన్నట్లు కానీ గుర్తులేదు అయితేనేం ముఖచిత్రమే ఒక సమ్మోహనాస్త్రం ఒక రంగుల వల తియ్యని కల ఒక ముగ్ధ స్విమ్మింగ్ దుస్తుల్లో మోకాళ్ళమీద కూర్చుని విలాసంగా నవ్వుతోంది ఆమె ఒళ్ళంతా నాజూకుగా నవనవలాడుతూ కానవస్తున్నా, రెండు కళ్ళమీదుగా గులాబీ రెమ్మ ఒకటి కళాత్మకంగా అడ్డువస్తోంది పేజీ తిప్పి ఎవ్వరామె? అని విషయసూచిక చూశాను ముఖచిత్ర సుందరి అని ఒక క్వశ్చన్‌మార్క్ వేసివుంది ప్రక్కనే చిన్న బాక్సులో ఒక ప్రకటన వుంది ఈ ముఖచిత్ర సుందరిని సరిగ్గా గుర్తించిన పాఠకుడికి ఆమె తైలవర్ణచిత్రం ఉచితంగా పంపబడుతుంది అని ప్రకటన సారాంశం మొదటి పేజీతోనే పాఠకుడి మెదడును పదునుపెట్టే ప్రయత్నం, కాస్త ప్రాచుర్యం తగ్గుముఖం పట్టిన ఒక సినీతారకు ప్రోత్సాహం, పత్రికకు సర్క్యులేషన్, పాఠకుడి సినీ విజ్ఞానానికి చిత్రమైన సత్కారం – యిన్ని లక్ష్యాలు ఒకే దెబ్బతో సాదించబడుతున్నాయి లోపలి కాగితాలు కాస్త నాసిరకంగావున్నా, శీర్షికలూ, కథలకు పెట్టిన పేర్లు షోకేస్‌లోని వస్తువుల్లాగ పాఠకుణ్ణి ఉవ్విళ్ళూరిస్తున్నాయి టైటిల్ చదువుతేచాలు చివరిలైను దాకా చదివించేస్తాయి యతిప్రాసలూ, శ్లేష, వ్యంగ్యవైభవం నన్నే ఉక్కిరిబిక్కిరి చేసి మనసులో అడుగున పడివున్న బలహీనతల్ని గిల్లి గిలిగింతలు పెడుతూవుంటే యింక అప్పుడే యౌవ్వనంలో అడుగుపెట్టిన కుర్రకుంకల సంగతి ఏమి చెప్పను? మచ్చుకి కొన్ని శీర్షికలు – కాలుజారిన కాదంబరి, చిరిగిపోయిన సినీతార డైరీలో ఒక పేజీ, చీకటిలో సెంటువాసన, కుక్కిమంచం తీసిన కూనిరాగాలు, పడవలో ఒలికిపోయిన పరువం ఇవికాక మాదక ద్రవ్యాలతో మజా – కాన్వెంటు కన్య కామినితో ఇంటర్వ్యూ ఆ శీర్షికకు అనుగుణంగా సబ్బుబుడగలమీద తేలిపోతున్న నిమీలిత నేత్రి చిత్రం రసవత్తరమైన ప్రణయఘట్టానికి చేరువగా తీసుకుపోతూ, స్పీడ్ బ్రేకర్‌లా సశేషం అన్న బోర్డు చూపించే సీరియల్స్ అవివాహితులకు హెచ్చరికలూ, కొత్తదంపతులకు చిట్కాలు – ఈ పేజీలు దాటుకుంటూ పోగల బాలబాలికలకు రెండు కాలమ్స్ ప్రత్యేకం ఒక పుటలో యిరవైమంది యువతీ యువకుల చిన్న పొటోలు అచ్చయివున్నాయి అందరి ముఖాల్లో ఏదో విజయగర్వం శీర్షిక చూశాను తెలుగ సినీమాలో మొట్టమొదట బ్రేక్‌డాన్స్ చేసిన సిన జంట ఏది? అన్న గత సంచికలోని సవాలుక సరియైన జవాబులు పంపిన ఉత్సాహవంతుల పొటోలవి

ఇంతలో కత్తెరను వ్రేళ్ళతో కదిపి వింతగ చప్పుడుచేస్తూ నన్ను పిలిచి ఈ లోకంలోక లాక్కువచ్చాడు క్షౌరకుడు

త్వరగా నా వంతు వచ్చేసినందుకు ఎంతో ఆశ్చర్యపోయాను పిలుస్తేనే కానీ ధ్యాస మళ్ళించుకో లేనంతగా పత్రికలో యిరుక్కు పోయినందుకు కాస్త సిగ్గుపడ్డాను కూడా నా భావాల్ని అవలీలగా చదివేసినట్లు నవ్వుతూ "ఆ పత్రిక రెండు నెలలనుండీ కొత్తగా మార్కెట్‌లోక వచ్చి గాలిదుమారం లేపినట్లు చేసేసింది స్టార దానికున్న గిరాకీ మరి దేనికీ లేదంటే నమ్మండి" అంటూ మాసి గబ్బు కొడుతున్న గుడ్డలలో కాస్త మేలైనది నా చుట్టూ కప్పి నన్ను కుర్చీలో కూలదోశాడు

ఆ తరువాత ఒక శనివారం మద్యాహ్నం వేళ కాలినడకను పోతున్నాను ఏదో కారు అసహనంగ నన్ను ప్రక్కకు తప్పుకోమని రొదచేస్తూ ఉంట కాస్త ఎడమ వైపుకి జరిగి పోతున్నాను న ముఖంలోకి నిశితంగా చూస్తూ "నువ్వటోయ్ శేఖరం ఎన్నాళ్ళకెన్నాళ్ళకీ అంటూ తన మారుతీ కారు ఆపి లోనికి ఆహ్వానించాడు ఆ రథ సారధి సుందర రామారావ్ గతంలో అతను నా క్లాస్‌మేట్ కొన్నాళ్ళు మా ఇంటి పొరుగున మేడలో ఉంటూ ఉండేవాడు ఏ రాత్రీ సాహిత్య గోష్ఠి లేనిదే మేం నిద్రపోయే వాళ్ళం కాదు

సార్వజనీనమైన విలువలూ, సాహిత్య ప్రయోజనాలూ అంటూ వ్యాసాలు వ్రాసి కాలేజీ వార్షికోత్సవాల్లో బహుమతులు సంపాదించుకున్నాడు చాలా రోజులూ ఏళ్ళూ గతించాక ఇలా కలవడం నాకు ఎంతో సంతోషం కల్గించింది అతని కళ్ళలో ఏదో ఉత్సాహం, కాంతీ కనిపిస్తోంది వాగ్ధాటీ, వాగ్ధార అప్పటికంటే స్థిరంగా పెరిగింది "ఈ మద్యనే నేనొక కొత్త పక్ష పత్రికను నడిపే బాద్యత నెత్తి మీద వేసుకున్నాను ఇదివరకు పత్రికలకున్న సర్క్యులేషన్ రికార్డును బ్రేక్ చేస్తానని మా బాస్‌కి గట్టిగా మాట ఇచ్చాను అంటూ అతను ప్రవేశపెట్ట బోతున్న కొత్త ప్రణాళికలూ, ఆకర్షణలూ వివరిస్తున్నాడు అతని ఉత్సాహం చూస్తూ ఉంటే నే నీ మద్యనే చదివిన ఒక నవలలో ఇర్వింగ్‌వాలేస్ చిత్రీకరించిన జర్నలిస్టు పాత్ర గుర్తుకు వచ్చింది ఇంతలో ఏదో గేటు దగ్గర కారు ఆపాడు రామారావ్ అదేదో కాన్వెంటో – స్కూలో అందులో ఉన్నది ఒక్కటే కాస్త పెద్ద బిల్డింగ్. దాని చుట్టూరా చిన్న చిన్న సిమ్మెంటు రేకులు కప్పిన షెడ్లు ఎన్నో ఉన్నాయి



శశాంక ఆర్ట్స్ వారి 'తాతయ్య పెళ్ళి- మనవడి శోభనం

ఒక నీడనిచ్చే చెట్టయినా లేదు ఆటస్థలం అన్నది అసలే లేదు అప్పుడె స్కూలు వదిలిపెట్ట నట్టున్నారు బిలబిలమని పిల్లలు బయటపడి కాంపౌండ్ గోడ చుట్టూ ఉన్న దుకాణాలమీదా, అమ్మకాల బండ్ల మీదా దాడి చేస్తున్నారు ఒక

ముసలిది రంగు రంగుల మిఠాయిలూ, బిళ్ళలూ అమ్ముతూ పాత గుడ్డతో ఈగల్ని తోలుతోంది రామారావు పిల్ల లందర్నీ కలియజూస్తూ ఆ ముసలి దానిముందు నిలబడ్డ ఎనిమిదేళ్ళ పిల్లవాణ్ణి గొంతెత్తి పిల్చాడు

"మమ్మీ నీకు ఇంట్లో అన్నీ చేసి పెడుతుంది నువ్వేమో ఇక్కడ మట్టి కొట్టుకు పోయిన అడ్డమైన గడ్డీ కొనుక్కు తింటున్నావా? అని ప్రేమగా వాడిని మందలిస్తూ, నా వేపు బాధగా చూసి వాపోయేడు

"ఈగలు వాలి మట్టికొట్టుకు పోయిన తినుబండారాలు అమ్ముతూ పసివాళ్ళ ఆరోగ్యాలు శాశ్వతంగా తగలేస్తూ ఉంటే అటు స్కూలు మేనేజిమెంటుకూ పట్టదు ఇటు పబ్లిక్ హెల్త్ వాళ్ళకూ చీమకుట్టినట్టు లేదు చూశావా శేఖరం అని విసుక్కున్నాడు

పాపం ఆ ముసలిదానికి రామారావు బాసా, బాధా అర్థం కాలేదు ఒక 'కష్టమర్'ని ఆమె దగ్గర నుండి క్రూరంగా లాక్కుపోతున్నందుకు విచారంగా చూసింది

ఆ రాత్రి ఏదో గజిబిజి ఆలోచనల వలయంలో తిరుగుతూ మేను వాల్చాను నా కళ్ళముందొక వెల్లువ అది నురగలు కక్కుతూ, సుడులు తిరుగుతూ, ఉరక లేస్తూ పారుతోంది పెద్ద పెద్ద చెట్లూ, దుంగలూ, కాన్వెంట్లూ, కార్పొరేషన్లూ

కొట్టుకు పోతున్నాయి గట్టుమీద పట్టు దొరికి నిలబడ్డం కష్టంగా ఉంది ప్రవాహవేగం గట్లను కొరుకుతూ, కోరుతూ నీటిలో కరిగించి వేస్తోంది సిల్కు లాల్చీలో స్థూలకాయు డొకడు దబ్బున


నీటిలో పడ్డాడు అతని లాల్చీ అంచులు పట్టుకున్న రామారావు కూడా ప్రవాహంలోకి రాలి పోయాడు హెయిర్‌డ్రెస్సరూ, వాడిని నమ్ముకున్న పసి కుర్రవాడూ,

మిఠాయిలమ్మే ముసల్దీ, నేనూ కాసింత ముందు వెనకలుగా జారిపడి మునుగుతూ, తేలుతూ, నీళ్ళు మింగుతూ ముందుకు సాగిపోతున్నాం

"మహాగజాః పలాయంతే మశకా నాంతు కాగతిః అని ఏదో నాలో నేనే గొణుక్కుంటున్నాను

"లోకమంతటికీ తెల్లవారినా మీకింకా నిద్ర చాలినట్టు లేదే అంటూ నన్ను కుదిపి నా శ్రీమతి ఒడ్డున చేర్చింది

పాఠకులకో సవాల్!



"కుక్కలున్నాయి జాగ్రత్త"! బైటబోర్డు చూడలేదా?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్ట వచ్చినట్లుండరాదు కార్డు మీద మాత్రం రాయాలి ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి' మీ పూర్తి విరునామా ముఖ్యం ప్రచురించిన రెంటికీ రు 25, రు 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం

26–6–'89 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి! –సం

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం బహుమతులు పొందిన రెండూకాక- మరికొన్ని యిక్కడ వేశాము తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేకపోయాం లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహ పడక మళ్ళీ ప్రయత్నించండి' సం

కొంచెమేనా "తడి" లేకపోతే నేనేం చెయ్యలేను!

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

తడిగా వుంటే చెయ్యి జారుతుందేమోనని భయం!

–శ్రీమతి అకొండి అమరజ్యోతి, ఎం ఎ (ఒంగోలు)

★ రు. 15 బహుమతి పొందిన రిపార్టీ :

"అలా అనకండి స్వామీ! ఆ 'తడి' లేకే బంగారంలాంటి 'మడి చెక్కు' మీకిస్తున్నాను!"

–యన్ కె నాగ్ (పెనుగొండ)

మరికొన్ని వాగ్బాణాలు

"అదే వుంటే మీ దగ్గరికెందుకు రావడం?" –పి నాగేశ్వరరావు (అనకాపల్లి)

"అవును మరి! నేను భారత సర్కారువారి తపాలాబిళ్లను కదా!"

–జి ఫణీంద్రరావు (రామవరప్పాడు)

–సి హెచ్. ప్రకాష్ (విజయవాడ)

"మడి... మడి అన్నావుగా– యిప్పుడు మళ్ళీ 'తడి' అంటావేం!?"

–దగాని సుధ (గండిగుంట)

లక్కీ పేర్లు

జి సత్యం (సూళ్ళూరుపేట), ఆర్. లక్ష్మీనారాయణ (గుంటూరు), డి. విక్రమ్ (ఖమ్మం), ఎం ఉషాకాంత్ (హైదరాబాద్), వి వేణుగోపాల్ (అనంతపల్లి), కె పి ప్రసాద్ (సికింద్రాబాద్), యు జగన్నాదం (అయినాపురం), ఎ రాఘు (తుని), వి జె ప్రసాద్ (విశాఖపట్టణం), గోపీనాథ్ (తుమ్మూరు), టి ఆర్ బ్రదర్స్ (ప్రొద్దుటూరు), కె నరసింహారావు (కంచికచర్ల) బి హెచ్ కామేశ్వరి (మచిలీపట్నం), డి జె నరసింహారావు (నూజివీడు), కె ఫణీంద్ర (పెనమకూరు).

బొమ్మల సీరియల్

అసంప్రేక్ష్యకారిత్వము... పంచతంత్రము

...అయిదవ భాగము



... సేయరచన ...
నండూరి రామమోహనరావు ✲ బొమ్మలు.. బాపు



సీరియల్

ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?



కె. గోదావరి శర్మ

(గత సంచిక తరువాయి)

ప్రసాద్ దగ్గర్నుంచి జవాబు వచ్చింది

డియర్ కృష్ణా,

చాలా రోజులైంది నువ్వు రాసి నీ ఉత్తరం జాగ్రత్తగా చదివాను బాగా ఆలోచిస్తే నాకు ఇలా అనిపిస్తూంది

నీకు ఈ ఎప్రోచెస్ సూట్ అవవు నీ మనస్తత్వానికి చాలా అసాధారణమైనదిగాని నచ్చదు కాని తీరా ఆ అసాధారణమైనదాన్ని నువ్వు భరించలేవు ఎడ్వంచరస్‌గా ఉండాలనుకుంటావు గాని ఆ ఫలితాలని తట్టుకునే ప్రవృత్తి కాదు నీది ఇలా రాస్తున్నానని కోపం తెచ్చుకోకేం! నీ దగ్గర ఉన్న చనువువల్ల స్వతంత్రించి ఇలా రాస్తున్నాను నువ్వు ప్రధానంగా ఆలోచనాపరుడివేగాని కార్య శూరుడివి కాదు స్వతంత్రించి ఏ పని చెయ్యడాని కైనా వెనకాడతావు కాని ఊహాశాలులకిది కాలం కాదు

మనం బహుశా మూడేళ్ల కిందట ఖమ్మం వెళ్ళినప్పుడే తప్పటడుగు వేశామేమో! అప్పుడు సాహసమూ ఉత్సాహమూ మన శాశ్వత లక్షణా లనుకున్నాం అందుకే మామూలుగా కనిపించిన ఆ అమ్మాయిని (శైలజ కదూ పేరు?) అంగీకరించలేక పోయాం నేనూ నీకు అలాంటి సలహాయే ఇచ్చాను ఇంతకంటే గొప్పదేదో భవిష్యత్తులో మనకోసం దాగి ఉందనే భ్రమతో ఉన్నదాన్ని తిరస్కరించాం నువ్వు అప్పుడు ఆ అమ్మాయిని చేసుకుని ఉంటే బాగుండేదని నాకిప్పుడు అనిపిస్తూంది కాదూ? అలా జరక్కపోవడానికి నాదీ కొంత బాధ్యత ఉంది

సరే, జరిగినదేదో జరిగింది, గత జలసేతు బంధనం వల్ల ప్రయోజనం ఏమిటి? ఇప్పుడు ఇంకో అమ్మాయి విషయం రాశావు ఆవిడకి నీ మీద సదభిప్రాయమే ఉన్నా, పెళ్ళికి మాత్రం సుముఖంగా లేనట్టు కనిపిస్తూంది వదిలేయ్ ప్రేమించడం కన్న ప్రేమించబడడం ఉత్తమం అన్న సంగతి నేను నీకు చెప్పక్కర్లేదు అందువల్ల ఎవరైనా నువ్వంటే మనసు పడుతూంటే తప్పు 'లెన్నుతూ కూర్చోకు ప్రేమ ఉన్నచోట ఈ లోపాలు, బలహీనతలు అన్నీ సర్దుకుపోతాయి 'కూరిమి గల దినములలో నేరములెన్నడును కలుగనేరవు' అందువల్ల ప్రేమను వదులుకోకు, అది దొరకడమే కష్టం నీ మనసు విప్పి చెప్పడానికి ప్రయత్నించ డమే కాదు, అవతలివాళ్ల మనసు తెలుసుకోవ డానికి ప్రయత్నించు

ఇప్పటికీ నీ ఆశయాలు కొంత మెత్తబడి ఉంటాయి ఆదర్శ శిఖరాల మీద నడవడం సులువైన పనీ కాదు, సుఖమైన పనీ కాదు అనుక్షణం సమాజం, సంప్రదాయం, ఇంకా విధి, అదృష్టం లాంటి కంటికి కనిపించని పదార్థాలన్నీ నీ ఆదర్శాలకీ ఆశయాలకీ అడ్డు తగులుతూనే ఉంటాయి ఆదర్శం అంటే త్యాగం చెయ్యడం సుఖాన్ని చంపుకోవడం ఎంత కాలం చెయ్యగలం అలా? మనం మామూలు మనుషులం

మంచి సంబంధం చూడమని మీ అమ్మా నాన్నకి చెప్పు పెళ్ళి చేసుకుని ఆ అమ్మాయిని త్రికరణ శుద్ధిగా ప్రేమించు ఇద్దరికీ అభిప్రాయబేధాలూ అవీ మొదట ఉన్నా, ఒకరినొకరు గౌరవించుకుంటూ ఉంటే ఆ బేధాలు అతి త్వరగా సమసిపోతాయి

నన్నర్థం చేసుకోగల వనుకుంటాను సరోజ బాబు బాగున్నారు త్వరలో శుభలేఖ పంపుతావని ఆశిస్తూ,

నీ

ప్రసాద్ "

ఉత్తరం అంతా చదివి నిట్టూర్పు విడిచాడు కృష్ణ మొన్న ఇందిరా దాదాపు ఇవే మాటలు చెప్పింది అయితే ఆమె శైలజ కోసం ప్రయత్నించ మంది ప్రసాద్ తల్లిదండ్రులకి తన పెళ్లి బాధ్యత అప్పగించమంటున్నాడు అంతే తేడా గతంలో తను చేసినది తప్పే అంటున్నారు అందరూ తప్పే అన్నమాట కృష్ణకి వద్దు వద్దంటున్నా చేతిమీద నుంచీ పెరుగు వడ్డించిన శైలజ గుర్తొచ్చింది విషాదంగా నవ్వుకున్నాడు తనలో తనే ఔను 'గతము తలచి వగచేకన్నా సౌఖ్యమే లేదు'!

19

వెంకటాచలపతి గారికి మళ్లీ ఏదో సుస్తీ చేసిందట నాగేశ్వరరావు ఉత్తరం రాస్తే గ్రామం ప్రయాణమయ్యాడు కృష్ణ

ఇంటికి వెళ్తే పెళ్ళి ప్రసక్తి రాకపోదు ఈ సారి ఏదో ఒకటి సెటిల్ చేసెయ్యాలి ప్రసాద్ చెప్పినట్టు, వాళ్ళకే వదిలేస్తే ఆ బాధ్యత? ఇందిర మాటలు జ్ఞాపకం వచ్చాయి– ప్రసాద్ సలహావల్లే తనకిన్ని ఇబ్బందులు వచ్చాయని తాము వేసింది రాంగ్‌స్టెప్ అని ప్రసాద్ కూడా ఒప్పుకున్నాడు మరి, మళ్లీ ఇప్పుడీ సలహాని నమ్మవచ్చా? మళ్లీ అలాగే అవుతుందా?

కృష్ణ ఎటూ తేల్చుకోలేకపోయాడు తల్లిదండ్రు లకి వదిలెయ్యక తను చెయ్యగలిగేది ఏముంది? ఇందిర సూచన ప్రకారం శైలజ ఆచూకీ కోసం ప్రయత్నించాడు చాలా కష్టపడగా చిన్నప్పటి స్నేహితుడొకడు ఈ మధ్యనే ఖమ్మం ట్రాన్స్‌ఫరై వెళ్లినట్టు తెలిసింది. అతడికి ఉత్తరం రాశాడు, హెల్త్ డిపార్ట్‌మెంటులో ఎ నారాయణమూర్తి గారని ఒకాయన అక్కడ ఉన్నాడా, వాళ్లకుటుంబ వ్యవహారాల సంగతి ఏమైనా అవకాశముంటే తెలుసుకుని రాయమని అనుమానం కలక్కుండా, ఏమీ ప్రమాదం లేకుండా జాగ్రత్తగానే రాశాడు ఆ ఫ్రెండ్ జవాబు రాశాడు, నారాయణమూర్తిగారు రెండేళ్ల క్రితమే బదిలీ అయి అక్కడి నుండి వెళ్లి పోయారని, ఎక్కడికి వెళ్లారో, ఇప్పుడు ఏ ఊళ్లో ఉన్నారో తెలియదనీ

కృష్ణ శ్రీనివాస్‌కి ఒక ఉత్తరం రాశాడు శ్రీనివాస్ ఆ ఊళ్లో లేడో, ఉత్తరం అందలేదో గాని జవాబు రాలేదు ఆ విధంగా శైలజ భోగట్టా తెలిసే ఆశ సన్నగిల్లింది

ఇప్పుడు తనకి పెళ్లి కావాలంటే ఎవరైనా అమ్మాయిని వెతుక్కోవాలి మళ్లీ మరో కథ మొదలన్న మాట ఓపిక చచ్చిపోయింది కృష్ణకి ప్రసాద్ చెప్పిన మాట ఉత్తమంగా ఉంది తల్లిదండ్రులు చూసిన సంబంధం చేసుకుంటే తర్వాత వచ్చే కష్ట నష్టాలకి వాళ్ల బాధ్యతా ఉంటుంది వాళ్ల సానుభూతి ఉంటుంది తనకి

జరిగిన కథ-13: విశాఖలోని కృష్ణ తన స్నేహితుడు ప్రసాద్ సహాయంతో ఖమ్మంలోని శైలజకు ప్రేమ లేఖ వ్రాస్తాడు. అక్కడకు వెళ్ళి స్వయంగా శైలజ అభిప్రాయాన్ని తెలుసుకున్న కృష్ణ తనను మరిచి పొమ్మంటూ శైలజకు లేఖ వ్రాస్తాడు. కాని ఆమె జ్ఞాపకాలు అతన్ని వెంటాడుతుంటాయి. ఈలోగా తాను అద్దెకుంటున్న యింట్లో వుంటున్న సుబ్రమణ్యం చెల్లెలు ఇందిరతో పరిచయం పెంచుకుని ప్రణయంగా మార్చుకోవాలనుకుంటాడు. తనకు యిప్పుడు పెళ్లి యిష్టంలేదనీ, శైలజను చేసుకొమ్మని కృష్ణకు ఇందిర సలహాయిస్తుంది.

అవసరానికి పెద్ద వాళ్ల అండ ఉండడం చాలా మంచిదనిపించింది అతనికి

* * *

తండ్రి ఇటీవల మరీ నీరసించి పోయాడు శరీరంలో పటుత్వం తగ్గిపోయింది ఊళ్లో డాక్టరు ఏవో మందులిస్తున్నాడు కృష్ణ కూడా తండ్రిని పరీక్షించి, ఆ ఊరి డాక్టరుతో సంప్రతించి కొన్ని మందులు మార్చాడు వైజాగ్‌లో ఉన్నప్పుడు కూడా తండ్రిని ఏవో టానిక్కులు వాడమని రాస్తూనే ఉండేవాడు

లక్ష్మమ్మగారూ పెద్దదై పోయింది కూతురులేని లోటు కనబడకుండా కోడలే ప్రతి పనిలోనూ తన వెనక ఉంటూ సాయం చెయ్యడం ఆవిడకి కొండంత బలం 'నూటికో కోటికో ఉంటారు మాకోడలు లాంటి కోడళ్లు'- అని నలుగురితోనూ గర్వంగా చెప్పు కుంటూ ఉంటుంది ఆవిడ భర్త సపర్యలు చూసుకోవడం, మనవరాలి ఆటపాటలు చూసు కోవడం, మనవడిని ఉయ్యాల్లో వేసి జోలపాటలు పాడుతూ ఉండడం – ఇవే ఆవిడ నిత్య కృత్యాలు వంట పనీ ఇంటి పనీ అంతా సుబద్రే చూసు కుంటుంది పశువులని చూసుకోవడానికి పాలేళ్లు ఉన్నారు

సుబద్ర ఇప్పుడు ఇద్దరు పిల్లల తల్లి పెద్ద పిల్ల పూర్ణ తరవాత ఎడవాడికి ఆరో నెల కొద్దిగా లావైంది, కాన్పుల తరవాత మొగుడికి ఎప్పుడూ పొలం పనే తప్ప ఇంటిధ్యాస పట్టదు ఏ రాత్రో వచ్చి స్నానం చేసి భోంచేసి పడుక్కుంటాడు తెల్లవారు ఝామునే లేచి మళ్లీ వెళ్లిపోతాడు మధ్యాహ్నం భోజనం పొలం దగ్గరకే పోతుంది అటు ఇద్దరు ముసలాళ్లనీ ఇటు ఇద్దరు పిల్లల్నీ చూసుకుంటూ కాలం గడిపేస్తూంది సుభద్ర

ఉదయం నూతిదగ్గర నీళ్లు తోడుతూ ఉంటే పక్కనే వచ్చి నిలబడ్డాడు కృష్ణ పైన బాదం చెట్టు ఎర్రని పండుటాకులతో నిండి పెద్ద ముత్తయిదు వలా ఉంది ఎర్రగా నున్నగా నిగ నిగ మెరుస్తున్న ఆకులు రాలి కొన్ని నూతి పళ్లెం మీద, కొన్ని నూతి నీళ్లలోను పడుతున్నాయి నూతిలోకి తొంగి చూశాడు కృష్ణ నీళ్లు పూర్వంకన్న లోతుకి పోయాయి బాదం ఆకుల సందుల్లోంచి పొడుచు కొచ్చిన సూర్య కిరణాలు నూతినీళ్లలో ప్రతిఫలి స్తున్నాయి అనేక రంగులుగా విడిపోతూ నీటి అడుగున పడి ఉండిపోయిన ఏదో వస్తువులు ఆకు పచ్చగా మెరుస్తున్నాయి, బాల్యంలో పారేసుకున్న అమాయకమైన అనుభవాల్లాగా

'పెళ్లి చేసుకోవోయ్!' అదొక్కటే కోరిక ఉండిపోయింది మీ అమ్మా నాన్నకీ అంది సుబద్ర, చేద నూతిలో వేస్తూ

"ఇటివ్వండి, నే తోడుతాను అనివదినగారి చేతిలోంచి తాడు అందుకోబోయాడు కృష్ణ

"ఒద్దులే, నే తోడుకుంటాను గానీ, చెప్పిన మాట వినిపించిందా?' అంది సుభద్ర

"వినిపించింది మీరు చెప్పండి, ఏం చెయ్య





శక్తి కపూర్ "శివాంగి"

ఫూటుగా మందు కొట్టేసిన శక్తి కపూర్ తన బార్య శివాంగి ఎదురుగానే పిచ్చి ప్రేలాపనలు మొదలు పెట్టాడట తన అబిమాన నటుడు "శక్తి" పిచ్చి ప్రేలాపనలకు అచ్చురువొంది తిలకిస్తున్న ఒక అమ్మాయిని శివాంగి కొట్టిందట

దాంతో చుట్టూ ఉన్నవారు నిశ్చేష్టులైపోగా శక్తి భార్యను జుట్టు పట్టుకొని మెడ వంచి ఆ అమ్మాయికి క్షమాపణ కోరమని అడిగాడట కాని ఆమె క్షమాపణ చెప్పలేదు

ఈ పనికిమాలిన సన్నివేశం పనికిమాలిన బర్త వెంటరాగా శివాంగి ఏడుస్తూ గొణుక్కుంటూ నిష్క్రమించడంతో అంతమయింది

మంటారో!" అన్నాడు కృష్ణ

సుభద్ర మరదికేసి విచిత్రంగా చూసింది "ఏం చెయ్యాలని ఇన్నాళ్ళూ ఆగేవు? అసలేం చేశావు ఇన్నాళ్ళూ? అని నిలదీసింది

"జరిగిన దేదో జరిగింది లెండి అవన్నీ ఎందుకు ఇప్పుడు? జరగబోయేది చెప్పండి అమ్మా నాన్నా ఏమను కుంటున్నారు?

"ఏముంది? వాళ్ళకైతే నీకు పెళ్ళి చేసి చక్కగా చదువుకున్న పిల్లని కోడలుగా తెచ్చుకోవాలనుంది పెద్ద కోడల్ని నేనెలాగా పల్లెటూరి మొద్దునేగా! కనీసం చిన్న కోడలయినా

"ఛ, అదేమిటి వదినా అలా అంటారు? కృష్ణ బాధపడుతూ వదినగారి చెయ్యి పట్టుకున్నాడు "మీ అంత మంచి మనసు గల అమ్మాయి వస్తే ఇంకేం కావాలి చదువెందుకూ?" అన్నాడు అతడి కళ్ళలో నీళ్ళు తిరిగేయి

సుభద్ర చేద వదిలేసి అతడి జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి, "ఇంత అమాయకుడివి ఇంత చదువెలా గయ్యా చదివేవు? అంది, అతడి తల నిమురుతూ

కృష్ణ ఆమె భుజం మీద తల ఆన్చి చాలాసేపు అలాగే ఉండి పోయాడు, మౌనంగా

"లేదు, నిజంగానే అత్తగారికీ మామగారికీ బాగా చదువుకున్న పిల్లని చేసుకోవాలని ఉంది మొన్న ఎవరిదో ఒక సంబంధం వచ్చింది పిల్ల బాగుంది కాని టెంత్ క్లాసే చదివిందిట మామగారు ఇష్టపడ లేదు మా వాడికి చదువు చాలదని చెప్పేశారు కనీసం బియ్యే చదవాలట మీ ఆవిడ ' ఆప్యా యంగా అంది సుభద్ర

కృష్ణ నవ్వి ఊరుకున్నాడు "సరే, ఏదో ఒకటి త్వరగా చూడమనండి నాకూ పెళ్ళి చేసుకోవాలనే ఉంది అన్నాడు, మొహమాట పడుతూ

సుభద్ర ఆశ్చర్యంగా చూసింది "గుడ్ బోయ్ ఇప్పుడు నాకు నచ్చేవు" అంధి

మరో చేదడు నీళ్ళు తోడేక, "నువ్వు ఆ ఊరొదిలేసి ఇక్కడే ప్రాక్టీసు పెట్టుకోవాలని మామగారి కోరిక చెప్పేరా నీతో? అంది

"లేదు ఆహాఁ ఇక్కడే పెట్టుకోమనా? కాని కొన్ని ఇబ్బందు లున్నాయి ఇక్కడైతే గొణిగాడు కృష్ణ

"ఎక్కడైనా ఏవో ఇబ్బందులు ఉంటూనే ఉంటాయి ఇద్దరు కొడుకులూ కళ్ళెదుట ఉంటే పెద్ద వయసులో వాళ్ళకి నిండు మొదట కష్టంగా ఉన్నా తర్వాత నీ ప్రాక్టీసూ బాగుపడుతుంది లేకపోతే పట్నవాసపు జీవితం వదల్లేవా?" అంది సుభద్ర

"ఊహుఁ, వదల్లేక పోవడం ఏమి లేదు అసలు విశాఖపట్నం మహాబోరు కొడుతూంది నాకీ మధ్య, సముద్రం తప్ప నాకు నచ్చినది ఇంకేమీ లేదక్కడ సరే, అలాగే వచ్చేస్తాను ఇక్కడ ప్రాక్టీసు పెట్టి కొన్నాళ్ళు ఛూద్దాం నాకూ పల్లెటూళ్లో ప్రశాంతంగా ఉండాలని ఉంది అన్నాడు కృష్ణ, సాలోచనగా

సుభద్ర సంతోషంగా చూసింది "అయితే ఓ పని చెయ్యి నేను చెప్పేనని చెప్పకుండా నువ్వే మామగారి దగ్గరకి వెళ్ళి ఈ విషయం చెప్పు ఆయన అడిగాక నువ్వు ఒప్పుకోవడం కంటె నీ అంతట నువ్వే ముందు వెళ్ళి ఇక్కడే ఉండి పోతానంటే ఆయన ఎంతో సంతోషిస్తారు అంది

కృష్ణ ఆమె వంక మెచ్చుకోలుగా చూశాడు పెద్దగా చదువుకోకపోయినా ఈవిడలో ఎంత లోకజ్ఞానం ఉంది! ఎంత సంస్కారం ఉంది!

"అలాగే అన్నాడు, ఆనందంగా

కృష్ణ పెళ్ళి నిర్ణయం గురించి సుభద్ర అత్తగారికి చెప్పింది ప్రాక్టీసు ఇక్కడే పెట్టు కుంటానని కృష్ణ తండ్రితో చెప్పేడు తర్వాత పెద్ద వాళ్ళిద్దరూ ఈ విషయాలు రెండూ చర్చించుకుని బోలెడు సంతోషించారు,

తల్లిదండ్రుల సంతోషం చూసి కృష్ణ చాలా సంతోషించాడు

* * * * * * * * * * *

రాత్రి భోజనాల దగ్గర అన్నాడు కృష్ణ "రేపు వెళ్ళి అక్కడ రూమ్ ఖాళీ చేసి సామాన్లవీ తీసుకొచ్చే స్తాను డిస్పెన్సరీ పెట్టాలంటే కొన్ని వస్తువులూ మందులూ అవీ కొనాలి వీటన్నిటికీ మళ్ళీ వైజాగ్ వెళ్ళాలి రేపు మధ్యాహ్నం వెళ్దామను కుంటున్నాను " ఎవరూ అభ్యంతర పెట్టలేదు

20

రూమ్‌లో ఉన్న సామాన్లన్నీ ప్యాక్ చేసేసి, కొంత షాపింగ్ పని ఉండి రూమ్ తాళం వేసి బయలు దేరాడు కృష్ణ అతడు రూమ్ ఖాళీ చేసేస్తున్నా డంటే రవి, పాప ఇద్దరూ బిక్క మొహం పెట్టేరు

"ఇంకెప్పుడూ మా ఇంటికిరానే రారా అంకుల్?" అనడిగింది పాప

"ఎందుకు రానమ్మా? వస్తాను అప్పుడప్పుడు ఈ ఊరు వచ్చినప్పుడల్లా మీ ఇంటికి వస్తూనే ఉంటాను అని వాళ్ళిద్దర్నీ ముద్దు పెట్టుకున్నాడు కృష్ణ ఇంత చిన్న పిల్లలు కూడా తనంటే ఎంత ప్రేమ చూపిస్తున్నారు!

పద్మావతి కూడా, "మా ఇంట్లో ఉండడం మీకు ఇష్టం లేదు లెండి అందుకే ఖాళీ చేసేస్తున్నారు" అంది నిష్ఠూరంగా కాని కృష్ణ, గ్రామంలో తల్లిదండ్రుల దగ్గరే ఉండి అక్కడే ప్రాక్టీసు పెడదామను కుంటున్నానని చెప్పగానే ప్రసన్నంగా, "పోనీలే తమ్ముడూ, అదే మంచిది అంది

ఆ తమ్ముడూ అన్న పిలుపులోని ఆప్యాయతకి కరిగిపోయాడు కృష్ణ కృతజ్ఞతా పూర్వకంగా ఆమె కళ్ళలోకి చూశాడు ఏమిటిది? ప్రపంచ మంతా ఇంత ప్రేమమయంగా కనిపిస్తూంది? అందరూ ఉత్తములే! అందరూ ఉన్నతులే!

కళ్ళు తుడుచుకుని రోడ్డున పడ్డాడు కృష్ణ, ఆకాశం మసాబుగా ఉంది వాన ఎప్పుడొస్తుందో గాని వస్తుంది

కావలసిన వస్తువులేవో కొనుక్కుని కాఫీ తాగుదామని ఓ హోటల్లో కెళ్ళాడు

కాఫీ తాగుతూంటే ఎదుటి కుర్చీలో వ్యక్తిని ఎక్కడో చూసినట్టనిపించింది అతడూ అలాగే జ్ఞాపకం రాక ఇబ్బంది పడుతున్నట్టున్నాడు

"మీరు ' అన్నాడు అతనే, చివరికి

అప్పుడు గుర్తొచ్చింది కృష్ణకి

అతడు రమణారావు

"మీ పేరు రమణారావు కదూ!" అడిగాడు

ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?

అనుమానంగా

"కరెక్ట్! మీరు అప్పుడు మా సిస్టర్‌కి లెటర్ రాశారు కదూ! అన్నాడు రమణారావు

కృష్ణ కొంచెం ఇబ్బంది పడ్డాడు ఇదేమిటా ఇతను తనని ఇలా గుర్తుంచుకున్నాడని శైలజ ఎలా ఉందో!

"నా పేరు కృష్ణమోహన్! అన్నాడు

"ఔనౌను, బాగున్నారా? అన్నాడు రమణారావు "నేను ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చాను, నాలుగు నెలలయి హైద్రాబాద్‌లో ఉండేవాణ్ణి కదా, ఇంతకు ముందు! ఇక్కడికి వేశారు ఇక్కడే, దగ్గరే మా ఇల్లు! రాకూడదూ ఓ సారి?" అన్నాడు రమణారావు

కృష్ణ సంకోచించాడు. "రమ్మంటారా" అన్నాడు, మొహమాటంగా

"రండి మా సిస్టర్ కూడా ఇక్కడే ఉంది ప్రస్తుతం' అన్నాడు రమణారావు, కాజువల్‌గా

కృష్ణ గుండె ఒక్కసారి ఆగింది శైలజ ఇక్కడే ఉందా? అయితే వెళ్లాలి వెళితే, అమ్మో, ఏం జరుగుతుందో! ఏమైనా జరగనీ, వెళ్ళాలి

సంశయాన్ని సాహసం జయించింది "పదండి" అన్నాడు

ఏముంటుంది శైలజ తనని చూసి? పెళ్లయిందేమో! అడగొచ్చు రమణారావుని కాని అడగలేదు తినబోతూ రుచెందుకు? తన మీద కోపం ఇంకా పోలేదేమో? అసలు కోపం ఉందా పోవడానికి? ప్రేమ ప్రేమగ్గానే ఉందా? సపోజ్, ఇంకా పెళ్ళి కాలేదనుకో! మళ్ళీ ఆఫర్ వచ్చిందనుకో! ఏం చెప్పాలి? ఒప్పేసుకుంటే

ఇందిర ఇచ్చిన సలహా గుర్తొచ్చింది ఆఫర్ వస్తే కాదు, అవకాశముంటే తనే అడిగి చేసుకోవాలి గుండె దడ దడలాడింది శైలజ బాగుంటుంది చేసుకుంటే కానీ కానీ

'వచ్చేశాం, రండి! ఇదే ఇల్లు ఏమిటంత పరధ్యానంగా ఉన్నారు?" రమణారావు మాటలతో పరధ్యానంలోంచి ప్రస్తుతంలో కొచ్చాడు

"అబ్బే, ఏంలేదు" మెట్లెక్కుతూంటే గుర్తొచ్చింది అసలు సమస్య సంగతి ఆలోచించనే లేదు ఇప్పుడు ఇంకా అవకాశం ఉంటే- అడగాలా? వద్దా?

యాంత్రికంగా కుర్చీలో కూర్చుని గదిలో వస్తువులకేసి పరద్యానంగా చూస్తూ ఆలోచిస్తున్నాడు కృష్ణ వచ్చాడని చెప్పడానికి లోపలికెళ్ళిన రమణారావు శైలజతో సహా తిరిగొచ్చాడు

"నమస్తే ఇన్నాళ్లకి జ్ఞాపకం వచ్చామన్న మాట" అంది శైలజ, నవ్వుతూ

మనిషి నిండుగా ఉంది ఏడో నెలో ఎనిమిదో నెలో నడుస్తూంది కాబోలు

బయట సన్నగా వాన ప్రారంభమయింది

ఆ మాటా ఈ మాటా అయ్యాయి అరగంటసేపు

"వస్తా" అని లేచాడు కృష్ణ

ఇద్దరూ వరండాలోకి వచ్చారు

"ఇంకా వాన పూర్తిగా తగ్గలేదు" అంది శైలజ

"పరవాలేదు నాకు వానలో తడవడం ఇష్టమే" అన్నాడు కృష్ణ

"నాకూ ఇష్టమే కాని ఇప్పుడు నేను తడవకూడదు" నవ్వింది శైలజ

సాయంకాలపు నీరెండ వానవలని ఛేదించుకుని వరండా మీదికి వచ్చి పడుతూంది ఇంటి ముందున్న సన్నజాజి పందిరి మీద మొగ్గలు అరవిచ్చుకుని వానకి తడిసి మైమరచిపోతున్నాయి వాటి పరిమళం పల్చగా గాలిలో వ్యాపిస్తూంది

సాయం సమయం దానికి సాయం సన్నగా, సన్నజాజి పూరేకుల్లా సున్నితంగా కురిసే వాన జల్లు శైలజకి ఇలాంటి వాతావరణం ఎంతో ఇష్టం


శెలవా" అన్నాడు కృష్ణ


శైలజ చిరునవ్వుతో చేతులు జోడించింది

అతడు మెట్లు దిగి వానలోకి వెళ్ళిపోయాడు

ఆమె అతడు కనుమరుగయ్యేదాకా చూస్తూ నిలుచుంది

(అయిపోయింది)





మారుతి

యస్వీ శివాజీ రావు

దీక్షగా పేపరు చదువుతున్న నాకు, పెరట్లోంచి వినిపిస్తున్న పిల్లల అరుపులకు, కేకలకు కోపం వచ్చింది

ఏమిట్రా ఆ గోల కుర్చీలోంచే గట్టిగా అరిచాను సమాధానంగా మీరోసారి యిలా రండి అన్న శ్రీమతి పిలుపు పెరట్లోనుంచే వినిపించింది

అబ్బబ్బ వచ్చేది ఒక్క ఆదివారం ఆ రోజు కూడ ప్రశాంతంగా గడపనివ్వరు కదా అసహనంగా అరుస్తూ పేపరు మడిచి టీపాయి మీద పెట్టి లేచాను

పెరట్లోకి వెళుతుంటే డైనింగు టేబిలు మీద సగం తిన్న టిఫిన్ ప్లేట్లు, గ్లాసులు గజిబిజిగా కన్పించాయి

టిఫిన్ కూడ తినకుండా ప్రొద్దునే ఏమిట్రా మీ వెధవ గొడవ కోపంగా అరుస్తూ పెరట్లోకి అడుగు పెట్టాను

నన్నూ నా కోపాన్ని ఎవరూ లెక్క పెట్టలేదు ముగ్గురు పిల్లలూ దేనిచుట్టో మూగి, వంగి వంగి చూస్తూ అరుస్తున్నారు వాళ్ళ అరుపులతో పాటు యింకేదో వింత శబ్దాలు కూడ వినిపిస్తున్నాయి

శ్రీమతి దూరంగా నిలుచుని చోద్యం చూస్తోంది వాళ్ళందరినీ అంతగా ఆకట్టుకున్నది ఏమిటో నన్న ఆసక్తితో గబగబా ముందుకు అడుగులు వేసి, పిల్లల మధ్యలోంచి తొంగి చూశాను

అక్కడొక కోతి నేల మీద పడుకొని వుంది! పిల్లలు చేతుల్లోని సన్నని కర్రలతో దాన్ని పొడుస్తూ అది [illegible] చేస్తుంటే సంతోషంగా కేరింతలు [illegible].

స్వభావానికి విరుద్ధంగా ఒకచోట ఎందుకు పడుకుని వుంది?

యింకో రెండడుగులు ముందుకు వేసి, పిల్లల్ని పక్కకు నెట్టి పరీక్షగా దాని వంక చూశాను

నేల మీద అది పడుకున్న చోట, కింద ఎఱ్ఱగా తడిగా కనిపించింది - దానికేదో దెబ్బ తగిలినట్టుంది- రక్తం ధారగా కారుతోంది

ఒరేయ్ దానికేదో గాయమైనట్టుంది చూడండి రక్తం ఎలా వస్తోందో పిల్లలకు రక్తాన్ని వేలితో చూపిస్తూ అన్నాను

మాకు తెలుసండీ నాన్నారూ అందుకే కదా అది మేమేం చేసినా కదలకుండా పడివుంది పెద్దవాడు విజయ్ గర్వంగా చెప్పాడు

ఒక జీవి బాధతో అల్లాడుతుంటే దాన్ని యింకా హింసించి ఆనందాన్ని పొందే 'శాడిజం మనిషికి యింత చిన్న వయసులోనే అలవడుతుందా?

నోర్ముయ్ వెధవా అది దెబ్బ తగల కదలలేక పోయి దాన్ని యింకా బాధ పెడతారా? మీకు బుద్ధిలేదూ నడవండి లోపలికి నేను కోపంగ అరవడంతో బిక్క ముఖాలతో యింట్లోకి నడిచారు యిగ్గురూ

వాళ్ళంటే ఎల్లలు వాళ్ళకు బుద్ధి చెప్పకపోగా, ఆ కదలలేని కోతిని కొడుతుంటే వినోదంగా చూస్తున్నావా? శ్రీమతిని కూడ విసుక్కున్నాను

అయ్యయ్యో దానికంత దెబ్బతగిలిందని నాకు తెలియదండీ కోతులంటే నాకు బయంకదా అందుకే దూరంగా నిలుచున్నాను శ్రీమతి విచారంగా అంది

మళ్ళీ ఆ కోతి వంక చూశాను రక్తం కారుతూనే వుంది అది బాధను భరించడానికి కాబోలు కళ్ళు గట్టిగా మూసుకునివుంది

నాకు జాలేసింది యిప్పుడేం చేయాలి? దాన్ని కదిలించి ఎక్కడ ఎలా గాయ మయిందో చూస్తే? అది నన్నావని చేయనిస్తుందా?

నిజానికి నాకు కూడ కోతులంటే బయమే కాని దాని పరిస్థితి చూస్తే ఎలంగా గాయమైనట్టుంది వెంటనే చికిత్స చేయికపోతే రక్తమంతా కారిపోయి ప్రాణాలు పోయినా పోవచ్చు మా పెరట్లో చనిపోతే అదీ ఒక తలనొప్పి!

ఏమైతే అయిందని దానికి దగ్గరగా వెళ్ళి మోకాళ్ళపై కూచున్నాను తాకితే దాని రియాక్షన్ ఎలా వుంటుందో గమనించడానికి చేత్తో మెల్లగా దాని తలపైనించి వీపు మీదికి నిమిరాను

నా తాకిడికి కళ్ళుతెరిచి తదేకంగా నావేపు కొంతసేపు చూచి మళ్ళీ మూసుకుంది

పట్టుకుని, యింకో చేతిని దాని కిందుగా పోనిచ్చి, రెండు చేతులతోను మెల్లగా పైకెత్తి, ఆ రక్తపు మడుగుకు దూరంగా పడుకోబెట్టాను

అప్పుడు కనిపించింది దాని వెనుక కాలి తొడలోకి చొచ్చుకు పోయిన గాజుపెంకు నేను కదిపినందు వల్ల ఆ గాయం లోంచి యింకా ఎక్కువగా రక్తం కారసాగింది

నాకు 'అయ్యో' మని పించింది పాపం! ఎలా గుచ్చుకుందో ఏమో అదే గాయం మనకి తగిలివుంటే యీ పాటికి డాక్టరు దగ్గరకు పరుగెత్తి వుండేవాళ్ళం దాన్ని కూడా డాక్టరు దగ్గరకు తీసికెళితే? యీరోజు ఆదివారం వెటరినరీ ఆస్పత్రి వుంటుందో వుండదో? అసలీ స్థితిలో దాన్ని అంతదూరం తీసికెళ్ళడం కూడ ప్రమాదమే

మొదట ఆ గాజు పెంకును బయటకు లాగితేకాని దానికి రక్తస్రావం ఆగదు ఎలాగోలా ఆపని నేనే చెయ్యదలచుకున్నాను

"విజయ్ యిలారారా" పెద్దాడ్ని కేకేశాను

అంతవరకు యింట్లోంచి నేను చేస్తున్నదంతా తొంగి చూస్తున్న వాడు నెమ్మదిగా ముందుకు వచ్చాడు

"ఫస్ట్ ఎయిడ్ కిట్ తీసుకురా త్వరగా వాడ్ని పురమాయించాను

పిల్లలకు ఎప్పుడేం అవసరమొస్తుందో నని యింట్లో అన్నీ రెడీగా వుంచుకుంటాను నేను పిల్లలందరూ వుత్సాహంగా తలోకటి పట్టుకొచ్చారు

"అది కరుస్తుందో ఏమో జాగ్రత్తండీ బాబూ' శ్రీమతి అల్లంత దూరం నుంచే తన ఆందోళన వ్యక్తపరిచింది

గాజుముక్కను దానికాలిలోంచి లాగడమే చాల కష్టతర మయినపని. తరువాత బ్యాండేజి సులభంగా కట్టవచ్చు గాజు ముక్కను బయటకు లాగడానికి కోతిని కదలకుండా గట్టిగా పట్టుకోవాలి లాగినప్పుడు కలిగే నెప్పికి అది నానా హంగామా చేస్తే?

మగ పిల్లలిద్దరినీ దాన్ని కదలకుండా గట్టిగా పట్టుకోమన్నాను. మొదట భయపడ్డా, ధైర్యం తెచ్చుకుని ఒకడటూ, ఒకడిటూ దాన్ని గట్టిగా 'పట్టుకున్నారు

అపుడు అది కళ్ళు తెరిచి చూసింది నా చేతిలోని ఫోర్‌సెప్స్‌ను దానికి చూపిస్తూ 'యిపుడు నేను నీ కాలిలో నుంచి ఆ గాజు ముక్కను దీనితో లాగుతాను నువ్వు కదలకుండా వుండాలి' అని కోతితో చెబుతూ, చేతులతో యాక్షను కూడ చేసి చూపించాను

దాని కర్ధమవుతుందా? ఎంతైనా మనిషి కోతి నుండే సంక్రమించాడంటారు మనలా మాట్లాడ డానికి చేత కాకపోయినా, మన భాషను అర్ధం చేసుకునే శక్తి దానికుండదా?

గాజు ముక్కను ఫోర్‌సెప్స్‌తో గట్టిగా పట్టుకున్నాను దాని ముఖంలోని భావాల్ని గమనిస్తూ కొద్దిగా లాగాను ఫరవాలేదు అది నెప్పికి తట్టుకునేలానే వుంది

ఈ సారి వూపిరి బిగపట్టి బలంగా లాగాను దాన్ని అంత బాధకు గురిచేసిన ఆ గాజుముక్క పూర్తిగా బయటకు వచ్చేసింది. వెంటనే, రక్తం కారిపోకుండా గాయం దగ్గర గట్టిగా దూదితో వత్తిపట్టి, దాని తలను అనునయంగా నిమరసాగాను

అది కన్నీరు నిండిన కళ్ళతో నా వంక భక్తిగా చూస్తోంది కొంత సేపాగి దాని గాయాన్ని డెట్టాల్‌తో ముంచిన పత్తితో శుభ్రంగా తుడిచేసి, యాంటీ బయాటిక్ పౌడరుని గాయంపైన బాగా చల్లి, బ్యాండేజి గుడ్డతో నీటుగా కట్టు కట్టాను

పిల్లలూ, శ్రీమతి నేను చేస్తున్న దంతా వింతగా వుత్సుకతతో గమనిస్తున్నారు నేను లేచి సోపుతో చేతులు కడుక్కుంటూ "విజయ్ దానికి ఆకలిగ వుంటుంది తినడానికి ఏమయినా తెచ్చిపెట్టరా" మా వాడితో అన్నాను

వాడు పరుగున యింట్లోకి వెళ్ళి రెండు యిడ్లీలు తెచ్చి దాని కందించాడు బాగా ఆకలిగా వుందేమో అది ఆబగా తినసాగింది

'నాన్నా నిన్న మీరు తెచ్చిన బ్రెడ్ కొంచెం మిగిలిపోయింది అది కూడా తెచ్చి పెట్టనా?' రెండోవాడు వినయ్ తను కూడ దానికేదైనా యివ్వాలన్న ఆశతో అడిగాడు

'ఊ" అన్నాను చిరు నవ్వుతో

వాడు పరుగెత్తికెళ్ళి బ్రెడ్‌ని తెచ్చి ఆ కోతి ముందు నిర్భయంగా కూచుని ముక్కలు తుంచి దాని నోటి కందిస్తూ అది తింటుంటే చెప్పలేనంత సంతోషాన్ని పొందుతున్నాడు కొంత సేపటికి ముందు వీళ్ళేగా దాన్ని కొట్టి ఆనందించారు!

కడుపు నిండే సరికి దాని ముఖంలోకి కొంత కళ వచ్చింది షెడ్‌లో ఒక గోనీని వేయించి, కోతిని అలవోకగా తీసికెళ్ళి దానిపై పడుకోబెట్టి 'యీ గాయం పూర్తిగా మానేంత వరకు నువు కదలకూడదు మా పిల్లలు పెట్టింది తింటూ మూడు నాలుగు రోజులు యిక్కడే వుండు' అని చెప్పాను


అది నా చేతిని తన చేతులతో పట్టుకుని, తలవంచి నా చేతిమీద కొంతసేపు ఆనించి వదిలేసింది తనను ట్రీట్ చేసినందుకు తన కృతజ్ఞతను అలా తెలియ చేసిందేమో!

వినీతా కింద కారిన రక్తాన్నంతా శుభ్రంగా కడిగేసి ఫినాయిలుతో క్లీన్ చెయ్యమ్మా మా అమ్మాయితో చెప్పాను

దానికి పూటకింత తిండి పెడుతూండు గాయం మానగానే దాని దారిన అది వెళుతుంది" శ్రీమతితో అన్నాను

"అమ్మో నాకు భయమండీ పిల్లల చేత పెట్టిస్తాను " అమె బెదురుకు నాకు నవ్వు వచ్చింది

★ ★ ★ ★ ★ ★



మారుతి

పిల్లలు స్కూలు నుండి వచ్చిన తక్షణం ఆ కోతిచుట్టూ కూచుని దానితో లెక్కలేనన్ని కబుర్లు చెప్పేవారు దానికి 'మారుతి' అని నామకరణం కూడ చేశారు

అది కూడా పిల్లలను నవ్వించడానికి తన కోతి చేష్టలన్నీ చేసేది దాని గాయానికి మళ్ళీ రెండు సార్లు కట్టు మార్చాను పూర్తిగా నయమయినా మా యింటిని వదలి పోవడానికి మారుతికి గాని, దాన్ని వదలి పెట్టడానికి పిల్లలకుగాని మనసు రాలేదు అంతగా స్నేహితులయి పోయారు వాళ్ళు!

'వీళ్ళు చదువులు కూడ మానేసి ఎప్పుడూ దానితో నే వుంటే ఎలాగండీ? శ్రీమతి అంది

నేను కూడ బాగా ఆలోచించి మారుతితో 'నీ గాయం పూర్తిగా మాని పోయింది నువు యిక మీ వాళ్ళ దగ్గరకు వెళ్ళి పోవచ్చు కాని అప్పుడప్పుడూ వచ్చి తప్పకుండా పిల్లలతో కాసేపు ఆడుకుని వెళుతుండాలి' అన్నాను

దానికర్థమయినట్టుంది ముఖం విచారంగా పెట్టుకుని, కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా పిల్లలను, నన్ను మార్చి మార్చి చూస్తూ అయిష్టంగా కదలి వెళ్ళి పోయింది కానీ మరుసటి రోజు సాయంత్రం పిల్లలు బడినుండి వచ్చే సమయానికి రెడీగా వచ్చేసింది తరచుగా అలా వస్తూ పిల్లలతో కాసేపు ఆడుకుని, ఏదైనా పెడితే తినేసి వెళుతోంది

పిల్లలు కూడ దాని రాక కోసం ఆతృతగా ఎదురు చూస్తూ, దానికి తినడానికి ఏదైనా యిచ్చే విషయంలో ఒకరిమీద ఒకరు పోటీ పడేవారు

అలా మారుతితో మాకంతా ఒక అనుబంధం పెరిగి పోయింది

* * * * * * *

నాగు, శేషు- యిద్దరూ దొంగలు వృత్తిరీత్యా స్నేహితులు ఒకసారి బస్సాండులో ఒకే వ్యక్తి జేబులోని పర్సును కొట్టేయడానికి యిద్దరూ ప్రయత్నించడంతో జరిగిన గొడవలలో ఒకరినొకరు బాగా కొట్టు కోవడంతో వారి స్నేహం మొదలయింది అప్పటి నుంచి విడివిడిగా కాకుండా ఒక్కటిగానే కలిసి జేబులు కొట్టడం, ఒకేచోట తినడం, ఒకచోట పడుకోవడం చేసేవారు

ఒకరి తెలివితేటలు, శక్తి సామర్థ్యాలు మరొకరికి అర్థం కావడంతో జేబులు కొట్టడం మానేసి వాళ్ళు మారుతూ పకడ్బందీగా దొంగతనాలు చెయ్యడం యిపుడు వారు చేస్తున్న పని

యిది చూడు అంటూ టేబులు మీది పాత డెయిలీ పేపర్‌లోని ఒక వార్తను చూపిస్తూ అన్నాడు నాగు

శేషు దాన్ని చదివాడు నెల్లూరులో ఒక బ్యాంకు వద్ద పది హేను సంవత్సరాల వయసు గల ఒక అబ్బాయి, బ్యాంకు లోంచి డబ్బు తీసుకెళుతున్న ఒక ఆసామీతో చొక్కా మీద పేడ పడిందని చెప్పి, అతను చొక్కాను చూసుకుంటుండగా డబ్బున్న సంచీతో పరారయ్యాడు పోలీసులు అతనికోసం గాలిస్తున్నారు

'అంత చిన్న పిల్లాడు చేసినంత మాత్రం మనం చెయ్యలేమా- నేను యీసారి వాడినే ఆదర్శంగా తీసుకో దలిచాను' అన్నాడు నాగు

వాళ్ళిద్దరిలో ప్లానింగ్ అంతా నాగు చేస్తాడు అతడు చెప్పింది తు చ తప్పకుండా చెయ్యడమే శేషు పని

ఒక నిముషం అతడి కళ్ళలోకి చూసి మళ్ళీ అన్నాడు నాగు 'ఇంకో వారం రోజుల్లో నెలాఖరు వస్తుంది అపుడు జీతాల కోసం డబ్బు తీసికెళ్ళడానికి బ్యాంకుకు ఎంతో మంది వుద్యోగులు వస్తారు వాళ్ళలో ఒకడ్ని మనం ఎన్నుకోవాలి '

వుద్యోగినా నీ యిష్టం ' కొంత అయిష్టంగానే అన్నాడు శేషు ఒక వుద్యోగి జీవితాన్ని అలా నాశనం చెయ్యడం అతనికి రుచించలేదు

* * * * *

ఎందుకండీ అంత హడావిడి నిదానంగా భోంచెయ్యరాదూ? అంది శ్రీమతి

'ఈ రోజు బ్యాంకులో జీతాలకు డబ్బు డ్రా చేసుకోవాలోయ్ ఆలస్యంగా వెళితే అక్కడ రద్దీ ఎక్కువయిపోతుంది గబగబా తింటూనే అన్నాను

"మీకీ నీలి కలరు షర్టు బాగా నప్పిందండీ" నా కొత్త చొక్కా వంక మురిపెంగా చూస్తూ అంది శ్రీమతి

నీ సెలక్షను కదుటోయ్ మరి చిలిపిగా చూస్తూ అన్నాను

భోజనం అయిపోగానే సైకిలు బయటకు తీసి ఎక్కబోతుంటే 'అగండాగండి ఆఫీసు తాళాలు మరచి పోయారు యింట్లోంచి శ్రీమతి గట్టిగా అరిచింది

తాళాలందుకుని, ఆఫీసుకు వేగంగా సైకిలు తొక్కేసి, జీతాల డబ్బు డ్రా చేసుకోవడానికి అవసరమయిన రికార్డు, చెక్కు, క్యాషు బ్యాగు తీసుకుని నాతో పాటుగా బ్యాంకు డూటీ పడిన సింహాచలమూ, నేనూ కలిసి రిక్షాలో బ్యాంకు చేరుకున్నాము

ఇంత కష్టపడి తొందర తొందరగా వచ్చినా నాకు పదకొండో నంబరు టోకనే వచ్చింది

"నేను టిఫిను కూడ తినలేదు ఎలాగూ ఆలస్యమవుతుంది కదా నే వెళ్ళి హోటల్లో ఏదయినా తినొస్తాను గురూ అంటూ సింహాచలం చెక్కేశాడు

రద్దీగా వుందని, శనివారం కావడంతో, పేమెంటుకు యింకో కౌంటరు కూడ ఏర్పాటు చెయ్యడంతో, నా వంతు త్వరగా వచ్చేసింది

డెబ్బయి వేలు అన్నీ వంద రూపాయల కట్టలే లెక్క పెట్టుకుని క్యాషు బాగులో సర్ది, జిప్ లాగేసి, చంకలో పెట్టుకుని, బ్యాంకులో నించి బయట పడ్డాను

బయట చెట్టుకింద జనం గుంపులుగా చేరి వారి కిష్టమయిన విషయాల గురించి చర్చించు కుంటున్నారు సింహాచలం కోసం కళ్ళతో నే వెదుకుతూ, ముందుకు అడుగు లేస్తున్నాను

. అదేమిటి మాష్టారూ చొక్కా ఎనకంతా అలా చిరిగిపోయింది ఎవరో మనిషి నన్ను వెనుకనించి దాటుకుంటూ వచ్చి నాతో అన్నాడు

'అరెరె కొత్త చొక్కా చిరిగి పోయిందా రిక్షాలో వచ్చేటపుడు ఏదైనా మేకుకి తగిలిందేమో" అంటూ చంకలోని సంచిని కాళ్ళకు ఆనించి కింద పెట్టి, రెండు చేతులతోను నా వీపు బాగాన్ని తాకడానికి ప్రయత్నం చేస్తున్నాను

అంతలో ఆ మనిషి మెరుపులా వంగి ఆ సంచిని చేజిక్కించుకుని, పరుగున వెళ్ళి, దగ్గరలోనే ఒక చెట్టుక్రింద స్టార్టు చేసుకుని రెడీగా వున్న మోటారు సైకిలు వెనక సీట్లో ఒక్క దూకుతో కూచోగానే, అది అతి వేగంగా ముందు కురికి కదలిపోయింది

నేను చైతన్యం కోల్పోయి, నిశ్చేష్టుడనై జరుగుతున్నదంతా ఒక కలలా చూస్తున్నాను

దీన్ని చూచిన కొంతమంది పరుగున నా దగ్గరకు వచ్చి "ఎవరండీ వాళ్ళు? ఏం జరిగింది?" అని నన్ను కదిపి ప్రశ్నించడంతో యీ లోకంలోకి వచ్చాను

"దొంగలు దొంగలు ఆఫీసు డబ్బంతా దోచుకు పోయారు పట్టుకోండి . పట్టుకోండి" పిచ్చిగా అరుస్తున్నాను నోరు కూడ సరిగా పెగలడం లేదు నాకు జరిగింది అర్థమయ్యేసరికి గుండెల్లో దడ, వంట్లో వణుకు పుట్టుకొచ్చింది ముచ్చెమటలు పోస్తున్నాయి

"ఏమిటి విశ్వం ఏమయింది?" సింహాచలం పరుగు పరుగున వచ్చి ఆందోళనగా అడుగుతున్నాడు

"కొంప మునిగిందయ్యా వాళ్ళెవరో మోసం చేసి

విశ్వశక్తిని!

వాదించలేను
శోధించలేను
పరిశీలించి
పరిష్కారం చెప్పలేను
కానీ - నేనొక "లాయర్ని!"
టెస్ట్ చేయలేను
ట్రీట్‌మెంటివ్వలేను
ఆపరేషన్ చేసి
ఆరోగ్యాన్నివ్వలేను
కానీ - నేనొక "డాక్టర్ని!!"
కావ్యం వ్రాయలేను
చిత్రం గీయలేను
కష్టాలు - కన్నీళ్లు
కనుపించేలా చెప్పలేను
కానీ - నేనొక "కళాకారుడ్ని!!!"
ఇంతకూ నేనెవర్నో తెలుసా?
ప్రపంచానికి ప్రాణవాయువును!
కష్టించి 'ధాన్యా'న్ని
పండించే కర్షకుణ్ణి!!!'

– [illegible]

క్యాషు బాగు తీసికెళ్ళిపోయారు యిప్పుడేం చెయ్యాలయ్యా?" వుప్పెనలా వచ్చిన దుఃఖం ఆ తరువాత నన్ను మాట్లాడనివ్వలేదు

అక్కడ చుట్టుకున్న వాళ్ళంతా సింహాచలానికి జరిగింది వివరించారు అతనికి కూడ గుండె జారిపోయింది

"విశ్వం వెంటనే పోలీసుస్టేషనుకెళ్ళి రిపోర్టిద్దాం రా" అంటూనే పరుగెత్తుకెళ్ళి అక్కడున్న రిక్షా ఒక దాంట్లో ఎగిరి కూచున్నాడు నేను కూడ అసంకల్పితంగా అతన్ని అనుసరించాను

రిక్షా పోతోంది కాని నాకేమీ తెలియడంలేదు దీని పర్యవసానం ఎలా వుంటుందో, జీవితం ఏమయిపోతుందోనన్న ఆలోచన నన్ను పూర్తిగా అశక్తుడ్ని చేసేసింది

స్టేషనులో కూడ సింహాచలమే అంతా వివరించాడు యస్ ఐ వెంటనే జీపు కోసం ఫోను చేసి అది వచ్చే లోపల ఎన్నో ప్రశ్నలతో జరిగింది నా ద్వారా కూడ తెలుసుకున్నాడు జీపు వచ్చింది నలుగురు పోలీసులు తుపాకులతో వెనుక కూచున్నారు జీపు శరవేగంతో బ్యాంకును, అక్కడ గుమికూడిన గుంపును దాటి ఆ మోటారు సైకిలు పోయిన దిశగా పరుగు తీసింది

నాకు ఒకటే ఆలోచన పోయిన డబ్బు తిరిగి దొరుకుతుందా? నా వుద్యోగం నాకు దక్కుతుందా? నేను చేయగలిగింది ఒక్కటే! దేవుడ్ని ప్రార్థించడం "నన్నీ ఆపద నించి రక్షించు స్వామీ సకుటుంబంగా నిన్ను దర్శించి తలనీలా లిచ్చుకుంటాం ప్రభూ" మనసులో అనుక్షణం తిరుమలేశుని ప్రార్థిస్తూ కూచున్నాను

★ ★ ★ ★ ★

జరిగినదంతా తన బృందంతో కలిసి బ్యాంకు ఆవరణలోని చెట్టు మీద ఆడుకొంటున్న మారుతి చూసింది

విశ్వం కన్నీళ్ళతో, ఆందోళనగా అరుస్తుంటే చూసిన మారుతికి తనను ఆపద నుండి కాపాడి ప్రేమగా, ఆప్యాయంగా చూసుకొనే అతనికి ఏదో ద్రోహం జరిగింది మోటారు సైకిలు మీద పారిపోయిన వారి వెంటపడి, ఎలాగైనా వాళ్ళు తీసుకెళ్ళిన సంచిని దక్కించుకుని దాన్ని తిరిగి అతనికి చేర్చడం తన తక్షణ కర్తవ్యంగా తోచింది

వెంటనే మారుతి రోడ్డు మీద మోటారు బైకు వెళ్ళిన వైపు తన శక్తికొద్దీ వేగంతో పరుగులు తీసింది రోడ్డు మీది జనమంతా అంత వేగంగా పరుగెత్తుతున్న ఒక కోతిని విడ్డూరంగా చూస్తున్నారు


అలా పరుగెత్తి, పరుగెత్తి తనలో అలసట మొదలయ్యేసరికి, యీ వేగంతో తను వాళ్ళను అందుకోలేనని తెలిసింది మారుతికి ప్రత్యామ్నాయం కోసం అటూ యిటూ చూసింది వెనకనించి అతి వేగంగా వస్తున్న ఒక లారీ దాని కంటబడింది. ఆ లారీని తన దగ్గరకు రానిచ్చి, ఒక్క గెంతులో వెనక నుంచి దానిపైకి దూకి, ఆత్రంగా రోడ్డు వైపే చూస్తూ, తన దృష్టినంతా ఆ మోటారు సైకిలు కోసమే కేంద్రీకరించింది

★ ★ ★ ★ ★

శేషు మోటారు సైకిలును వేగంగా పోనిస్తున్నాడు టవును పొలి మేరలు దాటేవరకు వున్న టెన్షను, గుండె దడ యిపుడు కొద్దిగా తగ్గింది తేలికగా వూపిరి పీల్చుకొన్నాడు వెనుక క్యాషు బ్యాగును రెండు చేతులతో గట్టిగా కడుపుకు ఆనించుకుని కూచున్నాడు నాగు

"అబ్బ యింత యీజీగా బయట పడతా మనుకోలేదు గురూ" నాగుకు వినబడడానికి గట్టిగా అరిచాడు శేషు

"అపుడే ఏమయింది మనప్లాను ప్రకారం అంతా సవ్యంగా జరిగితే రేపీపాటికి బొంబాయికి సగం దూరంలో ఉంటాం నువు నేను చెప్పిన సమయానికి రేణిగుంట స్టేషను చేరేలా చూడు" అన్నాడు నాగు



రాజకీయ రంగంలోకి విలన్ త్యాగరాజు!

తెలుగు చలన చిత్ర రంగంలో విలన్‌గా స్థానం సంపాదించిన త్యాగరాజు చిత్ర రంగానికి గుడ్‌బైకొట్టి రాజకీయ రంగంలోకి ప్రవేశించా లనుకుంటున్నాడట 300 చిత్రాల్లో నటించిన ఈ నటుడు అధికారంలో వున్న పార్టీలో చేరతాడట కేంద్రంలో అధికారంలో వున్న పార్టీనా లేక రాష్ట్రంలో అధికారంలో వున్న పార్టీనా అంటే అందుకు సమాధానం చెప్పటం లేదట మరో రెండు నెలల్లో సస్పెన్స్‌ను క్లియర్ చేస్తానంటున్నాడు సినిమాలు కరువై పోయాయేమో? రాజకీయాల్లో చేరితే లాభసాటిగా వుంటుందను కున్నాడు కాబోలు! కానీయండి ఎవరికి ఎక్కడ. ఎంత ప్రాప్తమో?

శేషు యింకా వేగం పెంచాలని ప్రయత్నించడంతో గడగడమని శబ్దం చేస్తూ ఆగిపోయింది మోటారు సైకిలు

"డామిట్‌నువ్వే పనీ సక్రమంగా చెయ్యవు కదా" శేషుని కోపంగా తిడుతూ కిందికి దిగాడు నాగు

శేషు కూడ దిగి ట్రబుల్ ఏమిటోనని పరీక్షించాడు

"తొందరగా చూడు పోలీసులకు పట్టుబడితే జీవితాంతం జైలే గతి" వెనక్కి తిరిగి రోడ్డు వంక చూస్తూ నర్వస్‌గా అన్నాడు నాగు

దాన్ని బాగు చేసేసరికి అయిదు నిమిషాలు పైనే పట్టింది

"జాగ్రత్తగా పోనీ ఈసారి ఆగిపోయిందంటే మన పని ఆఖరే" హెచ్చరించాడు నాగు

స్టార్టు చేసి, నాగు వెనక కూచున్న తర్వాత రివ్వున ముందు కురికించాడు శేషు

నాగు అప్పుడప్పుడు వెనక్కి తిరిగి చూస్తున్నాడు

"ముప్పయి నిముషాలేగా అయింది అపుడే మనం ఎంత దూరం వచ్చేశామో చూడు పోలీసులంత త్వరగా ఎక్కడ బయలుదేరుతార్లే" నమ్మకంగా అన్నాడు శేషు

కొంతసేపటికి ఒక లారీ వెనక నించి వేగంగా వస్తుండడం గమనించారు యిద్దరూ

"సైడ్ యిచ్చేయి వాడు పోనీ" చెప్పాడు నాగు అక్కడొక టర్నింగు వచ్చింది మోటారు సైకిలును స్లో చేసి లారీని పొమ్మన్నట్టు చేతితో సైగ చేశాడు శేషు

లారీ వారిని దాటిపోయింది

ఆ లారీ నుండి ఒక కోతి కిందికి గెంతడం వారిద్దరూ గమనించారు

"మీ ఫ్రెండు గురూ" నవ్వుతూ అన్నాడు శేషు

ఆ కోతి రోడ్డుమీదే నిలబడి వుంది

మోటారుసైకిలు తన దగ్గరకు రాగానే అది ఎగిరి శేషు మీదకు దూకి, తన రెండు చేతులకున్న వాడి గోళ్ళతో శేషు ముఖాన్ని తన శక్తినంతా వుపయోగించి గీరేసింది

"అమ్మా" అన్న ఆర్తనాదంతో తన రెండు చేతులతోను ముఖాన్ని కప్పుకున్నాడు శేషు

అదుపు తప్పిపోయిన మోటారుసైకిలు రోడ్డును వదలి, ఎడమ వైపున వున్న ఓ పెద్ద చింతచెట్టుకు గుద్దుకుంది చేతులతో ముఖం దాచుకుని వున్న శేషు తల ఆ తాకిడికి టప్‌మంటూ పగిలిపోయింది

నాగు వెనక్కు విరుచుకు దూరంగా పడిపోయాడు ఆ పడ్డంలో కాలు బెణికింది లేవడానికి ప్రయత్నిస్తుండగా, ఎదురుగా రౌద్రంగా, ప్రళయకాల కాళిలా రెండు కాళ్ళ మీద నిలబడి వున్న ఆ కోతి కనిపించింది

ఆ కోతికి ఎందుకింత కోపం వచ్చిందో, ఎందుకు తమ మీద దాడి జరిపిందో నాగుకు అర్థం కాలేదు

శేషు కోసం కళ్ళతోనే వెదికాడు చెట్టు దగ్గర నుగ్గు నుగ్గయిన మోటారుసైకిలు కింద అచేతనంగా పడివున్నాడు శేషు అతడి

మ డుగులా విస్తరిస్తోంది.

శేషు చచ్చిపోయాడా? నాగుకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. లేవడానికి మళ్ళీ ప్రయత్నించాడు.

ఆ కోతి ముందుకు దుమికి క్యాషు బాగును పట్టుకుని వున్న నాగు కుడి చేతిని గట్టిగా కరిచేసింది.

"అబ్బా" బాధగా అరుస్తూ సంచిని వదిలేశాడు. ఆ కోతి అంతటితో వూరుకోలేదు. నాగును లేవనీయకుండా అందిన చోటల్లా గోళ్ళతో రక్కుతూ. పళ్ళతో కొరుకుతూ అతని శరీరాన్నంతా రక్తసిక్తం చేసేసింది.

నాగుకు ఆ గాయాలు విపరీతంగా మంట పెడుతున్నాయి. కళ్ళు భైర్లు కమ్ముతున్నాయి. గట్టిగా మూసుకున్నాడు.

మళ్ళీ కళ్ళు తెరిచేటప్పటికి ఎదురుగా ఆ కోతిగాని, క్యాషు బ్యాగుగాని కనిపించడంలేదు.

చుట్టూ పరికించి చూశాడు. దూరంగా ఒక పొద దగ్గర ఆ కోతి నిలబడి వుంది. బ్యాగు కనిపించడంలేదు.

బ్యాగునేం చేసింది అది? అసలు ఆ కోతికి దానితో ఏం పని? అయోమయంగా వుంది అతడికి.

తన శక్తినంతా కూడదీసుకుని లేవడానికి ప్రయత్నించాడు. కానీ అణుమాత్రం కదలలేక పోయాడు.

నెప్పితో శరీరం ఎలవిల్లాడిపోయింది. వళ్ళంతా రక్తం ధారలుగా కారిపోతోంది. గుండెల్లో ఏదో నెప్పి వుప్పెనలా అలుముకుంటోంది.

దూరంగా ఏదో వాహనం వస్తున్న చప్పుడు వినిపించింది. సహాయం కోసం అరిస్తే?

నాగు అతి కష్టంమీద నోరు తెరిచేలోపలే పోలీసు జీపొకటి రోడ్డు మీద హఠాత్తుగా ఆగింది.

"ఏదో అక్సిడెంటయినట్టుంది. దిగి చూడండి" అంటూ తాను కూడ దిగుతున్న యస్. ఐ. కనిపించాడు నాగుకి.

"నా పని అయిపోయింది" విరక్తిగా అనుకున్నాడు నాగు. తన ప్లానంతా నాశనం చేసిన కోతి రూపం అతని కళ్ళ ముందు కదిలింది. ఎంతో ప్రయాసతో తన ఎడమ చేతిని కదిలించి తన పాంటు జేబులోంచి కత్తిని బయటకు తీసి, గురి చూసి, కసిగా, బలంగా ముందుకు విసిరాడు.

ఆ కత్తి తన గమ్యం చేరిందో లేదో కూడ చూడకుండా అతని తల పక్కకి వొరిగిపోయింది!

★ ★ ★ ★ ★

"ఛ. యిదొక ఆటంకమా" అనుకుంటూ నేను కూడ జీపులోంచి కిందకు దిగాను.

"మోటారు బైకు చెట్టుకు గుద్దేసింది సార్. యిద్దరూ చచ్చినట్టున్నారు. ఒకడి ముఖం మీద, యింకోడి వళ్ళంతా ఏదో రాక్షసి రక్కేసినట్టు భయంకరంగా వుంది సార్" ఒక పోలీసు తిరిగి వచ్చి యస్. ఐ. కి రిపోర్టిచ్చాడు.

నేను ముందుకు వొంగి చూశాను. "సార్ అదే బైకులాగుంది సార్" అంటూనే ముందుకు పరిగెత్తాను. చెట్టు కింద పడివున్న మనిషిని, దూరంగా పడివున్న యింకొకడిని చూశాను.

"సందేహం లేదు వాళ్ళే సార్" ఆత్రంగా క్యాషు బ్యాగు కోసం చుట్టూ వెదుకుతున్నాను. ఎక్కడా కనిపించలేదు. రోడ్డు మీద వెళ్ళే వాళ్ళెవరైనా చూసి తీసికెళ్ళి పోయారా?

నిస్సత్తువ అవహించింది నన్ను.

యింతలో "కిచ్ కిచ్ కిచ్ కిచ్" అన్న సుపరిచిత శబ్దం వినిపించింది ఎక్కడి నుంచో. ఆశ్చర్యంతో చుట్టూ చూసాను.

ఒక పొద దగ్గర పడి వుంది మారుతి. దాని శరీరంలోకి కత్తి దిగబడి వుంది!

నన్ను రమ్మంటూ మెల్లగా చేయి వూపుతోంది. పరుగెత్తుకుంటూ దాని దగ్గరకు వెళ్ళి "నువ్విక్కడకు ఎలా వచ్చావు మారుతీ. యీ ఘోరమేమిటి?" కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా అడిగాను.

మారుతి సమాధానంగా నా చేతిని పట్టుకుని ఆ పొద లోపల చూపించింది. అక్కడ క్యాషు బ్యాగు పడివుంది. ఆత్రంగా దాన్నందుకుని తెరిచి చూశాను. డబ్బంతా అలాగే భద్రంగా వుంది.

కన్నీళ్ళతో ఆప్యాయంగా, కృతజ్ఞతగా దాని చేయందుకున్నాను. నా చేతిలో నిర్జీవంగా వేలాడింది మారుతి చేయి!

మారుతి నా జీవితాన్ని కాపాడిందా? నేను చేసిన చిన్న వుపకారానికి తన ప్రాణాల్ని బలిపెట్టి నన్నాదుకుందా? అంతులేని దుఃఖం నాలోంచి తన్నుకొచ్చేసింది.

ఈ తతంగమంతా అర్థం కాకుండా నోళ్ళు వెళ్ళబెట్టుకుని చూస్తున్నారు వాళ్ళంతా. మారుతితో మాకు ఏర్పడిన అనుబంధాన్ని వ్యథతో పూడుకు పోతున్న గొంతుకతో వారికి వివరించాను.

"మనం బ్యాంకుకి వెళ్ళినప్పుడు అక్కడ వున్న చెట్టు మీద చాల కోతులున్నాయి విశ్వం. అందులో మారుతి కూడ వుండి నీకు జరిగిన దాన్ని కళ్ళారా చూసి వీరి వెంట పడివుండాలి. అయితే అది యింత దూరం అంత త్వరగా ఎలా రాగలిగింది" సాలోచనగా అన్నాడు సింహాచలం.

"ఎనీ వే యూ ఆర్ వెరీ లక్కీ. యిక వెళదాం రండి. నేను మిమ్మల్ని వదిలి పెట్టేసి మా టీమునంతా తీసుకు రావాలి. బైది బై దీన్ని మీ ప్రసక్తి లేకుండా వట్టి అక్సిడెంట్ కేసుగానే బుక్ చేసుకుంటాను" అన్నాడు యస్. ఐ. మారుతి కథ ఆయన్ని కూడ బాగా కదలించి వేసినట్టుంది.

"థాంక్యూ వెరీ మచ్ సార్" సింహాచలం ఆయన చేతులు పట్టుకుని వినయంగా అన్నాడు.

నేను కూడ రెండు చేతులతోనూ నమస్కరించి "మీ సహాయాన్ని నేనీ జన్మలో మరచిపోను సార్" గద్గద స్వరంతో అన్నాను.

"నేనేం చేశానండీ. మీ మారుతే మిమ్మల్ని కాపాడింది" అని ఆయన జీపుకేసి నడిచాడు.

నేను కొత్త చొక్కాను విప్పేసి, అందులో మారుతిని భద్రంగా చుట్టుకుని, నా వడిలో పెట్టుకొని జీపులో కూచున్నాను.

జీపు కదిలింది.

మారుతిని పోగొట్టుకున్న దుఃఖాన్నించి నా పిల్లలను ఎలా సమాధానపరచగలను? తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి మా కుటుంబాన్ని రక్షించిన మారుతికి మా కృతజ్ఞతనెలా తెలుపుకోగలము? ●

రాజకీయాల్లో షబ్నా




హిందీ చలన చిత్ర చరిత్రలో తనకంటూ ఒక అమూల్యమైన స్థానాన్ని ఏర్పరచుకున్న షబ్నా ఆజ్మీ రాజకీయాల్లోకి ప్రవేశించింది.

సంఘ సంస్కర్తగా అనేక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే షబ్నా కమ్యూనిస్టు పార్టీలో చేరిపోయింది. చేరిపోవట మేమిటి.... వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఉత్తర ప్రదేశ్ నుంచి సి. పి. ఐ. తరఫున పోటీ చేస్తుందట కూడా.

ప్రఖ్యాత కవి కైఫీ ఆజ్మీ కుమార్తె అయిన షబ్నాకు మరి రాజకీయ పెద్దల ఆశీస్సులు ఎంతవరకు లభిస్తాయో, ఎన్నికల్లో విజయానికి అవి ఎంతవరకు తోడ్పడతాయో వేచి చూడాలి!







ఆ నొప్పికి స్ట్రాంగ్ చికిత్స అత్యంతావశ్యం

విపరీతమైన తలనొప్పులు, వొళ్ళునొప్పులు, భరించలేని నరముల మరియు బెణుకులు—వీటన్నిటికీ అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్‌బామ్ వుపశమనము చేకూర్చగలదు.

మీకు సుపరిచితమైన అమృతాంజన్‌లో యిమిడివున్న మూలపదార్థాములే మరింత శక్తివంతంగా సమ్మిళితం చేయబడినాయి అమృతాంజన్ స్ట్రాంగ్‌లో. విపరీతమైన నొప్పులను, బాధలను త్వరితంగా వుపశమింపజేయగలందులకే స్ట్రాంగ్‌గా తయారుచేయబడింది అమృతాంజన్ స్ట్రాంగ్.

అమృతాంజన్ స్ట్రాంగ్



మిక్కిలి బాధాకరమైన నొప్పులకు

అమృతాంజన్ లిమిటెడ్

OBM 831 TG

సినిమా సినిమా

-జి.వి.జి

పి. బి. ఆర్ట్ ప్రొడక్షన్స్‌లో బాలకృష్ణ

"పూర్తి గ్రామీణ వాతావరణంలో రూపొందిన చిత్రం. బాలకృష్ణది డైనమిక్ రోల్. పిల్లల సెంటిమెంట్ ప్రధానాంశం. మే 11 నుంచి 17 వరకు జరిగిన షెడ్యూల్‌తో ఒక ఫైట్, రెండు పాటలు మినహా షూటింగ్ దాదాపు పూర్తయినట్లే", అన్నారు కోడి రామకృష్ణ. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎం. ఆర్. వి. ప్రసాద్ సినిమాస్కోప్‌లో భారీయెత్తున నిర్మించే పి. బి. ఆర్ట్స్ చిత్రంలో బాలకృష్ణ, సుహాసిని, రేఖ, జగ్గయ్య, మోహన్‌బాబు, గిరిబాబు, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య, మల్లికార్జునరావు, చిట్టిబాబు, మాస్టర్ నందమూరి కల్యాణరామ్, కుయిలీ, సంయుక్త, దేబీ విజయ పాల్గొన్నారు. సత్యానంద్ మాటలు, సి. నారాయణరెడ్డి- వేటూరి పాటలు, రాజ్- కోటి సంగీతం, శ్రీనివాసరాజు శిల్పం, శరత్ ఛాయ, శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, తాతా సురేష్ కూర్పు నిర్వహిస్తున్నారు.

"శివ" నాగార్జున


"నాగార్జున యాక్షన్ హీరోగా ప్రశంసలందు కుంటాడు. జులైలో పాటల షెడ్యూల్‌తో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు రామ్‌గోపాల్ వర్మ. ఈయన దర్శకత్వంలో వెంకట్ అక్కినేని, సురేంద్ర యార్లగడ్డ నిర్మించే అన్నపూర్ణ స్టూడియోస్ అండ్ ఎస్. ఎస్. క్రియేషన్స్ "శివ" చిత్రంతో అమల నాయిక. మురళీమోహన్, శుభలేఖ సుధాకర్, రఘువరన్ ప్రభృతులు తతిమా పాత్రధారులు. తనికెళ్ళ భరణి మాటలు, ఇళయరాజా సంగీతం, ఎస్. గోపాలరెడ్డి ఛాయ, తోట తరణి శిల్పంతో అక్కినేని వెంకటరత్నం ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్.

విజయశాంతి 200వ చిత్రం "భారత నారి"

"విజయశాంతికి ఇది 'ప్రతిఘటన' లాంటి ఛాలెంజింగ్ రోల్. జూన్ రెండవ వారంలో మద్రాసులో షూటింగ్ ప్రారంభించి, రెండో షెడ్యూల్ ఒంగోలులో జరపడంతో షూటింగ్ పూర్తయిపోతుంది." అన్నారు పోకూరి బాబూరావు. ఈయన సమర్పణలో పోకూరి వెంకటేశ్వరరావు నిర్మించే ఈ తరం ఫిలిమ్స్ "భారత నారి"లో విజయశాంతి, కల్పన, వేలు, పి. ఎల్. నారాయణ, నర్రా, సంజీవి ఆదిగాగల నటవర్గం. ఎం. వి. ఎస్. హరనాథరావు కథ, సంభాషణలు రాశారు. చక్రవర్తి సంగీతం, ఆర్. రామారావు ఛాయ, సోమనాథ్ శిల్పం, ప్రమీల నృత్యాలు, సాంబశివరావు సాహసాలు, బెజవాడ కోటేశ్వరరావు - సి. హెచ్. కోటేశ్వరరావు ప్రొడక్షన్, గౌతంరాజు కూర్పుతో ముత్యాల సుబ్బయ్య దర్శకుడు.

ఖుష్బూ, సుధాకర్, రాజేంద్రప్రసాద్, కృష్ణంరాజు, కోట శ్రీనివాసరావు "గురు శిష్యులు" తో





"నా మొగుడు నాకే సొంతం"తో
మోహన్‌బాబు, వాణీ విశ్వనాథ్

"ఆర్తనాదం" సినిమాలో సినిమా

షూటింగ్ స్పాట్. విలన్ రాజు (డి. పి. రాజు)తో రేప్ సీన్ సరిగ్గా చెయ్యనందుకు డైరెక్టర్ (బ్రహ్మానందం) విసుక్కుంటూ, "రాజా! రేప్ కూడా సరిగ్గా చెయ్యలేని వాడివి నువ్వేం విలన్‌వి! పెళ్ళికొడుకులా నడిచి వెళ్ళడానికి ఇది శోభనం సీన్ కాదయ్యా – రేప్ సీను..... అలా బిగుసుకు పోతావేమిటి! కాస్త ఫ్రీగా నటించవయ్యా," అన్నాడు.

"ఇంత వరకు ప్రొడ్యూసర్ పైసా కూడా ఇవ్వలేదు. ఫ్రీగానే నటిస్తున్నాడు పాపం," అని గొణుక్కున్నాడు ప్రొడక్షన్ మేనేజర్ అవతారం (మల్లికార్జునరావు).

ప్రొడ్యూసర్ (ప్రసాద్‌బాబు) సిగరెట్టు ఆఖరి దమ్ములాగి, "ఈ ఒక్క రేప్‌సీన్‌తో బయ్యర్స్‌ని పడెయ్యొచ్చు. పిక్చర్ సూపర్ హిట్!" అన్నాడు.

రేప్ సీన్‌లో విలన్ పాత్రలో లీనమై నటించేసరికి నటి అరుణ "అవు.... వద్దు.... రక్షించండి," అని గావుకేక లెట్టింది. ఆమె బాధ చూసి కుర్చీలో కూర్చొనున్న సీత చివాలున లేచి, "కట్!.... రాజా! ఆర్టిస్టువయ్యుండీ తోటి ఆర్టిస్టు బాధను అ మాత్రం అర్థం చేసుకోలేవు! ఆ అమ్మాయికా – అసలే కొత్త. భయంతో అంతలా అరుస్తుంటే వినిపించుకోకుండా మరీ అంతగా ప్రవర్తించడానికి నీకు సిగ్గులేదూ?" అంది.

"మధ్యలో మీకెందుకు అంత బాధ? ఏ రేప్‌లూ చేయించుకోకుండానే మీరింత పెద్ద హీరోయిన్ అయిపోయారా?" అని విలన్ రాజు అనేసరికి "యూ ఫూల్!" అని కోపావేశంతో సీత అతని చెంప చెళ్ళుమనిపించింది.

ఎం. వి. రఘు స్క్రీన్‌ప్లే, ఛాయ, దర్శకత్వంలో కె. ఎస్. రామారావు సమర్పించే ప్రమోద ఆర్ట్ ఫిలిమ్స్ "ఆర్తనాదం" చిత్రం జూన్ చివరి వారంలో విడుదలవుతుందని నిర్మాత కె. బెనర్జీ తెలిపారు.

సి. ఎస్. రావ్ దర్శకత్వంలో "బాలనాగమ్మ"


"బాలనాగమ్మ"ను ఎందరు తెర కెక్కించినా ఎప్పటికప్పుడు వినూత్నంగానే ఉంటుంది. 1974 లో జమున నాయికగా సి. ఎస్. రావ్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జయకృష్ణా ప్రొడక్షన్స్ ప్రారంభించిన "బాలనాగమ్మ" చిత్రం ఎంతో ఆకర్షణీయంగా తుది మెరుగులు దిద్దుకుంది. ఇటీవల బొల్లిముంత నాగేశ్వరరావుచేత ఒక బుర్ర కథ రాయించి, రాజ్యలక్ష్మి, రణధీర్, మాస్టర్ సుధీర్‌లపై చిత్రీకరించారు కూడా. త్వరలో విడుదల కాబోయే ఈ జనరంజకమైన చిత్రంలో జమున, సత్యనారాయణ, రామకృష్ణ, ప్రమీల, అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, రాజశ్రీ, జయమాలిని. హలం, రాజనాల, మాస్టర్ రాము, పండరీబాయి, నిర్మల, రమాప్రభ ముఖ్య పాత్రధారులు. కణ్వశ్రీ మాటలు, పాటలు రాశారు. సుసర్ల దక్షిణామూర్తి సంగీతం, పి. ఎస్. ప్రకాష్ ఛాయ, వాలి శిల్పం, హీరాలాల్ నృత్యాలు, కె. కిశోర్ నిర్మాణిత. కొండపనేని రామలింగేశ్వరరావు నిర్వహణ, వీరప్ప కూర్పుతో జె. ఉషారాణి సమర్పించే ఈ చిత్రానికి కందేపి సాంబశివరావు నిర్మాత.

తుది మెరుగుల్లో "నేటి చరిత్ర"

"నేటి విద్యావిధానంలోని లోటు పాట్లను తెల్పుతూ, వాటిని ఎలా పరిష్కరించాలనే ప్రయత్నమే ఈ చిత్ర ముఖ్యోద్దేశం. నేటి విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలైతే, ఆ తప్పు ఎవరిది? వారిదా? తల్లిదండ్రులదా? ఉపాధ్యాయులదా– అన్న ప్రాతిపదిక పైన అల్లబడిన కథ," అన్నారు ముత్యాల సుబ్బయ్య. ఈయన దర్శకత్వంలో బి. గోపాలరెడ్డి సమర్పించే హరీష్ మూవీస్ "నేటి చరిత్ర" చిత్రంలో సుమన్, గౌతమి, సురేష్, కల్పన, శుభలేఖ సుధాకర్, వేలు, రాళ్ళపల్లి, శ్రీధర్, నర్రా, శివాజీరాజా, చిట్టిబాబు, కృష్ణా రావు, గంగ, అంజన, ఓ విశిష్టమైన పాత్రలో గొల్లపూడి మారుతీరావు నటిస్తున్నారు. ఎం. వి. ఎస్. హరనాథరావు మాటలు. కృష్ణ–చక్ర సంగీతం, ఆర్. రామారావు ఛాయ, సోమనాథ్ శిల్పం, పొన్నతోట రఘురాం నిర్వహణ, విజయకుమార్ ప్రొడక్షన్‌తో ఈ చిత్రాన్ని నిర్మించే శారదారెడ్డి "పతాక సన్నివేశాలు గగుర్పాటు కలిగించే రీతిలో ఉంటాయి. జూన్‌లో మూడు పాటల షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు.



"స్వాతి చినుకులు"తో వాణిశ్రీ, శరత్‌బాబు



"నేటి చరిత్ర"లో సౌమిని, సుమన్

"సాహస పుత్రుడు"లో మానవాతీత మైన వ్యక్తి

దెబ్బలకు మంచం మీద పడుకుని మూల్గుతున్న రాజు (శివాజీ రాజా) అద్దం ముందు షేవింగ్ చేసుకుంటూన్న ప్రదీప్ (సుమన్) వంక తిరిగి, "అవునూ, మనం ఇక్కడికి ఎలా వచ్చాంరా?" అన్నాడు.

"అదంతా తాయెత్తు మహిమ. నీకు తర్వాత చెబుతాను గాని, నీ పిల్లో కింద ఉన్న టేబ్లెట్స్ వేసుకుని కాఫీ తాగు...... జానెక్షా, వాడికి కాఫీ ఇవ్వు," అన్నాడు ప్రదీప్.

అదృశ్యంగా ఉన్నా - ప్రదీప్‌కి మాత్రమే కనిపిస్తున్నాడు జానెక్షా (అమ్జాద్‌ఖాన్). ఈ విషయం తెలియని రాజు "ఏమిటి? జానెక్షా బ్రాందీనా?" అని అడిగాడు అమాయకంగా. కాఫీ ఇవ్వడానికి ఈల వేసుకుంటూ హుషారుగా వస్తున్న జానెక్షా ఇంకా అదృశ్యంగానే ఉండడంతో, అది ప్రదీప్ అని పొరబడ్డారు రాజు. "ఏరా, మిత్రద్రోహి! ఇక్కడ నొప్పులతో బాధపడుతూంటే, నువ్వు ఆనందంగా విజిల్ వేస్తున్నావేంట్రా? నా బాధ నీకు ఆనందంగా ఉందా?" అంటున్న రాజు గాలిలో లేచిన కప్పు సాసర్‌లను చూసి దిగ్భ్రాంతుడై 'సాసర్ .... ఫ్లయ్యింగ్ సాసర్!" అని గావు కేకెట్టాడు.

షేవింగ్ ముగించి తల తిప్పిన ప్రదీప్‌కి, జానెక్షా కాఫీ ..... కనిపించాడు. "ఏషిట్ జానెక్షా! మా వాడికి ..... నువ్వు తాగుతున్నావ్?" అడిగాడు.

"నాకు కాఫీ అనిన మక్కువ ఎక్కువ!" బిగ్గరగా నవ్వాడు జానెక్షా.

రాజు మరింత గాభరా పడిపోయాడు "ఓర్నాయనో! వీడేమో గాలితో మాట్లాడుతున్నాడు. ఈ ఇంట్లో ఏమో కప్పులు, ఫ్లాస్కులు గాల్లో ఎగురుతున్నాయ్. ఇక్కడ ఉండటం అంత మంచిది కాదు," అని గొణుక్కుంటూ పారిపోబోయిన రాజు చొక్కాను జానెక్షా పుచ్చుకుని ఆపాడు. రాజు ఏడ్పు లంకించుకోబోయే సరికి అతన్ని వదిలేయమని చెప్పాడు ప్రదీప్. లాగి వదలిపెట్టిన రబ్బరు ముక్కలా విసురుగా వెళ్ళి ఓ మూల పడ్డాడు రాజు.

షాట్ ఓ. కే అయ్యాక "ఇది ఫాంటసీ పాత్ర. ఒక గంధర్వుని వల్ల శపించబడ్డ భూతం జానెక్షా. ఒక మంచి మనిషికి సహాయపడితే శాపవిమోచన మవుతుందని తెలిసి మంచివాడైన హీరో సమస్యల పరిష్కారానికి తోడ్పడతాడు. ఈ పాత్రను ప్రముఖ హిందీ నటుడు అమ్జాద్ ఖాన్ అద్భుతంగా పోషిస్తున్నారు," అన్నారు రవిరాజా పినిశెట్టి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే పి. ఎన్. ఆర్. మూవీస్ "సాహస పుత్రుడు" చిత్రానికి పింజల నాగేశ్వరరావు నిర్మాత.



"బ్లాక్ టైగర్"తో రమేష్‌బాబు

మల్లెల అందాలు మగువలకే తెలుసు!



అటుపానుపు యిటు నువ్వు నడుమ నలిగేదే శోభనం నాటి డెందం అందంఃమల్లెల పానుపు స్వర్గానికి "ప్రక్క" దారి

జడ లేకపోయినా ఎక్కువ పూలు కావాలని గొడవ చేస్తారు చిందులు తొక్కే చిన్నారులు. మల్లెలతో వాలు జడ వేసుకోవాలని తహ తహ లాడతారు టీనేజ్ యువతులు. లోకం తెలియవి పసి పిల్లల నుంచి వృద్ధ వనితల వరకు మల్లె పూల కోసం పరి తపించి పోతారంటే ఆశ్చర్య పోనక్కరలేదు.

మల్లెలను స్వచ్ఛతకు, నిర్మలత్వానికి అందానికి చిహ్నంగా వర్ణించారు ఎందరో మహా కవులు. ఆమెది మల్లె మనసనీ, మల్లెలా మెరిసి- పోతున్నాడనీ. ఆ నవ్వు చూడండి మల్లెలా ముద్దొచ్చేలా ఉందనీ... ఇలా సాధారణ జనం వర్ణించడం వింటూనే ఉన్నాం.

మల్లెపూలు శృంగారానికే తప్ప పూజకు పనికి రావని చాలా మంది అంటూ ఉంటారు. పూజకు పనికి రాని పువ్వంటూ ఏదీ ఉండదు. దేవుడే మనుషుల్ని, చెట్లను సృష్టించాడనేది భక్తుల భావన. దేవుడి దృష్టిలో తారతమ్యా లుంటాయా? ఉంటే ఆయన దేవుడవుతాడా ! ఏడు కొండల వానికి మల్లెలు మహా ప్రీతి.

శ్రీశైలంలోని మల్లేశ్వరస్వామి పేరు వెనుక మల్లె చోటు చేసుకుంది. కర్నూలు జిల్లాలో కృష్ణా నదీ తీరానఉన్న మల్లిఖార్జున స్వామి గురించి ఓ కథ ఉంది. మల్లికాపురం మహారాజు చంద్రగుప్తుడు. గొప్ప శివభక్తుడు. ఆయన కుమార్తె చంద్రవతి. ఆమె కూడా శివభక్తురాలు. ఆమె మల్లెలతో నిత్యం శివుడ్ని పూజించేది. మల్లెలతో పూజింపబడినందున 'మల్లి'ఖార్జునస్వామిపేరు సార్థకమయిందట.

రకరకాలు

మల్లెలు అనేక రకాలు, ముఖ్యంగా అరే-బియా మల్లె 'సంబక్ మల్లె', సన్నజాజి మల్లె. ఈ రెండూ వ్యాపారరీత్యా ఉత్తమమైనవి. అరేబియా మల్లె రెండుగానీ

అంతకన్నా ఎక్కువగానీ గుత్తులు గుత్తులుగా పూలు పూస్తుంది. ఈ మల్లెను ఉత్తర భారత దేశంలో 'మెతియా' అని 'మోగ్రా' అని అంటారు. అత్యంత సువాసనలు వెదజల్లే గుణం ఈ మల్లెకు ఉంది. దక్షిణభారత దేశం దొంతర మల్లె అని, ఎక్కువ దొంతర్లు ఉన్న పూలను బొడ్డుమల్లె అని పిలుస్తారు.

సన్న జాజి లేక జాతి మల్లె తీగ జాతికి చెందినవి. కాడ మల్లె గుబురుగా పెరు-గుతుంది. పువ్వు అందంగా ఉన్నా వాసన తక్కువ. సంవత్సరం పొడవునా పూసే ఈ పూలు నాలుగు నెలలకోసారి పూతకొస్తుంది. దొంతరమల్లె, బొడ్డుమల్లెలో బొడ్డు మల్లె సువాసనలో ప్రథమం. సాదామల్లె తృతీయ స్థానంలో ఉంటుంది. నట, నాయకుల సభలలోను మల్లెలతో అలంకరిస్తారు. మల్లె దండలతో సత్కరిస్తారు. వివాహ సమ-యంలో తలంబ్రాల సమయం మరువరానిది. తలంబ్రాలలో మల్లెలను కలిపి సువాసనలను మేళవింప జేస్తారు. ఔషధాలు, అత్తరులు, సుగంధ ద్రవ్యాలు, తలనూనెలు తయారీకి విరివిగా ఉపయోగిస్తారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యా-లయం వారి లెక్కల ప్రకారం వెయ్యి కిలోల మల్లెపూలు విక్రయిస్తే కిలోకు రు. 10 లాభం వస్తుంది. మల్లె తోటల వల్ల అధిక లాభాలు వస్తున్నందున ఈ తోటల పెంపకం కోసం రైతులు ఆసక్తి చూపుతున్నారు. అయితే అధిక దిగుబడి కోసం ఎరువుల వాడకం ఎక్కువైంది. దీనివల్ల మల్లెల సైజు తగ్గడం, వాసన లేకపోవడం సంభవం.

- పెమ్మరాజు శ్రీనివాస్

ఫొటో : నరేంద్ర, రాజేంద్ర



సీరియల్

సూపర్ గర్ల్

వింజమూరి విజయ శాంభవి

(గత సంచిక తరువాయి)

అవును సర్... కార్తి అనే అమ్మాయి హైదరాబాద్ నుండి వచ్చి ఈ మధ్యాహ్నం మా హోటల్‌లో దిగింది! నిన్నే ఆ అమ్మాయి కోసం ఇక్కడ రూమ్ బుక్ చేశారు ఎవరో! ఆ అమ్మాయి మూలంగా ఈ రోజు మా హోటల్లో రెండు మర్డర్స్ జరిగాయి!" అని చెప్పాడు సుధారహోటల్ రిసెప్షనిస్టు.

ఈ మాట వినగానే చైతన్య,అర్జున్ ఉలిక్కిపడ్డారు!

"వాట్? మర్డర్సా? అసలేం జరిగింది?" చైతన్య చప్పున అడిగాడు.

"ఆ అమ్మాయి ఎక్కడ?"

"ఇంకెక్కడి అమ్మాయి? ఎప్పుడో మాయమైపోయింది!" రిసెప్షనిస్టు భయంగా చెప్పాడు . "ఉదయం నుండి ఓ అమ్మాయి కోసం ఫోన్లో రెండుసార్లు అడిగారు ఎవరో! ఓ వ్యక్తి స్వయంగా వచ్చి ఆమె వచ్చి దిగిందా అని ఎంక్వయిరీ చేశాడు! ఆ అమ్మాయి వచ్చాక ఆమె కోసం వెతుక్కుంటూ ఓ నడివయసు స్త్రీ వచ్చింది ఆవిడ ఆ అమ్మాయి రూమ్‌లోకే వెళ్ళింది ఆ తరువాత మరొక వ్యక్తి వచ్చాడు ఆమె కోసం అతడు ఆమె రూమ్ వెకేట్ చేస్తున్నట్టు చెప్పి మా బిల్లు కట్టేసి ఆమె రూమ్‌లోకి వెళ్లాడు ఓ 20 నిమిషాల తరువాత అతనూ ఆ అమ్మాయీ ఇద్దరూ ఆమె లగేజీతో సహా వెళ్ళటం నేను,నా కళ్ళారా చూశాను "

" అంతే! మరో పది నిముషాల తరువాత అతడి శవం అతడొచ్చిన కార్లోనే కనిపించింది రివాల్వర్‌తో కణత దగ్గర షూట్ చేశారు మేం వెంటనే పోలీసుల్ని పిలిపించాం వాళ్ళు వచ్చి ఆ అమ్మాయి దిగిన రూమ్ నెం 204 లోకి వెళ్ళి చూశారు అప్పుడు బయటపడింది అక్కడ మంచం క్రింద దాయబడిన మరో శవం ఆ శవం అంతకు ముందు ఆ అమ్మాయి దగ్గరికి వెళ్ళిన నడి వయసు స్త్రీది.ఆ స్త్రీ కూడా కాల్చి చంపబడింది. అంటే ఈ ఇద్దర్నీ హత్య చేసి ఆ పిల్ల తప్పించుకు పోయిందన్న మాట!"

"పోలీసులు ఆమె ఇచ్చిన హైదరాబాద్ అడ్రసు తప్పుడు అడ్రస్ అని తేల్చారు. మొత్తానికి ఆ పిల్ల ఎవరోగాని గుండెలు తీసిన బంటు... పట్టుమని పదహారేళ్ళు నిండకపోయినా ఎంతలేసి ఘోర కార్యాలు చేసిందో చూశారా...." గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్పిన అతను అంతలోనే ఏదో అనుమానం వచ్చినట్టు.... "అవునూ! ఇంతకీ మీరెవరు? ఆ అమ్మాయితో మీకేం పని?" అని అడిగాడు!

అతను చెప్పిన విషయం విన్న తాలూకు షాక్ నుండి తేరుకుంటూ అన్నాడు చైతన్య చప్పున .. "అబ్బే మాకేం పని ఆమెతో! ఆ అమ్మాయి ఎవరో మాకేం తెలుసు? ఈ విషయాన్ని గురించి బయట గందరగోళంగా వింతగా చెప్పుకుంటూ ఉంటే అసలు విషయం ఏమిటో మిమ్మల్ని అడిగితే పూర్తి వివరాలతో తెలుస్తుందన్న కుతూహలం కొద్దీ అడిగాం! అంతే " సర్ది చెప్పాడు చైతన్య!

"ఓస్ అంతేనా ?" కార్తితో తమకీ ఏదో అవసరం వుంది అని వారు చెబుతారు అని ఎదురు చూసిన రిసెప్షనిస్టు మొహం ఈ మాట వినగానే నిరుత్సాహంగా అయిపోయింది ఇంతలో అతడ్నెవరో పలకరించారు! అటు తిరిగి వారికి మళ్లీ మొదట్నుంచీ విషయం వివరించటంలో బిజీ అయిపొయ్యాడతను!

మెల్లగా అర్జున్ భుజం తట్టాడు చైతన్య! అప్పటికి తేరుకున్నాడు అర్జున్! ఇద్దరూ ఆ హోటల్లో నుండి బయటపడ్డారు.

'ఏమిటి చైతన్యా? కార్తి హత్యలు చెయ్యటం ఏమిటి? ఇంపాజిబుల్! నేను నమ్మను . అపనమ్మకంగా అయోమయంగా అన్నాడు అర్జున్!

మాట్లాడలేదు చైతన్య! అతనికి తెలుసు. పోలీసులు వూహిస్తున్నట్టు ఈ హత్యలు కార్తి మూలంగా జరిగినవి కావు! కార్తి డేరింగ్ గర్ల్ కావచ్చు! ఎంతటి ప్రాణాపాయ స్థితిలో చిక్కుకున్నా సరే హత్యలు చేసేంత కర్కశత్వం.... రాక్షసత్వం కార్తిలో లేవు! ఏదో జరిగింది! కార్తి రాక కోసం ఎదురు చూస్తున్న వ్యక్తుల మధ్య జరిగిన యుద్ధం ఇది గాంగ్ వార్స్!

ఆ సూట్‌కేస్ కోసం జరిగిన హత్యలు ఇవి! చిన్నారి కార్తికి వీటితో సంబంధం లేదు! ఇంతకీ కార్తి ఏమయినట్టు? నిజంగా ఈ దుర్మార్గుల బారి నుండి బయటపడి తప్పించుకుందా.... లేక ఇంకేదయినా వలలో చిక్కిపోయిందా?

నిజంగా కార్తి దూరదృష్టితో.... హోటల్ రిజిస్టర్‌లో తన అసలైన అడ్రస్ రాయకపోవటం ఎంత మంచి దయింది? లేకపోతే ఈ విషయం ఈపరికి సుమిత్రకీ ఆనంద్‌కీ తెలిసిపోయి వుంటే... ఎంతగొడవ? ఎంత భయపడిపొయ్యేవారు?

ఆ విషయం వూహించడానికే అతనికి ధైర్యం చాల్లేదు! "మనం వెంటనే పోలీసు కమీషనర్‌గార్ని కలుసుకోవాలి అర్జున్" అన్నాడతను!

పోలీసు కమీషనర్‌ని కలుసుకుని ఆయనకి విషయం అంతా వివరించి ఇద్దరూ తిరిగి హోటల్ రూమ్‌కి చేరుకునేసరికి అతనికి హైదరాబాద్ నుండి ట్రంకాల్ వచ్చింది! నాయర్ చేశాడు!

"సార్! మిమ్మల్ని ఇమ్మీడియట్‌గా బయలుదేరి ఢిల్లీ రమ్మని టెలిగ్రాం వచ్చింది! ఎవరు ఇచ్చిందీ తెలీడం లేదు" అని చెప్పాడు!

ఈ మాట వినగానే చైతన్య మొహంలో రంగులు మారాయి! ఆ టెలిగ్రాం ఎవరు ఇచ్చారో అతనికి తెలుసు!

"ఇప్పుడెలా?' చైతన్య ఆలోచనగా ఆవేదనగా నుదురు రుద్దుకున్నాడు!

వెంటనే తను బయలుదేరక తప్పనిసరి పరిస్థితి! కుందేలు కూనలాంటి కార్తిని ఈ విష వలయంలో వదిలేసి తను బయలుదేరి వెళ్ళక తప్పదా?

తప్పనిసరిగా వెంటనే ఢిల్లీ బయలుదేరాడు చైతన్య!

అంత హఠాత్తుగా చైతన్య అలా బయలుదేరటం అర్జున్‌కి ఎంతయినా ఆశ్చర్యం కలిగించింది! అయితే కారణం 'ఇదీ' అని చైతన్య చెప్పక పోవటంతో అతనూ... "ఎందుకూ?" అని అడగలేదు!

"అవసరం అయినప్పుడు తప్పదుగదా! మీరు వెళ్ళండి! నేను వుంటాను .." అన్నాడతను!

"భయపడకు అర్జున్ కార్తికి ఎలాంటి ప్రమాదం జరగదు! 'క్షేమంగా తను బయటపడుతుంది...." అని అర్జున్‌కి ధైర్యం చెప్పి బయలుదేరిన చైతన్యకే తన మాటలమీద తనకె నమ్మకం లేకపోయింది!

ఎంతో అయిష్టంగా.... తప్పనిసరిగా ఢిల్లీ

జరిగిన కథ-22: రాణికి సహాయపడాలనుకున్న కార్తికి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతాయి. రోజ్ ద్వారా సమాచారం తెలుసుకున్న చైతన్యకార్తి కోసం వెతుకుతూ మద్రాసు చేరతాడు. అనుకోకుండా తారస పడిన బావ అర్జున్ కళ్ళు గప్పి తప్పించుకొని వేరే హోటల్ గదిలో వున్న కార్తిని రాణి అత్తగారినంటూ ఒకావిడ వచ్చి ఆమె తాలూకు రెడ్ సూట్‌కేసును యివ్వమంటుంది. ఆమెను హతమార్చి ఛండీరాజ్ అనే వ్యక్తి కార్తిని తీసుకు వెళ్తుండగా మరొక వ్యక్తి అతన్ని చంపి కార్తిని వేరేచోటికి తీసుకు వెళ్తాడు.

బయలుదేరిన చైతన్యకి తెలీదు.... అనుకోకుండా అత్యవసరమైన ఈ ప్రయాణం తనకి ఎంతో మేలు చేస్తుందన్న విషయం! ఇది తెలీని చైతన్య తన మనసుని మద్రాసులో వదిలేసి ఢిల్లీ వెళ్ళిపొయ్యాడు!

చైతన్య వెళ్ళాక అర్జున్ ఎంతో ఒంటరిగా ఫీలయ్యాడు!

ఏమయింది కార్తి? ఎక్కడుంది? ఎలాంటి ప్రమాదంలో చిక్కుకు పోయింది? కార్తి తనకి మళ్ళీ సజీవంగా కనిపిస్తుందా అసలు?

ఈ ఆలోచన అతడ్ని భయకంపితుడ్ని చేసింది! ఆ మర్నాడంతా కార్తి కోసం మెడ్రాస్ నగరం అంతా గాలిస్తూనే వున్నాడు అర్జున్!

* * * * * * * * *

"హల్లో మిస్ కార్తి.... హౌ ఆర్ యూ....???"

ఆప్యాయమైన ఆ పలకరింపుకి కార్తి ఉలిక్కిపడి తలెత్తి చూసింది!

ఎప్పుడు వచ్చాడో ఆ వ్యక్తి అక్కడ సోఫాలో కూర్చుని వున్నాడు! నడివయస్కుడైన అతను లాల్చీ పైజామా ధరించాడు! మొహం ప్రశాంతంగా మంచితనం ఉట్టిపడుతూ వుంది! నుదుట విబూధి రేఖలు.... చక్కని ముఖ వర్చస్సుతో చూడగానే సంస్కారవంతుడు అనిపిస్తూ.... గౌరవం కలిగేలా కనిపిస్తున్నాడు!

అప్రయత్నంగా అతడికి నమస్కరించింది కార్తి! చిరునవ్వుతో తలూపాడు అతడు! అతడు స్వచ్ఛమైన హిందీలో మాట్లాడసాగాడు!

"మా వాళ్ళు నీకు చాలా ఇబ్బంది కలిగించారమ్మా! సారీ ఫర్ ది ట్రబుల్! వాళ్ళ తరఫున నేను నిన్ను క్షమాపణలు కోరుకుంటున్నాను...." ఎంతో బాధపడు తున్నట్టుగా అన్నాడతడు!

కార్తి వింతగా ఆశ్చర్యంగా చూసిందతడి వైపు!


"ఏమిటమ్మా అలా చూస్తావు? మా వాళ్ళు నాకు అంతా చెప్పారు! అనవసరంగా నిన్ను చాలా ఇబ్బంది పెట్టారు! మెడ్రాస్‌లో నీ దగ్గర సూట్‌కేస్ తీసుకుని.... నిన్ను హైదరాబాద్ ఫ్లయిట్ ఎక్కించెయ్యాల్సింది...! తెలివి తక్కువ పనులు చేసి నిన్ను బాధ పెట్టారు...." నిజంగా బాధపడుతున్నట్టుగా వుంది అతడి కంఠం!

కార్తి నమ్మలేనట్టు చూస్తోంది అతడి వైపు! ఈయనా తనని తీసుకు వచ్చిన ముఠాకి బాస్? నమ్మశక్యం కాలేదు కార్తికి. విలన్‌లా భయంకరంగా వుంటాడనుకున్న వ్యక్తి మంచితనం మూర్తీభవించినట్టు.... సంస్కారం రూపెత్తినట్టు ఇలా వున్నాడేమిటి?

ఆయన అన్నాడు మళ్ళీ.... "చూడమ్మా నా పేరు ధర్మరాజ్! నువ్వు చేరాల్సిన దగ్గరికే చేరావు...." అని అన్నాడు!

అతడు ఆ మాట ఏ ఉద్దేశ్యంతో అన్నాడో అర్థం చేసుకోలేక పోయిందికార్తి!

ఆ ఉదయం ఆమెకి స్పృహ వచ్చేసరికి.... ఓ గదిలో బంధింపబడి వుంది! ఓ ఇద్దరు వ్యక్తులు ఆ గదిలోకి



వచ్చారు! కార్తి ఇంకా స్పృహ రానట్టు కళ్ళు మూసుకుని పడుకుండి పోయింది! ఆ ఇద్దరూ తగ్గు స్వరంతో ఇలా మాట్లాడుకో సాగారు!

"ఈ పిల్లనేం చెయ్యాలి మనం?" ఒకడు అడిగాడు!

"ఇంకా బాస్ రాలేదుగదా? ఆయన వచ్చాక నిర్ణయిస్తారు ఆ విషయం" ఇంకోడు చెప్పాడు

"అయినా మన శంకర్‌గాడు చాలా మంచి పని చేశాడు! ఛండీరాజ్‌గాడ్ని కాల్చిపడేసి! బాస్ మెచ్చుకుంటాడు చూడు వాడ్ని" అన్నాడు మొదటి వాడు.

మెచ్చుకోర్రూ మరి? బాస్‌కే ఎదురు తిరిగి ఆ సూట్‌కేస్‌ని తను కాజెయ్యాలని చూస్తాడా? నమక్ హరాం గాళ్ళకి ఇదే సరైన పనిష్మెంట్ తప్పదని మన వాళ్ళందరికీ ఇదే హెచ్చరిక!

"కనకం పీడకూడా వదిలింది మనకి చండీగాడి పుణ్యమాని తను ఛస్తూ అదో మంచి పని చేసి చచ్చాడు! మన చేతులకి తడి అంటకుండా"

"అవునూ, నాదో అనుమానం ఈ పిల్లకి స్పృహ తప్పించి ఢిల్లీ తీసుకు రావలసిన అవసరం ఏముంది? మంచిగా మాట్లాడుతూ తీసుకు రావచ్చుగా?"

"అక్కడే వుంది శంకర్‌గాడికీ మనకీ తేడా! అద్భుతమైన తెలివి తేటలు వాడి సొత్తు! ఈ పిల్ల జిత్తులమారి! మొదట ఎంతో ఇష్టంతో ఈపనికి ఒప్పుకున్నా హైదరాబాదు నుండి సోఫియా గాంగ్ పాండేగాంగ్‌లు వెంటబడి వేధించటం వాళ్ళని తప్పించుకుని మెడ్రాస్ వచ్చాక కనకం చండీరాజ్‌గాళ్ళు వచ్చి కలిసి చెరో కథ చెప్పి సూట్‌కేస్ తమదంటే తమది అని చెప్పడం తరువాత తన కళ్ళముందే ఆ ఇద్దరూ హత్యచెయ్యబడటం . ఇదంతా చూసి ఖంగారుపడిపొయ్యి ఎక్కడ నమ్మకం కుదరక ఏ ఎత్తువేసి ఏం సాహసం చేసి తప్పించుకు పోతుందో అని అనుమానించాడు వాడు! అందుకే స్పృహ తప్పించి తీసుకు వచ్చాడు వాడు! అన్నట్టు మరో విషయం నీకు చెప్పటం మర్చిపొయ్యాన్రోయ్ ప్రస్తుతం తను ఢిల్లీ చేర్చబడిందన్న విషయం ఈ పిల్లకి తెలీడానికి లేదు! ఇది మెడ్రాస్ అన్న నమ్మిక కలిగించాలి తనకి !"

తనను ఢిల్లీ చేర్చారన్న విషయం విని మనసులో నే ఉలిక్కిపడింది కార్తి! ఛండీరాజ్ కూడా వీళ్ళ మనిషే! వీళ్ళనే మోసం చెయ్యబొయ్యి బాస్ కోపానికి గురయి హత్య చెయ్యబడ్డాడు ఖర్మ. ఏముందా వెధవ సూట్‌కేస్‌లో? కోపంగా అనుకుంది కార్తి!

ఇది నిజంగా విషవలయమే అనుకుంది ఆమె!

అంతేగాదు వీలయినంత వెంటనే ఈ రాక్షసుల్లాంటి వ్యక్తుల బారి నుండి తప్పించుకుని పారిపోవాలని కూడా అనుకుందామె! ఆ అవకాశం ఆమెకి మరో పది నిముషాల తరువాత లభించింది!

ఆ ఇద్దరు వ్యక్తులూ కార్తికి ఇంకా స్పృహ రాలేదని భావించి తలుపులు ముందుకి లాగి వెళ్ళిపొయ్యారు! కార్తి లేచి కూర్చుంది! మెల్లగా తలుపులు తీసుకుని బయటికి వచ్చింది! అక్కడ హాల్లో ఆమెకి ఎవరూ కనిపించ లేదు! అడుగులు ఎత్తి ఎత్తి వేస్తూ బయటికి వచ్చేసిందామె! మెయిన్ గేటు తీసుకుని ఇవతల వచ్చి పడ్డ ఆమె చుట్టూ చూసింది! అప్పుడు గమనించిందామె ఎక్కడో వూరు చివరన ఉన్నట్టున్న. . పైకి పాడుబడ్డదిలా కనిపించే బంగళా అది! పెద్ద సరుగుడు తోపు మధ్యలో వుందా బంగళా!

కార్తి వెంటనే ఒంట్లోని శక్తినంతా కాళ్ళల్లోకి తెచ్చుకుని వేగంగా పరుగెత్త సాగింది! అలా ఆ సరుగుడు తోపు మధ్య ఓ వందగజాల దూరం పరుగెత్తిన ఆమె ఎగసుకు వస్తున్న ఆయాసాన్ని అణచుకోడాని కన్నట్టు ఓ క్షణం ఆగింది!

నిన్న మధ్యాహ్నం నుండి ఏమీ ఆహారం తీసుకోక పోవడంతో కార్తికి చాలా నీరసంగా ఒళ్ళు తేలిపోతున్నట్టుగా వుంది! తను క్షణం ఆలస్యం చెయ్యకూడదు! పరుగెత్తాలి! సురక్షితమైన చోటుకి చేరుకోవాలి! ఆ బాస్ వచ్చాడంటే తన గుట్టు బయట పడిపోతుంది!

ఇలా అనుకుంటూ కార్తి గబగబ వూపిరి పీల్చుకుని మళ్ళీ పరుగు ప్రారంభించడానికి సిద్ధపడింది! ఇంతలో హఠాత్తుగా ఎవరో వెనకనుండి, ఆమె జుట్టు పట్టుకుని గుంజారు! తుళ్ళిపడి తలతిప్పి చూసింది కార్తి! ఎదురుగా రాక్షసుడిలాంటి శంకర్!

యూ డెవిల్ మా కళ్ళు గప్పి పారిపోదామనే ఎక్కడికి పోతావే అంటూనే ఆమె జుట్టుని అలాగే పట్టుకుని ఎడా పెడా బాదెయ్య సాగాడు!

కార్తి తిరగబడబోయింది! పొట్టివాడే అయినా రాక్షసబలం గల శంకర్ ఆమెకి ఆ అవకాశం ఇవ్వలేదు! నీరసించి పోయివున్న కార్తి అతన్ని ఎక్కువ సేపు ప్రతిఘటించ లేక పోయింది! స్పృహ పోయ్యేలా ఆమెని బాది పారేసి, తరువాత ఆమెని ఎత్తి బుజాల మీద వేసుకుని తాపీగా ఆ భూత్ బంగ్లాలోకి తీసుకెళ్ళి ఈసారి కాళ్ళూ చేతులూ కట్టి పడేసాడు కదలడానికైనా అవకాశం లేకుండా!

ఆ సాయంత్రం వరకూ అలాగే పడివుంది కార్తి! సాయంత్రం నాలుగు గంటలప్పుడు ఓ వ్యక్తి వచ్చి తమ బాస్ వచ్చాడని చెప్పి ఆమె బంధనాలు విడిపించి ఆమెకి వేడి వేడి హార్లిక్స్ ఇచ్చి ఆమె కాస్త తేరుకున్నాక టిఫిన్ ఇచ్చి వెళ్ళాడు! అప్పుడు వచ్చాడు ధర్మరాజ్ అక్కడికి!

రాక్షసుల్లాంటి వీళ్ళబాస్ ఇంతమంచి వాడెలావుంటాడని ఇంత మృదువుగా మాట్లాడుతూ తమ వాళ్ళ తొందరపాటుకి తనకి క్షమాపణలు స్వయంగా చెప్పుకుంటాడని వూహించని కార్తి ఆశ్చర్య పోయింది!

దర్మరాజ్ అన్నాడు నిన్ను స్పృహతప్పించి ఇక్కడికి తీసుకు రావడం తప్పు మళ్ళీ నువ్వు వెళ్ళి పోతున్నప్పుడు చూసీ చూడనట్టు వూరుకోక అదేదో మహాపరాధంలా నిన్ను పట్టుకుని దండించడం ఇంకా పెద్ద తప్పు! శంకరన్ తెలివితక్కువ తనానికి తొందర పాటుతనానికి నిజంగా నువ్వు మమ్మల్ని క్షమించాలమ్మా "!

కార్తి నిజంగా ధర్మరాజ్ మంచి తనానికి మొహమాటపడి పోయింది! ఫరవాలేదండీ " అంది మొహమాటంగానే!

చూడమ్మా ఇక నువ్వు ఏమాత్రం భయపడవద్దు! లేనిపోని అనుమానాలతో సందేహాలతో బాధపడకు! రేపు ఉదయాన్నే నిన్ను హైదరాబాదు ప్లైట్ ఎక్కించేస్తాను! ఈ పూటే పంపేవాడ్నే కానీ, బాగా అలిసి పొయ్యావు! ఈ పూటంతా విశ్రాంతి తీసుకున్నావంటే రేపు వెళ్ళిపోవచ్చు ఏమంటావు? ఆప్యాయంగా

అడిగాడతడు కార్తి వైపు వాత్సల్యంగా చూస్తూ!

నిజంగా అతడి కంఠంలోని ఆత్మీయతకి కదలి పోయింది కార్తి! అలాగే నంకుల్! మీ ఇష్టం అంది మనస్ఫూర్తిగా!

"అయితే రెస్ట్ తీసుకోమ్మా! ఈ బంగ్లాలో నీ ఇష్టం వచ్చినట్టు తిరగొచ్చు! నీకు అడ్డు చెప్పేవాళ్ళు లేరు అంటూనే వెళ్ళిపొయ్యాడు లేచి!

అయిదు నిముషాల తరువాత శంకర్ స్వయంగా వచ్చి తన తొందరపాటుకి ఆమెకి క్షమాపణలు చెప్పుకున్నాడు!

మనసులో అతనిపట్ల ఎంత కసివున్నా మౌనం వహించక తప్పలేదు కార్తీకి! తరువాత ఆమె తేలికపడ్డ మనసుతో తలారా స్నానం చేసింది! ఎప్పుడెప్పుడు మెడ్రాస్ వెళ్ళిపోదామా అనుకోసాగిందామె!

అవును హైదరాబాద్ కాదు మెడ్రాస్ వెళ్ళాలి! అర్జున్‌ని కలుసుకోవాలి! జరిగినదంతా అతనికి చెప్పి నిన్న అలా తను అతనికి చెప్పకుండా వచ్చేసినందుకు అతడికి కోపం వచ్చి వుంటే ఆ కోపం పోగొట్టాలి! అప్పుడు అర్జున్ తనని మెచ్చుకుంటాడు లేక ఇంత సాహసం పనికిరాదని మందలిస్తాడు

ఇలా ఆలోచిస్తున్న కార్తీకి హఠాత్తుగా ఓ విషయం గుర్తువచ్చింది! కార్తి దగ్గర ఇప్పుడు వున్న రెడ్ సూట్‌కేస్ అసలు రాణి ఇచ్చిన సూట్‌కేస్ ఒకటికాదు! నిన్న ఆమె అర్జున్ రూమ్‌లో నుండి బయటపడి సుధార హోటల్ చేరుకోబోయే ముందు అంతకు ముందు తనకి ఎదురైన అనుభవాలదృష్ట్యా కాస్త ఆలోచించి ఎందుకైనా మంచిదని అసలు సూట్‌కేస్‌ని మెడ్రాస్ టి నగర్‌లో వున్న తన ఫ్రెండ్ మోనికా ఇంట్లో దాచి ఓ కొత్త సూట్‌కేస్‌ని కొనుక్కుని అందులో మోనికా దగ్గర్నుండి తీసుకున్న పాత పుస్తకాలు కొన్ని పెట్టుకుని వచ్చింది

ఈ విషయం మర్చి పోయిందితను! పాపం దర్మరాజ్ ఇంకా సూట్‌కేస్‌ని చూసినట్టు లేదు! అతనితో ఈ విషయం చెప్పెయ్యాలి! కార్తి వెంటనే లేచి ఆ గదిలో నుండి ఇవతలికి వచ్చింది! ఆమెకి క్రిందగదుల్లో అలికిడి వినిపించలేదు! ఆ హాలుని ఆనుకుని వున్న చివరి గదిలో నుండి మేడమీదికి వెళ్ళే మెట్లు కనిపించాయి!

కార్తి మెల్లగా మెట్లెక్కి పైకి చేరుకుంది! అప్పటికి బాగా చీకటి పడి పోయింది! మేడ మీద వున్న గదులన్నింటికీ తాళాలు తగిలించివున్నాయి ఒకే ఒక్క గది తలుపులు ముందుకి వెయ్యబడి వున్నాయి! లోపల్నుండి మాటలు వినిపిస్తున్నాయి సన్నగా!

కార్తి మెల్లగా నడుస్తూ ఆ గదిముందుకి చేరుకుంది! తలుపుల్ని నెట్టబోతున్న ఆమె

స్త్రీ సాహసం



నిరుద్యోగిని కాపాడాను

1979 లో మా మామగారు చనిపోతే ఆయన దినానికని అత్తగారి ఊరు వెళ్ళి తిరిగి వస్తుండగా బస్సులో ఒకతను చెయ్యి కిటికీలో పెట్టుకొని కూర్చోవడంతో ఎదురుగా వచ్చే బస్సు రాసుకుంటూ వెళ్ళి ఊహించని విధంగా అతని చెయ్యి కట్ అయిపోయింది అది చూసుకొని అతను బిగ్గరగా అరిచాడు ఆ బస్సులో నివారు సానుభూతి వాక్యాలు పలకటమే కాని కనీసం అతనికి సహాయ పడలేదు ఇది చూస్తూ భరించలేని నేను శ్రీవారి అనుమతితో చీర ఒకదాన్ని చింపి అతనికి కట్టు కట్టాను అదేరోజు మా వారి స్నేహితుడు ప్రేమ వివాహం చేసుకుంటూ మమ్మల్ని సాక్షులుగా పిలిస్తే బయల్దేరి వెళ్తున్నాము దానికంటే యిదే ముఖ్య మనిపించి మావారు ఎంత వద్దన్నా అతనివెంట ఎవ్వరూ లేకపోవటంతో ఆస్పత్రిలో చేర్పించాము పైగా అతను నిరుద్యోగి అదేరోజు ఇంటర్వ్యూ వుంటే వెళ్తున్నాడట! అతని దగ్గర డబ్బు కూడా లేకపోవటంతో మా దగ్గరున్న 400 రూపాయలు అతని కిచ్చి ఒక నిరుద్యోగిని కాపాడాననే తృప్తితో వెళ్ళిపోయాము

కె. మునిలక్ష్మి (చంద్రగిరి)

లోపల్నుండి తన పేరు వినిపించడంతో అప్రయత్నంగా ఆగి పోయింది! లోపల సంభాషణ ఈవిధంగా సాగుతోంది!

శంకర్ కంఠం వినిపిస్తోంది రోషంగా

మంచి బహుమతి ఇచ్చారు బాస్ మీరునాకు ఇంత కష్టపడి మూడో కంటికి తెలీకుండా చండీరాజ్‌ని చంపి. అంతకు ముందువాడ్ని కనకం మీదికి ఉసిగొల్పి దాని పీడ వదిలించి మినీ బాంబులాంటి ఈ పిల్లని ఇంత జాగ్రత్తగా పట్టుకు వచ్చినందుకు మంచి బహుమతినే ఇచ్చార్లే!

ఏమయింది రా శంకర్ బచ్చా ఇప్పుడు? దర్మరాజ్ కంఠం!

ఇంకేం గావాలి? వేలెడు కూడా లేని ఆ పిల్ల దానికి నా చేత క్షమాపణ చెప్పిస్తారా? ఇంతకంటే అవమానం ఏముంటుంది? ఉక్రోషంగా వుంది శంకర్ కంఠం!

అరే ఉల్లూకే పఠ్ఠే! తెలివిలేదుబే నీకు! ఐదేళ్ళ నుండి నా శిష్యరికం చేస్తున్నా నా ఆలోచనలు ఇంకా ఎప్పుడు నువ్వు తెలుసుకునేది ఇందాక తనతో మాట్లాడినప్పటి సౌమ్యత నెమ్మది తనం లేదు దర్మరాజ్ కంఠంలో!

తనకి హిందీ రావడం తన అదృష్టం అనుకుంటున్న కార్తీకి ధర్మరాజ్ మాటతీరు ఏదో అనుమానాన్ని కలిగించింది! శ్రద్ధగా వినసాగిందామె వారి మాటల్ని!

వాట్ బాస్? ఏమిటి మీ మాటలకి అర్థం?

ఒరే శంకర్ బచ్చా నీ మాత్రం తెలివితేటలు నాకు లేవనుకుంటున్నావా? అది పిల్ల రాక్షసిరా! మంచితనంగా మంచి మాటలతోనే దాన్ని బుట్టలో వేసి తరువాత నిశ్శబ్దంగా పని పట్టెయ్యాలి! నీకు తెలుసా నేను ఆ పిల్లని పర్మినెంట్‌గా వదిలించుకోవాలనుకుంటున్న విషయం?

ఉలిక్కి పడింది కార్తి ఆ మాట వినగానే!

బాస్ మీ మాటలు నాకు సరిగ్గా అర్థంకావడం లేదు!

అవునురా ఈ పిల్ల పరమ జిత్తులమారి! కనకాన్ని బురిడీ కొట్టించిందా తొలిసారే సూట్‌కేస్ ఇవ్వకుండా! ఛండీ దాస్ గాడికి టోకరా ఇవ్వాలని చూసింది! ఇప్పుడూ మన విషయంలోనూ అంతే జరిగింది దర్మరాజ్ కంఠం కసిగా వుంది!

నాకర్థం కావడంలేదు బాస్!

'అరే బేవ్‌కూఫ్ అందుకనే నీకు బుర్ర లేదంటున్నది! ఆ పిల్ల దగ్గరున్న రెడ్ సూట్‌కేస్ అసలైన సూట్‌కేస్ కాదురా తాపీగా చెప్పాడు!

వ్వాట్? అదిరిపడ్డట్టుంది శంకర్ కంఠం!

అవును! అసలు సూట్‌కేస్‌ని ఎక్కడో దాచేసింది! చూశావా ఎంత తెలివైన పిండమో? వూపిరి సలపనీకుండా శత్రువులు వెంట బడేసరికి డూప్లికేట్ సూట్‌కేస్‌ని వెంటబెట్టుకుని తిరుగుతోంది! అంటే మనల్నీ నమ్మలేదీ బచ్చీ! అలాంటి దాన్ని రేపు దయతలచి వదిలేసినా మన పుట్టి ముంచేస్తుంది! పైగా ఆ చైతన్యగాడు తనకి బంధువైపొయ్యాడు! రేపు వాడి దాకా ఈ విషయం పోవడం అంటూ జరిగితే మనపని ఖాళీ! వెంటనే మనం సూయిసైడ్ చేసుకుని చావడం తప్పనిసరవుతుంది! లేదా దేశాన్ని వదిలిపారిపోవాలి! అంత రిస్క్ దేనికి చేతికి చిక్కిన కోడి పిల్లని మెడ కత్తిరించేస్తే సత్యం సమాధి అయిపోతుంది "చెప్పడం ఆపాడు!

'ఓహ్ బాస్ నిజంగా ఎంత జీనియస్ మీరు? శంకర్ ఆనందంగా మెచ్చుకోలుగా అన్నాడు!

నిశ్చేష్టురాలయి పోయింది వింటున్న కార్తి! ఇదా ఈ దుర్మార్గుడి ప్లాన్? ఎంత మంచివాడులా

వారఫలం

23-6-1989 శుక్రవారం మొదలు
29-6-1989 గురువారం వరకు

★ **మేషం** – గ్రహమార్పులు బహుళ ప్రయోజనకారులు కొందరకు కళాసాహితీ రంగాలందు అనుకూలత చేకూర గలదు ఇష్ట బందు సమాగమమున్నది కులదేవతా పూజా పురస్కారాలందు నిమగ్నులు కాగలరు స్త్రీలకు సబా గౌరవం ఆదాయం

★ **వృషభం** – ఇరుగు పొరుగు యిబ్బందులు రాకుండా చూచుకోవాలి వ్యాపార సంబంధంగా మీరు దూరప్రాంతాలకు వెళ్ళగలరు కొందరకు విదేశ యానం చెప్పదగిన అంశం ఒకానొక రాజకీయ వ్యవహారం సులబ సుందరంగా నెరవేర గలదని గ్రహించాలి స్త్రీలకు వృత్తి పెంపు, ఉద్యోగం లబ్యం కాగల అవకాశాలు

★ **మిధునం** – దూరబారాల నుండి బందుమిత్రులు రానున్నారు వస్తు వాహన సేకరణకు అనుకూలం రాజకీయంగా అనుకూలత అవకాశ వాదులు యింటికి రానున్నారు మీ కాలం వృదా చేయకండి స్త్రీలకు ఉద్యోగమందు పెంపు కొందరకు ప్రమోషన్ రావచ్చు, గ్రహించాలి

★ **కర్కాటకం** – ఎవరు అనుకూలురో, ఎవరు కారో తెలియక యిబ్బంది పడుతారుగాని, శని, గురు, రాహు కేతు గ్రహాలు అనుకూలురు మీ వ్యాపారం లాభదాయకం విదేశ వ్యాపార యత్నాలు సానుకూలం కావటం గమనించాలి స్త్రీలకు ఉద్యోగ వృత్తులందు చెప్పదగిన సదవకాశాలుంటాయి

★ **సింహం** – సమయానుకూలంగా మెలగటం న్యాయం గురుగ్రహానుకూలత గలదు మేధాసంపత్తితో, బహు చాకచక్యంతో చాలదినాలుగా యిబ్బందికి గురిచేసిన వ్యవహారాన్ని సానుకూలం చేసికోవాలి శుబ కార్యాలోచనలుంటాయి ఒకవేళ 'శుబం' నిశ్చయం కావచ్చు స్త్రీలకు సబా మరియాద, రాజకీయ రంగమయితే అనుకూలత యున్నది

★ **కన్య** – విద్యావేత్తల సహాయ మున్నదీ సబారంగ ప్రసిద్ధి యున్నది సదాచార సంపన్నులు యింటికి రాగలరు వ్యాపార రంగాన ఎలాంటి లోపం రాదు దనవసతికి ఎలాంటి లోపంరాదు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అగత్యం ఏర్పడుతుంది స్త్రీలకు ఉద్యోగరీత్యా మేలు జరుగుట నిశ్చయం, గమనించాలి

★ **తుల** – మీరు రాజకీయ వేత్తలా? అనుకూల పరిణామం మీరు వ్యాపారస్తులా? అదిక లాబదాయకం పంపిణీ దారులా? చక్కని అవకాశాలున్నాయి నిర్మాతలా? 'పిక్చర్' ప్రారంబించుటకు అవకాశం అదాయమందు వృద్ధి చెప్పదగిన సమయం స్త్రీలకు సర్వవిధాలా మేలు

★ **వృశ్చికం** .– వారాంతాన యిబ్బందులు రావచ్చు ఎంత చాకచక్యమున్నా కార్యసాధనకు లోపం రావచ్చు దూరభారాల నుండి బంధుమిత్రులు రావచ్చు సుప్రసిద్ధులు యింటికి రావచ్చు కళాసాహితీ రంగాన ప్రసిద్ధి ఏర్పడవచ్చు ప్రబుత్వపరంగా కొంత మేలు జరుగవచ్చు, గ్రహించాలి స్త్రీలకు నూతనమిత్ర సమాగమం బంధుప్రీతి

★ **ధనుస్సు** – అదాయమందు అభివృద్ధి చెప్పదగిన సమయం రాబడికన్నా వ్యయం అదికమని గ్రహించక తప్పదు చిత్రం ప్రారంబించాలను కొన్నారా? ఇది మేలైన వారం అబీష్ట సిద్ధి, ఆదాయ వృద్ధి, ఆరోగ్య మందు పెంపు, శుబకార్యాలోచనలు స్త్రీలకు అబిమానించే వారున్నారు వస్తు వాహన సేకరణకు అస్కారం ఆరోగ్య లోపం లేదు గమనించాలి

★ **మకరం** – వ్యాపారరీత్యా బహు దూరానికి వెళ్ళవచ్చు ప్రయాణం చేయటం తప్పుగాదు గాని, యిబ్బందులకు గురి కావచ్చు దొంగతనం జరుగునేమో, గ్రహించాలి సుప్రసిద్ధుల సహాయ మున్నది కళారంగానుకూలత కొందరకు, ప్రబుత్వ సంబంధంగా మేలున్నది, గ్రహించండి స్త్రీలకు చలనచిత్రరంగావకాశాలు కొందరకు, ప్రబుత్వాదరణ కొందరకు

★ **కుంభం** – గ్రహబలం అపారం అయినవారి సంబందం నిశ్చయంకావచ్చు 'జాయింటు' వ్యాపారం అదిక లాబదాయకం కళారంగాన చక్కని అవకాశాలుంటాయి రాజకీయాలందు మీరు ఆశించిన విదంగా సానుకూలం కావటం వార విశేషం స్త్రీలకు విద్యావేత్తలసాయం అధిక ఆదాయం

★ **మీనం** .– గ్రహమండలం క్రమంగా అనుకూలించనున్నది నాల్గవ రాశియందున్న గ్రహం లాబించనున్నది ప్రబుత్వపరంగా మీకు రావలసిన డబ్బు అందుట గమనింప దగిన అంశం దూరబారాల నుండి బందుమిత్రులు రానున్నారు బహుశ కళ్యాణ వ్యవహారం కావచ్చు స్త్రీలకు అదిక అదరణ, వృత్తియందు పెంపు, పదిమందిలో ప్రతిష్ట

విద్వాన్ కోటసత్యరంగయ్య శాస్త్రి

సూపర్‌గర్ల్

కనిపించాడు నమ్మించాడు తనని?

కాకపోతే ఏమనుకున్నావుబే? రంగనాయకి.చావు బ్రతుకుల్లో వుంటే దానిలానే పోన్లే నమ్మిస్తుందా మనల్ని? ఆవిషయం తెలిసినప్పుడే అర్థమైంది ఈ పిల్ల తెలివి తేటల్ని గురించి నాకు! ఒకందుకు నిన్ను మెచ్చుకుంటున్నాను మెడ్రాస్ లోనే ఆ సూట్‌కేస్ అందుకుని ఈ పిల్లని వదిలిరాకుండా ఎత్తుకొచ్చి మంచి పని చేశావు! ఈ పూట ఫ్రీగా మూవ్ అవనీండి తనని! రేపు ఉదయం నిద్రలేచే శ్రమే లేకుండా చేద్దాం !

అలా వెర్రి మొహం వేసుకుని చూస్తావేంటిబే? కొట్టు మందు !"

ఎక్స్‌లెంట్ " క్లాప్స్ కొట్టాడు శంకర్ నిజంగా మీ ఆలోచన అమోఘం బాస్! నేను అంత లోతుగా ఆలోచించలేదు అన్నాడు!

అందుకే నువ్వు శంకర్ గానే వుండి పొయ్యావు ఛండీరాజ్‌వి కాలేక పొయ్యేవు నవ్వేడు ధర్మరాజ్!

అప్పుడు అడిగేడు శంకర్ ఆ సూట్‌కేస్‌లో వున్న ఆ రహస్యం ఏమిటి బాస్?"

ఆ ప్రశ్నకి ధర్మరాజ్ విజయగర్వంగా నవ్వాడు మనకి దాదాపు కోటి రూపాయల ఆదాయాన్ని తెచ్చిపెట్టే అదృష్టం వుందిబే అందులో అంటూ ధర్మరాజ్ చెప్పిన ఆ రహస్యాన్ని గురించి పూర్తిగా విన్న కార్తి అరిచేతులకి అరికాళ్ళకి చెమటలు పట్టేశాయి! అప్రయత్నంగా ఆమె చేతులు గుండెలమీదికి వెళ్ళాయి!

నాలుగు రోజుల్నుండి రాక్షసుల్లాంటి గూండాలూ రౌడీల మద్య సంచరిస్తూ వారికి అందినట్టు అందుతూ గుప్పెట్లో ఇసుకలా జారిపోతూ బయం అన్నది ఎరక్కుండా థ్రిల్‌ని పీలవుతూ వారిని ముప్పతిప్పలు పెడుతున్న కార్తి తొలిసారిగా ఓ విష సర్పాన్ని తన వెంట బెట్టుకుని ఇంత కాలం తిరిగినట్టే వణికి పోయింది అప్పుడు!

మొట్టమొదటి సారిగా రాణి మీద అసహ్యం పొంగి వచ్చిందామెకి! అందుకే తగిన శిక్షను అనుభవించింది! నిజంగా తను ఎంతమంచి పని చేసింది? ఆ సూట్‌కేస్‌ని మోనికా ఇంట్లో దాచటం నిజంగా ఎంత తెలివైనపని?

కార్తి ఇలా అనుకుంటూండగానే అన్నాడు ధర్మరాజ్


ఆ పిల్లని బుజ్జగించి ముందు ఆ సూట్‌కేస్ ఎక్కడ దాచిందో తెలుసుకోవాలి అని!

తెలివి తెచ్చుకుంది కార్తి. చప్పున' పారిపోవాలి! క్షణం ఆలస్యం చెయ్యకూడదు ఈ రాక్షసుల బారి నుండి బయట పడాలి! లేకపోతే తన పదిహేడేళ్ళ జీవితానికి నూరేళ్ళు నిండి పోతాయి! దానికి కాదు తను బయపడాల్సింది అంతకంటే తన జీవితం కంటే లక్షల రెట్లు విలువైన ఆ రహస్యాల్ని ఈ రాక్షసులకి అందనీయకూడదు!

కార్తి వేగంగా కదలబోయింది అక్కడ్నుండి! సరిగ్గా అప్పుడే తెరుచుకున్నాయి ఆమె వూహించని విదంగా ఆ గది తలుపులు! గుమ్మంలో నిలబడ్డ దర్మరాజ్ ఆమెని చూశాడు!

అప్రయత్నంగా ఓ అడుగు వెనక్కి వేసింది కార్తి!

(ఇంకా ఉంది)



బళ్ళారి రైల్వేస్టేషన్లో 'అమరావతి ఎక్స్‌ప్రెస్'కోసం ఎదురుచూస్తున్నాను.

"దయ్‌చేసి వ్నిండీ... హుబ్లీనుంచి... గుంటూర్ పోయే... అమ్రాతీ ఎక్స్‌ప్రేస్ మ్ర కొద్ది క్నాల్లో ... మూడ్వా నెంబర్... ప్లాట్‌ఫాం పైకి చేర్నూ...."

తెలుగుభాషను ఖూనీ చేస్తూ అర్థం పర్థం లేని యాసతో మైక్‌లో ఎనౌన్స్ చేసిన ప్రకటనను అర్థం చేసుకోడానికి నేను కొంత ప్రయాస పడవలసి వచ్చింది.

మరికొద్ది క్షణాల్లో అమరావతి ఎక్స్‌ప్రెస్ భారంగా నిట్టూరుస్తూ మూడవ నెంబర్ ప్లాట్‌ఫారమ్ చేరింది. ముందుగా రిజర్వేషన్ చేయించుకోకపోయినా, టి.సి.చేత టికెట్ రాయించుకోవచ్చని రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్‌లో దూరి ఖాళీగా ఉన్న సీట్లో కూలబడ్డాను. రైలు బయలుదేరింది. ఒకసారి కంపార్ట్‌మెంటును పరికించి చూశాను. నా ప్రక్కన ఓ పడుచుజంట కూర్చుంది. ఆమె అతని భుజంమీద వాలి నిద్రో, పారవశ్యమో తెలీని భంగిమలో అరమోడ్పు కన్నుల్తో జోగుతోంది. ఇంట్లో అవకాశం కుదరనట్టు రైళ్ళలోను, బస్సుల్లోను, సినిమా హాళ్లలోను, పార్కుల్లోనూ, బీచ్‌ల్లోనూ ఇలా పబ్లిగ్గా శృంగారాన్ని వెలగబెట్టే వాళ్ళని చూస్తే నాకు ఎలర్జీ(అసహ్యం). డిగ్నిఫైడ్‌గా ఎందుకుండరు వీళ్లు? అనుకున్నాను.'ఎవడి పిచ్చి వాడికానందం' అంటే ఇదే కాబోలు.

నాదృష్టి ఎదురుగా కూర్చున్న ఓ కుటుంబంమీద పడింది. ఆమె, అతను, వారిద్దరిమధ్యా ఓ మూడేళ్ళ పాప. వాళ్లిద్దరూ అలిగినట్టుగా మూతులు బిగించుకుని కూర్చున్నారు. నాపక్కనున్న జంటకు వీళ్లు పూర్తిగా విరుద్ధం. ఒకర్నొకరు అంటుకుంటే ఎక్కడ మైలపడిపోతామో అన్నట్లుగా ఒదిగొదిగి కూర్చున్నారు.

అసలు వీళ్ల ఆలుమగలా? కాదా? ఆమె పుట్టింటి నుంచి అత్తింటికి వెళ్తూ అత్తపెట్టే ఆరళ్ళు గుర్తుకు వచ్చి ముభావంగా కూర్చుందా? అతను మావగారు తనకు పండుగ బహుమతి ఇవ్వలేదని మూతిముడుచుక్కూర్చున్నాడా? రైల్వే ప్లాట్‌ఫాంమీద ఆకస్మికంగా కనిపించిన అతని స్నేహితురాలు అతనితో మాట్లాడిందని ఆమె అలిగిందా? వాళ్ళిద్దరి ప్రవర్తనవల్లనాలో ఎన్నో అనుమానాలు చోటు చేసుకున్నాయి. అయినా. . వీళ్ళెలా వుంటే నాకేమిటట తంటా? నేను వాళ్లను నా మనసులోంచి దూరంగా తరిమేస్తూ విండోలోంచి బయటకు చూడసాగాను. చీకట్లో కొండలు, తుప్పలు మసక మసగ్గా కనిపిస్తూ కనుమరుగవుతున్నాయి. రైలు లయబద్ధంగా తాళం వినిపిస్తూ పరుగిడుతోంది.

నాకో బలహీనత ఉంది. ఏదైనా సమస్య నా మనసులోకి వచ్చిందా - అది తీరేదాకా నాకు మనశ్శాంతి ఉండదు. రేపు తెల్లారగట్ల ఎక్కడికైనా ప్రయాణం పెట్టుకున్నానంటే ఆ రాత్రి తెల్లవార్లూ కంటిమీద కునుకుండదు. టైముకు మెలకువ వస్తుందో రాదో? బస్సులు దొరుకుతాయో దొరకవో? దొరికినా ఖాళీగా ఉంటాయా? ఒహవేళ ఎక్కేటప్పుడు ఎవడైనా దొంగ వెధవ జేబు కత్తిరించడు గదా- ఇలా సాగుతాయి ఆలోచన్లు. ఏ చిన్న సమస్యకైనా తీవ్రంగా స్పందించే మనసు నాది. అందుకే ఆ జంట అసలు భార్యా భర్తలా కాదా? తేల్చుకోమని నా మనసు ఊరికే నస పెడుతోంది.

అతనివెపు తిరిగి అన్నాను. "ఎక్కడికి వెళ్తున్నారు?"

"గుంటూరు."

"మీ పాపాండి?" వాళ్ళ మధ్యనున్న పాపాయిని చూపిస్తూ అడిగాను.

"ఔనండి."

అతని సమాధానం నాకు పెద్ద రిలీఫ్ కలిగించింది. "అమ్మయ్య! అనుమానం తీరింది. వీళ్ళు ఆలుమగలేనన్నమాట!"అనుకున్నాను. టి. సి. వచ్చాడు. ఒక్కొక్కరి టికెట్‌నూ చెక్ చేస్తూ రిజర్వేషన్ లేని నాలాంటి వాళ్ళకు రెసీట్ రాస్తూ కరెంట్ రిజర్వేషన్ ఇస్తూ డబ్బు వసూలు చేస్తున్నాడు. అతనివంతు వచ్చింది. అతను రైల్వే పాస్ తీసి టిసి.కి ఇచ్చాడు. టి-సి. చాలాసేపు పాస్‌ను పరిశీలించి "ఏం చేస్తుంటారు?" అడిగాడు.

"ఫైర్ మాన్" అతని సమాధానం.

"ఈమె...మీ ఫేమిలీయేగా"

ఈ ప్రశ్నకు అతను కొంచెంతడబాటుతో "ఆ...ఆ...అవును" అన్నాడు. టి.సి.కి ఏదో అనుమానం వచ్చి ఆమె వైపు తిరిగి ఒకే ఒక ప్రశ్న వేశాడు. "ఏమ్మా ఈయన మీ భర్తేనా?"

అది మామూలు ప్రశ్నకాదు. భారత మహిళ జాతి గౌరవానికి, భారతీయ సంస్కృతికే అద్దం పట్టే ప్రశ్న! భారత మహిళ

పెనాల్టీ

నుండి నిజాన్ని రాబట్టడానికి వేసిన ఆయువు పట్టులాంటి ప్రశ్న! ఆమె చాలసేపు మౌనం వహించింది.

నేనే కాదు పెట్టెలోని వాళ్లంతా ఆమె ఏం చెప్తుందా అని ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాం. "తన భర్తను భర్తగా చెప్పడానికి సంకోచిస్తున్నదేమిటీమె? చెప్పెయ్యమ్మా" నా మనసు లోపల ఆదుర్దా టి.సి.మళ్లీ అడి- అదే ప్రశ్న. "ఇతను నీ భర్తేనా త్వరగా చెప్పమ్మా" టి.సి.తో సహా అందర్నీ ఆశ్చర్యంలో ముంచుతూ ఆమె నోరు విప్పింది.

ఆమె మనసులో రేగే అంతర్మథనానికి ఫుల్‌స్టాప్ పెడ్తూ-"కాదు. ఇతను నా భర్తకాదు. నా భర్త రైల్వేలో పని చేయడం వరకు నిజమే. కాని ఇతను నా భర్త కాదు. మరిది. మా వారి తమ్ముడితను. మా వారికి వేరేపనుండి ఇంటి దగ్గర ఉండిపోయారు మేం గుంటూరు ఒక ముఖ్యమైన పెళ్లికి వెళ్తున్నాం." ఆమె మళ్లీ మళ్లీ ప్రశ్నలకు తావు లేకుండా వివరంగా అంతా చెప్పేసింది సమస్య విడిపోయింది. తన అన్నగారి పాస్ మీద ఇతను ప్రయాణం చేస్తున్నాడు. టి.సి. అతని చేత అరవైమూడు రూపాయలు కట్టించుకుని "ఇంకెప్పుడూ ఇలా చేయకండి. ఉద్యోగాలు పోతాయి" అని వార్నింగ్ ఇచ్చి వెళ్ళిపోయాడు.

టి.సి. అటువెళ్లగానే అతను ఆమెపై విరుచుకుపడ్డాడు "ఏంకొంప మనిగిపోతుందని అలా చెప్పావ్ వదినా, ఒక్కమాట "ఔను" అంటే సరిపోయేదిగా. పోనీ మాట్లాడక్కర్లేదు ఔను అన్నట్టుగా తల ఊగిస్తే సరిపోయేదిగా. అరవై మూడు రూపాయలు ఎవరు తిన్నట్టు? ఇంటి దగ్గర అన్నయ్య చెప్పిందంతా గంగపాలు చేశావ్, ఇద్దరం తిట్లు తింటాం" అన్నాడు.


"ఏమో! ఆ టి.సి. అలా అడిగేసరికి నాకు మనస్సెందుకో ఎదురుతిరిగింది బాబూ అబద్ధం చెప్పలేకపోయాను. పోనీండి వెధవ డబ్బు. డబ్బుకోసం ఏ అబద్ధం అయినా ఫర్వాలేదు కాని అలా చెప్పలేం" అంటూ ఆమె తన మంగళసూత్రాన్ని తీసి కళ్లకద్దుకుంది.

"శభాష్ భారత మహిళా నీకు జోహార్! ఒంటిమీద బట్టలు మార్చినట్టుగా భర్తల్ని మార్చే సంస్కృతి కాదు మనది. భర్త కాని వాడిని భర్తగా ఏ భారతీయ స్త్రీ చెప్పదు గాక చెప్పదు. మువ్వు మన భారతీయ సంస్కృతిని కాపాడావ్... "విత్తమాన ప్రాణ భంగమందు బొంకవచ్చు నధిప..." అనే పెద్దలు చెప్పిన 'కప్పదాటు' మార్గాన్ని త్రోసిరాజని ఇక్కడ నీకు పరువు పోయినా, డబ్బు పోయినాకూడా ధైర్యంగా నిజాన్ని చెప్పగలిగావ్" అని నేను మురిసిపోయాను.

భయం !

"అన్యాయాలు జరిగిపోతున్నాయి
ఇకనైనా కళ్లు తెరవవా న్యాయదేవతా!"
అంటే
"అట్లాగే చెప్పండి ఎంత కాలమైనా
ఇట్లాగే వింటూ వుండగలను"
"కానీ....
కళ్లారా చూడమని చెప్పకండి
ఎందుకంటే...
నేనూ మీలాగే
నిజాన్ని నిర్భయంగా
చెప్పలేనేమోనని 'భయం' అంతే!!"

- శిడగం దొరయ్య


'సంక్షోభంలో పత్రికలు'
పత్రికా పరిశ్రమకు ముష్టిఘాతం
Newsprint price rise
న్యూస్ ప్రింట్ ధర పెంపు
శేఖర్
న్యూస్‌ప్రింట్ కొరత వల్ల పత్రిక ధరను పెంచడం ఇష్టంలేక (ఆ పత్రికవాళ్ళు) సైజు తగ్గించారు!!!
రాత్రి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పత్రికలు ప్రజలకు బాగా చేరువ కావడానికి మేం ఎన్నో చర్యలు తీసుకున్నాం అనకుండా వుండాల్సిందిసార్!!
న్యూస్ ప్రింట్ రేటు పెంచడం వల్ల వార్తా పత్రికల రేటు పెరుగుతుంది పత్రికల రేటు పెరిగితే పత్రికలు కొనే వాళ్ళ సంఖ్య తగ్గిపోతుంది! కనుక మనం చేసే అవకతవకలు తెల్సుకునే వాళ్ళ సంఖ్య కూడా తగ్గిపోతుంది తెల్సా?!!
గెడ్డం రేటు పెంచావేం?
పేపర్ రేటు పెరుగుతోంది కదయ్యా అందుకని!!
సెబాన్
న్యూస్‌ప్రింట్ రేటు పెరుగుదల తాకిడితో వార్తాపత్రికల రేట్లు పెంపు —వార్త
సర్క్యులేషన్ పెంచే ఐడియా చెప్పవయ్యా అంటే ఆ పైతే పేపరోళ్ళు జిల్లాకో ఎడిషన్ ఇస్తున్నారూ... మనం పేటకో ఎడిషన్, వీధికో ఎడిషన్ ఇద్దాం అంటే ఎట్లాగయ్యా?!!
'కొత్త' దినపత్రిక కార్యాలయం
న్యూస్ ప్రింట్ ధరలు!
పబ్లిషర్
ఎడిటర్

సీరియల్

ద్రౌపది



ప్రయాగ రామకృష్ణ

అజిత

(గత సంచిక తరువాయి)

పూర్వం నితంతుడనే రాజర్షికి సాల్వేయ శూరసేన శృతసేన -బిందుసార అతిసారులనే అయిదుగు రు కొడుకులు వుండేవారు వాళ్ళు అయిదుగురూ పరస్పరం ప్రేమానురాగాలతో మెలుగుతూ బలపరాక్రమాలతో విద్యా వినయ సుగుణాలతో ప్రసిద్ధులై ఉశీనరపతి కుమార్తె 'అజిత'ను స్వయంవరంలో గెల్చుకున్నారు అన్నదమ్ములు అయిదుగురూ ఆ కన్యను బార్యగా స్వీకరించారు- అని వ్యాసమహర్షి ద్రుపదుడికి మరో ఉదాహరణ చెప్పాడు ఒక సతికి పలువురు భర్తలు అన్నది అరుదే అయినప్పటికీ, యీ ఆచారం లోకాను భవంలో లేకపోలేదు అని బోధపరిచాడు ద్రుపదుడికి సంశయాలన్నీ తీరిపోవటంతో మనసు తేలికైంది

ద్రౌపదిని పాండవులు అయిదుగురికీ ఇచ్చి పెండ్లి చేసేందుకు అంగీకరించాడు

కృష్ణద్వైపాయనుడు మహారాజును ఆశీర్వదిస్తూ 'నాయనా! ద్రౌపది సామాన్య స్త్రీ కాదు త్రేతాయుగంలో దశరథ తనయుడు శ్రీరామచంద్రుడు తండ్రి ఆజ్ఞ మేరకు అరణ్యవాసం చేసేప్పుడు అగ్నిదేవుడు ఆయనకు మాయా సీతను సృజించి ఇచ్చాడు మాయా సీత శ్రీ మహాలక్ష్మి అంశగా జన్మించింది ఆ తరువాత ఆమే స్వర్గ లక్ష్మిగా, పాంచాలిగా అవతరించింది" అని చెప్పాడు

ద్రుపదుడు కూతుర్ని తలుచుకుని దిగ్భ్రాంతుడయ్యాడు అప్రయత్నంగా చేతులు జోడించాడు కన్నులు మూసి శ్రీలక్ష్మిని ద్యానించాడు వ్యాసుడు చిరునవ్వు నవ్వుతూ ఆయనకు మళ్ళీ యోగ దృష్టిని ఇచ్చాడు

* * *

అంతా కలలా వుంది

తన్మయత్వంలో తలమునకలుగా వున్నాడు ద్రుపదుడు

మాయా సీతకథ

కౌసల్యారాముడు తండ్రి అజ్ఞ మేరకు అరణ్యవాసానికి బయలుదేరినప్పుడు సీత కూడా భర్తను అనుసరించింది అన్న తోటిదే లోకమని లక్ష్మణుడు కూడా అడవులకు వెళ్ళాడు. గోదావరికి దక్షిణ తీరాన పంచవటి ఆశ్రమాన్ని నిర్మించుకుని రోజులు గడుపుతున్నప్పుడు అగ్నిదేవుడు ఒక రోజు శ్రీరామచంద్రుడు ఏకాంతంగా వుండగా చూసి-"రామచంద్రా! రావణ సంహారం కోసం ఉద్భవించిన అవతారమూర్తివి నువ్వు. లంకేశ్వరుడు సీతను అపహరించుకు వెళ్ళే సమయం ఆసన్నమైంది పరస్త్రీలను కామించే నీచులకు ఎటువంటి దుర్గతి పడుతుందో నిరూపించేందుకు భూమికి తరలి వచ్చిన నారాయణమూర్తివి నువ్వు శ్రీ మహాలక్ష్మి అంశతో పుట్టింది సీతామహాసాధ్వి దుష్టుడైన రావణాసురుడి పాపపంకిలమైన స్పర్శ అయోనిజకు సోకకూడదు అందుకు నేనొక ఉపాయం ఆలోచించాను సీతమ్మ తల్లిని నేను నా వెంట తీసుకు వెళ్ళి, బదులుగా నీకు మాయాసీతను ఇస్తాను ఆమెను రావణుడు అపహరిస్తాడు రావణ సంహారం పూర్తి చెయ్యి" అని అర్థించాడు

రాముడు అగ్ని కోరికను మన్నించాడు అనుకున్నట్లే రావణబ్రహ్మ మాయా రూపంలో వచ్చి సీతను అపహరించుకు వెళ్ళాడు రామలక్ష్మణులు హనుమంతుని సాయంతో లంకను ముట్టడించి, రావణుడి అంతం చూసి సీతను చెర నుంచి విడిపించారు

సీతను అగ్నిప్రవేశం చేసి తన పాతివ్రత్యాన్ని నిరూపించుకోవలసిందిగా రాముడు ఆదేశించాడు సీత అగ్నిప్రవేశం చేసింది

అప్పుడు అగ్ని మాయా సీతను గ్రహించి నిజ సీతను రాముడి ఎదుట నిలబెట్టాడు నిప్పుల మధ్య నలగని పువ్వులా వున్న సీతను చూసి అందరూ హర్షధ్వానాలు చేసారు అప్పుడు మాయాసీత దుఃఖిస్తూ శ్రీరామచంద్రుడు, అగ్నిదేవుల ముందుకు వచ్చింది "ఇప్పుడు న గతి ఏమిటి? నేనెక్కడికి వెళ్ళాలి? జగదేకవంద్యుడు, జగదేక వీరుడు అయిన రఘురాముడికి కొంత కాలమైనా భార్యగా వుండే అదృష్టం దక్కింది కానీ మూన్నాళ్ళ ముచ్చటగా ముగియబోతోంది నా బతుకు నీ భార్యగా వున్నప్పుడు కూడా కష్టాలూ, కన్నీళ్ళూ, చెరసాల తప్ప మరేం దక్కలేదు నాకు ఇప్పుడైనా నన్ను అనుగ్రహించు! నిర్దయగా నన్ను వదిలెయ్యకు స్వామీ!" అని రఘురాముడ్ని ప్రార్థించింది

ధర్మనిరతుడైన రాముడు మాయ సీతను ఓదార్చి "నువ్వు పుష్కర తీర్థానికి వెళ్ళు నిశ్చల ధ్యానంలో రోజులు గడుపు ఉగ్ర తపమాచరించాక నువ్వు స్వర్గలక్ష్మిగా అవతరిస్తావు అప్పుడు నీ కోరికలన్నీ తీరతాయి" అని దీవించాడు. తాను ఏకపత్నీ వ్రతుడు కనుక మరో స్త్రీని పరిగ్రహించేది లేదని రాముడు మాయా సీతకు నచ్చ చెప్పాడు మాయాసీత శ్రీరామచంద్రుడు చెప్పినట్టే చేసింది పుష్కరతీర్థాన నిశ్చలంగా తపస్సు చేసి స్వర్గలక్ష్మిగా మారింది పరమేశ్వరుడు ఆమెకు ప్రత్యక్షమై నీకేం వరం కావాలో కోరుకో అన్నాడు స్వర్గలక్ష్మి చేతులు జోడించి-

"పతిం దేహి! పతిందేహి!! పతిందేహి!!! పతిందేహి! పతిందేహి!!!!" అని అయిదుసార్లు అర్థించింది

ఈశుడు నవ్వుతూ "మరుజన్మలో నువ్వు పాంచాల రాజకుమారిగా జన్మిస్తావు అప్పుడు నిన్ను 'కృష్ణ' అని పిలుస్తారు నీకు అయిదుగురు దివ్యాంశ సంభూతులు భర్తలుగా లభిస్తారు" అని వరం అనుగ్రహించాడు

"ఒక భర్తతో నువ్వు గడుపుతున్నప్పుడు, మిగిలిన

జరిగిన కథ– 6: పాంచాల రాజపుత్రిక కృష్ణ స్వయంవరానంతరం ద్రోణుడితో సాహచర్యం గురించి నెమరువేసుకుంటాడు ద్రుపదుడు. ద్రుపదుడివల్ల అవమానం పొందిన ద్రోణుడు అర్జునుడి ద్వారా తన ప్రతీకారం తీర్చుకుంటాడు ద్రుపదుడు చేసిన యజ్ఞం ఫలించి ధృష్టద్యుమ్నుడనే కుమారుడు, కృష్ణ అనే సౌందర్యరాశి ఉద్భవిస్తారు. అర్జునుడు స్వయంవరంలో సాధించి తెచ్చిన ద్రుపద రాజపుత్రి ద్రౌపదిని అన్నదమ్ములు అయిదుగురూ సమానంగా పంచుకొమ్మని తల్లి ఆదేశిస్తుంది పాండవులకు ద్రౌపదినిచ్చి పెళ్ళి చేయటంలో అధర్మమేదీ లేదని వ్యాసమహర్షి ద్రుపదుడికి సందేహ నివృత్తి చేస్తాడు.

నలుగురూ నిన్ను పరస్త్రీగానే భావిస్తారు. నీ పాతివ్రత్యానికి భంగం వుండదు". అని అభయం ఇచ్చాడు.

స్వర్గలక్ష్మి సంతుష్టురాలై పరమేశుడికి పాదాభివందనం చేసింది.

తన కూతురి త్రేతాయుగంనాటి కథ కళ్ళ ముందు కదిలి ద్రుపదుడు ఆనందపరవశుడయ్యాడు. అప్పటికప్పుడు మంత్రుల్నీ, ఉన్నతాధికారుల్నీ పిలిచి ద్రౌపది వివాహానికి ఏర్పాట్లు చెయ్యమని ఆదేశించాడు.

ద్రౌపది పెండ్లి

"పాంచాల రాకుమారికి పెళ్ళి నిశ్చయమైందట.

అయిదుగురు వీరులు ఆమెను పెళ్ళాడుతున్నారట. అన్నిటికన్నా విడ్డూరం ఆ అయిదుగురూ అన్నదమ్ముల్ట."

ఊరి వారందరికీ వింతగా వుంది.

పెళ్లి రోజు ఎక్కడెక్కడి జనం పరమ సదృశంగా వచ్చారు.

శ్రీకృష్ణుడు అన్న బలరాముడ్నీ- మరికొందరు యాదవ వీరుల్నీ వెంటబెట్టుకుని ద్రుపద నగరానికి వచ్చాడు.

వస్తూనే పాండవులు విడిది చేసిన చోటుకు వెళ్లి వాళ్లకు శుభాకాంక్షలు తెలియచేశాడు.

అర్జునుణ్ణి ప్రేమగా కౌగలించుకున్నాడు.

ఆ తరువాత ద్రుపదరాజు మందిరానికి వెళ్లి కృష్ణను అభినందించాడు. ఆమె ఆనందమో, నిరాశో, దిగులో ఏదీ తెలియని చిత్రమైన నవ్వొకటి నవ్వింది.

అర్జునుడికోసమే ద్రౌపది పుట్టిందన్నారు.

నిజమే అనుకుంది తను. అప్పటినుంచీ ఆ యువ వీరుని కోసమే కలలు కన్నది. సవ్యసాచీ, తనూ చేయీ చేయీ పట్టుకుని లోకమంతా చుట్టేస్తున్నట్టు భ్రమించింది. ఆ పాండవ మధ్యముడికోసం తన శరీరంలోని అణువణువునూ నూత్న శక్తితో నింపింది. తన తండ్రి కూడా అర్జునుని రప్పించటం కోసమే స్వయంవరాన్ని ఏర్పాటు చేసి మత్స్యయంత్రాన్ని సృష్టించాడు. అంతా అనుకున్నట్టే జరిగింది. ధనుర్విద్యా పారంగతుడూ అనితరసాధ్యుడూ అయిన అర్జునుడు మారువేషంలో విప్ర కుమారునిగా వచ్చి అందరూ ముక్కుమీద వేలేసుకునేటట్టు మత్స్య యంత్రాన్ని కొట్టి తనను గెలుచుకున్నాడు. గెలుచుకున్నది అర్జునుడే అని తెలియక తను నిరాశతో కుమిలిపోయింది.

తనను చేపట్టింది అర్జునుడే అని తెలిసి ఆనందంతో తన మనసు రెక్కవిప్పి ఏవో స్వర్గసీమల కెగిరిపోయింది. అంతలోనే తన మార్గానికి అవరోధం కలిగింది. పాలకడలిలాంటి తన మనస్సులో ఉప్పురాయి పడింది.

తల్లి చెప్పిందని మూర్ఖంగా అన్నదమ్ములయిదుగురూ తనను పెండ్లి చేసుకోటానికి సిద్ధపడ్డారు.

అదేమిటని తన తండ్రి అడిగితే వ్యాసమహర్షి ఇది విధి నిర్ణయమన్నాడు. దేవతలందరూ తనకు ఈ జన్మలో అయిదుగురు భర్త లుంటారని వరమిచ్చారని చెప్పాడు.

వరమో, శాపమో తెలియడంలేదు తనకు!

దైవనిర్ణయం అనగానే తన తండ్రి సంతోషించి తన పెండ్లికి ముహూర్తం పెట్టించాడు.

ద్రౌపది కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

కృష్ణుడిముందు మోకరిల్లి ఆయన పాదాలను తాకింది.

అవి బ్రహ్మ కడిగిన పాదాలు
బ్రహ్మముతానైన పాదాలు
శ్రీ మహాలక్ష్మి సంసేవించే శ్రీ మహావిష్ణువు పాదాలు

ఇంత గుండెకోత మధ్యా అదృష్టమల్లా తను కృష్ణుడికి చెల్లెలు కావడమే...

ద్రౌపది ఆత్మ విశ్వాసాన్ని ధ్రువపరుస్తూ కృష్ణుడు "జయోస్తు దిగ్విజయోస్తు... కళ్యాణమస్తు" అని దీవించాడు.

చెల్లెల్ని దగ్గరకు తీసుకుని శిరస్సున ముద్దు పెట్టి మూర్ధం ఆఘ్రాణించాడు.

అన్న అభిమానానికి ద్రౌపది ఆనందం-



తో పరవశురాలైంది.

చంద్రుడు రోహిణీ నక్షత్రంతో కలిసివున్న శుభ వేళను ద్రౌపదీ కళ్యాణానికి ముహూర్తంగా నిర్ణయించారు.వచ్చిన వేలాది అహ్వానితుల మధ్య భేరీ తూర్యనాదాలూ, మంగళ వాద్యాలూ మ్రోగుచుండగా పాండవులు అయిదుగురూ ఒకరి తరువాత ఒకరు ద్రౌపది మెడలో మూడు ముళ్ళూ వేశారు.

ఆమె శిరస్సున తలంబ్రాలు ఇంద్రనీలాలై, పుష్యరాగాలై, మంచి ముత్యాలై శోభించాయి.

అందరూ సమ్మోహితులై చూశారా అద్భుతాన్ని.

★ ★ ★

హస్తినాపురం

వారణావతంలో పురోచనుడు నిర్మించిన లక్క ఇంట్లో పాండవులు అగ్నికి ఆహుతైవుంటారని దుర్యోధనుడు పండగ చేసుకుంటున్నాడు.

శకుని, దుశ్శాసనుడు, కర్ణుడు కూడా అతనితోపాటు వినోదిస్తున్నారు. పినతండ్రి బిడ్డలను హతమార్చి రాజ్యమంతా చేజిక్కించుకున్నానని దుర్యోధనుడు సంబర పడుతున్న వేళ- పాండవుల పెళ్ళి ముచ్చట్లు అశనిపాతంలా తగిలింది

దుర్యోధనుడు కలవరపడ్డాడు. కత్తి దూసి కదిలాడు.

ఆయన వెనకే పళ్ళు పటపటా కొరుకుతూ శకుని వెళ్ళాడు. దుశ్శాసనుడు కళ్ళల్లో నిప్పులు కురిపిస్తూ పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ దుర్యోధనుడ్నీ, శకుని నీ అనుసరించాడు.

రాధేయుడు నిస్పృహతో అడుగులో అడుగు వేసుకుంటూ నడిచాడు.

వాళ్ళు రాజభవనం మెట్లెక్కుతూ వుండగా విదురుడు లోపలనుంచి బయటకు వస్తున్నాడు.

దుర్యోధనుడు విసురుగా లోపలికి వెళ్లి "మహారాజా! మీ తమ్ముడి బిడ్డలు క్షేమంగా వున్నారనేగా మీరు ఆనందిస్తోంది. కానివ్వండి. కన్న బిడ్డల్ని ఉసురు పెట్టి తమ్ముడి బిడ్డలకు రాజ్యం, భాగ్యం ఇచ్చి మీరే లోకాలకు పోతారో నేనూ చూస్తాను" అన్నాడు.

ధృతరాష్ట్రుడు కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు.

"నాయనా! నువ్వు నన్ను అపార్థం చేసుకుంటున్నావు. పాండవులు క్షేమంగా వున్నారని విదురుడు చెప్పినప్పుడు నీకంటే ఎక్కువ కలత చెందాను నేను. పైగా ద్రుపదుడి కూతుర్ని ఆ అన్నదమ్ములు అయిదుగురూ పెండ్లి చేసుకున్నార్ట. వెనకటికన్నా ఇప్పుడు వాళ్ళ బలం పెరిగింది. నీ పన్నాగమంతా వృథా అయింది. ఇదంతా నాకు తెలియక పోలేదు. కాని నేను విదురుడితో అనలేను. రాజకీయపు ఎత్తుగడలు అతనికి గిట్టవు. న్యాయం, ధర్మం అంటాడు. మనం వాటిని లెక్కచేస్తే రాజ్యాధికారం నీకు దక్కదు. నువ్వే ఇంకేదైనా మార్గం ఆలోచించు" అన్నాడు.

దుర్యోధనుడు తండ్రికి శిరసావందనం చేశాడు. ధృతరాష్ట్రుడు కొడుకుని గుండెలకు దగ్గరగా తీసుకున్నాడు.

దుర్యోధనుడి మనస్సు అప్పుడు కొంచెం కుదుటపడింది.

శకునినీ, దుశ్శాసనుడినీ, కర్ణుడినీ పిలిచి ఆలోచన ప్రారంభించాడు.

యుద్ధమే శరణ్యమన్నాడు శకుని.

విజయమో వీరస్వర్గమో తేల్చుకుందామన్నాడు కర్ణుడు.

మరేదైనా మాయోపాయం వున్నదా మన్నాడు దుశ్శాసనుడు.

ఎంతకీ దుర్యోధనుడికి ఆలోచన తెగలేదు.

"అదృష్టానికి మించింది లేదు. అర్థబలం, అంగబలం కూడా అదృష్టంముందు తలవంచాల్సిందే కాబోలు"అనుకున్నాడు.

లేకపోతే యేమిటి? పాములచేత కరిపించినా, విషాన్నం తినిపించినా భీముడు చావలేదు. లక్క ఇంట్లో బంధించి నిప్పు పెట్టినా పాండవులు యింకా బ్రతికే వున్నారు.

తల పట్టుకుని కూర్చున్నాడు దుర్యోధనుడు.

లోకం తీరు

స్వామిని సేవిస్తే అక్కడెప్పుడో స్వర్గం
సానిని సేవిస్తే ఇప్పుడిక్కడే స్వర్గం!
మధువుని సేవిస్తే వస్తుంది ప్రతాపం
మాధవుని సేవిస్తే పోతుంది పాపం!
నీతి నియమాలు రెండూ వదిలేస్తేనే
ధనం
వదలలేనివానికెపుడు మిగిలేది మథనం!
మానవతకు మచ్చ యిది...అవమానం
అమానుషం
అని ఆక్రోశించామా ఉక్రోష
మంటుందీ తరం!
పాపాలూ శాపాలు కేవలం కల్పితం
కాసులుంటే చాలు అంటుంది
యువతరం!
అంబలైనదొరకని వారెందరో కల ఈ లోకం
అంబరానికెగిరిన నాడు చేసిందీ సంబరం!

–కె. సూర్యం

"ఎలాగైనా అన్నదమ్ములు అయిదుగురి మధ్యా విభేదాలు సృష్టించాలి. ఆరు నూరైనా ఇది జరిగి తీరాలి."

తర్వాత ద్రుపదుణ్ణి మన వేపుకు తిప్పుకోవాలి ప్రకృతి విరుద్ధంగా అయిదుగురు కలిసి ఒక యువతిని పెళ్ళాడారు. ఆడది తలుచుకుంటే సాధ్యంకాని దేమిటి? కామశాస్త్ర నిపుణుల్ని సంప్రదించి పాండవుల్లో ఒకరికొకరికి దాంపత్య సంబంధమైన అసూయ, ద్వేషం, అనుమానం కలిగేలా చూడాలి. ద్రౌపదికి పాండవులపైన ఈసడింపు, అసహ్యం కలిగేలా చెయ్యాలి. అన్నిటికంటే ముందు భీముడ్ని చంపాలి. వాడే అందరిలోకి బలవంతుడు. వాడు చస్తే మన పని సులువవుతుంది. మన కర్ణుడు మిగిలిన నలుగుర్నీ బొమ్మల్లాడించినట్టు ఆడిస్తాడు.

లేదా-

ముందుగానే కొంతమందిని కాంపిల్యనగరానికి పంపి "మీరు గనుక హస్తినాపురం వెళితే మీ చేతులతో మీరు మీ చావుని కొని తెచ్చుకున్నట్టే" అని పాండవుల్ని భయపెట్టాలి" అన్నాడు దుర్యోధనుడు. కర్ణుడు ఆ మాటలకు నవ్వాడు.

"దుర్యోధనా! పరాక్రమం చూపి యుద్ధంలో గెలవడమే క్షత్రియ ధర్మం. తక్కిన కుతంత్రాలన్నీ వట్టి దండగ. నీ వెంట మేమున్నాం నీ కోసం మా ప్రాణాలైనా ఇస్తాం. ఎందుకు యుద్ధమంటే భయపడుతున్నావ్?" అన్నాడు

దుర్యోధనుడు మాట్లాడలేదు.

ధృతరాష్ట్రుడికి ఏం చెయ్యాలో పాలుపోలేదు. భీష్ముణ్ణీ, ద్రోణుణ్ణీ పిలిపించాడు.

పాండవులు బ్రతికి బాగున్నారని తెలిసి వాళ్ళిద్దరూ సంతోషించారు

"పాండవులను పిలిపించి వారికి అర్థరాజ్యమిచ్చి ధర్మరాజుకు పట్టం కట్టడమే మేలు" అని వారు ధృతరాష్ట్రుడికి సలహా ఇచ్చారు

అది వినగానే కర్ణుడికి ఎక్కడలేని కోపం వచ్చింది. "యుద్ధం మినహా మాకేదీ సమ్మతం కాదు. అధికారం ఎవరికి చెందాలన్నది రణరంగంలో తేలాల్సిన విషయం" అన్నాడు.

ఆ తరువాత ధృతరాష్ట్రుడు విదురుడ్ని సలహా అడిగాడు. "నీకు నీ కుమారు లెంతో నీ తమ్ముడి బిడ్డలు కూడా అంతే. ఒకవేళ ఎవరైనా వాళ్ళకు కీడు చేసే ఆలోచన చెప్పేట్టయితే వాళ్ళ మాట వినకు. పాండవులను లక్క యింట్లో పెట్టి చంపేందుకు నువ్వూ, నీ కొడుకూ కలిసి కుట్రపన్నారని ఇప్పటికే నీ మీద నింద వచ్చింది. ఆ నిందను నువ్వు పోగొట్టుకోవాలి. దుర్యోధనుడు చిన్నవాడు. అతనికి రాజనీతితెలీదు. అతని మాట విని అపఖ్యాతి పాలుకాకు" అని విదురుడు గట్టిగా

చెప్పాడు

చివరికి ధృతరాష్ట్రుడు పాండవులకు రాజ్యంలో సగభాగం ఇచ్చి సంధి చేసుకునేందుకే నిశ్చయించాడు ద్రౌపదీ సమేతంగా పాండవులనూ కుంతిని పిలుచుకు రమ్మని విదురుడ్ని పాంచాల దేశానికి పంపాడు

అమూల్యమైన రత్నాలూ, గొప్ప గొప్ప కానుకలూ తీసుకుని విదురుడు కాంపిల్యనగరానికి వెళ్ళాడు ద్రుపదుడ్ని కలుసుకుని "మహారాజా! నేను మా సోదరుడు ధృతరాష్ట్రుడు పంపగా వచ్చాను ఆయన మీకు ప్రణామాలు తెలియ చెయ్యమన్నాడు భీష్మడూ, ద్రోణుడూ మీకు శుభాకాంక్షలు తెలియ చేశారు మీ అమ్మాయి వారి యింటి కోడలైనందుకు ధృతరాష్ట్రుడి ఆనందానికి పట్టపగాలు లేకుండా వున్నాయి కొడుకుల్నీ, కొత్త కోడల్నీ తన నట్టింట చూసుకోవాలని మా అన్నగారు వులలాట పడుతున్నాడు మీరు అనుమతిస్తే పాండవుల్నీ, ద్రౌపదినీ హస్తినాపురానికి తీసుకు వెళ్తాను" అన్నాడు

ద్రుపదుడికి సందేహంగానే వుంది

ఆయన ధృతరాష్ట్రుడ్ని నమ్మలేదు

"మా అల్లుళ్ళ ఇష్టం వాళ్ళెట్లా చెబితే అలా చేస్తాను" అన్నాడు

విదురుడు కుంతి దగ్గరకు వెళ్ళాడు

కన్న కొడుకుల్ని గురించి ఆమె కలవరపడింది

"నాయనా! నా బిడ్డలు క్షేమంగా వున్నారంటే అది నీ బోటివాళ్ళ ఆశీర్వాదం దుర్యోధనాదుల్నీ, పాండవుల్నీ వేరు చేసి చూడలేదు నువ్వెప్పుడూ నాకు తెలుసా సంగతి కాని, మేము ఇప్పుడు హస్తినాపురం రావడం ఎంతవరకు శ్రేయస్కరమో తెలీకుండా వుంది నాకు" అంది కుంతి

"అమ్మా! నీ బిడ్డలకు ఏముప్పూ రాదు వాళ్ళకి రాజ్యపట్టాభిషేకం జరుగుతుంది త్వరలోనే నీ కొడుకులు లోక ప్రసిద్ధులవుతారు నా మాట విను వియ్యాలవారి యింట ఎక్కువ రోజులుండటం మర్యాద కాదు" అన్నాడు విదురుడు

చివరికి "నీ ఇష్టం" అంది అయిష్టంగానే కుంతీదేవి

ద్రుపద మహారాజు అనుమతితో అందరూ హస్తినాపురానికి ప్రయాణమయ్యారు

★ ★ ★

హస్తినాపురమంతా అందంగా అలంకరించారు

పాండుకుమారులు ద్రౌపదీ సమేతంగా వస్తున్నారని వూరంతా స్వాగత తోరణాలు, మంగళ తోరణాలు కట్టారు

హస్తినాపుర వాసులు పాండవులయిదుగుర్నీ పెళ్ళాడిన ద్రౌపదిని చూడాలని ఉవ్విళ్ళూరుతున్నారు కొందరు మేడలూ మిద్దెలూ ఎక్కారు మరికొందరు ఊరి చివరే కాపు కాశారు

ఇంతలో రథం వస్తున్న చప్పుడయింది

ప్రజల ఆనందానికి మేరలేదు

పెద్దగా హర్షధ్వానాలు చేశారు

"ఈ అమ్మాయేనా యజ్ఞగుండం నుంచి పుట్టింది" అని ద్రౌపదిని పరీక్షగా చూశారు

"ద్రుపదరాజు కుమార్తె యాజ్ఞసేని, అర్జునుడ్ని అల్లుడిగా పొందాలని ద్రుపదుడు యజ్ఞం చేస్తే ఈ అందాల సుందరి యాగగుండంలోంచి పుట్టిందట ద్రౌపదిని మించిన సౌందర్యవతి మరి లేదుట చూడు చూడు ఏమి అందం ఏమి ఠీవి"


"దుర్యోధనాదులకు ఆయువు మూడింది"

"ద్రౌపది పుట్టినప్పుడే క్షత్రియ వినాశనానికి ఈ అమ్మాయి కారణభూత మవుతుందని అశరీరవాణి పలికిందట"

"దేవకార్యాన్ని నిర్వహించేందుకు దివినుంచి భువికి దిగివచ్చిన దేవకాంతట" అని రకరకాలుగా చెప్పుకుంటున్నారు జనం

రథం వెళ్ళి రాజభవనం ముందు ఆగింది ధృతరాష్ట్రుని కుమారులు వికర్ణుడు, చిత్రసేనుడు పాండవులకి స్వాగతం చెప్పారు

ద్రోణుడూ, కృపాచార్యుడూ వారిని



ఆయుర్వేదం ద్వారా కేన్సర్ చికిత్స

39 సంవత్సరాల వయసుగల లక్కప్ప హనుమంతప్ప పూజారి అను నేను కేన్సర్ (Saroma Soft tissue of left leg)తో బాధపడుచుండే-డివాడిని నేను రెండు శస్త్రచికిత్సలు, కెమోథెరిపి మరియు రేడియేషన్ కూడా చేయించుకొన్నప్పటికి తగినంత గుణం కన్పడలేదు

నేను అశలు వదులుకొన్నప్పుడు కన్నడ మాగజైన్‌లో చిక్కడపల్లి, హైదరాబాద్‌నకు చెందిన ఒక ఆయుర్వేద డాక్టరు, డాక్టరు ఎం బాబూరావు గారిచే క్యాన్సరు రోగ నివారణ గురించి ఒక ప్రకటనను చూడటం తటస్థించింది గత 9నెలల నుండి ఆయన మందుమీ తీసుకొన్నాను నాకు పూర్తిగా నయమయినట్లు వైద్యపరంగా క్యాన్సరు నిపుణుల నుండి తెలిసికొన్నాను

ఈ రోగంచే బాధపడుచున్న యితర రోగుల క్షేమం కోసం నేను యీ ప్రకటన ప్రచురిస్తున్నాను ఇట్టివాగు నివారణ కోసం డాక్టరు గారిని సంప్రదించండి

ప్రచురిస్తున్నవారు
శ్రీ లక్కప్ప హనుమంతప్పపూజారి,
క్లాత్ మర్చంట్,
పోస్టు మూదల్గి తాలూకా, గోకక్,
జిల్లా బెల్గమ్ (కర్ణాటక రాష్ట్రం)

ప్రోగ్రామ్ షెడ్యూలు

చిరునామా	ఫోన్లు	సంప్రదించు రోజులు
నివాసం డా ఎం బాబూరావు, క్యాన్సర్ ఇన్ ఫెర్మరీ 2-1610, సెడామ్‌రోడ్, మోములక్యాటం, గుల్బర్గా (కర్ణాటక రాష్ట్రం)	21452	ప్రతి సోమవారం, మంగళవారం
క్యాన్సర్ ఇన్‌ఫెర్మరీ 1-1-271/3, చిక్కడపల్లి, బస్‌స్టాప్ దగ్గర, హైదరాబాద్-20	64735	ప్రతి శుక్రవారం మాత్రం
C/o హోటల్ రామ్ ఇంటర్నేషనల్ 114, కోడంబాకమ్ హైరోడ్, మద్రాసు-600 034	473350 473422	ప్రతి శనివారం
C/o హోటల్ బృందావన్, ఎం జి రోడ్, బెంగుళూరు	573271	ప్రతి ఆదివారం
C/o హోటల్ మిడ్‌టౌన్ అంధేరి రైల్వే స్టేషన్ఎదుట (వెస్ట్)బొంబాయి	6288882 6203476 6286635	ప్రతి బుధవారం



"శకుంతల" సుపర్ణ

'బ్రహ్మర్షి విశ్వామిత్ర' చిత్రంలో శకుంతల పాత్రను సుపర్ణ పోషిస్తున్నది

'రాకీ' చిత్రం ద్వారా తెలుగు చిత్రసీమకు పరిచయమైన పంజాబీ నటి సుపర్ణ 20 మందికి దక్కని ఈ అవకాశం లభించినందుకు మహా సంబరపడు తోందట

హిందీ చిత్రం 'తేజాబ్'లోను, మలయాళ చిత్రం 'వైశాలి'లోను కూడా ఈమె నటించిందట 'అశోక చక్రవర్తి'లో బాలకృష్ణ సరసన నటిస్తున్న ఈ సుపర్ణను ఎలాగూ అలవాటుపడింది కదాని బాలకృష్ణ (దుష్యంతుడు) ప్రక్కన మళ్ళీ నటించే అవకాశం కల్గిస్తున్నారు దర్శక- నిర్మాత స్విమ్మింగ్ డ్రస్సులంటే మహామోజుపడే ఈ ముద్దుగుమ్మ మరి శకుంతలగా ఏం రాణిస్తుందో చూడాలి!

ద్రౌపది

ప్రేమగా పలకరించి కుశల ప్రశ్నలు వేశారు

అన్నిటికీ నవ్వుతూ సమాధానం చెప్పారు వాళ్లు లోపలికి వెళ్తూనే ధృతరాష్ట్రుడికీ, భీష్ముడికీ పాదాభివందనం చేశారు

దుర్యోధనుడి భార్య భానుమతి తోటికోడలు ద్రౌపదికి స్వాగతం చెప్పింది ఆ తరువాత ఆవిడ పాండవ పత్నిని గాంధారి దగ్గరకు తీసుకు వెళ్ళింది కుంతీ, ద్రౌపదీ ఇద్దరూ ఆమె పాదాలకు నమస్కరించారు గాంధారి వాళ్ళిద్దర్నీ దగ్గరకు తీసుకుని ఆలింగనం చేసుకుంది

(ఇంకా వుంది)

ఒక్క మాటలో 'నవ్వుల' హంగామాలో...."

సాహితీ పజిల్

గళ్ల నుడి కట్టు –11

బహుమతులు

■	1 గ	రి	2 మ	■	3 శి	ఖ	రం	■
4 గి	■	■	5 హి	6 డిం	బి	■	■	7 మ
రి	■	■	■	డి	■	■	■	క
8 క	9 రి	■	■	మం	■	■	10 ద	రి
■	11 కా	మి	ని	■	12 పే	రా	స	■
13 గా	బు	■	■	14 మా	■	■	15 రా	16 శి
ను	■	■	■	త	■	■	■	ఖం
గ	■	■	17 న	లి	18 ని	■	■	డి
■	19 పా	దు	గు	■	20 సి	వం	గి	■

పాఠకులు అత్యంత ఉత్సాహంతో వందల సంఖ్యలో ఈ పోటీలో ుల్గొన్నారు వారందరికీ మా అబినందనలు' సరైన సమాధానం ఈ సారి ఐదుగురు పంపగలిగారు బహుమతి మొత్తం రు 200/– లను ఈ ఐదుగురికి ుమానంగా పంచగా ఒక్కొక్కరికి రు 40/–లు చొప్పున వచ్చాయి త్వరలో ఈ హుమతులు నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి ఒకరు) కూపన్లైనా పంపవచ్చును కాని తెల్ల కాగితం మీద వ్రాసిన కూపన్లు చెల్లవు పత్రికలో కూపన్నే నింపి పంపాలి– ఒకరికి ఒకసారికి ఒక బహుమతి ఎక్కువ రాదు

–సం

సరైన జవాబులు పంపిన వారి పేర్లు

యల్ వెంకటేశ్వర్లు (పొథగట్లపల్లి), యం ంకటసుబ్బయ్య (కర్నూలు), టి ఉమాదేవి (విశాఖపట్నం) డాక్టర్ శివభూషణం (కర్నూలు), ఎన్ భారతలక్ష్మి (తెనాలి)

సరియైన జవాబులు

నిలువు		అడ్డం	
2	మహి	1	గరిమ
3	శిబి	3	శిఖరం
4	గిరిక	5	హిడింబి
6	డిండిమం	8	కరి
7	మకరి	10	దరి
9	రికాబు	11	కామిని
10	దసరా	12	పేరాస
13	గానుగ	13	గాబు
14	మాతలి	15	రాశి
16	శిఖండి	17	నలిని
17	నగు	19	పాదుగు
18	నిసి	20	సివంగి

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ల నుడి కట్టు –13

ఆదారాలు

నిలువు

2 లవణములో కొంచమున్నది
3 కృష్ణుని తమ్ముడు యుయుధానుడన్నా ఇతడే
4 అలకలు సవరిస్తే కోపం వస్తుంది
5 వెన్నుకు ప్రథమ అయితే విష్ణువు
7 చిలిపితనం కాదు వ్రాత చూడండి
9 రెక్కలు కొదిగా మారితే చుక్కలు
10 న దాగియున్నను ప్రమాదము తప్పదు రాజరాజ
13 దేశబాషలందు లెస్స
14 ఇది తగిలితే బాధ తప్పదు
16 మూడు కీళ్ళు కాదు సముద్రమే
17 తెలుగులో విఘ్నేశ్వరుడు
18 ~ది వించుకుంటే కాళ్ల మిద పడుతుంది

అడ్డం

1 కౌరవుల సోదరి పైందపుడు జ ర్య
3 శ్రీకాళహ ం లో మొదట కనబడేదిదే
6 గ్రుచ్చుకుంటుంది
8 ఇంట్లో గబ్బిలాల కంపు ఇంటి పేరు ఇదయితే సామెత
10 మన్మధుడు
11 బొక్కలు వెదకితే వెనుక నుండి ఇలా అంటారు
12 ఏనాడు లేనిది ఈ మధ్య మన రాష్ట్రంలో ఇవి ఎక్కువైనాయి
13 ఈ నిలువును గజిబిజి చేస్తే రోగమే
15 పంచకల్యాణి బిరుదు దీనికేవుంది
17 రామాయణంలో ఎడకల ఎట
19 రాముడికి ఎంగిలి పండ్లు ఎట్టింది
20 చక్కలి గ్రుక్క నున్నదే!

ఆదారాలున్నాయి నుడికట్టు గళ్లు నింపండి! ఈ కూపన్ కత్తిరించి ప్రి చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్ట్ సొల్యూషన్ ఎంపినవారికి రు 200/– లు బహుమతి లబిస్తుంది– ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు ఆన్సర్లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది తుది నిర్ణయం సంపాదకునిదే!

సం

గడువు తేదీ : 29–6–‘89


■	1		2	■	3			■
4	■	■		■		■	■	5
	■	■	6	7		■	■	
8		9	■		■	10		
■	■	11		■	12		■	■
13			■	14	■	15		16
	■	■	17		18	■	■	
	■	■		■		■	■	
■	19			■	20			■

కూర్పు పింగళి వి కృష్ణారావు

ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన వారిపేరు

పూర్తి చిరునామా



అంగారకునిపై ఇసుక శిరసు

బొమ్మలోని పై భాగంలో అంగారకునిపై గల గుట్టలు, ఇసుక పర్రలు స్పష్టంగా కనబడు తున్నాయి. వాటిని, అంగారకునిపై దిగిన వైకింగ్ ఒకటి అవతరణ నౌక తీసి పంపింది. పై ఫోటోలో స్తంభంలాగా కనబడుతున్నది అవతరణ నౌక మీద వాతావరణ పరిశీలనపై ఏర్పాటైన "చు వ్వ". ఫోటో క్రింది భాగంలో గల యిసుక పర్రలు మీద ఒక మనిషి తల ఆకారం లాంటి దిబ్బ కనబడుతున్నది. ఈ దృశ్యం వైకింగ్ 1 పరిభ్రమణ నౌక 1873 కిలో మీటరుల ఎత్తు నుంచి తీసింది. చిన్న తలకాయ ఆకారంలో గల ఆ యిసుక దిబ్బ వెడల్పు "కిలో మీటరున్నర" వుంటుందని అంచనా.

(1-10-76 వీక్లీవాక్ మెన్ వీడియో)

లండన్ నుంచి న్యూయార్క్ మరియు అన్ని ఇంటర్నేషనల్ విమానయాన సర్వీసుల్లో ఫస్ట్ క్లాసులో ప్రయాణించే ప్రయాణీకులకు జాల్ (జపాన్ ఎయిర్ లైన్స్) ఒక కొత్త వాక్ మెన్ వీడియోని సప్లయి చేస్తున్నారు. ప్రయాణీకులను ఉల్లాసంగా ఉంచేందుకై చేసే యత్నా లలో ఇదొకటి. కుమియోషియానో అనే ఈ జాల్ ఎయిర్ హోస్టెస్ ప్రయాణీకులకు సంతో షంగా వీడియోలను అందజేస్తున్న దృశ్యాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు.

-శాంతి

వీక్లీ పోస్ట్

నవ్వకపో

నవ్వ్వా నవ్వకపో! శీర్షికన ప్రచురించిన జోక్స్ కొన్ని ఏమాత్రం నవ్వించలేక పోతున్నాయి. బహుశా నవ్వుల శీర్షికకు సంపాదకులు బాగా ఆలోచించే పై టైటిల్ పెట్టారేమో అన్పిస్తుంది.

-బాణాల రమేష్‌బాబు, ఖమ్మం.

ఒక మాట

ఎన్నాళ్ళ నుండో వ్రాయాలి, వ్రాయాలి అనుకుంటూనే వాయిదా వేస్తూ వచ్చాను. మీరు పేజీలను దుర్వినియోగం చేస్తున్నారా అనిపించింది. ఆహా. మరోలా అనుకోకండి. ఫోటో వ్యాఖ్య పోటీలో ఫోటో అంత పెద్దగా కాకుండా ఎక్కడో చిన్న బాక్స్ గట్టి వేస్తే సరి! భావం స్ఫురించేలా! ఆ స్థానంలో ఓ మంచి అందమైన చిత్రాన్ని (చిత్రకారుడు గీచిన) ప్రచురిస్తే కళాభిమానులు సంతోషిస్తారు. మరియు "గళ్ళ నుడి కట్టు" జవాబుతో పాటు ప్రచురిస్తారుకదా! మరలా జవాబులు అని క్రింద వేయడం అనవసరం. ఆస్థానంలో ఓ చక్కటి మినీ కవిత గాని, కార్టూన్ గానీ వేయవచ్చు. చిన్న విన్నపం. వింతలు విచిత్రాల పేరుతో అక్కడక్కడా మీరు ప్రచురిస్తున్న వాటి సంఖ్య తగ్గించి, మన సాహిత్యానికి సంబంధించిన అంశాలు అంటే కవుల చెణుకులు, హాస్యోక్తులు ప్రచురిస్తే బాగుంటుంది.

-యు. యు. యు. (ఎమ్మిగనూరు)

బహుమతి పొందిన ఉత్తరం

వర్క్‌షాప్

వారపత్రికలన్నీ పెద్దపెద్ద రచయిత(త్రు)-లకే ప్రాధాన్యత ఇస్తూవుంటే, మీరు మాత్రం "వర్క్‌షాప్" ఫీచర్ పెట్టి కొత్త రచయిత (త్రు)-లకు మీరు ప్రోత్సాహం ఇవ్వటం చూస్తుంటే నేనుకూడా ఈ ఫీచర్‌లో పాల్గొవాలనిపిస్తుంది. కానీ నాదొక చిన్న సలహా. కేవలం రెండు కథలనే కాకుండా నాలుగు కథలను సెలక్ట్ చేసి ప్రచురించినట్లయితే చాలా బాగుంటుంది. అలాగే రచనతో పాటు కూపన్ కూడా జతచేసి పంపినవి డ్రాలో గెలుపొందినవాళ్లకి ఆరు నెలలు పత్రిక పంపటం కూడా చాలా అనవసరం. అయినా మీరు రెగ్యులర్‌గా పంపినా పోస్టులో మిస్ అయినా, గెలుపొందినవాళ్లు పత్రికలు పంపట్ఠంలేదని మిమ్మల్ని తిట్టుకొంటారు సుమ

- జె. ఉమామహేశ్వరరా. పాలక

అక్షరాలా నిజం!

1988 లో 'ది హిందూ'లోను ఆ తర్వాత ఇతర తెలుగు దినపత్రికలలోను, అంగారక గ్రహంపై 'వైకింగ్' పరిభ్రమణ నౌక తను పంపిన ఫోటో... దాదాపు కిలో మీటరున్నర వెడల్పుగల మనిషి తల ఆకారంలో వున్న ఇసుకదిబ్బ, దానికి సంబంధించిన సమాచారం ప్రచురింపబడింది. ఇదే వార్త మన 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'లో కూడా ఫోటోతో సహా ప్రచురింపబడి(డు)ంది. కానీ ఎప్పుడో తెలుసా?1-10-1976 లోనే. కావాలంటే 1-10-76 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 19వ పేజీలో పరీక్షించుకోవచ్చు.

-సురేష్‌కుమార్ (ఁ

మీ మాట అక్షరాలా నిజం! ఆ ఫోటో యిక్కడ వేస్తున్నాము.

ఎర్ర దివిటీ

శ్రీ నందమూరి తారకరాముని ముఖచిత్రం ఎర్ర దివిటీలా వెలుగొందింది. ఈ సంచికకి క్రొత్తగా ప్రవేశపెట్టిన కథల వర్క్‌షాప్ నూతన రచయితలకు చక్కటి సదవకాశం. పంచశూలమ్ సీరియల్‌లో పాత్రలమటుకు పరిస్తే కథకి రక్తి కడుతున్న సంభాషణలే సూపర్కు గుల్లో పెల్లి సీరియల్ మాదిరిగా కాకుండా ఒక నిజమైన సత్యాన్ని బయలు పరిచింది. రాను రాను పత్రిక ఎవరెస్ట్ శిఖరాన్ని మించిపోయిందంటే అతిశయోక్తి కాదు.

చోడవరపు నాగేశ్వరరావు,సికింద్రాబాద్

Editorial Adviser: *S. RADHAKRISHNA*, Editor: *VEERAJI*,
Printed and Published by *S. NAGESWARARAO* for Nageswara Rao Estates Ltd.,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003.
Phones: Editorial: 75667, Business: 61247, 61248.